అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

శనివారం 11-02-2023

సమగ్ర తెలుగు దినపత్రిక



సాగరతీరంలో రయ్‌రయ్

- ప్రాక్టీస్‌లో దూసుకెళ్లిన జెన్3 కార్లు
- నేడు హైదరాబాద్ గ్రాండ్ ప్రీ రేసు

వివరాలు ఆటలులో..

సంపుటి : 9 | సంచిక : 41 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 14 పేజీలు | వెల : 6.50

ఈ నెలాఖరు నుంచి పోడు

భూముల పంపిణీ



11.5 లక్షల ఎకరాలు పంచుతాం...

- రైతుబంధు, రైతు బీమా ఇస్తాం
- అడవులను రక్షించాల్సిన బాధ్యత వారిదే
- చెట్టు కొడితే హక్కు పత్రాలు వెనక్కి...
- భూమిలేని ఎస్టీలకు గిరిజన బంధు : అసెంబ్లీలో సీఎం కేసీఆర్

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

పోడు భూముల పంపిణీని ఈ నెలాఖరు నుంచి ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు చెప్పారు. 11.5 లక్షల ఎకరాల భూముల్ని పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. పోడు పత్రాలతో పాటు వారికి రైతుబంధు, రైతుబీమా వర్తింప చేస్తామన్నారు. నీరు, కరెంటు సౌకర్యం కూడా కల్పిస్తామని చెప్పారు. అయితే అడవుల పరిరక్షణను పోడు రైతులే తీసుకోవాలనీ, ఏ ఒక్క చెట్టు కొట్టినా, ఇచ్చిన పత్రాలను వెనక్కి తీసేసుకుంటామని హెచ్చరించారు. దీనికి సంబంధించి పలు షరతులు విధిస్తున్నట్టు చెప్పారు. భూమిలేని పేదలకు దళితబంధు తరహాలో గిరిజన బంధు ఇస్తామన్నారు.

ఏజెన్సీలో సర్పంచి, ఎంపీటీసీ, గ్రామపంచాయతీ, ఆదివాసీల ప్రతినిధులు సంతకాలు పెడితేనే గిరిజనులకు పోడుభూములను పంచుతామని ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు ప్రకటించారు. అలా చేయని గ్రామాల్లో పట్టాలు ఇవ్వబోమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పోడు భూములపై తాము ప్రత్యేక విధానాన్ని అమలుచేస్తామని చెప్పారు. ఓట్ల కోసం రాజకీయం చేయబోమనీ, తాము సైతం అడవి బిడ్డల సంక్షేమానికే పాటుపడతామని అన్నారు. అదే సందర్భంలో అడవులను నరికితే చట్టం తన పని తాను చేసుకుపోతుందని హెచ్చరించారు. చత్తీస్‌ఘడ్ నుంచి గుత్తికోయలను తెచ్చి చెట్లు నరికిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీన్ని సహించబోమన్నారు. రాష్ట్రంలో 66 లక్షల ఎకరాల అటవీ భూములు ఉన్నాయని వివరించారు. శుక్రవారం శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో పోడుభూములపై సీఎం ప్రత్యేక ప్రకటన చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ అటవీ భూములపై ఇప్పటికే నివేదికలు సిద్ధమయ్యాయని తెలిపారు. అన్ని పార్టీల నేతలు ఒప్పుకుంటే 11.5 లక్షల ఎకరాలు పంపిణీ చేస్తామని చెప్పారు. అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహిస్తామనీ, అటవీ అధికారులపై దాడులు సరికాదనీ అన్నారు. గిరిజనులకు గత పాలకులు ఎన్నికల కోసం చేసిన మోసాలు అందరికీ తెలుసన్నారు. మేము అలా చేయమని అన్నారు. పోడుభూములపై ప్రతిసారి రాజకీయం చేయడం సరికాదంటూ, పోడు భూములు అనేవి హక్కు కాదు..ఆక్రమణ.. దురాక్రమణ అని వ్యాఖ్యానించారు. విచక్షణారహితంగా అడవులను నరకడం ఏంటి ? పర్యావరణ పరిరక్షణపై ప్రపంచవ్యాప్తంగా చర్చలు జరుగుతున్నాయని గుర్తుచేశారు. పోడు, అటవీ భూములు పలువురికి ఆటవస్తువులా తయారయ్యాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. కలెక్టరేట్ల ముందు ధర్నాలు చేయడం, జెండాలు పట్టుకోవడం, మంత్రి వస్తే ధర్నా, ఎమ్మెల్యే వస్తే ధర్నా ఏంటి ఇదంతా ? అని ప్రశ్నించారు. అలాగే గిరిజనులపై దౌర్జన్యం జరుగకుండా కూడా చూస్తామని చెప్పారు. కొందరు అగ్ర కులస్థులు గిరిజన యువతులను పెండ్లి చేసుకుని, భూములను ఆక్రమిస్తున్నారని చెప్పారు. ఖమ్మం జిల్లాలో పలువురు ఉన్నత కులాలవారు అటవీ భూములను ఈ తరహాలో కబ్జాచేశారన్నారు. భద్రాచలంలోనూ ఇది జరుగుతున్నదన్నారు. 10 నుంచి 20 ఎకరాల పోడు భూములు ఎవరికైనా ఉంటాయా ...5లో

త్రిపురలో బీజేపీ అధికార దుర్వినియోగం

స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఈసీ ఎన్నికలు నిర్వహించాలి

సీపీఐ(ఎం)పొలిట్‌బ్యూరో సభ్యులు ప్రకాశ్ కరత్

- న్యూఢిల్లీ జంతర్ మంతర్ వద్ద సీపీఐ(ఎం) ఆందోళన



న్యూఢిల్లీ : త్రిపుర అసెంబ్లీ ఎన్నికలను విధ్వంసం చేయడానికి బీజేపీ డబ్బు, అధికారాన్ని దుర్వినియోగం చేస్తోందని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు ప్రకాశ్ కరత్ విమర్శించారు. బీజేపీ అధికార దుర్వినియోగాన్ని కేంద్ర ఎన్నికల సంఘం ఆపాలని, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. శుక్రవారం నాడిక్కడ జంతర్ మంతర్ లో సీపీఐ(ఎం) ఢిల్లీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన జరిగింది. ఈ సందర్భంగా ప్రకాశ్ కరత్ మాట్లాడుతూ త్రిపురలో బీజేపీ అధికారంలోకి వచ్చిన ఐదేండ్లలోనే ప్రజాస్వామ్య వ్యవస్థలను నాశనం చేసిందని విమర్శించారు. త్రిపురలో రాజ్యాంగం, పార్లమెంటరీ వ్యవస్థ, ప్రజాస్వామ్యం మనుగడ సాగిస్తాయా? అనేది ప్రధాన ప్రశ్నగా ఉందని అన్నారు. గత ఐదేండ్లలో రాష్ట్రంలో జరిగిన అన్ని ఎన్నికలను బీజేపీ పూర్తిగా ధ్వంసం చేసిందని ధ్వజమెత్తారు. వామపక్ష కార్యకర్తలపై హింసాత్మక దాడులు ఇంకా కొనసాగుతున్నాయనీ, ఇప్పటి వరకు 667 పార్టీ కార్యాలయాలు, 3,363 ఇండ్లు నేలమట్టం చేశారని ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో ఉన్న వామపక్ష కార్యకర్తలపై కూడా బీజేపీ దాడులు చేస్తోందనీ, ఈ పరిస్థితిలో నిష్పక్షపాత ఎన్నికలు జరగవని అన్నారు. తమ అధికారాన్ని వినియోగించుకుని కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు నిర్వహించాలనీ, ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు వేసే పరిస్థితులు కల్పించాలని కరత్ కోరారు. సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు హన్నన్ మొల్లా, ఢిల్లీ రాష్ట్ర కార్యదర్శి కెఎం తివారీ, డీవైఎఫ్ఐ అఖిల భారత ప్రధాన కార్యదర్శి హిమగ్నరాజ్ భట్టాచార్య తదితరులు మాట్లాడారు.

హక్కు పత్రాలిస్తామనడం హర్షణీయం

ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి



- గిరిజనుల వల్ల అడవి నాశనం కావడం లేదు : పోడు భూములపై సీపీఐ(ఎం)

నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్

రాష్ట్రంలో 11.5 లక్షల ఎకరాలకు పోడు హక్కు పత్రాలిస్తామంటూ ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు అసెంబ్లీలో ప్రకటించడం హర్షణీయమని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ పేర్కొంది. పోడు పట్టాలతోపాటు ఇతర సౌకర్యాలను కల్పిస్తామంటూ చెప్పడం సంతోషకరమని ...5లో

బొగ్గు గనులు ప్రయివేటీకరిస్తే..బీజేపీలో ఉండను

ఎమ్మెల్యే ఈటల స్పష్టీకరణ

- సింగరేణిపై కేంద్రాన్ని నిలదీయండి : కేటీఆర్
- దేశీయ బొగ్గును కొనొద్దంటూ కేంద్రం ఆదేశాలు జారీ చేసిందని వెల్లడి





నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పది బొగ్గు గనుల కేటాయింపు కోసం సింగరేణి దరఖాస్తు చేసుకున్నా... కేంద్రం కేటాయించలేదని నిరూపిస్తే తాను బీజేపీలో ఉండబోనని ఆ పార్టీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. శుక్రవారం శాసనసభలో పరిశ్రమలు, ఐటీ, పురపాలక శాఖల పద్దులపై జరిగిన చర్చ సందర్భంగా ...8లో



త్రిపురలో హంగ్ ఉండదు

వామపక్ష-కాంగ్రెస్ కూటమిదే అధికారం : ఏచూరి

వివరాలు 5లో..



నింగిలోకి ఎస్ఎస్ఎల్‌వీ-డీ2

- షార్‌లో బుల్లి రాకెట్ తొలిసారి సక్సెస్
- అతి తక్కువ ఖర్చుతో ఇస్రో సరికొత్త రికార్డు

5లో..



కుల వ్యవస్థ స్థిరీకరణే బీజేపీ లక్ష్యం

సామాజిక అభివృద్ధికి ఆపార్టీ నిధులెలా ఇస్తుంది? :

కేవీపీఎస్ రౌండ్‌టేబుల్‌లో డీఎస్ఎంఎం నేత బీవీ రాఘవులు

- మనిషి కేంద్రంగా బడ్జెట్ రూపకల్పన లేదు: మల్లేపల్లి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దేశంలో కుల వ్యవస్థ స్థిరంగా ఉండాలని బీజేపీ కోరుకుంటోందని దళిత్ శోషణ్ ముక్తి మంచ్(డీఎస్ఎంఎం) జాతీయ నేత బీవీ రాఘవులు అన్నారు. అలాంటప్పుడు ఆ పార్టీ సామాజిక అభివృద్ధికి అవసరమైన నిధులను ఎలా కేటాయిస్తుందంటూ ఆయన ప్రశ్నించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 'కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్లు - దళిత సాధికారిత' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్‌బాబు అధ్యక్షత వహించారు. రౌండ్ టేబుల్‌లో ముఖ్య వక్తగా ...8లో

అదానీ స్పాన్సరరా..అయితే అవార్డు వద్దు!

పురస్కారాన్ని తిరస్కరించిన తమిళనాడు కవయిత్రి

- ఓడరేవు అభివృద్ధి సమయంలో రైతు, రైతు కూలీలకు అన్యాయంపై నిరసన



న్యూఢిల్లీ : అదానీ గ్రూప్ వివాదం రాజకీయేతర రంగాల్ని సైతం ప్రభావితం చేస్తోంది. ఈ ఏడాది దేవీ అవార్డు స్పాన్సరర్స్ అదానీ గ్రూప్ కావటంతో, అవార్డును తీసుకోవడానికి తమిళనాడుకు చెందిన ఓ కవయిత్రి, సామాజిక కార్యకర్త, ఉపాధ్యాయురాలు నిరాకరించారు. తమిళనాడులోని రానిపెట్ స్కూల్‌లో టీచర్‌గా పనిచేస్తున్న సుకీర్తారాణి తమిళ భాషలో దళిత సాహిత్యంపై పేరొందిన రచనలు చేశారు. సామాజిక కార్యకర్తగా, కవయిత్రిగా ఆమె కృషిని గుర్తిస్తూ ఎన్నో ...5లో





రూ.3,900 వేతనంతో ఇల్లెట్ల గడుస్తది..

బడ్జెట్‌లో వీఓఏల వేతనాలు పెంచాలి

- సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి
- భిక్షమెత్తుకోం..పోరాడి సాధించుకుంటాం : ఐకేపీ వీఓఏ ధర్నాలో సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్

నవతెలంగాణ-సిటీబ్యూరో

'ధరలు పెరిగాయని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు, ముఖ్యమంత్రి వేతనాలు పెంచుకున్నారు. పేదరిక నిర్మూలనలో రాష్ట్రానికి అవార్డులు తీసుకొచ్చిన ఐకేపీ వీఓఏల వేతనాలు పెంచరా? రూ.3,900 వేతనంతో ఇల్లెట్ల గడుస్తది. కార్మికులు భిక్షమెత్తుకోవడానికి రాలేదు. పోరాడి మా హక్కులను సాధించుకుంటాం. వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి' అని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ...5లో



బీబీసీ డాక్యుమెంటరీ నిషేధించాలా?

పిటిషన్‌దారుపై సుప్రీం ఆగ్రహం

- సరైన అవగాహన లేదంటూ తిరస్కరణ

న్యూఢిల్లీ : ప్రధాని మోడీపై బీబీసీ రూపొందించిన డాక్యుమెంటరీ ప్రసారం కాకుండా భారతదేశంలో నిషేధించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు శుక్రవారం తోసిపుచ్చింది. సరైన అవగాహన లేకుండా పిటిషన్‌దాఖలు చేశారంటూ పిటిషన్‌దారుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. పూర్తిగా తప్పుడు ...8లో

సంఖ్యలోనూ వివక్ష

ఫ్యాక్టరీల్లో రెండు దశాబ్దాలుగా 19 శాతం కంటే పెరగని మహిళలు



- కేరళ, తమిళనాడు, కర్నాటక, ఏపీల్లో 72 శాతం మంది
- వేతనాల్లోనూ విస్తృత అంతరాలు : ఏఎస్ఐ సమాచారం

దేశంలో మహిళలు ప్రతి రంగంలోనూ వివక్షకు గురవుతున్నారు. విద్యలోనే కాకుండా ఉపాధిలోనూ పురుషులతో పోల్చుకుంటే చాలా వెనుకబడిపోయారు. భారత్‌లోని ఫ్యాక్టరీలలో ఇవే పరిస్థితులు ఉన్నాయి. ఇందులో పని చేసే మహిళల సంఖ్య ఐదో వంతు కంటే తక్కువగా ఉన్నది. దక్షిణాది రాష్ట్రాలైన కేరళ, తమిళనాడు, కర్నాటక, ఏపీలలో మాత్రం ఇది 72 శాతంతో పర్వాలేదనిపించాయి. ఇటు పనికి దక్కే వేతనాల్లోనూ విస్తృత అంతరాలు కనిపించాయి. పరిశ్రమల వార్షిక సర్వే (ఏఎస్ఐ) సమాచారంలో ఈ విషయం వెల్లడైంది.



న్యూఢిల్లీ : భారత్‌లోని పరిశ్రమల్లో లింగ వివక్ష స్పష్టంగా కనిపిస్తున్నది. ఫ్యాక్టరీలలో పని చేసే మహిళల సంఖ్య పురుషులతో పోల్చుకుంటే చాలా తక్కువగా ఉన్నది. గత రెండు దశాబ్దాలుగా ఇదే పరిస్థితి కనిపిస్తున్నది. పురుషులకు, మహిళలకు అందే వేతనాల్లోనూ ఈ తేడా అధికంగా ఉన్నది. పరిశ్రమల వార్షిక సర్వే (ఏఎస్ఐ) సమాచారం ఈ విషయాన్ని వెల్లడించింది. మహిళా సాధికారత అంటూ ఉపన్యాసాలు ఇచ్చే రాజకీయ నాయకులు.. దేశంలో ఎన్ని ...5లో

కేంద్ర ఉద్యోగ నియామకాల్లో భారీ తగ్గుదల

2014లో 1.28 లక్షల ఖాళీలు భర్తీ

- 2021లో కేవలం 64వేల నియామకాలు
- ప్రమోషన్లలోనూ అంతే..ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ ప్రాతినిధ్యంలో తగ్గుదల



న్యూఢిల్లీ : కేంద్రంలో మోడీ సర్కార్ వచ్చింది మొదలు ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు గణనీయంగా తగ్గాయని ప్రతిపక్షాలు చేస్తున్న ఆందోళన వాస్తవమని తేలిపోయింది. డైరెక్ట్ రిక్రూట్‌మేంట్ ద్వారా చేపట్టిన ఉద్యోగాల భర్తీలో తగ్గుదల 50శాతానికిపైగా ఉందని కేంద్రం విడుదల చేసిన తాజా గణాంకాలే చెబుతున్నాయి. మరొక ఆందోళనకర విషయం ఏమిటంటే, ఏడేండ్లుగా మోడీ సర్కార్ చేపట్టిన ఉద్యోగాల భర్తీలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ అభ్యర్థులకు అన్యాయం జరుగుతోంది. నియామకాల్లో, ప్రమోషన్లలో ఆయా సామాజిక వర్గాల ప్రాతినిధ్యం క్రమంగా తగ్గుతూ ...8లో

మీ జన్మదిన కానుకగా సొంత జిల్లాలకు పంపండి

- సీఎం కేసీఆర్‌కు 317 బాధిత టీచర్ల విజ్ఞప్తి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావు జన్మదినం (ఈనెల 17న) కానుకగా 317 జీవో వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులను వారి సొంత జిల్లాలకు పంపించాలంటూ 317 జీవో తెలంగాణ ఉపాధ్యాయ బాధితుల సంఘం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సీఎం కేసీఆర్‌కు శుక్రవారం ఆ సంఘం అధ్యక్షులు విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి దత్తాద్రి లేఖ రాశారు. ఈ కోర్కె సాధన కోసం శనివారం అసెంబ్లీ వద్దకు రావాలని నిర్ణయించామని తెలిపారు. శాంతి యుతంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని పేర్కొన్నారు. స్థానికతను కోల్పోవడం వల్ల తల్లిదండ్రులు, పిల్లలకు దూరంగా ఉంటూ విధులు నిర్వహిస్తూ మానసిక ఒత్తిడికి గురవుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. తమ పిల్లలకు భవిష్యత్తులో స్థానికత విషయంలో తీవ్ర అన్యాయం జరగబోతుందని తెలిపారు. కుటుంబాలకు దూరంగా ఉంటూ విధులు నిర్వహించడం వల్ల మహిళా ఉపాధ్యాయులు తీవ్ర కష్టాలను అనుభవిస్తు న్నారని పేర్కొన్నారు. అందువల్ల వారిని స్థానిక జిల్లాలకు పంపి తమ కుటుంబాల ఆవేదనను తీర్చాలనీ, పిల్లలకు సంతోషాన్ని ప్రసాదించాలని కోరారు.

జీఓ 60 ప్రకారం యూనివర్సిటీల్లో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలివ్వాలి

తెలంగాణ యూనివర్సిటీస్ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ డిమాండ్

- సీఎస్ శాంతి కుమారికి వినతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాల జీఓ 60 ప్రకారం అన్ని యూనివర్సిటీల్లోనూ కనీస వేతనాలివ్వాలని తెలంగాణ యూనివర్సిటీస్ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి ఆ సంఘం గౌరవాధ్యక్షులు జె.వెంకటేశ్, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మెట్టురవి, వి.నారాయణ వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలోని 18 యూనివర్సిటీల్లో పనిచేస్తున్న 10 వేల మంది టైమ్ స్కేల్, డైలీవేజ్, ఎన్ఎంఆర్, కంటింజెంట్, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ తదితర నాన్‌టీచింగ్ సిబ్బంది సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఎనిమిదేండ్లుగా వారికి కనీస వేతనాలతో సహా ఏ చట్టబద్ధ హక్కులు కూడా అమలు కావట్లేదనీ, కనీసం జాబ్‌చార్టు కూడా లేదనే విషయాన్ని సీఎస్ దృష్టికి తీసుకెళ్లారు. మూడేండ్లుగా ఏజెన్సీల ద్వారానే నియామకాలు జరుగుతున్నాని చెప్పారు. ఇచ్చే అరకొర వేతనాల్లోనూ ఏజెన్సీలు పర్సంటేజీలు తీసుకుంటూ కార్మికుల జీతాల్లో కోతలు విధిస్తున్నాయని వాపోయారు. పది గంటలు పనిచేయిస్తున్నారనీ, మహిళా ఉద్యోగులను కొన్ని చోట్ల వేధిస్తున్నారని తెలిపారు. ఓయూలో టైం స్కేలు (గ్రూపు-డి ఉద్యోగికి రూ.31 వేలు ఇస్తుండగా...అదే శాతవాహన వర్సిటీలో రూ.26వేలు ఇస్తున్నారన్నారు. హాస్టళ్లలో పనిచేసే వంట మనుషులకు రూ.10వేలు, హెల్పర్లకు రూ.8వేలు, అటెండర్లకు రూ.16వేలు, గార్డెన్ వర్కర్లకు రూ.13 వేలు ఇస్తున్న తీరును వివరించారు. యూనివర్సిటీల్లో నాన్ టీచింగ్ డైలీవేజ్, ఎన్ఎంఆర్, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ తదితర సిబ్బందికి రెగ్యులర్ ఉద్యోగులకు ఇస్తున్న మూల వేతనాన్ని కనీస వేతనంగా చెల్లించేలా ఆదేశాలివ్వాలని విజ్ఞప్తి చేశారు. పదేండ్ల సర్వీస్ దాటిన వారిని టైం స్కేల్ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. ఈపీఎఫ్, ఈఎస్ఐని అన్ని యూనివర్సిటీల్లోనూ అమలు చేయాలని విజ్ఞప్తిచేశారు. కాంట్రాక్టర్ మారితే సిబ్బందిని తగ్గించే విధానాన్ని మానుకోవాలన్నారు. రిటైర్డయిన సిబ్బందికి రూ.5 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని విన్నవించారు. గుర్తింపు కార్డులివ్వాలనీ, బస్సుపాస్ సౌకర్యం కల్పించాలని కోరారు. గ్రాట్యుటీ, బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళా ఉద్యోగులకు 6 నెలల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

పలు పద్దులకు శాసనసభ ఆమోదం

హైదరాబాద్:పలు పద్దులకు రాష్ట్ర శాసనసభ శుక్రవారం ఆమోదం తెలిపింది. పురపాలక, విద్య, ఐటీ, దేవాదాయ, కార్మిక, పరిశ్రమలు, సమాచార, పౌరసంబంధాలశాఖలకు సంబంధించిన పద్దులపై చర్చ అనంతరం సంబంధిత మంత్రులు సమాధానాలిచ్చారు.

అటవీ కళాశాల, పరిశోధన సంస్థలో పీహెచ్‌డీ

- బ్రోచర్ విడుదల చేసిన మంత్రి ఎ.ఇంద్రకరణ్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్ శివారు ములుగులోని అటవీ కళాశాల, పరిశోధన సంస్థలో పీహెచ్‌డీ చేసే అవకాశం కల్పించనున్నట్టు అటవీ, పర్యావరణ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ప్రకటించారు. శుక్రవారం అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో దానికి సంబంధిత బ్రోచర్‌ను మంత్రి ఆవిష్కరించారు.

సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో బీఎస్సీ ఫారెస్ట్ కోర్సుతో ప్రారంభమైన కళాశాలలో పీహెచ్‌డీ కోర్సును కూడా ప్రవేశపెట్టడం సంతోషదాయకమని అన్నారు. అటవీ విద్యలో దేశంలోనే ప్రఖ్యాత సంస్థగా ఆ కళాశాల నిలవటం గర్వకారణమనిఅన్నారు. త్వరలోనే అది పూర్తి స్థాయి యూనివర్సిటీ హోదా పొందబోతున్నదని చెప్పారు. కళాశాల డీన్ ప్రియాంక వర్గీస్ మాట్లాడుతూ ..అక్కడ చదివిన విద్యార్థులు అటవీ విద్యలో సాంకేతిక నిపుణులుగా ఎదగటంతో పాటు, దేశ స్థాయి పోటీ పరీక్షల్లో కూడా రాణించటం గొప్ప విషయమన్నారు. సిల్వికల్చం "-అగ్రోఫారెస్ట్రీ, ఫారెస్ట్ బయోలజీ - ట్రీ ఇంప్రూమెంట్, ఫారెస్ట్ రిసోర్స్ మేనేజ్ మెంట్, ఫారెస్ట్ ప్రొడక్ట్స్ యుటిలైజేషన్ ఇలా నాలుగు విభాగాల్లో ప్రత్యేక అధ్యయనానికి వీలుగా పీహెచ్‌డీ కార్యక్రమం ప్రారంభం కానున్నదని తెలిపారు. కార్యక్రమంలో పీసీసీఎఫ్, హెచ్ఓఎఫ్ఎఫ్ ఆర్ఎం.డోబ్రియాల్, పీసీసీఎఫ్ (ఎఫ్ఏసీ) ఎంసీ.పర్గెయిన్, ఫారెస్ట్ కాలేజీ జాయింట్ డైరెక్టర్ పీ.శ్రీనివాసరావు, డిప్యూటీ డైరెక్టర్ ఏ.వెంకటేశ్వర్లు, ఫ్యాకల్టీ డాక్టర్ శ్రీధర్, డాక్టర్ రీజా, తదితరులు పాల్గొన్నారు.

సర్కారు బడుల్లో తగ్గిన విద్యార్థులు

- గతేడాది కంటే తగ్గిన 1.80 లక్షల మంది
- మన ఊరు-మనబడి, ఆంగ్ల మాధ్యమంతో ప్రయోజనం అంతంతే

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతున్నది. ప్రస్తుత విద్యాసంవత్సరంలో సర్కారు బడుల్లో గతేడాది కంటే 1,80,697 మంది తగ్గడమే ఇందుకు నిదర్శనం. 2020-21 విద్యాసంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో 27,99,719 మంది చేరితే 2021-22 విద్యాసంవత్సరంలో 30,78,189 మంది విద్యార్థులు ప్రవేశం పొందారు. అంటే సర్కారు బడుల్లో 2,78,470 మంది అధికంగా చేరడం గమనార్హం. అప్పుడు కరోనా కారణంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చేరేందుకు మొగ్గు చూపారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో 28,97,492 మంది విద్యార్థులు ప్రవేశం పొందారు. అంటే గత విద్యాసంవత్సరం కంటే ప్రస్తుత విద్యాసంవత్సరంలో సర్కారు బడుల్లో 1,80,697 మంది విద్యార్థులు తగ్గారు. ప్రయివేటు పాఠశాలల్లో 2020-21 విద్యాసంవత్సరంలో 32,52,588 మంది, 2021-22 విద్యాసంవత్సరంలో 28,67,895 మంది విద్యార్థులు చేరారు. గత విద్యాసంవత్సరంలో ప్రయివేటు బడుల్లో 3,84,693 మంది విద్యార్థులు తగ్గారు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో 30,58,634 మంది విద్యార్థులు ప్రవేశం పొందారు. అంటే గత విద్యా సంవత్సరం కంటే ఈ విద్యా సంవత్సరంలో ప్రయివేటు పాఠశాలల్లో 1,90,739 మంది విద్యార్థులు అధికంగా చేరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మన ఊరు-మనబడి పథకాన్ని ప్రవేశపెట్టింది.

మొదటి దశలో 9,123 బడుల్లో రూ.3,497 కోట్లతో 12 రకాల మౌలిక వసతులను కల్పిస్తున్నది. ఇంకోవైపు ఒకటి నుంచి ఎనిమిదో తరగతి వరకు ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టింది. అయినా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు తగ్గడం ఆందోళన కలిగిస్తున్నది. గత విద్యాసంవత్సరంలో 30,154 ప్రభుత్వ, 11,238 ప్రయివేటు కలిపి మొత్తం 41,392 పాఠశాలల్లో 59,46,084 మంది విద్యార్థులు ప్రవేశం పొందారు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో 30,203 ప్రభుత్వ, 11,067 ప్రయివేటు కలిపి మొత్తం 41,270 బడుల్లో 59,56,126 మంది విద్యార్థులు చదువుతున్నారు.

ఎన్నికల ముందే సీబీఐ, ఈడీలొస్తాయ్..

- మోడీ ప్రభుత్వం ఇక ఇంటికే
- ఆదానీ కుంభకోణంపై జాయింట్ పార్లమెంట్ కమిటీ వేయండి
- భావసారూప్యపార్టీలను ఏకం చేస్తాం
- చెన్నై చర్చా కార్యక్రమంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఎన్నికలకు ముందే ఆయా రాష్ట్రాల్లో ప్రతిపక్ష పార్టీల సభ్యులపై సీబీఐ, ఈడీ దాడులు చేయించి భయపెట్టడం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎద్దేవా చేశారు. ప్రధాని మోడీ ఆదేశాల మేరకు తనతో పాటు బీఆర్ఎస్‌పార్టీకి చెందిన నలుగురు ఎంపీలు, ఐదుగురు మంత్రులు, పలువురు ఎమ్మెల్యేల ఇండ్లకు సీబీఐ, ఈడీ వచ్చాయన్నారు. తాను ఏ తప్పు చేయలేదనీ, మెజారిటీ ప్రతిపక్ష నాయకులు సైతం ఎలాంటి తప్పు చేయలేదని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. హామీలను అమలుచేయడంలో విఫలమై, మన దేశం పేరుని అంతర్జాతీయ స్థాయిలో మసకబారేందుకు కారణమైన బీజేపీకి 2024 లో గెలిచే అవకాశాలు ఎంత మాత్రమూ లేవని నొక్కిచెప్పారు. దేశవ్యాప్తంగా భావసారూప్యత ఉన్న ప్రతిపక్ష పార్టీలను ఐక్యం చేసేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని తెలిపారు. శుక్రవారం తమిళనాడు రాష్ట్ర రాజధాని చెన్నైలో '2024 ఎన్నికలు- ఎవరు విజయం సాధిస్తారు?' అనే అంశంపై ఒక ప్రముఖ ఆంగ్ల పత్రిక నిర్వహించిన చర్చా కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. పారదర్శకత, నిబద్ధతతో కూడిన పాలన అందిస్తామంటూ అధికారంలోకి వచ్చిన బీజేపీ వాటిని ఎక్కడా పాటించలేదని విమర్శించారు. 2014లో 11.47 కోట్ల మందికి పీఎం కిసాన్ పథకాన్ని ప్రారంభించి ఈ ఏడాది కేవలం 3.80 కోట్ల మంది రైతులకే ఇచ్చారని వివరించారు. ఈ ఏడాది కూడా 11 కోట్ల మంది రైతులకు పథకం అమలు చేయబోతున్నామంటూ పార్లమెంట్ సాక్షిగా మోడీ అబద్ధాలు చెప్పారని విమర్శించారు. నిజామాబాద్ పార్లమెంట్ స్థానం పరిధిలోనే 50 వేల మందికిపైగా రైతులను కేంద్ర కిసాన్ పథకం నుంచి తొలగించిన తీరును వివరించారు. దేశవ్యాప్తంగా 8 కోట్ల కుటుంబాలకు తాగునీరు ఇస్తున్నామని చెప్పిన మోడీ...అదే రాజ్యసభలో 11 కోట్ల కుటుంబాలకు ఇస్తున్నామని అసత్యాలు చెప్పారని విమర్శించారు. పార్లమెంటులో గంటన్నర సేపు ప్రసంగించిన ప్రధాని మోడీ.. అదానీ కుంభకోణం పై ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. బీజేపీ ప్రభుత్వం ఎలాంటి అవినీతి, అక్రమాలకు పాల్పడకపోతే జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఎందుకు వేయడం లేదని నిలదీశారు. అక్రమాలకు పాల్పడ్డ కంపెనీని ఎందుకు రక్షిస్తున్నారని ప్రశ్నించారు. రైతుల ఆదాయం రెట్టింపు, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీలు ఏమయ్యాయని మోడీ సర్కారును నిలదీశారు.

సినీనటుడు అర్జున్ కట్టించిన ఆలయ సందర్శన

చెన్నై పర్యటన సందర్భంగా సినీహీరో అర్జున్ నిర్మించిన హనుమాన్ దేవాలయాన్ని కవిత సందర్శించారు. అర్జున్ దంపతులు ఆమెకు స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. తమిళనాడు ప్రజలు తమ సంస్కృతి భాష చరిత్ర వారసత్వం పట్ల గర్వంగా ఉంటారని, ప్రతి ఒక్కరికీ ఆ గౌరవభావం ఉండాలని ఆమె అన్నారు. దేశంలోనే అతిపెద్ద హనుమాన్ ఆలయాన్ని కట్టిన అర్జున్‌ను ఈ సందర్భంగా కవిత అభినందించారు.

రజక వృత్తిదారుల సంక్షేమానికి తక్కువ నిధులు.. బడ్జెట్‌ను సవరించాలి

- రజక వృత్తిదారుల సంఘం డిమాండ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర బడ్జెట్‌లో రజక వృత్తిదారుల సంక్షేమానికి తగిన నిధులు కేటాయించలేదనీ, అందువల్ల కేటాయింపుల్ని సవరించాలని రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉచిత విద్యుత్ కోసం రజక ఫెడరేషన్ బడ్జెట్ నుండి కాకుండా ప్రత్యేకంగా ఇతర వర్గాలకు కేటాయించిన విధంగా సబ్సిడీ లాగా ప్రభుత్వమే భరించాలని కోరారు. ఆధునిక దోబీఘాట్ల కోసం ప్రత్యేకంగా నిధులు ఇవ్వాలని కోరారు. గతేడాది కేటాయించిన నిధులు రూ:53 కోట్ల నిధులు ఎందుకు ఖర్చు చేయలేదో చెప్పాలని ప్రశ్నించారు. గతేడాది బడ్జెట్‌ను కూడా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల అనేక జిల్లాల్లో విద్యుత్ ప్రమాదాల వల్ల, ఇస్త్రీ దుకాణాలు కాలిపోయి వృత్తిదారులు ఆర్థికంగా నష్టాలకు గురయ్యారని తెలిపారు. వారందరినీ ఆర్థికంగా ఆదుకోవాడానికి బీమా తరహాలో ఆర్థిక పథకం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో రజక వృత్తిదారుల సంక్షేమానికి వెలువడిన అన్ని రకాల జీ.వోలని తెలంగాణ ప్రభుత్వానికి అనువదించి అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లోనే రజకుల సామాజిక భద్రతకు ప్రత్యేక చట్టం చేయాలని కోరారు.

కేసీఆర్ పాలనలో.. సంక్షోభంలో విద్యుత్ సంస్థలు

- 2003 నాటి కరెంట్ ఉద్యమాన్ని 2023లోనూ చేపట్టాలి..
- విద్యుత్ ఉద్యమంలో మాతో కమ్యూనిస్టు సోదరులు కలిసి రావాలి..
- 'హాత్ సే హాత్ జోడో' యాత్రలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్‌పై ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావువి ఆడంబరపు ప్రకటనలు తప్ప ఆచరణ లేదని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి విమర్శించారు. యూనిట్ రూ.2.60 చొప్పున కొనుగోలు చేసే అవకాశం ఉన్నా రూ.15కు కొనుగోలు చేసి దానిలో 50 శాతం మెక్కి విద్యుత్ సంస్థలను నిర్వీర్యం చేశారని విమర్శించారు. విద్యుత్ సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.20వేల కోట్ల మొండిబకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ అక్రమ దోపిడీలు, వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ కోసం తమతో కలిసి కమ్యూనిస్టులు ఆందోళనకు రావాలని కోరారు. 'హాత్ సే హాత్ జోడో' యాత్రలో భాగంగా మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ శివారు లచ్చతండాలో బస చేసిన టీపీసీసీ అధ్యక్షులు శుక్రవారం ఖమ్మం జిల్లా కామేపల్లి మండలంలో యాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వట్టినాగులపల్లి, తెల్లాపూర్, మియాపూర్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లోని పలు భూముల కుంభకోణాలపై సిట్టింగ్ జడ్జితో 'డ్రామా'రావు విచారణకు సిద్ధమా? అని కేటీఆర్‌ను ఉద్దేశించి సవాల్ విసిరారు. మహబూబాబాద్ ఎంపీ కవిత రూ.500 కోట్ల భూకుంభకోణాన్ని ప్రస్తావించారు.

2003 తరహాలోనే విద్యుత్ కోతలు..

ఉమ్మడి రాష్ట్రంలో 2003కు ముందు విద్యుత్ కోతలు, సంక్షోభం ఉన్నట్టే.. 2023లోనూ అదే పరిస్థితి ఉందని రేవంత్‌రెడ్డి అన్నారు. ఆనాడు బషీర్‌బాగ్ విద్యుత్ ఉద్యమంతో ప్రభుత్వం కుప్పకూలిందన్నారు. వ్యవసాయానికి రోజుకు పగలు 9 గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను నాటి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందన్నారు. నాడు టైం ప్రకారం కచ్చితంగా కరెంట్ వచ్చేదని, నేడు ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో కూడా తెలియని పరిస్థితి నెలకొందని విమర్శించారు. కేసీఆర్ ధనదాహంతో విద్యుత్ కొనుగోళ్లలో చేసిన అక్రమాల ఫలితంగా ట్రాన్స్‌కో, జెన్‌కోలు రూ.60వేల కోట్లు అప్పుల్లో కూరుకుపోయాయని తెలిపారు. గుజరాత్ కంపెనీ నుంచి రూ.వెయ్యి కోట్ల లంచం తీసుకుని కాలం చెల్లిన సబ్‌క్రిటికల్ టెక్నాలజీని కొనుగోలు చేశారని, ఫలితంగా రూ.10వేల కోట్ల భారం ట్రాన్స్‌కో, జెన్కో, డిస్కాంలపై పడిందన్నారు. యాదాద్రి పవర్‌ప్లాంట్ టెండర్ లేకుండా బీహెచ్ఈఎల్‌కు ఇచ్చి, సొంత కాంట్రాక్టర్‌కు సివిల్ వర్క్ పనులు అప్పగించారని తెలిపారు. ఐఏఎస్‌లు నిర్వహించాల్సిన బాధ్యతలను స్థాయి, అనుభవం లేని రిటైర్డ్ చిరు ఉద్యోగులు ప్రభాకర్‌రావు, రఘుమారెడ్డి, గోపాలరావు వంటి వారికి అప్పగించారని ఆరోపించారు. యాదాద్రి, భద్రాద్రి పవర్‌ప్లాంట్‌ల నిర్మాణంతో పాటు 2014 నుంచి ఇప్పటి వరకు జరిగిన విద్యుత్ కొనుగోళ్లపై విచారణ చేయించాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఎవరూ ఏసీడీ చార్జీలు కట్టవద్దని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వాటిని రద్దు చేస్తుందన్నారు. శాసనసభ పక్ష నేతగా ఉన్న మల్లు భట్టివిక్రమార్క అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో యాత్రకు హాజరుకాలేకపోయారని తెలిపారు.

SAMPRE NUTRITIONS LIMITED

CIN No.: L15499TG1991PLC013515
Regd Office: Plot No. 133, Industrial Estate, Medchal - 501401, Telangana.
www.sampreltd.com Email: gurbani@gurbanigroup.in

31 డిసెంబర్, 2022 ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు ఆడిట్‌చేయని (స్టాండ్అలోన్) ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం (రూ.లక్షల్లో)

SALES UP BY 59%

PROFITS UP BY 65.70%

క్ర.సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం (ఆడిట్‌చేయనివి) 31.12.2022	ముగిసిన త్రైమాసికం (ఆడిట్‌చేయనివి) 30.09.2022	ముగిసిన 9 నెలలకు (ఆడిట్‌చేయనివి) 31.12.2022	ముగిసిన 9 నెలలకు (ఆడిట్‌చేయనివి) 31.12.2021	ముగిసిన సంవత్సరం (ఆడిట్‌చేసినవి) 31.03.2022
1.	ఆపరేషన్‌ల నుండి మొత్తం ఆదాయం (నికర)	927.86	797.17	2545.11	1601.41	2430.31
2.	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	33.63	24.70	91.72	81.68	37.23
3.	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు / లేదా అసాధారణ ఐటంల తరువాత)	33.63	24.70	91.72	81.68	37.23
4.	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	16.66	28.86	78.91	47.62	30.79
5.	కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	16.66	28.86	78.91	47.62	30.79
6.	ఈక్విటీ వాటా మూలధనం	687.00	482.00	687.00	482.00	482.00
7.	ఇతర ఈక్విటీ	-				627.05
8.	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున)					
	బేసిక్	0.24	0.60	1.15	0.99	0.64
	డైల్యూటెడ్	0.18	0.60	0.83	0.99	0.64

గమనికలు:
1. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీతో దాఖలు చేయబడిన 31 డిసెంబర్, 2022తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక నమూనాకి పై పేర్కొన్న వాటికి సారాంశం. ఆడిట్‌చేయని త్రైమాసికం ఆర్థిక ఫలితాల పూర్తి ఫార్మాట్ వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్: (www.bseindia. com) పై అందుబాటులో ఉంటాయి.
2. త్రైమాసిక కాలంలో మినహాయింపుగల మరియు అసాధారణ ఐటంలు లేవు.

For Sampre Nutritions Limited
సం/-
బ్రహ్మ గుర్బాని
మేనేజింగ్ డైరెక్టర్

తేది: 09-02-2023
ప్రదేశం: మేడ్చల్

ఆంధ్రప్రదేశ్ టన్నెరీస్ లిమిటెడ్

రిజిష్టర్డు ఆఫీస్: లెదర్ కాంప్లెక్స్ ఏరియా, నెల్లిమెర్ల, విజయనగరం జిల్లా, ఆంధ్రప్రదేశ్-535 217
CIN: L19110AP1974PLC001711, Email: csaptl12@gmail.com
Tel No: 022-24934923, Fax No: 022-24934924, Website: www.aptl.net.in

31 డిసెంబర్, 2022తో ముగిసిన త్రైమాసికం & తొమ్మిది నెలలకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక (రూ.లక్షల్లో ఇపిఎస్ మినహా)

క్ర.సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.12.2022 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 30.09.2022 (ఆడిట్‌చేయనివి)	సంవత్సరం నుండి తేది 31.12.2022 (ఆడిట్‌చేయనివి)	సంవత్సరం నుండి తేది 31.12.2021 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన సంగనికి 31.03.2022 (ఆడిట్‌చేసినవి)
1	ఆపరేషన్‌ల నుండి పూర్తి ఆదాయం (నికర)	2.10	-	3.60	3.00	5.00
2	పన్ను తరువాత సాధారణ కార్యకలాపాల నుండి నికర లాభం(+)/ (నష్టం)(-)	(2.11)	(6.75)	(14.29)	(14.60)	(18.71)
3	పూర్తి ఇతర సమగ్ర ఆదాయం/ (నష్టం)-నికర	(0.89)	(0.88)	(2.65)	(1.19)	(1.59)
4	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.10/- చొప్పున)	220.84	220.84	220.84	220.84	220.84
5	గత అకౌంటింగ్ సంవత్సరం యొక్క బ్యాలెన్స్ షీట్ ప్రకారము రివ్యాల్యూవేషన్ రిజర్వు మినహాయించి రిజర్వులు	(1225.81)	(1222.83)	(1225.81)	(1204.37)	(1208.88)
6	వాటా ఒక్కింటికి రాబడి (ఈపిఎస్) (అసాధారణ ఐటంలకు ముందు) (రూ. 10/- చొప్పున-వార్షికం కానిది): (ఎ) బేసిక్ : (బి) డైల్యూటెడ్ :	(0.14)	(0.35)	(0.77)	(0.71)	(0.92)
7	వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంల తరువాత) (రూ.10/- చొప్పున)- వార్షికం కానిది: (ఎ) బేసిక్ : (బి) డైల్యూటెడ్ :	(0.14)	(0.35)	(0.77)	(0.71)	(0.92)

గమనికలు:
1. పై ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 10.02.2023న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
2. సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలు చేయబడిన త్రైమాసికం/ వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నవి. త్రైమాసికం/ వార్షిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజీ వెబ్‌సైట్: www.bseindia.com పై అందుబాటులో ఉన్నాయి.

బోర్డు ఆదేశాల మేరకు
ఆంధ్రప్రదేశ్ టన్నెరీస్ లిమిటెడ్ తరపున
నరసింహా రెడ్డి అక్కినేని
పూర్తికాలిక డైరెక్టర్ మరియు సిఎఫ్ఓ
DIN- 09435476

ప్రదేశం: ముంబయి
తేది: 10.02.2023

ICICI Bank

బ్రాంచ్ ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, పుష్పమంగళం ఎస్టేట్, ఎన్‌హెచ్ బై పాస్ రోడ్, ఎడపల్లి, కొచ్చిన్-682024

సెక్యూర్డు అసెట్ అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన- టెండరు మరియు వేలం

(రూల్ 8(6) నియమం చూడండి)

స్థిరాస్తుల అమ్మకం కొరకు ప్రకటన

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్), రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు ప్రొవిజన్‌తో చదవగల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటర్‌కు తాకట్టుపెట్టిన/ చార్జ్‌చేసిన దిగువ వివరించి స్థిరాస్తిని ఐసిఐసిఐ బ్యాంక్ యొక్క అధీకృత అధికారిచే **భౌతికంగా స్వాధీనంలోకి తీసుకోబడినది**, అవి దిగువ వివరాల ప్రకారం 'ఎక్కడ ఎలా ఉన్నది మరియు అక్కడ అలాగే" ప్రతిపాదికన విక్రయించబడును.

క్ర.సం.	రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు)/ హామీదారుల పేరు/ రుణ ఖాతా నెం.	తెలిసిన రుణ భారాలతో సెక్యూర్డు అసెట్స్ యొక్క వివరాలు, ఏవైనా ఉన్నవో	బాకీపడిన మొత్తం	రిజర్వ్ ధర / ధరావత్తు	ఆస్తి తనిఖీచేయు తేది & సమయం	ఇ-వేలం తేది & సమయం
(A)	(B)	(C)	(D)	(E)	(F)	(G)
1.	శ్రీ రాజేష్ కుమార్ మధుసూదన్ (రుణగ్రహీత) శ్రీమతి గీత రాజేష్ (సహ-రుణగ్రహీత) రుణ ఖాతా నెం. LBCOC00003372132	ఏ 5 బిహెచ్‌కె ఇల్లు, 1800చ.అ.ల నిర్మితమైన ఏరియాతో, 8.0937 ఎకరాలు (20 సెంట్లు), ఆర్ సర్వే నెం.66/7, వివట్టామ్ గ్రామం, త్రిసూర్ తాలుకా, త్రిసూర్ జిల్లా-680592	రూ. 2,35,45,397/- (06 ఫిబ్రవరి, 2023 నాటికి)	Rs. 1,78,20, 000/- / Rs. 17,82,000/-	24 ఫిబ్రవరి, 2023న ఉ.10గం.ల నుండి మ.2.00 గం.ల వరకు	07 మార్చ్, 2023న మ.12.30 గం.ల నుండి 01.30గం.ల వరకు.

ఆన్‌లైన్ వేలం అనునది మా ఇ-వేలం ఏజెన్సీ మెసర్స్ నెక్స్‌జెన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (యూఆర్ఎల్ లింక్-https://disposalhub.com) పై నిర్వహించబడును. తాకట్టుదారులు/నోటీసీలకు తదుపరి వడ్డీతో పూర్తి బకాయిలను **మార్చ్ 06, 2023న సా.4.00గం.లకు** ముందుగా చెల్లింపుకు చివరి అవకాశం ఇవ్వబడినది, లేనిచో ఈ సెక్యూర్డు అసెట్ షెడ్యూలు ప్రకారం విక్రయించబడును.

నిర్దిష్ట బిడ్డరుదారులు ధరావత్తు (ఈఎండి)ను డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) (కాలమ్ ఇ రిఫర్ చేయండి) **మార్చ్ 06, 2023న సా.4.00గం.లకు** లేదా ముందుగా **ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, పుష్పమంగళం ఎస్టేట్, ఎన్‌హెచ్ బై పాస్ రోడ్, ఎడపల్లి, కొచ్చిన్-582024** వారికి సమర్పించాలి మరియు ఆ తరువాత వారు ఈఎండి చెల్లింపు రుజువుకు బ్యాంకు అక్నాలెడ్జ్‌మెంట్ డిడి స్కాన్ ఇమేజ్‌తోసహా **మార్చ్ 06, 2023న సా.5.00గం.లకు** లేదా ముందుగా పై పేర్కొన్న వెబ్‌సైట్ ద్వారా మాత్రమే వారి ఆఫర్‌ను దాఖలు చేయాలి. దయచేసి గమనించాలి, నిర్దిష్ట బిడ్డరుదారులు వెబ్‌సైట్ ద్వారా వారి ఆఫర్‌ను దాఖలు చేయనియెడల, అపుడు టెండరు పత్రాల సంతకంచేసిన కాపీని **మార్చ్ 06, 2023న సా.5.00గం.లకు** లేదా ముందుగా **ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, పుష్పమంగళం ఎస్టేట్, ఎన్‌హెచ్ బై పాస్ రోడ్, ఎడపల్లి, కొచ్చిన్-582024** వారికి సమర్పించాలి. ధరావత్తును కొచ్చిన్ వద్ద చెల్లించబడునట్లు **'ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్'** వారిపేరున జాతీయ/ షెడ్యూల్డ్ బ్యాంకు నుండి డిడి/పిఓను తీయాలి.

తనిఖీ, వేలం యొక్క నియమ నిబంధనలు లేదా టెండర్లు దాఖలుకు సంబంధించిన ఏదేని తదుపరి స్పష్టీకరణలకు సంబంధించి దయచేసి **ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్** వారిని **8138023587/ 9004474395** పై సంప్రదించండి.

దయచేసి గమనించాల్సిందేమనగా మార్కెటింగ్ ఏజెన్సీలు **1. మెసర్స్ నెక్స్‌జెన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్** లు ఈ ఆస్తి అమ్మకాన్ని సులభతరం చేయుటకు కూడా నియమించబడినది.

ఎటువంటి కారణాలు తెలుపకుండానే ఏదేని లేదా అన్ని బిడ్లను తిరస్కరించు అధికారం అధీకృత అధికారికి ఉంది.

అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనల కొరకు దయచేసి దర్శించండి: www.icicibank.com/n4p4s

తేది: ఫిబ్రవరి 10, 2023
ప్రదేశం: హైదరాబాద్

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank

బ్రాంచ్ చిరునామా: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్ళి హొసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

ఏదైతే, దిగువ సంతకందారుడు ICICI బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.

రుణగ్రహీత పొందిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి జరుపుకోవచ్చును

క్ర.సం.	రుణగ్రహీత పేరు/ లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి వివరణ/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	ఎస్.రాజేంద్రప్రసాద్ / కందుకూరి వైష్ణవి/ LBHYD00005209960	ఆస్తికి సంబంధించి పాక్షికంగా నిర్మాణం పూర్తయిన నివాసం యొక్క నెం.329 దక్షిణ భాగం(విస్తీర్ణం 66.67చ.గ.) ప్లాట్ నెం.330 ఉత్తర భాగం(విస్తీర్ణం 66.67చ.గ.) దీని యొక్క ప్లింత్ ఏరియా 1000 చ.అ. ఆర్సీసీతో కూడిన నిర్మాణం, సర్వే నెంబర్లు 81&82, మొత్తం విస్తీర్ణం 133.34చ.గ. లేదా 111.47చ.మీ. మేడిపల్లి గ్రామం, పీర్జాదిగూడ మున్సిపాలిటీ, మేడిపల్లి మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ఎస్ఆర్‌ఓ. పరిధి, నారపల్లి, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మరియు దీని యొక్క హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.329 ఉత్తర భాగం, దక్షిణం: ప్లాట్ నెం.330 దక్షిణ భాగం, తూర్పు: ప్లాట్ నెంబర్లు 324 మరియు 323, పడమర: 26'వెడల్పు రోడ్డు./ లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్న తేది:06-02-2023.	27.09.2022 Rs. 47,53,060.00/-	హైదరాబాద్
2.	ఆదిత్య దీకొండ/ కొండూరు నివేదిత/ LBHYD00002894673	షెడ్యూల్ "1" ఆస్తికి సంబంధించి ఖాళీ స్థలం యొక్క విస్తీర్ణం 5443.7చ.గ. లేదా 4503.93చ.మీ. సర్వే నెంబర్లు 71,72,73& 74, నెక్నంపూర్ గ్రామం& జిపి, రాజేంద్రనగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం మరియు దీని యొక్క హద్దులు: ఉత్తరం: 40'-0" రోడ్డు మరియు సర్వే నెంబర్ 71, దక్షిణం: సర్వే నెం.74, తూర్పు: సర్వే నెం.71, పడమర: 40'-0" వెడల్పు రోడ్డు. షెడ్యూల్-2: ఆస్తికి సంబంధించి పాక్షికంగా నిర్మాణం పూర్తయిన రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.317 (ఈస్ట్ ఫేసింగ్) మూడో అంతస్తు, "హాల్ మార్క్ గార్డెనియా" భవనం, విస్తీర్ణం 1712.00 చ.అ. (కామన్ ఏరియాతో కలుపుకొని) కారు పార్కింగ్‌తో పాటుగా స్టిల్ట్ ఫ్లోర్ మరియు అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 63.13చ.గ. పూర్తి విస్తీర్ణం 5443.7చ.గ. సర్వే నెంబర్లు 71,72,73& 74, నెక్నంపూర్ గ్రామం& జిపి, రాజేంద్రనగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం మరియు దీని యొక్క హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై& ఫ్లాట్ నెం.316, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై/ లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్న తేది:06-02-2023.	15.09.2022 Rs. 38,11,791.00/-	హైదరాబాద్

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్టయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులను విక్రయించబడును.

తేది:10, ఫిబ్రవరి, 2023
ప్రదేశం: హైదరాబాద్

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

homefirst — We'll take you home

CIN:L65990MH2010PLC240703, Website: homefirstindia.com
Phone No.: 180030008425 Email ID: loanfirst@homefirstindia.com

డిమాండ్ నోటీసు (సెక్షన్ 13(2) ప్రకారం)

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న రుణగ్రహీత దిగువ పేర్కొన్న షెడ్యూల్ ఆస్తిని తనఖాపెట్టి రుణ సదుపాయాన్ని పొందారు మరియు మీరు అనగా దిగువ పేర్కొన్న రుణ అకౌంట్‌కు సంబంధించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీత హామీదారుడుగా నిలిచారు. సదరు రుణానికి సంబంధించి బకాయిలను తిరిగి చెల్లించకపోవడం కారణంగా మీ యొక్క ఖాతాను నాన్ పెర్ఫామింగ్ అసెట్ (ఎన్‌పిఎ)గా **03-02-2023** తేదీన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002(సర్ఫేసి యాక్ట్)లోని నిబంధనల ప్రకారం వర్గీకరించడం జరిగింది. మేము అనగా హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ సర్ఫేసి యాక్ట్‌లోని సెక్షన్ 13(2)తో పాటు చదవదగిన సెక్షన్ 13(13) ప్రకారం తమరు ఇచ్చిన చిరునామాకు డిమాండ్ నోటీసు జారీ చేయడం జరిగింది. బకాయిలను తిరిగి చెల్లించకపోవడం కారణంగా **06-02-2023** తేదీన నోటీసులు పంపించడం జరిగింది. సర్ఫేసి యాక్ట్‌లోని సెక్షన్ 13(2)లోని మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్3(1) లోని నిబంధనలకు అనుగుణంగా ప్రస్తుత నోటీసును జారీ చేయుచున్నాం.

క్ర.సం.	అకౌంట్ పేరు మరియు చిరునామా, రుణగ్రహీత(లు) & హామీదారుడు(లు)	ఎన్‌ఫోర్స్ చేయాల్సిన సెక్యూరిటీ	డిమాండ్ నోటీసు పంపిన తేదీ నాటికి బకాయి ఉన్న మొత్తం, భవిష్య వడ్డీ మరియు ఇతర వ్యయాలు (రూ.) కలుపుకొని
1.	గాదం సంతోష్ రాజ్, గాదం రాధిక	మున్సిపల్ నివాసం యొక్క నెం.18-8-434/38, లలితా బాగ్, ఉప్పుగూడ, హైదరాబాద్, తెలంగాణ-500 053.	10,74,765
2	గిడ్డకింది వెంకటేష్, శోభ.జి	ప్లాట్ నెం.286,సర్వే నెం.35/ఏ,36/ఏ,35/ఇ,36/ఇ,35/ఇఇ, 36/ఇఇ,35/ఏ& 36/ఏఏ, ఆనంద నగర్, ఇంద్రేషం పటాన్‌చెరు మండలం, సంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-502300.	17,94,361
3	సుధాకర్ పి, పి.ధన రేఖ	ఇంటి నెం.5-42/1, నార్త్‌ఈస్ట్ పార్ట్ (అస్సెస్‌మెంట్ నెంబర్-972) తుర్కయాంజల్ గ్రామం యొక్క గ్రామ కంఠం, అబ్దుల్లాపూర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-501510.	13,66,352
4	గర్జ ప్రవీణ్, గర్జ మాధవి, గరిజె అన్నపూర్ణ, గరిజె కృష్ణ	ఫ్లాట్ నెం.102, మొదటి అంతస్తు, మున్సిపల్ నెం.6-1171/11& 12, బకారి రెసిడెన్సీ, పద్మారావు నగర్, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500025.	21,69,921
5	మౌలానా పాష ఎస్, అతియా బేగం	ప్లాట్ నెం.7, సర్వే నెం.7/ఏ/బి, 8/బి/డి, 10/డి,తొండపల్లి గ్రామం, శంషాబాద్ మండలం, హైదరాబాద్, తెలంగాణ-500052.	21,64,845
6	గుండు శ్రీనివాస్ గౌండ్, గుండు పద్మ	బ్లాక్ నెం.8, ఫ్లాట్ నెం.589/పార్ట్ (సౌత్‌వెస్ట్ పార్ట్), సర్వే నెం.305,306,308 మరియు 312/పార్ట్, బ్లాక్ నెం.8, సుభాష్ నగర్, జీడిమెట్ల గ్రామం, కుతుబుల్లాపూర్ మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-500064.	39,40,761
7	కోర్పోల్ రమేష్ గౌడ్, కోర్పోల్ లావణ్య	ఫ్లాట్ నెం.403, మూడో అంతస్తు, ప్లాట్ నెం.35,36,48,49, సర్వే నెంబర్లు 220/ఏఏ, పోతిరెడ్డిపల్లి గ్రామం, సంగారెడ్డి మండలం, తెలంగాణ-502001.	13,03,496
8	నూకలాలు శ్రీశైలం, నూకలాలు అరుణ	ఇంటి నెం.13-4-190/ఏ/1, (పాత నివాసం యొక్క నెం.13-4-190) ఉప్పర్ బస్తీ, సబ్జిమండి, హైదరాబాద్, తెలంగాణ-500006.	9,82,768
9	సోదదాసి సునీల్ కుమార్, సోదదాసి దీపన కుమారి	ఫ్లాట్ నెం.403, ఓం సాయి ఎన్‌క్లేవ్, నాలుగో అంతస్తు, మున్సిపల్ నెం.1-4-69/4/403, ప్లాట్ నెం.14, సర్వే నెం.22, బృందావన్ నగర్, హబ్సిగూడ గ్రామం, జిహెచ్ఎంసి పరిధి, ఉప్పల్ సర్కిల్, ఉప్పల్ మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-500076.	15,60,868
10	మేకల వెంకటేశ్, మేకల్ శ్యామల	ఇంటి నెం.3-45,ఉత్తర భాగం యొక్క ఓపెన్ ప్లాట్, కొండాపూర్ గ్రామం మరియు గ్రామ పంచాయతీ, ఘట్‌కేసర్ మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-501301.	3,81,159
12	కంద నాగ దుర్గ సాయి, కంద కొండబాబు, కంద సత్యం	ఫ్లాట్ నెం.202, రెండో అంతస్తు, అవని ప్రైడ్, ప్లాట్ నెం.29 మరియు 30, కెఎల్ఆర్ ప్రాపర్టీస్, సర్వే నెం.619,621 నుంచి 632,744పి నుంచి 748, మేడ్చల్ గ్రామం మరియు మున్సిపాలిటీ, మేడ్చల్ మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి, హైదరాబాద్, తెలంగాణ-501401.	24,35,519

[illegible]

ప్రదేశం: హైదరాబాద్, తెలంగాణ
తేది:11-02-2023

సం/- అధీకృత అధికారి
హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

AUROBINDO PHARMA LIMITED

(CIN - L24239TG1986PLC015190)
Regd. Office: Plot No.2, Maithrivihar, Ameerpet, Hyderabad - 500 038, Telangana, India.
Tel: +91 040 23736370 **Fax:** +91 40 23747340 **Email:** info@aurobindo.com

31 డిసెంబర్, 2022తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు స్టాండ్అలోన్/ కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక

(పూర్తి మొత్తాలు రూ.మిలియన్లలో, పేర్కొనపోతే)

క్ర.సం	వివరాలు	స్టాండ్అలోన్: ముగిసిన త్రైమాసికం 31.12.2022 ఆడిట్‌చేయనివి	స్టాండ్అలోన్: ముగిసిన 9 నెలలకు 31.12.2022 ఆడిట్‌చేయనివి	స్టాండ్అలోన్: ముగిసిన త్రైమాసికం 31.12.2021 ఆడిట్‌చేయనివి	కన్సాలిడేషన్: ముగిసిన త్రైమాసికం 31.12.2022 ఆడిట్‌చేయనివి	కన్సాలిడేషన్: ముగిసిన 9 నెలలకు 31.12.2022 ఆడిట్‌చేయనివి	కన్సాలిడేషన్: ముగిసిన త్రైమాసికం 31.12.2021 ఆడిట్‌చేయనివి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	34,322.6	92,448.4	26,230.5	64,071.3	1,83,824.2	60,022.2
2	కాలవ్యవధిలో నికర లాభం (పన్ను మరియు మినహాయింపు ఐటెంలకు ముందు)	4,044.9	7,983.2	2,424.6	6,801.1	18,824.4	7,589.9
3	పన్నుకు ముందు కాలవ్యవధిలో నికర లాభం (మినహాయింపుగల ఐటంల తరువాత)	4,044.9	7,983.2	2,424.6	6,801.1	18,824.4	7,937.8
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం (మినహాయింపుగల ఐటంల తరువాత)	2,988.2	5,856.1	2,398.1	4,910.1	14,217.4	6,042.9
5	కాలవ్యవధిలో పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు (సమీకృత లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	3,005.0	5,906.4	2,390.1	9,675.9	21,442.4	5,461.1
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.1/- చొప్పున)	585.9	585.9	585.9	585.9	585.9	585.9
7	ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల్లో చూపినట్లుగా ఇతర ఈక్విటీ (రివాల్యువేషన్ రిజర్వ్ మినహాయించి)		-			-	
8	గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా ఇతర ఈక్విటీ (రివాల్యువేషన్ రిజర్వ్ మినహాయించి)	170,587.5			245,173.9		
9	వాటా ఒక్కింటికి రాబడి రూ.1/-చొప్పున						
	(a) బేసిక్: (రూ.లో)	5.10	9.99	4.09	8.38	24.26	10.32
	(b) డైల్యూటెడ్ (రూ.లో)	5.10	9.99	4.09	8.38	24.26	10.32

గమనిక: సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజిలతో దాఖలుచేయబడిన త్రైమాసికం ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మేట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజి(లు) వెబ్‌సైట్లు అనగా www.bseindia.com, www.nseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ అనగా www.aurobindo.com నందు అందుబాటులో ఉంటాయి.

బోర్డు ఉత్తర్వుల మేరకు
Aurobindo Pharma Limited
సం/-
కె.నిత్యానంద రెడ్డి
వైస్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 09 ఫిబ్రవరి, 2023

సంపాదకీయం

ఆవుపాలే కాదు... ఓట్లు కూడా..!

"ఆవే మన జీవం! ఆవే మన దైవం! ఆవును మించిన జీవులే లేవు! ఆవు లేక నేను లేను నీవు లేవు, అసలు ఆవు లేక ఏ పదవులూ లేవు" అన్న చందంగా మారింది ఏలినవారి తీరు. ఇప్పటికే వీరికి ఈ "ఆవు జపం" ఓ అధికార సోపానంగా మారి చాలా కాలం కాగా, ఇప్పుడిది చాలదన్నట్టు దేశంలో జనమందరూ ఆవును కౌగిలించుకోవాలట! అందుకోసం ఇకపై ఫిబ్రవరి 14న

> "ఆవులనే కౌగిలించుకోవాలా? మరి కుక్కలు, పిల్లులు ఏం పాపం చేశాయి" అంటూ సామాజిక మాధ్యమాల్లో మీమ్స్ సంధించిన వ్యంగాస్త్రాలకు కొదవేలేదు. "ఆవుకు ఇష్టం లేకపోతే తన్నుద్దేమో... కౌ హగ్ డే కు కేంద్రం శిక్షణిస్తే మేలు" వంటి నెటిజన్స్ కామెంట్స్ కోకొల్లలు. రాజకీయ క్షేత్రంలోనూ విమర్శలకు తక్కువేం లేదు. "మీరు మాత్రం అదానీని కౌగిలించుకుంటూ జనాన్ని మాత్రం ఆవుల్ని కౌగిలించుకోమంటారా" అంటూ సంజయ్ రౌత్ వంటి నేతలు సూటిగానే ప్రశ్నించారు.

"లవర్స్ డే" బదులు "కౌ హగ్ డే" జరుపుకోవాలట! కావునా మనమిప్పుడు మనుషుల్ని ప్రేమించడం మానేసి కేవలం ఆవుల్ని కౌగిలించుకోవాలన్నమాట. ఇది ఏ 'పరివారం' పిలుపో అనుకుంటే పొరపాటు. సాక్షాత్తూ భారత ప్రభుత్వ జంతు సంక్షేమ శాఖ వారి ఉత్తర్వు కావడం వైచిత్రి! ఈ ఉత్తర్వులకు గల కారణం ఏలినవారి తెరచాటు సందేశమో, లేక వారి మనసెరిగి నడచుకోవాలన్న శాఖాధిపతుల తాపత్రయమో తెలియదుగానీ ఇది అధికారం దుర్వినియోగం మాత్రమే కాదు, రాజ్యాంగ విరుద్ధం కూడా. అందుకే వెల్లువెత్తిన విమర్శల ధాటికి ఏలినవారు వెనక్కు తగ్గక తప్పలేదు. బుధవారం ఉత్తర్వులు జారీ చేసిన కేంద్రం శుక్రవారం నాటికి ఉపసంహరించుకోవాల్సి వచ్చింది.

ఈ ఉపసంహరణ ఆహ్వానించదగిందే. కానీ, ఉత్తర్వులు వెలువడటమే ఆలస్యమన్నట్టుగా 'పరివారం' ఊరుకున్నారా? ఆవు మహత్యం గురించి స్తోత్రాలు మొదలుపెట్టారు. ఉత్తరప్రదేశ్ పశుసంవర్ధకశాఖ మంత్రి ధరంపాల్ సింగ్ అయితే... ఆవు పేడలో, ఆవు మూత్రంలో ఉన్న అనేకానేక ఔషధగుణాల గురించి మీడియా ముందు ఏకరువు పెట్టారు. కేవలం ఆవు స్పర్శతోనే వ్యాధులన్నిటి నుంచీ విముక్తి పొందవచ్చని సెలవిచ్చారు. చెప్పుకుంటూ పోతే ఇలాంటి ప్రవచనాలే ఇంకా అనేకానేకం...! వీరి నుండి ఇలాంటి అశాస్త్రీయ ప్రవచనాలు కొత్తేమీ కాకపోయినా, ఇప్పుడు ప్రభుత్వ శాఖలే ఇందుకు పూనుకోవడం ఆశ్చర్యం కలిగించింది. ఇది శాస్త్రీయ సమాజ నిర్మాణమనే రాజ్యాంగ లక్ష్యానికే విరుద్ధం. ఈ ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్న మరికొన్ని విషయాలను పరిశీలిస్తే ఇది మరింత స్పష్టంగా బోధపడు తుంది. వైదిక సంప్రదాయంలో గోమాతకున్న పవిత్రతను తెలియచేయడమే ఈ కార్యక్రమ లక్ష్యమని యానిమల్ వెల్ఫేర్ బోర్డు ప్రకటించడం ఇక్కడ గమనార్హం. ఇది రాజ్యం మతాతీత మైనదని చెప్పే లౌకిక సూత్రాలకే సవాలు కదా?! కాబట్టే ఇది రాజ్యాంగ ఉల్లంఘన అంటూ, ఒక మతాన్ని, ఆ మతానికి చెందిన మధ్య యుగాల నాటి సనాతన భావాలను ప్రచారం చేసే ఉద్దేశపూర్వక ప్రయత్న మంటూ విమర్శలు, నిరసనలు వెల్లువెత్తాయి. కేంద్రం నిర్ణయాన్ని తిప్పికొట్టాయి.



"ఆవులనే కౌగిలించుకోవాలా? మరి కుక్కలు, పిల్లులు ఏం పాపం చేశాయి" అంటూ సామాజిక మాధ్యమాల్లో మీమ్స్ సంధించిన వ్యంగాస్త్రాలకు కొదవేలేదు. "ఆవుకు ఇష్టం లేకపోతే తన్నుద్దేమో... కౌ హగ్ డే కు కేంద్రం శిక్షణిస్తే మేలు" వంటి నెటిజన్స్ కామెంట్స్ కోకొల్లలు. రాజకీయ క్షేత్రంలోనూ విమర్శలకు తక్కువేం లేదు. "మీరు మాత్రం అదానీని కౌగిలించుకుంటూ జనాన్ని మాత్రం ఆవుల్ని కౌగిలించుకోమంటారా" అంటూ సంజయ్ రౌత్ వంటి నేతలు సూటిగానే ప్రశ్నించారు. కేరళ చిత్రకారుడు అభిలాష్ తిరువోత్ గీసిన భావయుక్తమైన చిత్రం ఆసక్తి కలిగించగా, మరో కవి మిత్రుడు రవీంద్రుని ప్రఖ్యాత కవితా శైలిని అనుకరిస్తూ రాసిన పంక్తులు ఆలోచనలు రేకెత్తించాయి. ఇవన్నీ వివిధ వేదికలపై, వివిధ రూపాల్లో వెల్లువెత్తిన నిరసనలకు మచ్చుకు కొన్ని ఉదాహరణలు. ఇప్పటికే ఫిబ్రవరి 14 'ప్రేమికుల దినోత్సవం' రోజున పరివార్ ప్రేరేపిత మూకల ఆగడాలకు అంతూపొంతూ లేదు. అలాంటిది ఇలా అధికారిక పోటీ కార్యమానికి అవకాశమిస్తే అది ఎలాంటి దారుణాలకు దారితీస్తుందీ? అందుకే ప్రజల్లో ఇంతటి నిరసన పెల్లుబుకుతోంది. కావునే మరోసారి ఆవును పావుగా వాడుకోవాలనే వ్యూహాన్ని కేంద్రం విరమించుకుంది. ఎవరికైనా ప్రజలు గురువులనుకుంటే దారి సక్కగుంటది, కాదు గొర్రెలనుకుంటే బుద్ధి గడ్డి తింటదనడానికి ఇదొక ఉదాహరణ.

నిజానికి ఆవు మీద వీరి కారుణ్యానికి అభ్యంతరం చెప్పాల్సిన అవసరం ఎవరికీ లేదు. కానీ అందుకు ఆవుకు మాత్రమే అర్హత ఉందనే రాజకీయాలను మానవత్వమున్న ప్రజలు ఎలా అంగీకరిస్తారు. ఆవు సాధు జంతువు. ప్రజల జీవితం కూడా ఆవును అల్లుకునే ఉంటుంది. కనుక ఆవును కౌగిలించుకోవాలని వారికి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కాకపోతే మనుషుల్ని చంపైనా సరే ఆవుల్ని కాపాడాలని చెప్పే క్రూర స్వభావం గల వారికి మాత్రం ఆవును కౌగిలించుకోవడం అత్యంత అవసరం. అలాగైనా దాని సాధుస్వభావం వీరికి అలవడితే అంతకు మించిన ప్రయోజనమేముంటుంది. అయినా నిన్నటి బడ్జెట్‌లో ఆవుల మేతకు రాయితీలివ్వడానికి కూడా చేతులయ రాని వారికి ఆవు మీద ఇంతటి "అపారమైన ప్రేమ" ఎందుకు అన్నది అంతుచిక్కని రహస్యమేమీ కాదు. ఆవు ప్రపంచ వ్యాపితంగా పాలు మాత్రమే ఇస్తుంది. కానీ ఈ దేశంలో ఓట్లు కూడా ఇస్తుంది మరి...!

ఆరోగ్యరంగ నిర్లక్ష్యం... దుష్పరిణామాలు

కే.సుజాతారావు

బడ్జెట్‌లో విద్య, వైద్యం, ఆరోగ్యం, పౌష్టికాహారానికి నిలిచిపోయిన కేటాయింపులు, నాకు "ద లాస్ట్ జార్స్" అనే సినిమాను గుర్తు చేశాయి. వాస్తవానికి తాను రష్యాను ప్రేమిస్తూ, దానికి విధేయునిగా ఉంటున్నప్పటికీ తనను ఎందుకు బంధించారని, నికోలస్ అనే చక్రవర్తి తనను బంధించిన కమ్యూనిస్టులను ప్రశ్నిస్తాడు. "నీవు రష్యాను ప్రేమించావు కానీ, ప్రజలను కాదని" ఆయనను బంధించిన వారు సమాధానమిచ్చారు. నేడున్న పాలనా ప్రపంచంలో, తమను ఎన్నుకున్న ప్రజల కోసం మన నాయకుల్లో ఉండే ఈ లక్షణాన్ని అంచనా వేయడానికి బడ్జెట్‌లు సహేతుకమైన మార్గమేనా?

రెండవ ప్రపంచ యుద్ధం యునైటెడ్ కింగ్డమ్‌ను నాశనం చేసిన తరువాత, సమాజాన్ని పునరుద్ధరణ చేసే సాధనంగా జాతీయ ఆరోగ్య సేవ(నేషనల్ హెల్త్ సర్వీస్)ను ప్రారంభించారు. భవిష్యత్తు సంక్షేమ రాజ్యాన్ని ఊహిస్తూ, సామాజిక ఆర్థికవేత్త విలియం బెవరిడ్జ్ "ఐదు పెద్ద కీడులైన కోరిక, వ్యాధి, అజ్ఞానం, మురికి పరిస్థితులు, నిరుద్యోగం" లాంటి సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నించాడు. ఒకవేళ భారతదేశ దార్శనికతను అలాంటి భావ వ్యక్తీకరణచే నడిపించాలంటే అప్పుడు విమానాశ్రయాలు, హైవేలు, వేగంగా నడిచే రైళ్ళ కంటే కూడా పౌష్టికాహారం, ఆరోగ్యం, ఉపాధి, విద్య, పర్యావరణ పారిశుధ్యం, పరిశుభ్రతల కోసం పెట్టుబడులలో అధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంటుంది.



వాగ్దానాలను నెరవేర్చడం

80 కోట్ల మంది పేదప్రజలకు ఉచితంగా ఆహార ధాన్యాలను అందించడం, 500 వెనుకబడిన బ్లాకులను అభివృద్ధి చేయడం, ఇళ్ళు, పరిశుభ్రమైన నీరు, మరుగుదొడ్లను విస్తృతంగా సమకూర్చడం వంటి వాటి ద్వారా ఈ సంవత్సరం బడ్జెట్‌లో ప్రభుత్వం చాలా సానుకూలంగా వ్యవహరించిందని అనుకోవచ్చు. కానీ ఇవి కేవలం పాక్షికమైన ప్రయోజనాలను మాత్రమే సమకూర్చుతాయి. ఇవి పెరుగుతున్న అసమానతలు అనే సమస్యకు పరిష్కారం చూపించవు. దీనితోపాటుగా దీర్ఘకాలిక, సుస్థిరమైన అభివృద్ధి కోసం, ఉన్నతమైన నాణ్యత గల విద్య, ఆరోగ్య పరిరక్షణ, పౌష్టికాహారాలను (కేవలం ఆహార ధాన్యాలు మాత్రమే కాక ప్రస్తుతం అందుబాటులోలేని మాంసకృతులు, ఇతర అనుబంధ

> బడ్జెట్ చాలా నిరాశాజనకంగా ఉంది. కోవిడ్-19 కారణంగా 230 మిలియన్ల మంది భారతీయులు నెమ్మదిగా పేదరికంలోకి నెట్టబడ్డారని ఒక అధ్యయనం తెలియజేస్తోంది. యాన్యువల్ స్టాటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్ (ఏఎస్ఈఆర్)విద్య ఘోరమైన పరిస్థితిని తెలియజేస్తుంది. అనేకమంది ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు రెండవ తరగతి పాఠ్య పుస్తకాలను చదవలేక పోతున్నారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లల్లో 35.5శాతం మందిలో ఎదుగుదల నిలిచిపోయింది. 32.1శాతం మంది పిల్లలు ఉండాల్సిన బరువు కంటే తక్కువ బరువు ఉన్నారని నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే-5 గణాంకాలు తెలియజేస్తున్నాయి.

ఆహార పదార్థాలు) సార్వత్రికంగా విస్తృతపరచడం అత్యంత ఆవశ్యకం. దేశ జనాభాలో అత్యధిక సంఖ్యలో ప్రజలు నిరక్షరాస్యత, అనారోగ్యం లేదా పౌష్టికాహార లోపంతో బాధపడుతుంటే ఆ దేశం అభివృద్ధి దిశగా ముందుకు సాగలేదు. అభివృద్ధి చెందిన అన్ని దేశాలు నేడు విద్య, ఆరోగ్యం, పౌష్టికాహారం కోసం భారీ స్థాయిలో పెట్టుబడులు పెట్టుతున్నాయి. రోనాల్డ్ రీగన్ యుగం తరువాత, ప్రయివేటీకరణను ప్రోత్సహించేందుకు విద్యలో ప్రభుత్వ పెట్టుబడులను తగ్గించిన సందర్భంలో నూతన ఆవిష్కరణలు, శాస్త్రీయ సామర్థ్యం బాగా దెబ్బతిన్నాయని అమెరికాలో అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. తన ఆర్థిక వ్యవస్థ బాగా మందగించినప్పటికీ నికరాగ్వా ఆరోగ్యం, విద్యా రంగాలలో పెట్టుబడులు పెట్టింది. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి అభివృద్ధికి సార్వత్రిక విద్య, ఆరోగ్యరంగాలు ప్రధానమైనవనే విషయాన్ని అర్థం చేసుకోవడంలో మన రాజకీయ నాయకత్వం వైఫల్యం చెందడం ఇక్కడ అత్యంత విషాదకరమైన విషయం.

పైన పేర్కొన్న అంశాలను దృష్టిలో ఉంచుకుంటే... బడ్జెట్ చాలా నిరాశాజనకంగా ఉంది. కోవిడ్-19 కారణంగా 230 మిలియన్ల మంది భారతీయులు నెమ్మదిగా పేదరికంలోకి నెట్టబడ్డారని ఒక అధ్యయనం తెలియజేస్తోంది. యాన్యువల్ స్టాటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్ (ఏఎస్ఈఆర్)విద్య ఘోరమైన పరిస్థితిని తెలియజేస్తుంది. అనేకమంది ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు రెండవ తరగతి పాఠ్య పుస్తకాలను చదవలేక పోతున్నారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లల్లో 35.5శాతం మందిలో ఎదుగుదల నిలిచిపోయింది. 32.1శాతం మంది పిల్లలు ఉండాల్సిన బరువు కంటే తక్కువ బరువు ఉన్నారని నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే-5 గణాంకాలు తెలియజేస్తున్నాయి. అయినా విద్య, పౌష్టికాహారానికి బడ్జెట్‌లో కేటాయింపులు నిలిచిపోయాయి. ద్రవ్యోల్బణాన్ని లెక్కలోకి తీసుకోకుండానే మధ్యాహ్న భోజనానికి బడ్జెట్‌లో 9శాతం కేటాయింపుల్లో కోత విధించారు. ప్రయివేట్ విద్య అందుబాటులో లేకపోవడంతో ప్రయివేటు పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విద్యార్థుల నమోదు సంఖ్య పెరిగిందని గణాంకాలు చెబుతున్నాయి. సంక్రమించడానికి అవకాశంలేని వ్యాధులు, మానసిక ఆరోగ్యం, వృద్ధాప్య సంరక్షణతో వ్యాధుల భారం బాగా పెరుగుతోంది. భారతదేశంలో మానవ వనరులు, మౌలిక సదుపాయాలు, అందరికీ రోగ నిర్ధారణా సౌకర్యాలు, చికిత్సలు అందుబాటులో ఉండడం లేదు.

తప్పుడు అంశాలు

కోవిడ్-19, మూడు ప్రధానమైన తప్పుడు అంశాలను వెలుగులోకి తెచ్చింది. ఒకటి, ఆర్థిక నష్టాలకు రక్షణ లోపించిన కారణంగా ప్రజల ఆదాయాలు పడిపోయినప్పటికీ, వారు భారీ మొత్తంలో ఖర్చు చేశారు, 70 వేల కోట్లకు పైగా ఖర్చు చేశారనేది ఒక అంచనా. రెండు, ప్రాథమిక ఆరోగ్య వ్యవస్థ ముఖ్యంగా ఉత్తరాది రాష్ట్రాల్లో చాలా అధ్వాన్నమైన పరిస్థితిలో ఉన్న కారణంగా(నివారించడానికి అవకాశం ఉన్నప్పటికీ) భారీ సంఖ్యలో మరణాలు సంభవించాయి. మూడు, అవసరానికి తగ్గట్టుగా అన్ని సౌకర్యాలుండి, పని చేస్తున్న జిల్లా ఆసుపత్రులు అందుబాటులో లేకపోవడం. ఈ సమస్యల పరిష్కారానికి సాహసోపేతమైన భావాలను కలిగి ఉండే సామర్థ్యంతో పాటు వనరులను ఉపయోగించుకోవడం భారతదేశానికి అత్యంత అవసరం.

దీనితోపాటు నియంత్రణ చట్రం(రెగ్యులేటరీ ఫ్రేంవర్క్) యొక్క గందరగోళమైన పరిస్థితిని కూడా మనకు చూపించడం జరిగింది. అనేక చట్టాలలో చాలా ప్రమాదకరమైన బలహీనతలున్నాయి. ఆ చట్టాలు ప్రయోజనాల వైరుధ్యాలను పొందుపరిచాయి. ఆ చట్టాల్లో కొన్నింటిని రద్దు చేయాలి, కొన్నింటిని సవరించాలి. ఎందుకంటే, సరియైన పాలన లేకుండా, ఆరోగ్యాన్ని మార్కెట్ శక్తులకు అప్పజెప్పడం వల్ల విఘాతం కలుగుతుంది. రోగులు ముఖ్యంగా పేదలకు హాని జరుగుతుంది. మన వ్యాధి నిఘా వ్యవస్థను నిర్మించడానికి, ఆకస్మిక వ్యాకులత (షాక్)ను తట్టుకునే శక్తిని బలోపేతం చేయడానికి ప్రజా ఆరోగ్య వ్యవస్థలో పెట్టుబడులు పెట్టాల్సిన అవసరాన్ని కూడా కోవిడ్-19 నొక్కి చెప్పింది.

ఈ సమస్యలన్నీ పరిష్కారించడం అత్యవసరం ఎందుకంటే, చెడు లేకుండా పోయిందనే గ్యారెంటీ లేదు. ఆరోగ్య సంరక్షణా వ్యవస్థను మెరుగుపరచడం ద్వారా, దుర్బలత్వాన్ని తగ్గించడం ద్వారా ఇలాంటి సంఘటనలకు వ్యతిరేకంగా తన పౌరులను రక్షించే బాధ్యత ప్రభుత్వానికి ఉంటుంది. ప్రజా ఆరోగ్య వ్యవస్థ పునర్నిర్మాణానికి, శాస్త్ర పరిశోధనలను ప్రోత్సహించేందుకు, ఆరోగ్య భద్రతను విస్తరించేందుకు తగినన్ని నిధులతో కూడిన రాజకీయ నాయకత్వం మనకు అవసరం. 157 నర్సింగ్ కళాశాలలను నిర్మించడం, అసాధ్యమైన జన్యుపరమైన వ్యాధిని "నిర్మూలించడానికి" ప్రయత్నించడం మాత్రం నిర్మాణాత్మక సమస్యలకు సమాధానం కాదు.

ధర్మం, న్యాయం అనేవి, ఒక దేశాన్ని నిర్మించడానికి ఒక పౌర పాలనా వ్యవస్థకు దిశానిర్దేశం చేసే విలువలు. విధానాలు, డబ్బు కేటాయింపులు కేవలం రాజకీయ ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగపడతాయి. అవి తాత్కాలికం, స్వల్పకాలికమైనవి కూడా. ఇలాంటి వ్యవస్థలు, నిర్మాణాలు కుప్పకూలినప్పుడు భారీగా నష్టపోయేది పేదలు, అట్టడుగు వర్గాల ప్రజానీకం మాత్రమే. కానీ అలాంటి సందర్భంలో వ్యాధి అందర్నీ సమానంగా చూస్తుంది. కోవిడ్-19 వ్యాప్తి కాలంలో ఆసుపత్రుల్లో బెడ్లు, ఆక్సిజన్‌లేక అనేక మంది ధనవంతులు కూడా మరణించారు. అప్పుడు మనం చెల్లించిన మూల్యం, నేర్చుకున్న పాఠాలను ఇప్పుడు మనం గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఆరోగ్యరంగాన్ని నిర్లక్ష్యం చేయడం, పెట్టుబడులను తిరస్కరించడం వల్ల తీవ్రమైన దుష్పరిణామాలు సంభవిస్తాయి.

("ది హిందూ" సౌజన్యంతో)

అనువాదం: బోడపట్ల రవీందర్, 9848412451

ఇకనైనా ఇండ్ల సమస్య పరిష్కరిస్తారా?



ఎస్. వీరయ్య

రాష్ట్రంలో పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాల సమస్య ముందుకొచ్చింది. ఈ సమస్య గురించి స్పందించకుండా ప్రభుత్వం కూడా అడుగు ముందుకు వేసే అవకాశం లేదు. సమస్య ప్రాధాన్యత రీత్యా గానీ, రాష్ట్ర వ్యాపిత పోరాటాల రీత్యాగానీ ఇది అనివార్యం. తెలంగాణ ప్రజా సంఘాల పోరాటవేదిక ఒకవైపు, సీపీఐ(ఎం), మరికొన్ని వామపక్షాలు మరోవైపు ఎవరి పోరాటాలు వారు చేస్తున్నారు. రాష్ట్రంలో సుమారు 30లక్షల మందికి సొంత ఇండ్లు లేవు. మరోవైపు ఖాళీ స్థలాలన్నీ బడా బాబులు, రియలెస్టేట్ వ్యాపారులు, ఉన్నతాధికారులు కుమ్మక్కై కబ్జాలు చేస్తున్నారు. భూమి విలువ పెరుగుతున్న నేపథ్యంలో పేదలకు ఉచితంగా ఇవ్వాలంటే అధికారులకూ, పాలకులకూ మనసొప్పటం లేదు. ఈ నేపథ్యంలోనే ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇప్పుడు రాకపోతే ఇంక ఎప్పుడూ రావన్న భయంతో పేదలున్నారు. అందుకే తెగించి పోరాడుతున్నారు. ఇది వారికి జీవన్మరణ పోరాటంగా మారింది. ముఖ్యంగా పట్టణీకరణ జరుగుతున్నందున, భూమికీ, ఇంటి సౌకర్యానికీ ప్రాధాన్యత పెరిగింది. అసంఘటిత కార్మికులు, వ్యవసాయ కూలీలు, పేద, కౌలు రైతులు, ఛిద్రమైన వృత్తిదారుల కుటుంబాలు తలదాచుకోడానికి ఇల్లులేక విలవిలలాడు తున్నారు. పెరిగిన నిత్యజీవితావసర సరుకుల ధరలు, విద్యా, వైద్యం ఖర్చులకు తోడు తమ ఆదాయంలో గణనీయ మైన భాగం ఇంటి కిరాయికే పోతున్నది. లేదంటే మురికివాడల్లో, రోడ్లపక్కన తాత్కాలిక నివాసాలు ఏర్పరుచుకుని జీవించవల్సి వస్తున్నది. అందుకే ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేని లక్షలాది పేదలు ఇప్పటికే ప్రభుత్వానికి దరఖాస్తులు పెట్టు కున్నారు. ఏండ్లు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వం తేల్చకుండా నానబెడుతున్నది.

ప్రభుత్వం చేసిన వాగ్దానాల వల్ల ఇప్పటిదాకా పేదలు, న్యాయం జరుగు తుందన్న ఆశతో ఎదురు చూస్తున్నారు. కానీ రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం రానేవచ్చింది. ఇక తమగురించి పట్టించుకునే వారు లేరన్న ఆందోళనలో పడ్డారు జనం. అందుకే ఈ కదలిక. ఇండ్లులేని పేదలకు డబుల్ బెడ్రూమ్ ఇండ్లిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి ఏండ్లు గడిచింది. ఐదులక్షల అరవైవేల ఇండ్లు ఇస్తామన్న ప్రభుత్వం, హైదరాబాద్ మహానగరంలోనే ఏడాదిలో లక్ష ఇండ్లు వాగ్దానం చేసింది. మాట నిలబెట్టుకోలేదు. వాగ్దానం చేసిన ఆరు సంవత్సరాల తర్వాత కూడా నిర్మాణం మొదలైంది 2,92,000 డబల్ బెడ్రూమ్ ఇండ్లు మాత్రమే. ఇందులో పూర్తయినవి లక్షా ముప్పైవేలు మాత్రమే! పంపిణీ చేసింది కేవలం 36వేల ఇండ్లు. ఇది 'మంచం కోళ్ళు, పంచపాండవుల' సామెతను గుర్తుకు తెస్తున్నది. కేంద్ర ప్రభుత్వం కూడా 'ప్రధానమంత్రి ఆవాస్ యోజన' పేరుతో ఊరించడమే తప్ప ఇచ్చిందేమిటన్నది ప్రశ్నార్థకమే. 2022 నాటికే దేశంలో పట్టణ ప్రాంతాల్లో ఇండ్లులేని పేదలు ఉండరన్నారు ప్రధాని. ఈ ఎనిమిదేండ్లలో 3కోట్ల ఇండ్లు నిర్మించి ఇచ్చామని గొప్పగా చెప్పుకున్నారు ప్రధాని మోడీ. 2022 నాటికే దేశంలో ఇండ్ల సమస్య పరిష్కారం అయిపోతుందన్న ప్రధాని, తెలంగాణలో ఇండ్లులేని 30లక్షల మంది విషయంలో నోరుమెదపటం లేదు. ఇప్పుడు మళ్ళీ ఈ పథకాన్ని 2024 వరకు పొడిగిస్తున్నామని కేంద్రం ప్రకటించింది. ఎంతసేపూ రాష్ట్ర ప్రభుత్వం చేయటం లేదని విమర్శిస్తూ, రాజకీయ లబ్ధిపొందే ప్రయత్నమే తప్ప, కేంద్రంలో తమ ప్రభుత్వం విఫలమైన విషయం గురించి మాత్రం రాష్ట్ర బీజేపీ నాయకులు మాట్లాడటం లేదు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ బడ్జెట్ సమావేశాలలో డబుల్ బెడ్రూమ్ ఇండ్ల ఊసెత్తలేదు. ఓట్ల కోసమైనా... ఎన్నికలు దగ్గరపడ్డ తర్వాత ఇస్తారని ఎదురుచూసిన పేదల ఆశలు అడియాసలయ్యాయి. పోడుభూముల అప్లికేషన్లు కూడా అత్యధికం తిరస్కరణకు గురవుతున్నట్టు వార్తలు వస్తున్నాయి.

ప్రభుత్వాల ధోరణి అర్థం చేసుకున్న పేదలు పోరాటాన్ని విస్తరిస్తున్నారు. ఉధృతం చేస్తున్నారు. 9నెలల కింద, వరంగల్ మహానగరంలో జక్కలొద్ది ప్రాంతంలో మొదలైన పోరాటం ఇప్పుడు 23జిల్లాలకు, 47 కేంద్రాలకు విస్తరించింది. సుమారు 28వేల కుటుంబాలు ఇండ్లు వేసుకుని నివాసం ఉంటున్నారు. మరో 78 కేంద్రాలలో భూమిలేని పేదలు సుమారు 11వేల ఎకరాలు సాగుచేసుకుంటున్నారు. ఇండ్ల స్థలాల కోసం ఈ పోరాట కేంద్రాలు ఇంకా విస్తరిస్తున్నాయి. శాసనసభ సమావేశాలు ప్రారంభంకాగానే ప్రజా సంఘాల పోరాట వేదిక నాయకులు రాష్ట్ర గృహనిర్మాణ శాఖమంత్రికి నిర్దిష్ట కోర్కెలతో వినతిపత్రం ఇచ్చారు. రాష్ట్రంలో సుమారు వంద మున్సిపల్ పట్టణాలలో ఇండ్లులేని పేదల గురించి సర్వే చేసారు. మరో యాభై మండల కేంద్రాల్లో కూడా ఈ సర్వే జరిగింది. ఈ నెల 3వ తేదీన వేలాది మంది పేదలు 150 తహసీల్దార్ కార్యాలయాల దగ్గర ధర్నాలు చేసి,



దరఖాస్తులు అందజేశారు. ఇక్కడ మహిళల కదలిక ప్రత్యేకంగా గమనించాలి. తడికచాటు అవసరం ఆడబిడ్డల అవసరం కదా! ఈ మాత్రం సోయి పాలకులకు గానీ, అధికారులకు గానీలేదు. ఇంత జరిగిన తర్వాత రాష్ట్ర బడ్జెట్‌లో, సొంత స్థలం ఉన్నవారు ఇండ్లు కట్టుకోడానికి మూడులక్షల రూపాయలిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. 3లక్షలతో ఒక్క గది కూడా నిర్మించటం కష్టం. అందువల్ల దానిని గతంలో ముఖ్య మంత్రి స్వయంగా చేసిన వాగ్దానం మేరకు ఐదులక్షలకు పెంచాలని పోరాట వేదిక డిమాండు చేసింది. ఇదొక భాగం. 47 కేంద్రాలలో గుడిసెలు వేసుకున్న వారి ప్రస్తావన లేదు. ఇండ్లస్థలం లేని పేదల ఊసులేదు.

రాష్ట్రంలో లక్షలాది ఎకరాల ప్రభుత్వ భూములు, మిగులు భూములు, వ్యవసాయం లేని శిఖం భూములున్నాయి. ఈ స్థలాలు తమకు కేటాయించాలని పేదలు కోరుతున్నారు. ఇది పేదల హక్కు. ఈభూమి ఎవరి సొంతం కాదు. పుట్టిన ప్రతి వ్యక్తికి భూమిమీద నివసించే హక్కు ఉన్నది. అందుకే ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేని వారందరికీ కనీసం 120 గజాల స్థలం చొప్పున కేటాయించి, ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం చేయటం ప్రభుత్వాల బాధ్యత. పట్టణీకరణతో వ్యవసాయభూమి ఇతర అవసరాలకు మారిపోతున్నది. చెరువులు పడావు పడుతున్నాయి. ఈ శిఖం భూములను వ్యవసాయేతర భూములుగా మార్పు చేసి పేదలకు కేటాయించాలి. కానీ పాలకులు బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్నారు. భూమి కనిపిస్తే చాలు... బడా బాబులు, రియల్ఎస్టేట్ వ్యాపారులూ, ప్రజాప్రతినిధులు కబ్జాలు పెడుతున్నారు. ఉన్నతాధికారులు వీరితో కుమ్మక్కై, లంచావతారాలుగా మారారు. ఫలితంగా ఇప్పటికే పెద్దయెత్తున భూములు బడాబాబుల

> ఇంత జరుగుతుంటే బీజేపీ నాయకుల ధోరణి వింతగా ఉన్నది. పేదల పోరాటాలు వారికేమాత్రం పట్టవు. శాసనసభ ప్రాంగణంలో తాము విశ్రాంతి తీసుకోడానికి గదిలేదని వాపోతున్నారు. రాష్ట్రంలో పేద మహిళలకు తడిక చాటు లేదన్న స్పృహలేదు. ఇలాంటి బీజేపీ ఇప్పుడు రాష్ట్రంలో బలపడేందుకు కుయుక్తులు పన్నుతున్న సమయమిది. ఈ పరిస్థితులలో కూడా రాష్ట్ర ప్రభుత్వం మీనమేషాలు లెక్కించటం విచారకరం. పైగా ప్రభుత్వ భూములలో గుడిసెలు వేయటమంటే చట్టం చేతుల్లోకి తీసుకోవటమే కదా!

కబ్జాలపాలయ్యాయి. ఈ నేపథ్యంలోనే ఈనెల 9న హైదరాబాద్‌లో వేలాది పేదలు మహాధర్నా నిర్వహించారు. ధర్నాకు అనుమతిస్తూనే, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈశ్వరరావు, సహాయ కార్యదర్శి ముత్యంరావులతో సహా, సగానికి పైగా జిల్లాలలో సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు, మహిళా తదితర సంఘాల నాయకులను ముందస్తు అరెస్టులు చేసారు. ధర్నాకు బయలుదేరిన పేదలను పోలీసులు అడ్డుకున్నారు. ఇన్ని ఆటంకాలు అధిగమించి, వేలాదిగా పేదలు తరలివచ్చారంటేనే సమస్య తీవ్రతను పాలకులు అర్థం చేసుకోవాలి. అనేక గుడిసెల కేంద్రాలలో పేదల మీద దాడులు చేసిన పోలీసులు, ధర్నా సందర్భంగా కూడా ఆటంకపరిచేందుకు ప్రయత్నించారు. పాలకుల ధోరణిలో వస్తున్న మార్పులకిది సూచిక. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్, వైసీపీ లేదా మరొక పార్టీ అన్న తేడాలేదు. ఎర్రజెండా పార్టీలు మినహా, దేశంలో ఏపార్టీ అధికారంలో ఉన్నా ప్రజల మీద పోలీసుల ప్రయోగం పెరిగింది. ఇది సరళీకృత ఆర్థిక విధానాల ఫలితం. ఈ పార్టీలన్నీ బడాబాబుల ప్రయోజనాలు కాపాడే విధానాలే అమలు చేస్తున్నాయి కదా! దాని ఫలితమే ఇది!

మహా ధర్నా తర్వాతనైనా సమస్య పరిష్కారానికి పాలకులు ముందుకొస్తారని పేదలు ఆశించారు. ప్రభుత్వ వైఖరి ఇందుకు భిన్నంగా ఉన్నది. ధర్నా జరిగిన మరుసటిరోజే కొన్నిచోట్ల పోలీసు అధికారులు బెదిరించటం మొదలైంది. గుడిసెలు పీకేస్తామని హెచ్చరిస్తున్నారు. ఇంత జరుగుతుంటే బీజేపీ నాయకుల ధోరణి వింతగా ఉన్నది. పేదల పోరాటాలు వారికేమాత్రం పట్టవు. శాసనసభ ప్రాంగణంలో తాము విశ్రాంతి తీసుకోడానికి గదిలేదని వాపోతున్నారు. రాష్ట్రంలో పేద మహిళలకు తడిక చాటు లేదన్న స్పృహలేదు. ఇలాంటి బీజేపీ ఇప్పుడు రాష్ట్రంలో బలపడేందుకు కుయుక్తులు పన్నుతున్న సమయమిది. ఈ పరిస్థితులలో కూడా రాష్ట్ర ప్రభుత్వం మీనమేషాలు లెక్కించటం విచారకరం. పైగా ప్రభుత్వ భూములలో గుడిసెలు వేయటమంటే చట్టం చేతుల్లోకి తీసుకోవటమే కదా! అని కొందరు అధికారులు ప్రశ్నిస్తున్నారు. బడా బాబులు కబ్జాపెట్టి, కోట్లు సంపాదించుతుంటే ఈ మాత్రం సోయి అప్పుడెందుకులేదు వీరికి? ప్రభుత్వమే సర్వేచేసి, సమస్య పరిష్కరిస్తే ఇక్కడిదాకా వచ్చేది కాదు కదా! జీఓ నెం.58(5.8.22) ప్రకారం, ఇప్పటికే గుడిసెలు వేసుకున్న వారికి, కుటుంబానికి 120 గజాలు రెగ్యులరైజ్ చేయవచ్చు. కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, కుటుంబానికి రూ.పదిలక్షలు ఇవ్వాలి. రాష్ట్ర ప్రభుత్వం ఐదులక్షలు ఇవ్వాలి. 15లక్షలతో పేదలు కనీస సౌకర్యాలు గల ఇల్లు నిర్మించు కోగలుగుతారు. కేంద్ర, రాష్ట్ర పాలకులు తమ బాధ్యతలను విస్మరించజాలరు. పాలకులు బాధ్యతలు గుర్తెరుగనప్పుడు,పేదలకు పోరాటం తప్ప మరో మార్గం లేదు కదా!

'విద్య' అంగడి సరుకు కాకూడదు..!



సభావట్ కళ్యాణ్
9014322572

విద్యా సంవత్సరానికి సంబంధించి పరీక్ష తేదీలు ప్రకటించడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో టెన్షన్ ప్రారంభమైంది. పరీక్షా విధానంలో మార్పులు, తప్పులులేని ప్రశ్నాపత్రాలు ఇవ్వడంలో విఫలం, లీక్‌లు సర్వసాధారణంగా జరుగుతుండడంతో ఈసారి ఎలా ఉంటుందోననే ఆందోళనలు వ్యక్తమవు తున్నాయి. తెలుగు రాష్ట్రాలతో సహా దేశవ్యాప్తంగా కోట్లాది మంది విద్యార్థుల భవిష్యత్తు ముడిపడి ఉండే పదోతరగతి, ఇంటర్మీడియేట్, కొన్ని యూనివర్సిటీలు నిర్వహిస్తున్న డిగ్రీకోర్సులు, ఎంసెట్, నీట్ లాంటి ఇతర కామన్ ఎంట్రన్స్ పరీక్షలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంత సమర్థవంతంగా నిర్వహించలేక పోతున్నాయనేది కాదనలేని వాస్తవం. ఎప్పటికప్పుడు తప్పులు జరగకుండా ప్రశ్నాపత్రాలు రూపొందించి పరీక్షలు పటిష్ట నిర్వహణకు చర్యలు తీసుకుంటామని పాలకులు పాతపాటే పాడుతున్నారు. గత అనుభవాల దృష్ట్యా ప్రభుత్వ హామీలపై విద్యార్థుల్లోనూ, వారి తల్లిదండ్రుల్లోనూ నమ్మకాలు కలగడం లేదు. లీక్‌లు, ఒకపక్క తప్పులు, పాలకుల చేతకానితనానికి నిదర్శనంగా మిగులుతున్నాయి. దీంతో ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిపో తుంది. అధికారంలో ఎవరున్నా, ఏ పార్టీ ఉన్నా పరీక్షల నిర్వహణలో విఫలమవు తున్నాయనే ఆరోపణలను తోసి పుచ్చలేం. గతంలో ప్రశ్నాపత్రాలు లీక్ అయిన విషయం కొన్ని సందర్భాల్లో బయటపడుతున్నది. ప్రభుత్వాలు విధిలేని పరిస్థితుల్లో పరీక్షలు వాయిదావేస్తున్నాయి. కొన్నిసార్లు ఈ లీక్‌ల విషయం రాజకీయ పార్టీలు పత్రికావిలేకరుల సమావేశాలు పెట్టి వెల్లడిస్తేకానీ తెలియనిపరిస్థితి. ఈలీక్ గుట్టురట్టు కాకుండా ఉంటే వారు పరీక్షలు రద్దు చేసే ప్రసక్తేరాదు. రద్దయిన పరీక్షలకు తిరిగి హాజరు కావాల్సిన విద్యార్థుల పరిస్థితి ఒక్కసారి ప్రభుత్వాలు ఆలోచించాలి. రాత్రింబవళ్లు కష్టపడి పరీక్షలకు తయారై రాయాల్సిన సమయానికి వాయిదాపడినా రాసిన పరీక్షలు మళ్లీ రాయాలన్నా విద్యార్థులు ఎంతటి నిరాశానిస్పృహలకు గురవుతారో పాలకులు ఆలోచించడంలేదు. ఇక ప్రశ్నా పత్రాలు లీక్ అయి అది బయటపడకుండా ఉంటే ఆ ప్రశ్నాపత్రాలు కొన్నవారు అందలమెక్కిపోతున్నారు. ప్రశ్నాపత్రాల జవాబులు కంఠస్తం చేసిన ప్రబుద్ధులు ఎలాంటి కష్టం లేకుండా మేధావులుగా పైకి వెళ్లిపోతుంటే, సంవత్సరం పొడవునా శ్రద్ధాసక్తులతో కష్టపడి చదివిన మెరికల్లాంటి విద్యార్థులు వెనుకబడి పోతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పరీక్షావిధానంలో ఉన్న లొసుగులను క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. ఇవి అసలు ఏ దశలో లీక్ అవుతున్నాయి? బాధ్యులెవరు? ప్రశ్నా పత్రాలు తయారు చేసేవారా? లేక సరిచూసి సక్రమంగా ఉన్నాయా? లేదా అని నిర్ధారించేవారా? లేక ఈ పత్రాలు రహస్యంగా ముద్రించేందుకు లక్షలాది రూపాయలు అదనంగా పొందుతున్న ప్రింటింగ్ ప్రెస్ యజమానులా? లేక రెట్టింపు మొత్తంలో ప్రభుత్వం నుంచి డబ్బులు తీసుకుంటూ రవాణా చేస్తున్న ట్రాన్స్ పోర్టర్‌లా? లేక పరీక్షా కేంద్రాలకు చేరిన తర్వాత అది నిర్వహిస్తున్న అధికారులా? తదితర విషయాలు లోతుగా పరిశీలించి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. గతంలో మెడికల్ ప్రశ్నాపత్రాలు రూపొందించిన ప్రొఫెసరే లీకు బాధ్యులు కాగా మరొకసారి ప్రశ్నాపత్రాలు ముద్రించిన ప్రింటింగ్ ప్రెస్ యజమాని బాధ్యుడైనట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడయింది. అంతేకాదు ఆ ప్రింటింగ్ ప్రెస్ యజమానికి తనకు ఈ ప్రశ్నాపత్రాల ముద్రణ కాంట్రాక్టు విషయంలో సహాయపడిన కొందరు అధికారులకు ఏమేరకు ప్రతిఫలంగా దక్షిణతాంబూలాలు చెల్లించారో అధికారులు కూపీలాగగలిగారు. అవన్నీ రికార్డులకే పరిమితమయ్యాయి. ఇలాంటి



సంఘటనలన్నీ విద్యావ్యవస్థ ప్రతిష్టతను దెబ్బతీస్తున్నాయి. చదువులతల్లి సరస్వతీదేవిని నడిబజారులో విక్రయించే ఘోరపరిస్థితికి చేరడం, చదువే జీవన్మరణ సమస్యగా రాత్రింబవళ్లు కృషి చేస్తున్న విద్యార్థుల భవిష్యత్ గురించి ఆలోచిస్తే ఆవేదన కలగక తప్పదు. నిత్య అధ్యయనంతో విజ్ఞానం ఆర్జించి పరిశోధనతో మేధాసంపత్తిని పెంచాల్సిన విద్యావిధానం డబ్బుతో కొనుక్కునే స్థాయికి దిగజారడం అత్యంత బాధాకరం. ఇందుకు కోచింగ్ సెంటర్లను కానీ, మరికొన్ని విజిలెన్స్ కాలేజీలను కానీ నిందించి ప్రయోజనంలేదు. విద్యను వ్యాపార వస్తువుగా మార్చి స్వేచ్ఛగా అమ్ముకునే అవకాశం కల్పించిన వారిని నిందించాలి. అయితే వారిని విమర్శించే ముందు ఈ పరీక్షల నిర్వహణకు వేలాది రూపాయల జీతభత్యాలు తీసుకుంటూ బాధ్యత వహిస్తున్న కొందరు అధికారులను నిలదీయాలి. ఆయాశాఖల్లోని కొందరు అధికారుల అవినీతి, ఆశ్రితపక్షపాతం, అశ్రద్ధ వీటన్నింటిని మించి రాజకీయజోక్యం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయనే ఆరోపణలను కాదనలేం. పకడ్బందీగా పరీక్షల నిర్వహణకు పటిష్టచర్యలు తీసుకుంటామని పాలకులు పదే పదే చెపుతున్నా అవి ఆచరణలో మాత్రం కన్పించడం లేదు. కేవలం కొందరు అధికారుల వల్లనే ప్రభుత్వం అప్రతిష్ట పాలవుతున్నది. పాలకులు ఇప్పటికైనా కళ్లుతెరిచి ఈసారి జరగబోయే పరీక్షలన్నింటిని పకడ్బందీగా

> కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పరీక్షావిధానంలో ఉన్న లొసుగులను క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. ఇవి అసలు ఏ దశలో లీక్ అవుతున్నాయి? బాధ్యులెవరు? ప్రశ్నాపత్రాలు తయారు చేసేవారా? లేక సరిచూసి సక్రమంగా ఉన్నాయా? లేదా అని నిర్ధారించేవారా? లేక ఈ పత్రాలు రహస్యంగా ముద్రించేందుకు లక్షలాది రూపాయలు అదనంగా పొందుతున్న ప్రింటింగ్ ప్రెస్ యజమానులా? లేక రెట్టింపు మొత్తంలో ప్రభుత్వం నుంచి డబ్బులు తీసుకుంటూ రవాణా చేస్తున్న ట్రాన్స్ పోర్టర్‌లా? లేక పరీక్షా కేంద్రాలకు చేరిన తర్వాత అది నిర్వహిస్తున్న అధికారులా? తదితర విషయాలు లోతుగా పరిశీలించి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి.

నిర్వహించాలి. అక్రమాలకు బాధ్యులైనవారిని ఉద్యోగాల నుంచి తొలగించడమే కాకుండా క్రిమినల్ ప్రాసిక్యూషన్ చేసివారి ఫొటోలను పత్రికలలో వాల్‌పోస్టర్ల ద్వారా ప్రచురించి ప్రజలకు తెలియ చేయాలి. పాలకులు అలాంటి కఠిన చర్యలు తీసుకోకపోతే డబ్బులతో ర్యాంకులు కొనుక్కోవాలని ఆశపడేవారికి, ప్రశ్నాపత్రాల వ్యాపారం చేసేవారికి జంకు, భయం ఉండదు. ప్రశ్నాపత్రాల కొనుగోలులో భాగస్వాము లవుతున్న కళాశాల యజమానులపై క్రిమినల్ చర్యలు చేపట్టి వారి పేరుపై విద్యావ్యాపారం చేయకుండా నిరోధించాలి. ర్యాంకులు రాత్రికి రాత్రే కుబేరులు కావాలనుకునే వీరి దురాశలకు అడ్డుకట్టవేయాలి.

శనివారం 11 ఫిబ్రవరి 2023

www.navatelangana.com

ఉద్యోగం చేసే వారు ఎవరైనా వారంతరం కోసం ఆశగా ఎదురుచూస్తుంటారు. ఆ రోజైనా హాయిగా విశ్రాంతి తీసుకోవచ్చని. ఇక యువత గురించైతే ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. సరదాగా షికార్లకు ప్లాన్ చేసుకుంటారు. అలాగే పావని కూడా ఆదివారం ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తుంటుంది. కానీ విశ్రాంతి కోసమే, షికార్ల కోసమో కాదు... అనాథల ఆకలి తీర్చడం కోసం. ఇంత చిన్న వయసులోనే ఆకాశమంత మనసున్న ఆమె గురించి మరిన్ని విశేషాలు నేటి మానవిలో...



ఆదివారం కోసం ఎదురుచూస్తాం...



హైదరాబాద్‌లో పుట్టి పెరిగింది పావని. స్కూల్, కాలేజీ విద్య నగరంలోనే పూర్తి చేసిన ఆమెకు ఓ అన్న కూడా ఉన్నాడు. తండ్రి కుటుంబాన్ని వదిలేసి ఎటో వెళ్ళిపోయాడు. దాంతో తల్లి ఒక్కటే బీఎస్ఎన్ఎల్‌లో ఉద్యోగం చేస్తూ పిల్లలిద్దరినీ చూసుకునేది. పావనికి చిన్నతనం నుండి డాక్టర్ కావాలని కోరిక కానీ ఆర్థిక సమస్యలతో ఎంబీబీఎస్ చేయలేక సంగారెడ్డి కాలేజీలో ఎంఫార్మసీ పూర్తి చేసింది. చిన్నతనం నుండి తల్లి తమ కోసం పడ్డ కష్టాలను చూస్తూ పెరిగింది. పూట గడవటానికి ఇబ్బంది పడిన రోజులను కూడా అనుభవించింది. కష్టం విలువ తెలిసిన ఆమెకు అనాథలకు, పేదలకు సేవ చేయాలనే ఆలోచన ఉంది. కానీ ఎలా చేయాలో, ఏం చేయాలో తెలియదు.

ఫౌండేషన్‌కు పునాది

తనలాగే చిన్నతనంలో ఎన్నో కష్టాలు పడి కడుపు నింపుకునేందుకు తిండి కూడా లేక ఇబ్బందులు పడ్డ సంజీవ్‌కుమార్ కుటుంబ మిత్రునిగా పరిచయమయ్యారు. ఇద్దరి ఆలోచనలు కలవడంతో పావనీ తల్లి కూడా ప్రోత్సహించడంతో తమ ఇంట్లోనే స్కై ఫౌండేషన్‌కు పునాది పడింది. కనీసం పది మందికైనా కడుపు నిండా తిండి పెట్టాలని నిర్ణయించుకున్నారు. అలా 2012లో ఆ ఫౌండేషన్ పారంభించారు. ప్రస్తుతం ఐటీ కంపెనీలో ఉద్యోగం చేస్తున్న పావనీ తన జీతం నుండి 30శాతం సేవా కార్యక్రమాలకు ఉపయోగిస్తుంది.

స్వయంగా వండి

ఫౌండేషన్ ప్రారంభించిన మొదటి రోజు పావని వాళ్ళ ఇంట్లోనే పది మందికి సరిపడా అన్నం, పప్పు వండుకొని పొట్లాలు కట్టి రోడ్డుపక్కన ఉన్న వారికి ఇచ్చింది. తిండి కోసం వారు పడుతున్న బాధ, పొట్లం అందుకుని తినేటప్పుడు వారి కండ్ల నుండి వస్తున్న ఆనంద భాష్పాలను కండ్లారా చూసి చలించిపోయింది. తన ప్రయాణం ఎప్పటికీ ఆపకూడదని నిర్ణయించుకుంది. 2012 నుండి ప్రతి నెల రెండు, నాలుగవ ఆదివారాలు అన్నదాన కార్యక్రమాలు చేస్తున్నారు. ఇప్పటి వరకు సుమారు 220 వారాలు ఈ కార్యక్రమం పూర్తి చేసుకుంది. పది మందితో ప్రారంభమైన ఈ అన్నదానం ప్రస్తుతం ప్రతి వారం 250 మంది కడుపు నింపుతుంది. ఇప్పటికీ స్వయంగా వారే వంటలు చేసి వాలంటీర్స్ సహాయంతో ప్యాకింగ్ చేసి పంచుతున్నారు.

వైద్యం కూడా...

స్కై ఫౌండేషన్ ఆఫీస్ ముషీరాబాద్‌లో ఉంటుంది. అన్నం పొట్లాలతో అక్కడి నుండి ప్రారంభమైన వ్యాన్ సికింద్రాబాద్, ప్యారడైజ్, బేగంపేట్, అమీర్‌పేట్ చూసుకుని మళ్ళీ తిరిగి ట్యాంక్‌బడ్ మీదుగా ఆర్‌టీసీ క్రాస్ రోడ్ వరకు పంచుకుంటూ వస్తారు. కేవలం అన్నం పెట్టి ఊరుకోవడం లేదు. వారికి అవసరమైనపుడు వైద్య సదుపాయాలు కూడా కల్పిస్తున్నారు. అలాగే చలికాలంలో ప్రతి సంవత్సరం డిసెంబర్ 31, జనవరి 1వ తేదీన ఫుడ్‌పాత్‌పై ఉండేవారికి రగ్గులు కూడా పంచుతున్నారు.



ఆశా వర్కర్లకు సన్మానం

కరోనా సమయంలో ఆశా వర్కర్లు, నర్సులు, డాక్టర్లు సమాజానికి ఎన్నో సేవలు అందించారు. అలాంటి వారిలో సుమారు వంద మందిని పిలిచి అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు సన్మానాలు చేశారు. కరోనా సమయంలో ఆధార్ కార్డు ఉన్నవారికే వాక్సిన్ ఇచ్చేవారు. మరి ఎలాంటి ఆధారం లేకుండా రోడ్డు పక్కన ఉన్నవారికి ఆధార్ ఎక్కడ



ఉంటుంది. వాళ్ళకు వ్యాక్సిన్ ఎలా..? అనే ఆలోచన స్కై ఫౌండేషన్‌కి వచ్చింది. వెంటనే వారికి కూడా వ్యాక్సిన్ ఇప్పించాలని పావని బృందం ప్రధానికి ట్వీట్ చేశారు. ఎలాంటి స్పందన రాలేదు. దాంతో స్థానిక వైద్య అధికారులు, డీఎంహెచ్‌ఓ అధికారులను పదే పదే కలిసి వినతిపత్రాలు సమర్పించారు. చివరకు 200 మందికి వ్యాక్సిన్లు స్వయంగా ఇప్పించారు. అలాగే లాక్‌డౌన్ ప్రారంభమైన మొదటి రోజు నుండి చివరి రోజు వరకు అన్నదానం చేశారు.

అనాథలకు ఆశ్రమం కల్పించాలి

రోడ్డుపై ఏ ఆధారం లేకుండా బతికే వారికి ఒక ఆశ్రమం కల్పించాలి. వారికి కావల్సిన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి వాళ్ళకు ఏదైనా ఉపాధి చూపించాలని ఉంది. నేను ప్రస్తుతం ప్రైవేట్ జాబ్ చేస్తున్నాను. గవర్నమెంట్ జాబ్ కోసం ప్రయత్నిస్తున్నాను. ప్రభుత్వ ఉద్యోగం వస్తే నా భవిష్యత్‌కు మంచిది. అలాగే సేవా కార్యక్రమాలు కూడా బాగా చేయవచ్చు. ప్రస్తుతం మాకు బయట నుండి వచ్చే ఫండ్స్ చాలా తక్కువ. సంజీవ్‌కుమార్ గారు వారికి వచ్చే సంపాదనలో ఎక్కువ శాతం ఫౌండేషన్ కార్యక్రమాలకే ఖర్చుపెడతారు. నేను మాత్రం నా జీతంలో 30శాతం ఖర్చుపెడుతున్నాను. బయటి ఫండ్స్ వస్తే ఇంకా ఎక్కువ సేవా కార్యక్రమాలు చేయవచ్చు. ప్రపంచానికి మా పేర్లు తెలియకపోయినా స్కై ఫౌండేషన్ అంటే చాలా అందరికీ తెలుసు. మంచి క్వాలిటీ ఫుడ్ పెడతారు అనే పేరు ఉంది. ప్రతి నెల రెండు, నాలుగవ ఆదివారం అన్నదానం ఉంటుంది. మిగిలిన రెండు ఆదివారాలు బట్టలను సేకరించి నిరాశ్రయులకు ఇస్తుంటాం. మరీ పాత బడినవి ఇస్తే తీసుకోము. కనీసం వాళ్ళు వేసుకోవడానికి అనుకూలంగా ఉన్నవి మాత్రమే తీసుకుంటాం. ఇలా సేవా కార్యక్రమాలు చేయడం, నలుగురి కడుపు నింపిడం చాలా సంతోషంగా ఉంది. మా ఫౌండేషన్‌లో వాలంటీర్స్‌గా చేయడానికి చాలా మంది ఇష్టపడుతున్నారు. వారి వీలును బట్టి ప్రతి వారం 10 నుండి 20 మంది వరకు వస్తుంటారు. మేమందరం ఆదివారం కోసం ఎదురుచూస్తుంటాం.

– పావని

300 మంది స్వచ్ఛంద కార్యకర్తలు

మొదట ఇద్దరితో ప్రారంభమైన ఈ ఫౌండేషన్ ప్రస్తుతం 300 నుండి 350 మంది కార్యకర్తలను తయారు చేసుకుంది. ముఖ్యంగా సికింద్రాబాద్ ఏవీ కాలేజీ నుండి ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఎక్కువగా వచ్చి సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. పావనికి తోడుగా సుమారు 40 మంది అమ్మాయిల బృందం తోడయింది. అలాగే వీరు చేస్తున్న సేవా కార్యక్రమాలను సోషల్ మీడియాలో చూసి కొందరు స్వచ్ఛంధంగా వచ్చి పాల్గొంటున్నారు. చూసి కొంత మంది వచ్చి వర్క్ చేస్తున్నారు. ప్రతి సంవత్సరం జులై నెలలో ఓ ప్రభుత్వ పాఠశాలను ఎంపిక చేసుకుని ఆ నెలలో పుట్టిన ఆ స్కూల్ పిల్లలతో కేక్ కటింగ్ చేస్తున్నారు. ఎందుకంటే ఆ నెలల సంజీవ్‌కుమార్ పుట్టిన రోజు. అలాగే బాలల దినోత్సవం నాడు అనాథ పిల్లలకు పండ్లు, బిస్కెట్లు, చాక్లెట్లు ఇస్తున్నారు. రాఖీ పండుగ నాడు రోడ్లపై నివసించే వారికి రాఖీలు కడుతున్నారు. స్కై ఫౌండేషన్ కార్యక్రమాలు కేవలం హైదారాబాద్‌కే పరిమితం కాదు జనగాం, భువనగిరిలో కూడా జరుగుతున్నాయి.

– సలీమ

పొరపాట్లు సరిదిద్దుకోండి

చిన్న వయసులో ఉద్యోగమొస్తే ఆ సంతృప్తే వేరు. 20-25 ఏండ్లకే తమకు ఆర్థిక స్వేచ్ఛ లభించిందని, ఎవరిపైనా ఆధారపడకుండా తమ కనీస అవసరాలు తీర్చుకోవచ్చని సంబర పడిపోతుంటారు చాలామంది. ఈ అత్యుత్సాహంతో తెలిసో తెలియకో కొన్ని పొరపాట్లు కూడా చేస్తుంటారు. ఫలితంగా భవిష్యత్‌లో తమ కెరీర్‌పై ప్రతికూల ప్రభావం పడుతుందంటున్నారు నిపుణులు. అలా జరగకూడదంటే ఆ పొరపాట్లేంటో తెలుసుకొని సరిదిద్దుకోమంటున్నారు నిపుణులు...

• కొంతమందికి ఇటు చదువు పూర్తికాగానే.. అటు ఉద్యోగమొచ్చేస్తుంటుంది. ఇలా చిన్న వయసు ఉద్యోగస్థుల్లో రెండు రకాలుంటారు. మొదటి రకం ఉద్యోగులు... అతిగా అంకితభావం ప్రదర్శిస్తూ అన్ని పనులు తామే పూర్తిచేస్తామన్న అత్యుత్సాహం ప్రదర్శిస్తుంటారు. రెండో రకం ఉద్యోగులు... వచ్చిన ఉద్యోగాన్ని సెలబ్రేట్ చేసుకోవడంలో నిమగ్నమైపోయి కెరీర్ అభివృద్ధిని విస్మరిస్తుంటారు. నిజానికి ఈ రెండూ పొరపాటే అంటున్నారు నిపుణులు. కాబట్టి అత్యుత్సాహం మాని.. మనకు అప్పగించిన పనులు సకాలంలో పూర్తి చేయడం, ఇటు వ్యక్తిగత జీవితాన్ని ఆస్వాదిస్తూనే.. అటు కొత్త అవకాశాల్ని అందుకోవడం.. ఇలా రెండూ బ్యాలన్స్ చేసినప్పుడే చిన్న వయసులో ఉద్యోగం వచ్చినందుకు పూర్తి సార్థకత దక్కుతుందంటున్నారు నిపుణులు. మరోవైపు ఉద్యోగంలోనూ ఉన్నతి సాధించవచ్చంటున్నారు.



• పలు కారణాల రీత్యా చిన్న వయసులో ఏదో ఒక ఉద్యోగంలో చేరే వారు కొందరైతే.. తాము లక్ష్యంగా పెట్టుకున్న ఉద్యోగం సాధిస్తుంటారు మరికొందరు. దీంతో 'నేను అనుకున్న ఉద్యోగం వచ్చింది.. ప్యాకేజీ బాగానే వస్తుంది.. ఈ జీవితానికి ఇది చాలు' అంటూ అక్కడితోనే సంతృప్తి పడుతుంటారు. దాంతో ముందు ముందు మంచి అవకాశాలు వచ్చినా వదులుకునే వారూ లేకపోలేదు. ఇలా అందివచ్చిన అవకాశాన్ని కాదనుకుంటే.. కెరీర్‌లో అభివృద్ధి సాధించలేమంటున్నారు నిపుణులు. కాబట్టి నిత్య విద్యార్థిగా ఉంటూ.. కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడంతో పాటు కొత్త అవకాశాల్ని అందుకోవడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉండాలంటున్నారు. అప్పుడే కెరీర్‌లో ఉన్నతి సాధించచ్చు.

• చిన్న వయసులో ఉద్యోగం రావడంతో పాటు జాబ్‌లో చేరిన కొత్తలో.. వృత్తిధర్మానికి సంబంధించిన పూర్తి అవగాహన చాలామందిలో ఉండకపోవచ్చు. దీనివల్ల కొన్ని పొరపాట్లు చేస్తుంటారు. ముఖ్యంగా తమ సృజనాత్మక ఆలోచనలు, పనితీరు, చేరుకున్న లక్ష్యాలకు సంబంధించిన వివరాలన్నీ.. తమ బృంద సభ్యులు, బాస్‌కు వివరిస్తుంటారు. అయితే ఇలా నోటి మాటగా చెప్పడం కంటే ప్రతిదీ ఈ-మెయిల్ రూపంలో వారికి పంపించడం, వాటికి సంబంధించిన సాఫ్ట్‌కాపీలు మీ సిస్టమ్‌లో ఓ ఫైల్‌లో పొందుపరచుకోవడం.. వంటివి చేస్తే మిమ్మల్ని మీరు నిరూపించుకోవచ్చు. ప్రతికూల సమయం ఎదురైనప్పుడు, పనికి తగ్గ ప్రతిఫలం దక్కకపోయినా ఈ రుజువులే మీ ఉద్యోగానికి భరోసా కల్పిస్తాయి. పైగా మీరు ఇలా సిన్సియర్‌గా పనిచేస్తే.. భవిష్యత్‌లో ఉన్నత అవకాశాలూ మీ తలుపు తడతాయి.

ఈ నెలాఖరు లోపు పోడు భూములపంపిణీ

(మొదటిపేజి తరువాయి)

అని ప్రశ్నించారు. గిరిజనుల హక్కులు కాపాడాల్సిందేననీ, అందులో ఎలాంటి సందేహం లేదనీ, పోడుభూముల దురాక్రమణ జరుగుతున్నదని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో అటవీ సంపద ఉండాలా ? కనుమరుగు కావాలా ? అని ప్రశ్నించారు. నర్సాపూర్ అడవి ఎలా ఎడారైందో మనమంతా చూశామన్నారు. గతంలో సినిమా షూటింగులతో ఆ అడవి కళకళలాడుతూ ఉండేదని గుర్తు చేశారు. అడవుల పునరజ్జీవనం చేసే ప్రక్రియ కొనసాగుతున్నదని సీఎం వివరించారు. రాష్ట్రంలో 7.8 శాతం గ్రీన్‌కవరేజీ పెరిగిందనే ప్రశంసలు వస్తున్నాయని సభకు తెలియజేశారు. కమ్యూనిస్టు మిత్రులు, భట్టి విక్రమార్కకు కూడా పోడు భూముల గురించి చెప్పానని అన్నారు. ఈ భూముల విషయంలో తమకు స్పష్టత ఉందనీ, వాటిపై సర్వే పూర్తయిందని పేర్కొన్నారు. ఈ నెలాఖరులో పోడు భూముల పంపిణీ ప్రారంభిస్తామన్నారు. పంపిణీ చేశాక రైతుబంధు, విద్యుత్ కనెక్షన్ ఇస్తామనీ, సాగునీటి సౌకర్యం సైతం కల్పిస్తామని చెప్పారు. ఇప్పుడు సాగుచేసుకుంటున్న వారికే పట్టాలు ఇస్తామని వెల్లడించారు. అయితే భూములు తీసుకున్న గిరిజనులు ఇకనుంచి ఆ భూములను రక్షిస్తామని హామీ ఇవ్వాలన్నారు. చెట్లు నరకబోమని సంతకాలు పెడితేనే భూములు పంచుతామని చెప్పారు. తీర్మానానికి ముందుకురాని గ్రామాలకు పట్టాలిచ్చేది లేదన్నారు. భూముల పంపిణీ పూర్తయ్యాక అటవీ ప్రాంతాలను ఆక్రమిస్తే ఊరుకునేది లేదనీ, పట్టాలను రద్దుచేస్తామని హెచ్చరించారు. భూమిలేని గిరిజన బిడ్డలకు దళితబంధు తరహాలోనే గిరిజన బంధు ఇచ్చి సాయం చేస్తామన్నారు. గిరిజనులపై పోలీసులు, అటవీ అధికారులు దాడిచేయవద్దని ఆదేశించారు. అదేసమయంలో అధికారులపైనా గిరిజనుల దాడులు సహించబోమన్నారు. గుత్తికోయల గూండాగిరి మంచిది కాదని చెప్పారు. అడవిని నరికేసి భూములు ఇవ్వాలని అడగడం సబబు కాదని అభిప్రాయపడ్డారు. ఇకనుంచి అటవీ ప్రాంతంలోని ఒక్క చెట్టును కూడా కొట్టనివ్వమని చెప్పారు. అడవుల నరికివేతకు ఎక్కడో ఒకచోట ఫుల్‌స్టాప్ పడాలని అన్నారు. గజం అటవీ భూమి కూడా ఆక్రమణకు గురికావొద్దనీ, ఆక్రమణను సర్కార్ సహించదని తెలిపారు. అటవీ సరిహద్దులు పెట్టి సాయుధ గస్తీ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. గిరిజనుల పేరుతో జరుగుతున్న దోపిడీని అరికట్టాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు మరిన్ని చర్యలు చేపడతామని తెలిపారు. అడవుల రక్షణ అనేది మనందరి బాధ్యత అని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కొడుకును పోడు భూముల వివాదంలో పోలీసులు కేసు పెట్టి జైలుకు పంపిన విషయాన్ని గుర్తు చేశారు.

ఎస్టీల జాబితాలోకి మరిన్ని కులాలు :అసెంబ్లీ తీర్మానం

వాల్మీకి బోయలు, మాలి సహా బేదర్, కిరాతక, నిషాధి, పెద్దబోయలు, తలయారి, చుండువాళ్లు, ఖాయితి లంబాడ, భాట్ మధురాలు, చమర్ మధురాలను ఎస్టీల జాబితాలో చేర్చాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. 2016లోనూ తీర్మానం చేసి కేంద్రానికి పంపితే ఇంతవరకూ స్పందన రాలేదని సభలో సీఎం కేసీఆర్ ప్రకటించారు.

హక్కు పత్రాలిస్తామనడం హర్షణీయం

(మొదటిపేజి తరువాయి)

తెలిపింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇది గత కొంతకాలంగా సీపీఐ(ఎం), కమ్యూనిస్టులు, గిరిజనులు, పలు సంఘాలు చేస్తున్న ఉద్యమ పోరాట ఫలితమేనని తెలిపారు. ఇప్పటికైనా అసెంబ్లీలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీని కచ్చితంగా నిలబెట్టుకోవాలనీ, వెంటనే అమలు జరిగేటట్టు చూడాలనీ కోరారు. గిరిజనులు అడవులను ఆక్రమిస్తే పోడు పట్టాలను రద్దు చేస్తామంటూ ముఖ్యమంత్రి హెచ్చరించారని పేర్కొన్నారు. వాస్తవానికి అవినీతి అటవీ అధికారులు, రాజకీయ నాయకుల అండతో స్మగ్లర్లు అడవులను నాశనం చేస్తున్నారని విమర్శించారు. అంతే తప్ప గిరిజనుల వల్ల నాశనం కావడం లేదని తెలిపారు. ఒకపక్క తెలంగాణలో గ్రీన్ కవర్ అడవి పెరిగిందంటూ స్వయంగా ముఖ్యమంత్రి చెప్తున్నదానికి విరుద్ధంగా గిరిజనులే అడవులను నాశనం చేస్తున్నారని మాట్లాడటం సరైంది కాదని పేర్కొన్నారు. ఆదివాసీలున్న ప్రాంతాల్లో ఎక్కడా అడవి నాశనం కాలేదని గుర్తు చేశారు. అడవులను కాపాడుకోవడంలో గిరిజనులు, ప్రజలందరూ బాధ్యత వహించే విధంగా చూడాలని సూచించారు. గుత్తికోయలు ఎక్కడినుంచి వచ్చిన వారైనా చట్టప్రకారం వారికి హక్కు ఉంటుందని స్పష్టం చేశారు. తప్పు చేసిన వారు ఎవరైనా ఉంటే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. గుత్తికోయలను హక్కుదారులు కాదనడం సరైంది కాదని తెలిపారు. వారిపట్ల సానుకూలంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

సంఖ్యలోనూ వివక్ష

(మొదటిపేజి తరువాయి)

ప్రభుత్వాలు మారినా వివక్షతను మాత్రం రూపుమాపలేకపోతున్నారని సామాజిక కార్యకర్తలు, మహిళా సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు.

ఏఎస్ఐ సమాచారంలో ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. ఈ సమాచారం ప్రకారం.. 2019-20 ఏడాదిలో భారత్‌లోని సంఘటిత ఉత్పాదక పరిశ్రమల్లో 80 లక్షల మంది ఉపాధిని కలిగి ఉన్నారు. వీరిలో మహిళలు 16 లక్షల మంది (అంటే 19.7 శాతం) మాత్రమే కావడం గమనార్హం. 1998 నుంచి గత రెండు దశాబ్దాలకు పైగా ఇదే గణాంకాలు కనబడుతున్నాయి.

ఈ 16 లక్షల మందిలో 6.8 లక్షల మంది (43 శాతం మంది) ఒక్క తమిళనాడు రాష్ట్రంలోని ఫ్యాక్టరీలలోనే ఉపాధి పొందటం గమనార్హం. భారత్‌లోని పరిశ్రమలలో గల మొత్తం మహిళా శ్రామిక శక్తిలో దక్షిణాది రాష్ట్రాలైన కేరళ, తమిళనాడు, కర్నాటక, ఆంధ్రప్రదేశ్‌లలోనే 72 శాతం మంది ఉన్నారు. ఉత్పాదక రంగంలో శ్రామిక శక్తి లింగ సమతుల్యతను నమోదు చేసిన రాష్ట్రంగా మణిపూర్ ఉన్నది. ఇక్కడ 50.8 శాతం మంది



మహిళలు శ్రామిక శక్తిలో ఉన్నారు. ఆ తర్వాతి రాష్ట్రాల్లో కేరళ (45.5 శాతం), కర్నాటక (41.8 శాతం), తమిళనాడు (40.4 శాతం) లు ఉన్నాయి.

ఇక ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం లింగ అసమతుల్యతను

పరిశ్రమల వారీగా మహిళా కార్మికులు

పరిశ్రమ	శాతం
దుస్తులు	31
ఇతరాలు	25
టెక్స్‌టైల్	15
ఆహార ఉత్పత్తులు	14
టొబాకో	8
తోలు మరియు దాని సంబంధితం	7

అధికంగా కలిగి ఉన్నది. ఇక్కడ కేవలం 2.9 శాతం మంది మహిళలు ఉత్పాదక యూనిట్లలో పని చేస్తున్నారు. ఆ తర్వాతి స్థానాల్లో ఢిల్లీ (4.7 శాతం), జమ్మూకాశ్మీర్ (5.5శాతం), పశ్చిమ బెంగాల్ (5.5 శాతం) లు ఉన్నాయి. దేశంలో పారిశ్రామికీకరణను అధికంగా కలిగి ఉన్న రాష్ట్రాల్లోనూ లింగ వివక్ష విస్తృతంగా ఉన్నది. మహారాష్ట్ర (12 శాతం), యూపీ (5.7 శాతం), గుజరాత్(6.8శాతం) లలో ఈ లింగ అంతరాలు ఎక్కువగా ఉన్నాయి.

వేతనాలలో అంతరాలు

పురుషులు, మహిళా కార్మికుల మధ్య వేతనాల్లోనూ అంతరాలు ఆందోళనను కలిగిస్తున్నాయి. 2019-20 ఏడాది సమాచారం చూసుకుంటే.. ఒక పురుష కార్మికుడు రూ. 100 సంపాదిస్తే.. మహిళా కార్మికురాలి సంపాదన మాత్రం రూ.87.06 గా ఉన్నది. ఒక్క రోజుకు పురుష కార్మికుడు సగటున రూ. 439 ఆర్జించగా.. మహిళా కార్మికురాలు మాత్రం రూ. 382 మాత్రమే గడించగలిగింది. పుదుచ్చేరి, రాజస్థాన్, తమిళనాడు రాష్ట్రాలలో ఈ అంతరాలు అధికంగా ఉన్నాయి. ఈ రాష్ట్రాలలో ఒక పురుషుడు రూ. 100 సంపాదిస్తే.. మహిళా కార్మికురాలు మాత్రం వరుసగా రూ. 74.1, రూ. 75.5, రూ. 78.4 మాత్రమే పొందగలగటం పరిశ్రమల్లో మహిళలు వివక్షకు గురవుతున్న విషయాన్ని వెల్లడిస్తున్నది.

రూ.3,900 వేతనంతో ఇల్లెట్ల గడుస్తది..

(మొదటిపేజి తరువాయి)

పాలడుగు భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని సుందరయ్యపార్కు వద్ద శుక్రవారం తెలంగాణ ఐకేపీ వీఓఏల ఉద్యోగుల సంఘం(సీఐటీయూ) ఆధ్వర్యంలో అధ్యక్షులు రాజ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. వీఓఏలు గొంతెమ్మ కోర్కెలు కోరుతున్నారా? ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మంత్రి సీట్లు అడుగుతున్నారా? అని ప్రశ్నించారు. వేతనాలు పెంచి,



తమను ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తున్నారని, ఈ డిమాండ్‌లు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించలేనివా? వీటి గురించి అసెంబ్లీలో చర్చించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వారు 39 రకాల పనులు చేస్తున్నారని, సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేల సభలకు మహిళా సంఘాల సభ్యులను తరలించడం మొదలుకుని సభను విజయవంతం చేసే వరకు వీఓఏలు కష్టపడుతుంటే వాళ్ల సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వానికి చేతులు రావడం లేదన్నారు. వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ.26వేలు, రూ.10 లక్షల ప్రమాద బీమా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్(సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షులు జె.వెంకటేష్, తెలంగాణ ఐకేపీ వీఓఏల ఉద్యోగుల సంఘం (సీఐటీయూ) గౌరవ అధ్యక్షులు ఎస్.రమ, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాజ్‌కుమార్, నగేష్ మాట్లాడారు. వీఓఏలు గెజిటెడ్ ఆఫీసర్ల కంటే ఎక్కువ పనులు చేస్తున్నా గుర్తింపు లేదన్నారు. పైగా సర్వేల పేరుతో ప్రభుత్వం వేధిస్తోం దన్నారు. 'అర్హులైన వీఓఏలకు ప్రమోషన్లు ఇవ్వాలి. గ్రేడింగ్‌తో సంబంధం లేకు ండా ప్రతి నెలా వేతనాలు ఇవ్వాలి. సెర్ప్ నుంచి వీఓఏలకు ఐడి కార్డులు ఇవ్వా లి. ఏకరూప వస్తువుల యూనిఫాం ఇవ్వాలి. మహిళా వీఓఏలకు ప్రసూతి సెలు వులు ఇవ్వాలి. ఎస్‌హెచ్‌జీ/వీఓ లైవ్ మీటింగ్‌లను రద్దు చేయాలి' అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఐకేపీ వీఓఏల ఉద్యోగుల సంఘం కోశాధికారి సుమలత, ఆఫీసుబేరర్లు వర్షబేగం, సుధాకర్, శరత్, శోభారాణి, అరుణ, అనిత, రమేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు మౌనిక, ఉద్యోగులు పాల్గొన్నారు.

అరెస్టులు

ధర్నాకు ఆయా జిల్లాల నుంచి వస్తున్న వీఓఏలను ఎక్కడికక్కడ పోలీసులు అరెస్టు చేశారు. ఆసిఫాబాద్, ఆదిలాబాద్, మెదక్, మహబూబాబాద్, సంగారెడ్డి, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట్, గద్వాల్, నల్లగొండ, సూర్యపేట, మహబూబ్‌నగర్ జిల్లాల నుంచి బయలుదేరిన వీఓఏలను మధ్యలోనే అడ్డుకుని అరెస్టు చేశారు.

అదానీ స్పాన్సరరా..అయితే అవార్డు వద్దు!

(మొదటిపేజి తరువాయి)

అవార్డులు, పురస్కారాలు వెదుక్కుంటూ వచ్చాయి. ఆమె రాసిన తమిళ కవితలు తమిళనాడులోని కళాశాల పాఠ్యాంశాలలో ఉన్నాయి. ఇంగ్లీష్, హిందీ, మలయాళం, కన్నడ, జర్మన్ భాషల్లో అనువాదం పొందాయి. వివిధ రంగాల్లో కృషి చేసిన మహిళలకు ఇచ్చే దేవి అవార్డుకు ఈ ఏడాది ఆమె ఎంపికయ్యారు.

బుధవారం చెన్నైలో అవార్డుల బహుకరణ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా కార్యక్రమానికి పుదుచ్చేరి గవర్నర్ కిరణ్ బేడీ హాజరై అవార్డులు అందజేశారు. అదానీ గ్రూప్, వెల్లూర్ ఇనిస్టిట్యూట్, ప్రముఖ దుస్తుల తయారీ బ్రాండ్ అహుజా సన్స్ ఈ ఏడాది దేవి అవార్డులకు స్పాన్సర్స్‌గా ఉన్నాయి. ఈవిషయం తెలుసుకున్న సుకీర్తారాణి, తాను అవార్డును తీసుకోవటం లేదని ప్రకటించారు. తాను నమ్మిన విలువలకు, సిద్ధాంతాలకు విరుద్ధంగా వెళ్లలేనని, అందువల్లే అవార్డు తీసుకోవటం లేదని ఆమె ప్రకటించారు.

"చెన్నైకి ఉత్తరంగా కట్టుపల్లి ఓడరేవు అభివృద్ధి ప్రాజెక్టు అదానీ గ్రూప్ దక్కించుకుంది. ఈ నేపథ్యంలో ఆ కంపెనీ వ్యవహారం మా అందరికీ తెలుసు. ఎంతోమంది రైతుల నుంచి భూములు లాక్కుంది. దీంతో రైతు కూలీలంతా దిక్కులేని వారయ్యారు. ఒక సామాజిక కార్యకర్తగా దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నా. అందువల్లే దేవి అవార్డును స్వీకరించలేదు" అని వివరించారు.

ప్రముఖ ఆంగ్ల దినపత్రిక ద న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ప్రతిఏటా దేవీ అవార్డులు అందజేస్తోంది. 2023 ఏడాదికి గాను 12మంది మహిళలను అవార్డుకు ఎంపిక చేశారు. "ఆయా రంగాల్లో కృషి చేసిన మహిళల్ని గౌరవిస్తూ అవార్డును అందజేస్తున్నారు. జడ్జిమెంట్ గ్రూప్‌ను గౌరవిస్తున్నా. నన్ను ఎంపిక చేసినందుకు వారికి కృతజ్ఞతలు. అయితే ఈ ఏడాది అవార్డు బహుకరణలో ముఖ్యమైన స్పాన్సర్ అదానీ గ్రూప్. కాబట్టి నేను అవార్డు తీసుకోవటం లేదు"అని మీడియాకు తెలిపారు. అదానీ గ్రూప్ అక్రమాల్ని హిండెన్‌బర్గ్ రీసెర్చ్ బట్టబయలు చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ అదానీ గ్రూప్ ఆగడాలపై తనకు ఇంతకు ముందే అనుభవాలున్నాయని ఆమె తెలిపారు.

నింగిలోకి ఎస్ఎస్ఎల్వీ-డీ2

సూళ్లూరుపేట : శ్రీహరికోట నుంచి ఎస్ఎస్ఎల్వీ-డీ2 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లి సరికొత్త రికార్డు సృష్టించింది. ఈ ప్రయోగంలో మూడు ఉప గ్రహాలను అంతరిక్షంలోకి మోసుకెళ్లింది. వీటిలో దేశీయ ఉపగ్రహాలు రెండు, అమెరికాకు చెందిన ఒక ఉపగ్రహం ఒకటి ఉన్నాయి. సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్)లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి స్మాల్ శాటిలైట్ లాంచింగ్ వెహికల్ శుక్రవారం ఉదయం 9.18 గంటలకు నింగిలోకి ఈ రాకెట్ దూసుకెళ్లింది. ఈ రాకెట్ 34 మీటర్ల పొడవు, రెండు మీటర్ల వెడల్పు, 119 టన్నుల బరువు కలిగి ఉంది. దీనిని నాలుగు దశల్లో శాస్త్రవేత్తలు ప్రయోగించారు. మొదటి దశను 87 టన్నుల ఘన ఇంధనాన్ని ఉపయోగించి 124 సెకన్లలో, రెండో దశను 7.7 టన్నుల ఘన ఇంధనంతో 384.2 సెకన్లలో, మూడో దశను 4.5 టన్నుల ఘన ఇంధనంతో 674.9 సెకన్లలో, నాలుగో దశలో 0.05 టన్నుల ద్రవ ఇంధనం సాయంతో 7851 సెకన్లలో పూర్తి చేశారు. ఈ చిన్న రాకెట్‌లో 156.3 కిలోల బరువున్న మూడు ఉపగ్రహాలను పంపారు. ఇందులో ఒకటి స్కూల్ విద్యార్థులు రూపొందించి కావడం చెప్పుకోదగ్గ అంశం. శుక్రవారం తెల్లవారుజామున 2.48 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. మొత్తం 156.3 కిలోల బరువున్న భూ పరిశీలన ఉపగ్రహం ఇఒఎస్-07, చిన్నారుల సాయంతో స్పేస్ కిడ్జ్ ఇండియా సంస్థ రూపొందించిన 8.7 కిలోల బరువుగల ఆజాదీశాట్-02 ఉపగ్రహం, అమెరికాలోని అంటారిస్ సంస్థకు చెందిన 11.5 కిలోల బరువున్న జానూస్-01 ఉపగ్రహాన్ని రోదసీలోకి పంపారు. ఈ ప్రయోగం విజయవంతం కావడంతో అతి తక్కువ ఖర్చుతో అంతరిక్షం లోకి ఉపగ్రహాలను పంపే దేశంగా ఇస్రో సరికొత్త రికార్డు నెలకొల్పింది. ఈ పరిణామం ప్రపంచ అంతరిక్ష వాణిజ్య రంగాన్ని ఆకర్షించనుంది. ఎస్ఎస్-ఎల్వి-డి1 పేరుతో గతేడాది ఆగస్టులో చేసిన మొదటి ప్రయోగం విఫలం కావడంతో రెండో ప్రయోగాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు కృషి చేసి విజయం సాధించారు.

త్రిపురలో హంగ్ ఉండదు

- టిప్రా మోతాతో స్థానిక స్థాయి ఒప్పందం కుదిరే అవకాశం : సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఏచూరి

అగర్తల : త్రిపురలో ఈనెల 16న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో లెఫ్ట్, కాంగ్రెస్ కూటమి విజయం సాధిస్తుందని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో హంగ్ అసెంబ్లీ ఏర్పడదని చెప్పారు. టిప్రా మోతాతో ఎన్నికలకు ముందు ఎలాంటి సర్దుబాటు లేకపోయినప్పటికీ.. ఆదివాసీ పార్టీతో స్థానిక స్థాయిలో అవగాహన కుదిరే అవకాశం ఉన్నదని అన్నారు. లౌకిక ప్రజాస్వామిక శక్తులకు అనుకూలంగా ప్రజలు తీర్పును ఇస్తారని అన్నారు.

రాష్ట్రంలోని ప్రజలు ప్రభుత్వ మార్పును కోరుకుంటున్నారనీ ఏచూరి తెలిపారు. 'ప్రజాస్వామ్యంపై దాడి', ఉగ్రవాదం, దుష్పరిపాలన, అవినీతి పాలనపై త్రిపుర ప్రజలు విసుగు చెందారని అన్నారు. కొన్ని రోజులలో ఎన్నికలు జరగనున్న తరుణంలో అధికార పార్టీ ధన, అధికార బలాన్ని తీవ్రంగా ఉపయోగించేందుకు ప్రయత్నిస్తుందని అన్నారు. ఇప్పటికే బెదిరింపులకు తెరలేపిందని తెలిపారు.

కేంద్ర పారామిలటరీ బలగాల కొరత పేరుతో అసోం, గుజరాత్ వంటి రాష్ట్రాల నుంచి సాయుధ పోలీసు బలగాలు మోహరించబడ్డాయని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని, చట్టాన్ని నిలబెట్టేలా సాధ్యమైన అన్ని చర్యలూ తీసుకోవాలని ఢిల్లీలో ఎన్నికల సంఘాన్ని ఒక బృందం కలవనున్నట్టు తెలిపారు. లెఫ్ట్-కాంగ్రెస్ కూటమి సీఎం అభ్యర్థిని ఎన్నికైన ఎమ్మెల్యేలు ఎంపిక చేసుకుంటారని ఏచూరీ అన్నారు.

రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలన్న ఆలోచనలో ప్రజలు ఉన్నారని సీపీఐ(ఎం) రాష్ట్ర సెక్రెటరీ జితేంద్ర చౌదరి అన్నారు. బీజేపీ దుష్టపాలనలో రాష్ట్రంలో ప్రజాస్వామ్యంపై దాడి జరిగిందని అన్నారు. రాష్ట్రంలో ధన ప్రవాహం జరుగుతున్నదనీ, గత కొన్ని రోజుల్లోనే రూ. 4 కోట్ల సీజ్ జరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో సీఈఓ తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. 60 స్థానాలున్న త్రిపుర అసెంబ్లీ ఎన్నికలను ఈనెల 16న జరగనున్నాయి. 28 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

పెన్షన్‌పై సుప్రీంకోర్టు తీర్పును అమలుచేయాలి

- పార్లమెంట్‌లో వామపక్ష ఎంపీల ఆందోళన



న్యూఢిల్లీ : జీతానికి అనుగుణంగా పీఎఫ్ పెన్షన్‌ను చెల్లించాలన్న సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని సీపీఐ(ఎం) పార్లమెంటరీ పార్టీ నేత ఎలమారం కరీం డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం పార్లమెంట్ ఆవరణలో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద వామపక్ష ఎంపీలు ధర్నాకు దిగారు. సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలనీ, కార్మిక సంఘాలు చాలా కాలంగా కోరుతున్న కనీస పెన్షన్‌ను రూ.9 వేలకు పెంచాలని ఎంపీలు ప్లకార్డులు పట్టుకొని నినాదాలు హోరెత్తించారు. ఈ సందర్భంగా ఎలమారం కరీం మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పును అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా లేదని విమర్శించారు. దాదాపు 27 లక్షల మంది పెన్షనర్ల పట్ల కేంద్ర ప్రభుత్వం క్రూరమైన విధానాలను అవలంభిస్తున్నదని విమర్శించారు. దేశానికి నిజమైన సంపద సృష్టికర్తలైన కార్మికుల పట్ల కేంద్రం అనుసరిస్తున్న విధానాలు దారుణంగా ఉన్నాయన్నారు. ఆందోళనలో సీపీఐ(ఎం) ఎంపీలు జాన్ బ్రిట్టాస్, వి శివదాసన్, ఎఎ రహీం, ఎఎం ఆరిఫ్, పిఆర్ నటరాజన్, బికాష్ రంజన్ భట్టాచార్య, సీపీఐ ఎంపీలు బినయ్ విశ్వం, పి. సంతోష్ కుమార్, కేరళ కాంగ్రెస్ ఎంపీ జోస్ కె మణి పాల్గొన్నారు.

కౌ హగ్ డే ప్రకటనను వెనక్కు తీసుకున్న కేంద్రం

న్యూఢిల్లీ : ప్రేమికుల రోజున కౌ హగ్ డే' ను పాటించాలన్న ప్రకటనను కేంద్రం వెనక్కి తీసుకుంది. ఈ ప్రకటనను వెనక్కు తీసుకుంటున్నట్టు పశు సంక్షేమ బోర్డ్ కార్యదర్శి ఎస్.కె. దత్తా శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. కేంద్ర మత్స్య, పశు సంవర్ధక మంత్రి పరుషోత్తమ్ రూపాల నేతృత్వంలో పశు సంక్షేమ బోర్డు పనిచేస్తోంది. దేశ సంస్కృతిని కాపాడుకునేందుకు ఫిబ్రవరి 14వ తేదీన 'కౌ హగ్ డే" ను పాటించాలంటూ కేంద్ర మత్స్య, పశుసంవర్ధక మంత్రిత్వ శాఖ పరిధిలోకి వచ్చే పశు సంక్షేమ బోర్డ్ బుధవారం ఓ ప్రకటన విడుదల చేసిన సంగతి తెలిసిందే. విదేశీ సంస్కృతి కారణంగానే భారత దేశ వైదిక సాంప్రదాయాలు అంతరించిపోతున్నాయని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. కౌ హగ్ డే ప్రకటనను వ్యతిరేకిస్తూ విమర్శలు వెల్లువెత్తడంతో వెనక్కు తగ్గినట్టు తెలుస్తోంది.

బీబీసీపై నిషేధాన్ని తిరస్కరించిన సుప్రీం

న్యూఢిల్లీ : భారత్‌లో బీబీసీని పూర్తిగా నిషేధించాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు శుక్రవారం తిరస్కరించింది. ఇది తప్పుడు భావనగా పేర్కొంది. ఒక డాక్యుమెంటరీ దేశంపై ఎలా ప్రభావం చూపుతుందనీ, ఒక చానెల్‌ను నిషేధిస్తూ ఆదేశాలను ఎలా జారీ చేస్తుందని ప్రశ్నించింది. రిట్ పిటిషన్ పూర్తిగా తప్పుగా భావించబడిందని పేర్కొంది. 2002 గుజరాత్ అల్లర్ల ఘటనకు ప్రధాన బాధ్యుడు అప్పుడు ఆ రాష్ట్ర సీఎంగా ఉన్న నరేంద్రమోడీ.. అని బీబీసీ డాక్యుమెంటరీ విశ్లేషించింది. "ఇండియా : ది మోడీ క్వశ్చన్" పేరుతో రెండు భాగాలుగా ఈ డాక్యుమెంటరీ రూపొందించిన సంగతి తెలిసిందే. ఈ డాక్యుమెంటరీ లింకులను తొలగించాలని కేంద్ర ప్రభుత్వం ట్విట్టర్, యూట్యూబ్‌లను ఆదేశించింది. ఈ డాక్యుమెంట్ నేపథ్యంలో భారత్‌లో బీబీసీని పూర్తిగా నిషేధించాలని హిందూ సేన చీఫ్ విష్ణుగుప్తా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బీబీసీ ఉద్దేశపూర్వకంగా భారతదేశ ప్రతిష్టను కించపరుస్తున్నదని పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది పింకీ ఆనంద్ వాదించారు. ఈ డాక్యుమెంటరీ వెనుక కుట్ర దాగుందని, జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్‌ఐఏ)తో విచారణ జరిపించాలని పిటిషన్‌లో కోరారు.

LAKSHMI FINANCE & INDUSTRIAL CORPORATION LIMITED
CIN:L65920TG1923PLC000044
Regd., Office:1-10-60/3, "Suryodaya", Ist floor, Begumpet, Hyderabad - 500 016
Tele No:040-27760301/27767794, E-mail: lakshmi_lfic@yahoo.com Website : www.lakshmifinance.org.in

31 డిసెంబర్, 2022తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక (మొత్తం రూ.లక్షల్లో)

క్ర. సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.12.2022 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన 9 నెలలకు 31.12.2022 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన 3 నెలలకు 31.12.2021 (ఆడిట్‌చేయనివి)
1	ఆపరేషన్‌ల నుండి ఆదాయం	158.51	224.93	63.06
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	114.70	78.11	19.66
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	114.70	78.11	19.66
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	98.20	88.63	30.19
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	98.20	88.63	30.19
6	ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ వాటాకు 10/- చొప్పున)	300.00	300.00	300.00
7	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ కొరకు)- బేసిక్ మరియు డైల్యూటెడ్	3.27	2.95	1.01

గమనిక:
1) పై ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 10 ఫిబ్రవరి, 2023న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ద్వారా ఆమోదించబడినవి.
2) సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్చేంజీలతో దాఖలు చేయబడిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసిక ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్చేంజ్ వెబ్‌సైట్ మరియు లిస్టెడ్ ఎంటిటీ పై అందుబాటులో ఉంటాయి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల తరపున మరియు కొరకు
For and on behalf of the Board of Directors
సం/-
కె. హరిష్‌చంద్ర ప్రసాద్
మేనేజింగ్ డైరెక్టర్
(DIN No. 00012564)

ప్రదేశం: హైదరాబాద్
తేది: 10-02-2023

వైద్యాన్ని కాంగ్రెస్ నిర్లక్ష్యం చేసింది

- అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో మంత్రి హరీశ్



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

వైద్యరంగాన్ని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్ల క్ష్యం చేసిందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి టి. హరీశ్ రావు అన్నారు. 60 ఏండ్లలో చేయని పనిని ముఖ్యమంత్రి కేసీఆర్ కేవలం ఆరేండ్లలో చేసి వైద్యరంగాన్ని బలోపేతం చేశారని చెప్పారు. రాష్ట్రం ఏర్పడేనాటికి తెలంగాణలో మూడు మెడికల్ కాలేజీలు మాత్రమే ఉన్నాయనీ, తాము ఒక్క ఏడాదిలోనే ఎనిమిది వైద్య కళాశాలలు ప్రారంభించామని వివరించారు. నాడు 850 ఎంబీబీఎస్ సీట్లు ఉంటే, రాష్ట్రం ఏర్పాటు తర్వాత 2790కి పెంచుకున్నామని గుర్తు చేశారు. శుక్రవారం అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా శాసనసభలో మెడికల్ కాలేజీలకు సంబంధించి శాసనసభ్యులు డాక్టర్ మెతుకు ఆనంద్, డాక్టర్ ఎం. సంజయ్, మర్రి జనార్దన్‌రెడ్డి అడిగిన ప్రశ్నలకు మంత్రి హరీశ్‌రావు సమాధానమిచ్చారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే నాలుగు మెడికల్ కాలేజీలు వచ్చాయనీ, వరంగల్ జిల్లాలో ఐదు మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసుకున్నామన్నారు. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తిలో మెడికల్ కాలేజీలు ఏర్పాటుచేస్తామన్నారు. ప్రతిపక్ష సభ్యులున్న సంగారెడ్డి, ములుగులోనూ మెడికల్ కాలేజీలు మంజూరు చేసినట్టు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 150 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తునట్టు ప్రకటించినా, రాష్ట్రానికి మాత్రం ఒక్క కాలేజీని కూడా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్రానికి ఎయిమ్స్ మంజూరు చేశారు. అక్కడ కనీస వసతులు లేవని విమర్శించారు. ఐపీ లేదు, ఓపీ లేదు, ఆపరేషన్లు చేయరని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దష్టిలో పెట్టుకొని భువనగిరి జిల్లా దవాఖానలో ప్రాక్టికల్స్ చేసే అవకాశం కల్పించామని తెలిపారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత మెడికల్ కాలేజీల్లో సీట్లు మూడింతలు పెరిగాయన్నారు. ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారని చెప్పారు. ప్రతి జిల్లాలో నర్సింగ్ కాలేజీ, పారామెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తున్నామన్నారు. పారామెడికల్ కాలేజీల్లో అనేక కోర్సులు ప్రవేశపెడుతున్నామని వివరించారు. అన్ని ప్రభుత్వ దవాఖానాల్లో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ అటెండెన్స్ పద్ధతిని అమలుచేస్తున్నామని తెలిపారు. కార్పొరేట్ దవాఖానల్లో ఉపయోగించే ఎయిర్ సాంప్లర్లను కూడా సర్కారు ఆసుపత్రుల్లో ఉపయోగిస్తున్నామని చెప్పారు. నెల రోజుల్లోగా 1457 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీచేసి, మెడికల్ కాలేజీల్లో ఒక్క ఖాళీ లేకుండా చూస్తామన్నారు. ఈ ఏడాదిలోనే మెదక్‌కు మెడికల్ కాలేజీ మంజూరు చేయనున్నామని ప్రకటించారు.

అర్హులందరికీ ఆసరా పింఛన్లు : మంత్రి దయాకర్‌రావు



రాష్ట్రంలోని అర్హులైన లబ్ధిదారులందరికీ ఆసరా పింఛన్లు ఇస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభి వద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. శాసనసభ్యులు గువ్వల బాలరాజు, పద్మా దేవేందర్ రెడ్డి, జాజుల సురేందర్, జాఫర్ హుస్సేన్, దానం నాగేందర్ అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో పింఛన్లు మంజూరుచేస్తున్నట్టు ప్రకటించారు. సాఫ్ట్‌వేర్ సమస్యల వల్ల పింఛన్లకు ఇబ్బంది వస్తున్న చోట సమస్యను పరిష్కరిస్తున్నామని చెప్పారు. ఎక్కడా కూడా ట్రాక్టర్, కారు చూసి పింఛన్లు ఆపడం లేదనీ, వారి ఆర్థికపరిస్థితిని బట్టే అందజేస్తున్నామని తెలిపారు. దివ్యాంగులకు నెలనెలా మరిన్ని సదరం క్యాంపులు పెట్టే ప్రయత్నం చేస్తామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 9,08,498 మందికి కొత్తగా పింఛన్లు ఇస్తున్నామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో సంవత్సరానికి పింఛన్ల కోసం రూ. 861 కోట్లు ఇవ్వగా, ప్రస్తుతం తెలంగాణలో రూ. 12వేల కోట్లను బడ్జెట్లో కేటాయించామన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో గ్రామంలో వెయ్యి మంది ఉంటే 60, 70 మందికి మాత్రమే పింఛన్లు అందుతున్నాయన్నారు. రాష్ట్రంలోని గ్రామాల్లో వెయ్యి మంది ఉంటే, కనీసం 600 నుంచి 700 మందికి పింఛన్లు ఇస్తున్నామన్నారు. అవసరమైన ప్రతిచోటా పల్లె, బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

ఆయిల్ పామ్ సాగుకు రాష్ట్రమే బెస్ట్: మంత్రి నిరంజన్‌రెడ్డి



దేశంలోకెల్లా రాష్ట్రంలోనే అత్యధికంగా ఆయిల్‌పామ్ సాగుకు అవకాశాలు ఉన్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి తెలిపారు. ఈ పంట సాగు కోసం ప్రోత్సాహకాలు సైతం ఇస్తున్నట్టు తెలిపారు. సాండల్‌వుడ్, టీక్‌వుడ్ చెట్లను పెంచడానికి మంచి అవకాశం ఉందని తెలిపారు. శాసనసభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి, బాల్క సుమన్, బాలరాజు అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి సమాధానం చెప్పారు. ఆయిల్ పామ్ సాగు మొత్తం 1.30 లక్షల ఎకరాలకుగాను ఈ ఏడాదే 62 వేల ఎకరాల్లో సాగు చేసినట్టు తెలిపారు. ఆతర్వాత పోడు భూముల సమస్యలపై శాసనసభ్యులు పోడెం వీరయ్య, దన్సరి అనసూయ అడిగిన ప్రశ్నకు మంత్రి సత్యవతిరాథోడ్ సమాధానమిచ్చారు. అనంతరం సీఎం కేసీఆర్ జోక్యం చేసుకుని మాట్లాడారు.

నాలుగు ప్రశ్నలే

శుక్రవారం నాటి ప్రశ్నోత్తరాల్లో మొత్తం 10 ప్రశ్నలకుగాను కేవలం నాలుగు ప్రశ్నలపై మాత్రమే ప్రశ్నోత్తరాల్లో చర్చ చోటుచేసుకుంది. మిగతా ప్రశ్నలకు జవాబులు చెప్పినట్టుగా భావించాలని స్పీకర్ ప్రకటించారు. అలాగే పలు బిల్లులను సభలో మంత్రులు ప్రవేశపెట్టారు.

Astra Microwave Products Limited
EXPLORE INNOVATE INVENT
Regd. office: Astra Towers, Survey No: 12(Part), Opp. CII Green Building, Hitech City, Kondapur, Hyderabad, Telangana, India -500038
Phone: +91-040-46618000, 46618001, Fax: +91-040-46618048
Email: info@astramwp.com, Website: www.astramwp.com, CIN: L29309TG1991PLC013203

డిసెంబర్ 31, 2022తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం
ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ (ఐఎన్‌డి ఎఎస్)కు అనుగుణంగా కలవు (రూ.లక్షల్లో)

వివరాలు	స్టాండ్అలోన్					కన్సాలిడేటెడ్				
	ముగిసిన త్రైమాసికం		ముగిసిన తొమ్మిది నెలల కాలం		ముగిసిన సంవత్సరం	ముగిసిన త్రైమాసికం		ముగిసిన తొమ్మిది నెలల కాలం		ముగిసిన సంవత్సరం
	31.12.2022 ఆడిట్‌చేయనివి	30.09.2022 ఆడిట్‌చేయనివి	31.12.2022 ఆడిట్‌చేయనివి	31.12.2021 ఆడిట్‌చేయనివి	31.03.2022 ఆడిట్‌చేసినవి	31.12.2022 ఆడిట్‌చేయనివి	30.09.2022 ఆడిట్‌చేయనివి	31.12.2022 ఆడిట్‌చేయనివి	31.12.2021 ఆడిట్‌చేయనివి	31.03.2022 ఆడిట్‌చేసినవి
1. ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	21886.67	17089.96	55092.80	49607.81	73496.29	22030.37	17469.20	55707.20	51102.43	75046.31
2. కాలవ్యవధిలో నికర లాభం/ (నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంలకు ముందు)	4076.19	3018.77	8609.28	3197.32	5273.88	3829.72	2855.61	7958.27	3574.04	5246.30
3. పన్నుకు ముందు కాలవ్యవధిలో నికర లాభం/ (నష్టం) (మినహాయింపుగల మరియు అసాధారణ ఐటెంల తరువాత)	4076.19	3018.77	8609.28	3197.32	5273.88	3817.60	2807.42	7799.42	3463.43	5021.15
4. పన్ను తరువాత కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు /లేదా అసాధారణ ఐటెంల తరువాత)	3027.23	2258.64	6428.47	2471.61	4028.62	2768.17	2052.33	5630.66	2697.02	3787.07
5. కాలవ్యవధిలో పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు (సమీకృత లాభం/(నష్టం)(పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	3047.13	2316.52	6488.19	2561.13	3956.37	2796.83	2135.48	5750.37	2791.11	3727.63
6. ఈక్విటీ వాటా మూలధనం	1732.23	1732.23	1732.23	1732.23	1732.23	1732.23	1732.23	1732.23	1732.23	1732.23
7. ఇతర ఈక్విటీ	–	–	–	–	57236.32	–	–	–	–	56826.57
8. వాటా ఒక్కింటికి రాబడి (రూ.2/- చొప్పున)										
బేసిక్ :	3.50	2.61	7.42	2.85	4.65	3.20	2.37	6.50	3.11	4.37
డైల్యూటెడ్ :	3.50	2.61	7.42	2.85	4.65	3.20	2.37	6.50	3.11	4.37

గమనిక: సెబీ (లిస్టింగ్ & అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్చేంజ్‌లతో దాఖలు చేసిన డిసెంబర్ 31, 2022తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలానికి సంబంధించిన ఆర్థిక ఫలితాలు వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. డిసెంబర్ 31, 2022తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలానికి సంబంధించిన ఆర్థిక ఫలితాలు యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్చేంజీల వెబ్‌సైట్‌లలో (www.bseindia.com) మరియు (www.nseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్‌లో (www.astramwp.com) అందుబాటులో ఉన్నాయి.
కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 133 తో పాటు అందులో జారీచేసిన సంబంధిత రూల్స్‌తో చదవదగిన మరియు ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ (ఐఎన్‌డి ఎఎస్)కు అనుగుణంగా పైన పేర్కొన్న ఫలితాలు ఇవ్వబడ్డాయి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల కొరకు మరియు తరపున
సం/-
ఎస్ గురునాథ రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్
DIN No: 00003828

ప్రదేశం : హైదరాబాద్
తేదీ : 10-02-2023
www.astramwp.com

Premier Explosives Limited
CIN:L24 110TG 1980 PLC 002633
'Premier House', 11 Ishaq Colony, Near AOC Centre, Secunderabad - 500 015. Ph. Nos. +91-40-66146801 to 05
Fax No. +91-40-27843431 Email: investors@pelgel.com Website: www.pelgel.com

31 డిసెంబర్, 2022తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలానికి ఆడిట్‌చేయని స్టాండ్అలోన్ అండ్ కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో, సూచించినట్లుగా మినహా)

క్ర. సం.	వివరాలు	స్టాండ్అలోన్						కన్సాలిడేటెడ్					
		ముగిసిన త్రైమాసికం			ముగిసిన 9 నెలలకు		ముగిసిన సంవత్సరానికి	ముగిసిన త్రైమాసికం			ముగిసిన 9 నెలలకు		ముగిసిన సంవత్సరానికి
		31.12.2022	30.09.2022	31.12.2021	31.12.2022	31.12.2021	31.03.2022	31.12.2022	30.09.2022	31.12.2021	31.12.2022	31.12.2021	31.03.2022
1	ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం	3729.98	6063.51	5080.81	14970.93	13867.51	19912.77	3729.98	6063.51	5080.81	14970.93	13867.51	19912.77
2	మినహాయింపుగల ఐటంలు మరియు పన్నుకు ముందు లాభం/(నష్టం)	68.08	353.57	115.16	599.32	595.89	729.76	74.54	362.51	114.93	618.13	670.18	698.82
3	మినహాయింపుగల ఐటం (వాలెంటరీ రిటైర్‌మెంట్ వ్యయాలు)	-	-	-	-	-	-	-	-	-	-	-	-
4	పన్నుకు ముందు లాభం/(నష్టం)	68.08	353.57	115.16	599.32	595.89	729.76	74.54	362.51	114.93	618.13	670.18	698.82
5	పన్ను తరువాత లాభం/(నష్టం)	57.57	251.28	60.66	434.95	444.25	562.01	64.03	260.22	60.54	453.76	511.43	522.20
6	పూర్తి సమగ్ర ఆదాయం	40.86	234.68	40.01	385.15	385.06	502.03	47.32	243.62	39.89	403.96	452.24	462.22
7	ఈక్విటీ వాటా మూలధనం	1075.22	1075.22	1075.22	1075.22	1075.22	1075.22	1075.22	1075.22	1075.22	1075.22	1075.22	1075.22
8	రివ్యాల్యుయేషన్ రిజర్వులు మినహాయించి ఇతర ఈక్విటీ	-	-	-			17927.72	-	-	-	-	-	-
9	వాటా ఒక్కింటికి రాబడులు/(నష్టం) రూ. 10/- చొప్పున (వార్షికం కానిది)												
	బేసిక్ (రూ.లో)	0.54	2.34	0.56	4.05	4.13	5.23	0.58	2.40	0.56	4.18	4.63	4.93
	డైల్యూటెడ్ (రూ.లో)	0.54	2.34	0.56	4.05	4.13	5.23	0.58	2.40	0.56	4.18	4.63	4.93

పై పేర్కొన్న నివేదిక నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ మరియు బాంబే స్టాక్ ఎక్స్చేంజ్‌తో దాఖలుచేయబడిన ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలానికి ఆర్థిక ఫలితాలయొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు సారాంశం వారి సంబంధిత వెబ్‌సైట్స్ అనగా www.nseindia.com మరియు www.bseindia.com పై మరియు కంపెనీ వెబ్‌సైట్: www.pelgel.com పై కూడా అందుబాటులో ఉంటాయి.

For Premier Explosives Limited
టి.వి.చౌదరి
మేనేజింగ్ డైరెక్టర్

సికింద్రాబాద్
10 ఫిబ్రవరి, 2023

రేవంత్‌రెడ్డిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

మహబూబాబాద్ కోర్టు సెంటర్లో ఈ నెల 8న టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ గూడూరు మండలం ఏపూరి గ్రామానికి చెందిన బానోతు రామన్ననాయక్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మహబూబాబాద్ టౌన్ పోలీసులు రేవంత్‌పై ఎస్సీ ఎస్టీ అట్రా సిటీ కేసు నమోదు చేశారు. రామన్ననాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. హాత్‌సేహాత్ జోడో యాత్రలో భాగంగా ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్‌ను కీచకుడు, హంతకుడు దుశ్శాసనుడు అని దూషించినందుకు రేవంత్ రెడ్డిపై ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.కౌన్సిలర్ భానోత్ రవిని హత్య చేయించాడని నిరాధారమైన ఆరోపణ చేశా రన్నారు. శంకర్‌నాయక్ అనుచరులను కాంగ్రెస్ కార్యకర్తలతో తొక్కి చంపిస్తానని బెదిరించారని తెలిపారు. రేవంత్ రెడ్డిపై కేసు నమోదు కావడం మానుకోట లో చర్చనీయాంశమైంది.

VISHNU CHEMICALS LTD
CIN: L85200TG1993PLC046359
Regd off: H.No. 8-2-293/82/F/23-C, Plot No. 23, Road No. 8, Film Nagar, Jubilee Hills, Hyderabad, Telangana – 500096, India Tel: +91-40-23327723, 040-23396817 Fax: +91-40-23314158.
Email: investors@vishnuchemicals.comwebsite: www.vishnuchemicals.com

పోస్టల్ బ్యాలెట్ ప్రకటన

1) ఇందుమూలంగా **విష్ణు కెమికల్స్ లిమిటెడ్ (ద కంపెనీ)** యొక్క సభ్యులకు తెలియజేయునది ఏమనగా కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 108, సెక్షన్ 110 మరియు ఇతర వర్తింపదగిన సెక్షన్స్ ("ద యాక్ట్") దీనితో పాటు కంపెనీస్ (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014తో చదవదగిన రూల్స్ 20 మరియు 22 ("మేనేజ్‌మెంట్ రూల్స్"), సెక్రెటేరియల్ స్టాండర్డ్స్-2 ఆన్ జనరల్ మీటింగ్స్, సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని, ఎప్పటికప్పుడు సవరించబడిన నిబంధనలు ("సెబి లిస్టింగ్ రెగ్యులేషన్స్") మరియు దీనితో పాటు చదవదగిన జనరల్ సర్క్యులర్ నెంబర్లు.14/2020 మరియు తేది.08 ఏప్రిల్, 2020, 17/2020, తేది.13 ఏప్రిల్, 2020, 03/2022, తేది:5,మే,2022, 11/2022 మరియు తేది:28,డిసెంబర్, 2022 మరియు సంబంధిత జనరల్ సర్క్యులర్లు మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జారీ చేసిన సర్క్యులర్స్ ("ఎంసిఎ సర్క్యులర్స్") దీనితో పాటు వర్తింపదగిన చట్టాలు మరియు నిబంధనలు, కంపెనీ యొక్క సభ్యుల ద్వారా ప్రతిపాదించిన తీర్మానాలను అనుగుణంగా కంపెనీ యొక్క సభ్యుల యొక్క ఓటింగ్ ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా పోస్టల్ బ్యాలెట్ విధానం ద్వారా నిర్వహించబడును. **(రిమోట్ ఇ-ఓటింగ్)**
2. పైన పేర్కొన్న ఎంసిఎ సర్క్యులర్స్ మరియు సెబి సర్క్యులర్స్ అనుసరించి పోస్టల్ బ్యాలెట్ నోటీసును సభ్యుల యొక్క రిజిస్టర్డ్ ఇ-మెయిల్స్‌కు అనగా కంపెనీ యొక్క రిజిస్ట్రార్ అండ్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ అండ్ షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ అనగా మెసర్స్ బిగ్‌షేర్ సర్వీసెస్ ప్రయివేట్ లిమిటెడ్ ("ఆర్టీఏ") లేదా వారి యొక్క సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్స్ వద్ద కటాఫ్ తేదీ నాటికి అనగా **శుక్రవారం, 17,ఫిబ్రవరి, 2023 తేదీ** నాటికి సమోదై ఉన్నవారికి పంపడం జరిగింది. కంపెనీ తమ యొక్క సభ్యులకు రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా ఓటింగ్ నమోదు చేసే సౌకర్యాన్ని **ఎలక్ట్రానికల్‌గా** కల్పిస్తున్నది.
3) సభ్యులంతా ఇ-ఓటింగ్ విధానం ద్వారా తమ యొక్క అభిప్రాయాన్ని ఓటు ద్వారా వ్యక్తపర్చవచ్చును. పోస్టల్ బ్యాలెట్ నోటీసు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.vishnuchemicals.comలో మరియు స్టాక్ ఎక్స్చేంజ్ వెబ్‌సైట్ www.bseindia.com లో మరియు సిడిఎస్ఎల్ వెబ్‌సైట్ http://www.evotingindia.comఅందుబాటులో ఉన్నది. అదే విధంగా సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ (అప్పటి నుంచి దీన్ని సిడిఎస్ఎల్ గా సంబోధించాలి) రిమోట్ ఇ-ఓటింగ్ నిర్వహణ కోసం నియమించబడిన ఏజెన్సీ ద్వారా నిర్వహించబడును మరియు మెసర్స్ బిగ్‌షేర్ సర్వీసెస్ ప్రయివేట్ లిమిటెడ్ ("ఆర్టీఏ") వద్ద అనగా www.bigshareonline.com వెబ్‌సైట్ వద్ద నిర్వహించబడును.
4) రిమోట్ ఇ-ఓటింగ్ **21, ఫిబ్రవరి, 2023,ఉదయం గం.9-00 (ఐఎస్‌టి)** ప్రారంభమై **22, మార్చి,2023 2023, సాయంత్రం గం.17-00** (ఐఎస్‌టి) ముగిస్తుంది. నిర్దిష్ట గడువు ముగిసిన తర్వాత రిమోట్ ఇ-ఓటింగ్ మాడ్యుల్‌ను ఆర్టీఏ నిలిపివేస్తుంది.
5) **భౌతిక రూపంలో వాటాలను కలిగివున్న సభ్యులంతా....** కంపెనీ/కంపెనీ యొక్క ఆర్టీఏ వద్ద తమ ఇ-మెయిల్ అడ్రస్‌లను రిజిస్టర్ చేసుకోలేకపోయారో వారంతా రిజిస్టర్ చేసుకోవచ్చును మరియు వారి యొక్క ఓట్లను రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా నమోదు చేయవచ్చును మరియు కంపెనీ యొక్క పోస్టల్ బ్యాలెట్ నోటీసును పొందవచ్చును / రిమోట్ ఇ-ఓటింగ్‌లో పాల్గొనేందుకు వీలుగా లాగిన్ క్రెడెన్షియల్స్‌ను పొందవచ్చును, దిగువ పేర్కొన్న స్కాన్ కాపీలను జత చేసి కంపెనీ యొక్క ఆర్టీఏకి పంపించడం ద్వారా కూడా పొందవచ్చును. చిరునామా bsshyd@bigshareonline.com, కంపెనీ యొక్క ఇ-మెయిల్ అడ్రస్ investors@vishnuchemicals.com
   ఎ) పేరు, ఫోలియో నెంబర్ మరియు పూర్తి చిరునామా, మొబైల్ నెంబర్ మరియు ఇ-మెయిల్ అడ్రస్ రిజిస్టర్డ్ చేసిన సంతకం చేసిన అభ్యర్థన పత్రం.
   బి) స్వీయ ధ్రువీకరణ చేసిన స్కాన్ చేయబడిన పాన్ కార్డు
   సి) స్కాన్డ్ కాపీ డాక్యుమెంట్ (ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడీ కార్డు, పాస్‌పోర్టు) కంపెనీ యొక్క సభ్యుల యొక్క చిరునామాతో కూడిన డాక్యుమెంట్‌ను జతచేయాలి.
6) **డీమెటీరియలైజ్డ్ రూపంలో కంపెనీలో వాటాలను కలిగివున్న వారు:** ఇ-మెయిల్ చిరునామాను సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్స్ వద్ద అప్డేట్ చేసుకోవాలి

కంపెనీ యొక్క సభ్యుల యొక్క ప్రయోజనార్థం మరియు సమాచారం అందించాలనే ఉద్దేశంతో మరియు ఎంసిఎ సర్క్యులర్స్ మరియు సెబి సర్క్యులర్స్‌కు అనుగుణంగా పైన పేర్కొన్న సమాచారం అందించడం జరిగింది.

ఇంకనూ, సెబి సర్క్యులర్ నెం.SEBI/HO/OIAE/2023/03394 తేది:27,జనవరి, 2023 ప్రకారం వాటాదారులకు అనగా కంపెనీలో భౌతిక రూపంలో వాటాలను కలిగివున్నవారికి సంబంధించిన సమాచారం వసెబి యొక్క డిస్ప్యూట్ రిజల్యూషన్ ప్రకార, ఒకవేళ,కంపెనీల లేదా దనీల యొక్క రి జిస్ట్రార్ అండ్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ అనగా మెసర్స్ బిగ్ షేర్ సర్వీసెస్ ప్రయివేట్ లిమిటెడ్ వద్ద సర్వీస్ రిక్వెస్ట్‌కు అనుగుణంగా సెబి సర్క్యులర్ ప్రకారం 30,మే,2022 ప్రకారం వాటాదారులంతా వారి యొక్క ఆర్బిట్రేషన్‌ను స్టాక్ ఎక్స్చేంజ్ వద్ద దాఖలు చేయాల్సి ఉంటుంది. పూర్తి వివరాల కోసం, వాటాదారులంతా స్టాక్ ఎక్స్చేంజ్‌కు సంబంధించిన వెబ్ లింక్‌ను బిఎస్ఇ- http://tiny.cc/m1/2vzNSE-http://tiny.cc/s1/2vz వద్ద సందర్శించి పొందవచ్చును.

For Vishnu Chemicals Limited
సం/-
విధా షిండే
కంపెనీ సెక్రెటరీ & కాంప్లియన్స్ అధికారి
M.No. F8466

ప్రదేశం : హైదరాబాద్
తేది: 10 ఫిబ్రవరి,2023

Ramky Infrastructure Limited
CIN: L74210TG1994PLC017356
Regd. Office: 15th Floor, Ramky Grandiose, Sy. 136/2 & 4, Gachibowli, Hyderabad - 500032 **Ph:** 040 - 23015000 **Fax:** 040-23015100; **website:** www.ramkyinfrastructure.com; **E-mail:** secr@ramky.com

31 డిసెంబర్, 2022తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం (పూర్తి మొత్తాలు రూ.మిలియన్లలో షేర్ డేటా మినహా)

క్ర. సం.	వివరాలు	స్టాండ్అలోన్						కన్సాలిడేటెడ్					
		ముగిసిన త్రైమాసికం			ముగిసిన 9 నెలలకు		ముగిసిన సంవత్సరానికి	ముగిసిన త్రైమాసికం			ముగిసిన 9 నెలలకు		ముగిసిన సంవత్సరానికి
		31.12.2022 (Unaudited)	30.09.2022 (Unaudited)	31.12.2021 (Unaudited)	31.12.2022 (Unaudited)	31.12.2021 (Unaudited)	31.03.2022 (Audited)	31.12.2022 (Unaudited)	30.09.2022 (Unaudited)	31.12.2021 (Unaudited)	31.12.2022 (Unaudited)	31.12.2021 (Unaudited)	31.03.2022 (Audited)
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	3,910.30	3,158.40	3,756.25	10,328.89	8,340.45	12,979.10	4,169.72	3,399.35	3,965.14	11,286.98	9,184.42	14,586.55
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మరియు మినహాయింపుగల ఐటంలకు ముందు)	875.28	691.70	621.65	2,235.73	1,442.63	2,665.06	340.48	119.82	164.26	752.74	463.47	1,225.29
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	875.28	691.70	621.65	2,235.73	1,442.63	2,665.06	340.48	119.82	164.26	752.74	463.47	1,225.29
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	669.44	500.54	447.01	1,662.54	1,161.94	1,183.68	111.96	552.98	19.13	748.33	877.47	400.25
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	668.64	498.87	452.27	1,658.09	1,173.92	1,199.05	111.16	551.31	24.39	743.87	889.45	423.12
6	ఈక్విటీ వాటా మూలధనం	691.98	691.98	691.98	691.98	691.98	691.98	691.98	691.98	691.98	691.98	691.98	691.98
7	ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపించినట్లుగా (రివ్యాల్యూయేషన్ రిజర్వు మినహాయించి) రిజర్వులు						6,167.31						2,068.80
8	వాటా ఒక్కింటికి రాబడి (ముఖ విలువ రూ.10/-ల చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)												
	1. బేసిక్: (రూ)	9.67	7.23	6.46	24.03	16.79	17.11	0.98	7.51	(0.45)	9.17	10.88	3.41
	2. డైల్యూటెడ్: (రూ)	9.67	7.23	6.46	24.03	16.79	17.11	0.98	7.51	(0.45)	9.17	10.88	3.41

గమనికలు:
1. పై పేర్కొన్న ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 10 ఫిబ్రవరి, 2023న నిర్వహించబడిన వారి సమావేశంలో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
2. సెబీ (లిస్టింగ్& అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్చేంజ్‌తో దాఖలుచేయబడిన ముగిసిన 31.12.2022తో త్రైమాసిక మరియు 9 నెలల కాలానికి ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మెట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్చేంజీల వెబ్‌సైట్ పేర్లు అనగా బిఎస్ఇ లిమిటెడ్, www.bseindia.com మరియు నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్: www.nseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్: www.ramkyinfrastucture.com పై అందుబాటులో ఉంటాయి.

For Ramky Infrastructure Limited
సం/-
వై ఆర్ నాగరాజా
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00009810

ప్రదేశం: హైదరాబాద్
తేది: 10-02-2023

ఎన్నిపరిశ్రమలొచ్చాయి... ఎంతమందికి ఉపాధి కల్పించారు?

- శ్వేతపత్రం విడుదల చేయండి
- ఎమ్ఎస్ఎమ్ఈలకు న్యాయం చేయండి కనీస వేతనాలను సవరించండి
- ఔటర్ రింగ్‌రోడ్డుపై టోల్‌ను రద్దుచేయండి
- ఏసీడీపీ నిధులను రూ.10 కోట్లకు పెంచాలి : కాంగ్రెస్ సభ్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'రాష్ట్రానికి ఎన్ని కొత్త పరిశ్రమలు వచ్చాయి? ఎన్ని పెట్టుబడులు వచ్చాయి? అసలు ఎన్ని కంపెనీలు స్థాపించబడ్డాయి? ఎంత మందికి ఉపాధి కల్పించారు?' అనే విషయంపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని కాంగ్రెస్ సభ్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు డిమాండ్ చేశారు. శుక్రవారం అసెంబ్లీలో పద్దులపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమైన పరిశ్రమల స్థాపనకు కేంద్రం నుంచి నిధులు ఏమైనా వచ్చాయా? అని ప్రశ్నించారు. ఒకవేళ ఇవ్వకపోతే కేంద్రం నిర్లక్ష్యంపై కొట్లాడటంపై తామూ కలిసివస్తామని చెప్పారు. రాష్ట్రంలో 26 లక్షల ఎమ్ఎస్ఎమ్ఈలు ఉన్నాయనీ, అందులో 40 లక్షల మందికిపైగా కార్మికులు పనిచేస్తున్నారని చెప్పారు. కరోనా కాలంలో ఎక్కువ సంఖ్యలో అవి మూతపడటంతో కార్మికులు పెద్దఎత్తున రోడ్డునపడ్డ విషయాన్ని ప్రస్తావించారు. ఎమ్ఎస్ఎమ్ఈలకు కరెంట్ బిల్లుల మాఫీ, సబ్సిడీలు, రాయితీలు, లోన్లు, ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని కోరారు. కనీసవేతనాలను సవరిస్తూ జీవోలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ద్వితీయశ్రేణి నగరాల్లోనూ ఐటీ టవర్లు, ఇంకిబేషన్ సెంటర్లను నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కొత్త మున్సిపాల్టీల్లో ఉద్యోగుల కొరత ఉందనీ, ఆ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఒక్కో మున్సిపాల్టీలో ఒక్కోరకంగా ఇంటిపన్ను వేయడం తగదన్నారు. రాష్ట్రస్థాయిలో శాస్త్రీయంగా ఒకే పన్ను విధానం తేవాలని కోరారు. అక్రమకట్టడాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 160 కిలోమీటర్ల ఔటర్‌రింగురోడ్డుపై ఉన్న టోల్ ట్యాక్స్‌ను ఎత్తేయాలని కోరారు. ప్రజల అభిప్రాయాలను తీసుకుని మాస్టర్‌ప్లాన్‌లను రూపొందించాలని సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధి ఫండ్ (ఏసీడీపీ)ను రూ.10 కోట్లకు పెంచాలని డిమాండ్ చేశారు. స్కూళ్లలో ఫీజుల నియంత్రణ కోసం మానిటరింగ్ కమిటీని వేయాలన్నారు. టీచర్ పోస్టులను భర్తీచేయాలని డిమాండ్ చేశారు. ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని కోరారు. రాష్ట్రంలో ఇంకా 80 అడిషనల్ కోర్టుల అవసరం ఉందనీ, వాటిని వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. న్యాయవాదుల సంక్షేమం కోసం కేటాయించిన రూ.100 కోట్ల ఫండ్‌ను ట్రస్టు ద్వారా కాకుండా బార్ కౌన్సిల్ ద్వారా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఇప్పటి వరకూ 33 లక్షల మందికిపైగా కంటిపరీక్షలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు పథకం కింద నిర్వహిస్తున్న వైద్య శిబిరాల్లో ఇప్పటి వరకూ 33,60,301 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారు. వారిలో మొత్తం 6,76,732 మందికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ మేరకు సమాచార, పౌర సంబంధాల శాఖ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది.

నేడు ఐప్సో తృతీయ మహాసభ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం (ఐప్సో) రాష్ట్ర మహాసభను శనివారం హైదరాబాద్‌లోని వనస్థలి పురంలో నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటలకు ఆరంభమయ్యే ఈ సభలో మాజీ ఎమ్మెల్సీ కె.యాదవరెడ్డి పతాకావిష్కరణ చేస్తారు. ఐప్సో డిప్యూటీ జనరల్ సెక్రటరీ హరిచంద్‌సింగ్ భట్ మహాసభను ప్రారంభిస్తారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్, ఐప్సో జాతీయ ప్రధాన కార్యదర్శులు అరుణ్ కుమార్, డాక్టర్ డి.సుధాకర్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తదితరులు పాల్గొంటారు.

హ్యాపీ బర్త్‌డే సార్

- స్పీకర్‌కు సీఎం కేసీఆర్ జన్మదిన శుభాకాంక్షలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

శాసన సభ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆయనకు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం స్పీకర్ ఛాంబర్‌కు సీఎం కేసీఆర్ వెళ్లారు. ఆయనతో కొద్దిసేపు ముచ్చటించారు. సీఎం వెంట శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి కూడా ఉన్నారు. మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ స్పీకర్ పి.శ్రీనివాస్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. స్పీకర్‌తో మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కేక్ కట్ చేయించారు.

సుప్రీంకోర్టుకు మరో ఇద్దరు జడ్జీలు

- 34కు చేరిన న్యాయమూర్తుల సంఖ్య





న్యూఢిల్లీ : సుప్రీంకోర్టులో మరో ఇద్దరు జడ్జీల నియామకానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కొలీజియం సిఫారసు చేసిన జస్టిస్ రాజేష్ బిందాల్, జస్టిస్ అరవింద్ కుమార్‌లు సుప్రీం కోర్టు న్యాయమూర్తులుగా నియమితు లయ్యారు. దీంతో సుప్రీంకోర్టులో న్యాయ మూర్తుల సంఖ్య పూర్తి స్థాయి (34)కు చేరింది. భారత రాజ్యాంగంలోని నిబంధనల ప్రకారం.. రాష్ట్రపతి.. అలహా బాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాజేష్ బిందాల్, గుజ రాత్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరవింద్ కుమార్‌ను సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా నియమించారు. వారికి శుభాకాంక్షలు" అని కేంద్ర న్యాయమంత్రి కిరణ్ రిజిజు ట్వీట్ చేశారు. ఈ ఏడాది జనవరి 31న సుప్రీంకోర్టు కొలీజియం వారి పేర్లను కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది. ఈ ప్రతిపాదనలను అంగీకరించిన కేంద్రం.. రాష్ట్రపతికి సిఫార్సు చేయగా ఆమోదం తెలిపారు. త్వరలోనే వీరిద్దరూ ప్రమాణస్వీకారం చేయనున్నారు. గతేడాది డిసెంబరులో ఐదుగురు జడ్జీల నియామకానికి సంబంధించి కొలీజియం సిఫారసులను ఇటీవల కేంద్రం ఆమోదించిన సంగతి తెలిసిందే. గతవారం వారు జడ్జీలుగా ప్రమాణ స్వీకారం చేశారు.

పోడు పట్టాలియ్యకుంటే పేదలే ఫాంహౌజ్‌ను దున్నుతరు

చేతగాదని చెప్పండి..జర్నలిస్టులకు నేను ఇండ్లస్థలాలిప్పిస్తా : బండి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పోడు భూములకు పట్టాలపై సీఎం కేసీఆర్ మరో డ్రామాకు తెరదీశారనీ, తక్షణమే పట్టాలియ్యకుంటే పేదలంతా ఫాంహౌజ్ ను ఆక్రమించుకుని దున్నడం ఖాయమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్‌కుమార్ హెచ్చరించారు. శుక్రవారం హైదరాబాద్‌లో సిరిసిల్ల సెస్ మాజీ వైస్ చైర్మెన్, శ్రీనివాస సేవాసంస్థ అధినేత లగిశెట్టి శ్రీనివాస్, అతని అనుచరులు బీజేపీలో చేరారు. బండి మీడియాతో మాట్లాడారు. ప్రశ్నించే జర్నలిస్టుల గొంతు నొక్కుతున్న రాష్ట్ర ప్రభుత్వం వారి సంక్షేమంలో టాప్ అనడం సిగ్గు చేటన్నారు. 1100 మంది జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలివ్వాలని సుప్రీంకోర్టు చెప్పి ఆరు నెలలు దాటు తున్నా సీఎం కేసీఆర్ స్పందించలేదని విమర్శించారు. జర్నలిస్టులకు ఇండ్లు ఇచ్చేందుకు బీజేపీ సిద్ధంగా ఉందనీ, కేసీఆర్ కు చిత్త శుద్ధి ఉంటే జర్నలిస్టులకు ఇండ్లు ఇవ్వాలని కేంద్రానికి ప్రతిపాదన లు పంపాలని కోరారు. అలాగైతే వారం రోజుల్లో మంజూరు చేయించే బాధ్యత ను తాను తీసుకుంటానన్నారు. దమ్ముం టే కేసీఆర్ ప్రతిపాదనలు పంపా లని సవాల్ విసిరారు. ప్రభుత్వ భవనాలను కూల్చే సంస్కృతి తమది కాదన్నారు. పాతబస్తీలో విద్యుత్ చౌర్యం నిరూపిస్తాననీ, దమ్ముంటే తనతో రావాలని సవాల్ విసిరారు. చేనేత బంధు హామీ ఏ మైందని ప్రశ్నించారు. మోడీని తిట్టేందుకే అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తు న్నట్టుగా ఉందని విమర్శించారు. పేదలకు కేంద్ర ప్రభుత్వం2.5 లక్షల ఇండ్లను మంజూరు చేస్తే ఆ నిధులను కేసీఆర్ దారిమళ్లించారని ఆరోపించారు.

కుల వ్యవస్థ స్థిరీకరణే బీజేపీ లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

పాల్గొన్న రాఘవులు మాట్లాడుతూ దేశంలో అనేక పార్టీలు గతంలో అధికారాన్ని చేపట్టాయని గుర్తు చేశారు. ఆయా పార్టీలన్నీ దళితుల అభివృద్ధికి తగిన కృషి చేయలేదని తెలిపారు. కానీ..ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం దళితుల పట్ల గత పార్టీలతో పోలిస్తే భిన్నమైన వైఖరిని కలిగి ఉన్నదని వివరించారు. కుల వ్యవస్థ గుండెకాయగా సనాతన ధర్మం ముసుగులో మనుస్మృతి విధానాలతో పాలన కొనసాగుస్తున్నదని చెప్పారు. జనాభా దామాషా ప్రకారం దళితులకు నిధులు కేటాయించకుండా వివక్ష పాటించిందని విమర్శించారు. 2024 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని దళితుల ఓట్లకోసం గాలం వేస్తున్నారని తెలిపారు. ఈ మధ్యకాలంలో ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ మాట్లాడుతూ ఎవరు చేసే పనిని వారు గౌరవిస్తే..నిరుద్యోగ నిర్మూలన సాధ్యమవుతుందని చెప్పారని గుర్తుచేశారు. దీని మర్మమేమిటో చెప్పాలని బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌ను ప్రశ్నించారు. శ్రమ గౌరవం ముసుగులో కుల వ్యవస్థను కొనసాగించటం కాదా? అని ప్రశ్నించారు. పాకీ పనిని, పౌరోహిత్యం చేయడాన్ని రెండింటిని ఒకే విధంగా మూడు వేల ఏండ్లుగా ఎందుకు చూడలేదో చెప్పాలన్నారు. కార్పొరేట్ శక్తులకు, అదాని వంటి బడా పారిశ్రామికవేత్తలకు బీజేపీ ప్రభుత్వమే కొమ్ముకాస్తున్నదన్నారు. పేదలకు ఇస్తున్న సబ్సిడీలను రద్దు చేసిందని చెప్పారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడిచే విధంగా బడ్జెట్‌లో గత రెండేండ్లలో సగానికి పైగా నిధుల కోత విధించారని గుర్తు చేశారు. ఆహార సబ్సిడీలు ఎత్తివేసిందన్నారు. పేదలకు ఉచితంగా ఇచ్చే ఐదు కేజీల బియ్యం ఇవ్వటం లేదని చెప్పారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులపై 300 రెట్లు దాడులు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. సనాతన ధర్మం పేరిట మనుధర్మాన్ని బహిరంగంగా చర్చ చేస్తున్నారని వివరించారు. మరో పక్క ప్రభుత్వ రంగ సంస్థలను బీజేపీ అమ్మేస్తున్నదని తెలిపారు. ప్రయివేటు రంగంలో రిజర్వేషన్లు లేవని చెప్పారు. ఈ రకంగా బీజేపీ సర్కారు సామాజికంగా, ఆర్థికంగా దళితులపట్ల వివక్ష చూపుతున్నదని చెప్పారు.ఈ నేపథ్యంలో జాతీయ స్థాయిలో దళిత గిరిజనులను సమీకరించి రాజ్యాంగం, రిజర్వేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం విశాల ఐక్య ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవశ్యకత ఏర్పడిందని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కేటాయింపులు గణనీయంగా ఉన్నప్పటికీ, ఖర్చు చేయడంలో విఫలమవుతున్నదని చెప్పారు. ప్రముఖ సామాజిక విశ్లేషకులు మల్లేపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ మనిషి కేంద్రంగా బడ్జెట్ రూపకల్పన జరగాలని ఆకాంక్షించారు. ఆ బడ్జెట్ ప్రజల ఆర్థిక దిశ, సామాజిక స్థితిని మార్చే విధంగా ఉండాలన్నారు. బీజేపీ దృక్పథంలోనే ఈ కోణం లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ ప్రజల కోసం కాదనీ, కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాలకోసమేనని గుర్తుచేశారు. దాంట్లో సామాజిక అంశాలను అసలు ప్రస్తావించలేదన్నారు. ఎనిమిదేండ్లుగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల ద్వారా ఎంతమందికి, ఏ తరగతులకు లబ్ది చేకూరిందో చెప్పాలని ప్రశ్నించారు. కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు మాట్లాడుతూ బడ్జెట్ అంటే బాధితులకు దీపం కావాలన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితుల అభివృద్ధి జరగటం లేదని చెప్పారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్నప్పటికీ దళితులపై దాడులు దౌర్జన్యాలు కొనసాగుతున్నాయని తెలిపారు.సంఘ్‌పరివార్ శక్తులే ఘటనలకు పాల్పడుతున్నారని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు నిజమైన లబ్దిదారులకి దక్కాలని ఆకాంక్షించారు. రౌండ్ టేబుల్ సమావేశంలో డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్, పీపుల్స్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎస్ శివలింగం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్, వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర నాయకులు పి ఆశయ్య, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం ధర్మానాయక్, బుడగ జంగాల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు కడమంచి రాంబాబు, ఆవాజ్ రాష్ట్ర నాయకులు ఎండి సర్దార్, ఆడజన సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ ధనలక్ష్మి, కేవీపీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బొట్ల శేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పల్లెర్ల లలిత, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం కృపాసాగర్, ఎన్ బాల పీరు, హైదరాబాద్ జిల్లా నాయకులు ఎం దశరథ్, టి సుబ్బారావు బాలయ్య నరసింహ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ఉద్యోగ నియామకాల్లో భారీ తగ్గుదల

(మొదటిపేజీ తరువాయి)

వస్తోందని గణాంకాలు చెబుతున్నాయి. 2014-2021 మధ్య ఏడేండ్లుగా కేంద్రం చేపట్టిన ఉద్యోగ నియామకాలపై పీఎంకే ఎంపీ అన్బుమణి రామ్‌దాస్ లోక్‌సభలో కేంద్రం నుంచి వివరాలు కోరారు. ఈ ప్రశ్నకు సమాధానంగా కేంద్ర సహాయమంత్రి ఎ.నారాయణస్వామి లోక్‌సభలో కొన్ని గణాంకాలు విడుదల చేశారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ సామాజిక వర్గాల వారీగా గణాంకాల్ని సభ ముందుంచారు. ఈ వివరాల ప్రకారం, డైరెక్ట్ రిక్రూట్‌మేంట్స్ ద్వారా ఉద్యోగాల భర్తీ 2014లో 1,28,629 కాగా..ఆ తర్వాత ప్రతిఏటా తగ్గుతూ వస్తోంది. 2021లో నియామకాలు 64,073కు పరిమితమైంది. ఉద్యోగాల భర్తీలో తగ్గుదల సగానికిపైగా ఉంది. అలాగే ఎస్సీ కేటగిరీలో నియామకాలు (2014లో) 21,673 నుంచి (2021నాటికి) 10,200కు పడిపోయింది. ఎస్టీ నియామకాలు 10,843 నుంచి 4573కు, ఓబీసీ కేటగిరిలో 40,513 నుంచి 19,660కి తగ్గింది. వాస్తవ గణాంకాలు ఓ వైపు ఇలా ఉంటే, ఓబీసీ రిజర్వేషన్ 27శాతానికి మించి నియామకా లున్నాయని సభలో నారాయణ స్వామి వెల్లడించటం గమనార్హం. అంతేగాక ప్రమోషన్ల ద్వారా ఉద్యోగ నియామకాల్లోనూ కేంద్రం తీరు వివాదాస్పదంగా ఉంది. ప్రమోషన్ల నియామకాలు 1,73,363 నుంచి 1,40,908కి తగ్గింది. డైరెక్ట్ రిక్రూట్‌మేంట్, ప్రమోషన్ల ద్వారా మొత్తం నియామకాల్లోనూ తగ్గుదల కనపడింది. నియామకాల్లో ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాల ప్రాతినిథ్యం కూడా పడిపోయింది. ఎస్సీ కేటగిరిలో నియామకాలు 2014లో 32,599 ఉండగా, 2021 నాటికి 24,794కు పడిపోయింది. ఎస్టీ కేటగిరిలో 14,112 నుంచి 10,938కి తగ్గింది. రెండు పద్ధతులతో చేపట్టిన ఉద్యోగాల భర్తీలో ఎస్సీ, ఎస్టీల ప్రాతినిథ్యంలోనూ తగ్గుదల నమోదైంది. ఓబీసీ ప్రాతినిథ్యం 31.5 శాతం నుంచి 30శాతానికి పడిపోయింది.

15 నుంచి టెన్త్ విద్యార్థులకు సాయంత్రం అల్పాహారం

- రోజుకు ఒక్కో విద్యార్థికి రూ.15 ఖర్చు
- 1.89 లక్షల మందికి రూ. 9.67 కోట్ల వ్యయం
- ఉత్తర్వులు విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఈ ఏడాది ఏప్రిల్ మూడు నుంచి 13వ తేదీ వరకు నిర్వహించే పదోతరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు అందించింది. ఈనెల 15 నుంచి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు 34 పనిదినాలపాటు వారికి సాయంత్రం అల్పాహారం (స్నాక్స్) అందించాలని నిర్ణయించింది. ఈ మేరకు సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీదేవసేన శుక్రవారం ఉత్తర్వులు విడుదల చేశారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్, మోడల్ స్కూళ్లలో పదో తరగతి విద్యార్థులకు సాయంత్రం ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలో అల్పాహారం కోసం ఒక్కో విద్యార్థికి రోజుకు రూ.15 ఖర్చు చేస్తున్నామని వివరించారు. తద్వారా రాష్ట్రవ్యాప్తంగా 4,785 పాఠశాలల్లో 1,89,791 మంది విద్యార్థులు ప్రయోజనం పొందుతారని పేర్కొన్నారు. వారికి స్నాక్స్ కోసం రోజుకు రూ.28,46,865 ఖర్చవుతుందని తెలిపారు. ఆ చొప్పున 34 రోజులపాటు వారి కోసం రూ.9,67,93,410 ఖర్చు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ నిధులను జిల్లా విద్యాశాఖాధికారు (డీఈవో)లకు విడుదల చేశామని తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో అత్యధికంగా 253 బడుల్లో 13,994 మంది విద్యార్థులకు రోజుకు రూ.2,09,910 ఖర్చు చేస్తున్నామనీ, 34 రోజులకు రూ.71,36,940 వ్యయం అవుతుందని వివరించారు. సంగారెడ్డి జిల్లాలో 218 పాఠశాలల్లో 10,593 మంది విద్యార్థులకు రోజుకు రూ.1,58,895 ఖర్చవుతుందనీ, 34 రోజులకు రూ.54,02,430 వ్యయం చేస్తున్నామని తెలిపారు. అప్పటికప్పుడు వండి వేడిగా ఉండే పౌష్టికాహారాన్ని విద్యార్థులకు అందించాలని డీఈవోలను ఆదేశించారు.

స్వాగతించిన టీఎస్‌యూటీఎఫ్

పదో తరగతి విద్యార్థులకు సాయంత్రం అల్పాహారం కోసం విద్యాశాఖ నిధులు విడుదల చేయడాన్ని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) రాష్ట్ర కమిటీ స్వాగతించింది. ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలంటూ ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు విడుదల చేసిందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె జంగయ్య, చావ రవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో విద్యార్థులకు ఉదయం, సాయంత్రం అల్పాహారం అందించాలంటూ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశామని గుర్తు చేశారు. అందులో భాగంగా ప్రభుత్వం నిధులు విడుదల చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు.

బీజేపీని అధికారం నుంచి దించడమే లక్ష్యం

- ప్రజాస్వామ్యం, న్యాయవ్యవస్థ, ఫెడరలిజంపై కేంద్రం దాడి
- త్రిపురలో స్వేచ్ఛగా ఎన్నికలు నిర్వహించాలి
- ఆర్థిక మాంద్యంతో పడిపోతున్న ప్రజల కొనుగోలు శక్తి
- సమస్యలపై ప్రజా ఉద్యమాలను నిర్మిస్తాం: సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు రాఘవులు



నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్

దేశంలో వచ్చే ఏడాదిలో నిర్వహించబోయే పార్లమెంటు సాధారణ ఎన్నికల్లో బీజేపీని అధికారం నుంచి దించడమే తమ లక్ష్యమని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఎంహెచ్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీపై బీబీసీ డాక్యుమెంటరీ, అదానీ అక్రమాలపై హిండెన్‌బర్గ్ నివేదిక విదేశీ కుట్ర అంటూ బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు వ్యాఖ్యానిస్తున్నారని చెప్పారు. ఈ అబద్ధాల ప్రచారం మరింత పెరుగుతోందన్నారు. దేశంలో ప్రజాస్వామిక హక్కులపై మోడీ ప్రభుత్వం దాడి చేస్తున్నదని విమర్శించారు. ప్రజల దృష్టిని మరల్చేందుకు మతోన్మాద ఎజెండాను, కులవిభజనను ముందుకు తెస్తున్నదని అన్నారు. ఎన్నికల వరకు ఇలాంటివి మరింత ఉధృతమవుతాయని చెప్పారు. దీంతోపాటు న్యాయవ్యవస్థపై దాడి జరుగుతున్నదని విమర్శించారు. న్యాయమూర్తుల ఎంపికకు కొలీజియం వద్దనీ, కేంద్రమే ఎంపిక చేసే విధానం కావాలంటూ కేంద్ర మంత్రి రిజిజు వ్యాఖ్యానిస్తున్నారని గుర్తు చేశారు. న్యాయవ్యవస్థను లొంగదీసుకునేందుకు కేంద్రం కుట్ర చేస్తున్నదని చెప్పారు. గవర్నర్లను ఉపయోగించుకుని రాష్ట్రాల హక్కులపై దాడి చేస్తున్నదని అన్నారు. ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా పాలన సాగిస్తున్నదని విమర్శించారు. కేరళలో సహకార వ్యవస్థ పటిష్టంగా అమలవుతున్నదని వివరించారు. దీన్ని దెబ్బతీసేందుకు కేంద్రం ప్రయత్నిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. దేశ చరిత్రను వక్రీకరించేలా యూజీసీ నిబంధనలను మారుస్తున్నదని చెప్పారు. సామాజిక, సాంస్కృతిక అంశాల్లోకి మతోన్మాదాన్ని తెచ్చి ప్రజలను విభజిస్తున్నదని విమర్శించారు. ఏటా ఒక దేశం నిర్వహించే జి-20 సదస్సుకు ఇప్పుడు భారత ప్రభుత్వానికి అవకాశమొచ్చిందని అన్నారు. దానిపై బీజేపీ గొప్పలు చెప్పున్నదని చెప్పారు. మానవాభివృద్ధి సూచికలో గుజరాత్ వెనుకబడి ఉందనీ, దారిద్ర్యం ఎక్కువుందని వివరించారు. మతోన్మాద భావజాలాన్ని పెంచి అక్కడ మళ్లీ అధికారంలోకి వచ్చిందన్నారు. హిమాచల్‌ప్రదేశ్‌లో ఓడిపోయిందని చెప్పారు. త్రిపురలో సీపీఐ(ఎం) కార్యాలయాలు, కార్యకర్తలపై బీజేపీ గూండాలు దాడులు చేస్తున్నారని అన్నారు. నిర్బంధకాండను ప్రయోగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అక్కడ ప్రజాస్వామిక వాతావరణం లేదన్నారు. ఆ రాష్ట్రంలో శాంతియుతంగా, స్వేచ్ఛగా ఎన్నికలను నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని కోరారు. రాబోయే రెండేండ్లలో ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక మాంద్యం మరింత పెరుగుతుందని చెప్పారు. ఆర్థిక వృద్ధి తగ్గుతుందంటూ ఐఎంఎఫ్, ప్రపంచబ్యాంకు చెప్తున్నాయని వివరించారు. ధరలు తగ్గడం లేదనీ, ప్రజల కొనుగోలు శక్తి పడిపోయిందనీ ఆందోళన వ్యక్తం చేశారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం పెరిగిందని అన్నారు. సరుకుల ఉత్పత్తి తగ్గుతోందనీ, ఉద్యోగాల్లో కోత పడుతున్నదని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రజల్లో అసంతృప్తి పెరిగి ఉద్యమాలు పెరుగుతాయన్నారు. ఇంగ్లాండ్, ఫ్రాన్స్‌ల్లో పెద్ద సమ్మెలు జరిగాయని గుర్తు చేశారు.

22 నుంచి దేశవ్యాప్త ఆందోళనలు

సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలను దేశవ్యాప్తంగా నిర్మిస్తామని రాఘవులు ఈ సందర్భంగా అన్నారు. ఈనెల 22 నుంచి 28 వరకు దేశవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. ఉపాధి కల్పించే మౌలిక సదుపాయాలను ప్రాజెక్టును చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేదలకు ఐదు కిలోల బియ్యం పంపిణీ చేయాలని సూచించారు. ఉపాధి హామీ పథకానికి నిధులను పెంచాలనీ, పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ధనవంతులపై పన్ను వేయాలనీ, వారసత్వ పన్ను విధించాలని కోరారు. సంపన్నులకు రూ.35 వేల కోట్ల రాయితీలను రద్దు చేయాలని చెప్పారు. ఏప్రిల్ ఐదో తేదీన రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ఇతర పార్టీలతో పొత్తు వేరు, ప్రజాసమస్యలపై ఉద్యమాలు వేరని స్పష్టం చేశారు. నవతెలంగాణ సంపాదకులు ఆర్ సుధాభాస్కర్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో సీజీఎం పి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు అమ్మితే...ఇద్దరు కొంటున్నారు

- అసెంబ్లీలో కేంద్రంపై కేటీఆర్ ఫైర్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ప్రభుత్వరంగ సంస్థల్ని పరిరక్షిస్తూ, రాష్ట్రంలో కొత్త స్టార్టప్‌లకు తాము ప్రాధాన్యం ఇస్తుంటే, కేంద్ర ప్రభుత్వం 163 ప్రభుత్వరంగ సంస్థల్ని తెగనమ్ముతూ ప్యాకప్ చెప్తున్నదని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి కే తారకరామారావు అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమ్మే 163 సంస్థల్లో 9,19,479 మంది ఉద్యోగులు ఉన్నారనీ, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం దీనిలో ఉద్యోగాలు సాధించిన, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల కడుపులు కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వరంగ సంస్థల్ని కేంద్రంలోని ఇద్దరు వ్యక్తులు అమ్ముతుంటే, మరో ఇద్దరు కొంటున్నారనీ, వారెవరో ప్రజలందరికీ తెలుసని విమర్శించారు. ప్రభుత్వరంగ సంస్థల్ని కొన్న కార్పొరేట్లు ఆరు నెలలు తిరక్కుండానే, నష్టాల పేరుతో కేంద్రానికి లేఖలు రాస్తే, వారు బ్యాంకుల్లో తీసుకున్న రుణాలను మాఫీ చేస్తున్నారని చెప్పారు. ఇలా ఇప్పటి వరకు కేంద్రం కార్పొరేట్లకు రూ.12 లక్షల కోట్లు మాఫీ చేసిందని వివరించారు.

శత్రుదేశంపై ఆంక్షలు విధించినట్టే...

కేంద్ర చెప్పినట్టు ప్రభుత్వరంగ సంస్థల్ని అమ్ముకుంటే, శత్రుదేశంపై ఆంక్షలు విధించినట్టే రాష్ట్ర ప్రభుత్వంపై ఆంక్షలు విధిస్తూ, మెడపై కత్తి వేలాడదీస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కోవిడ్ తర్వాత పారిశ్రామికాభివృద్ధికి రూ.20 లక్షల కోట్ల ప్యాకేజీ అన్నారనీ, దానివల్ల ఎవరు లబ్దిపొందారని ప్రశ్నించారు. కేంద్రానికి దమ్ముంటే దీనిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. శుక్రవారంనాడాయన శాసనసభలో పారిశ్రామిక బిల్లును ప్రవేశపెడుతూ మాట్లాడారు. అంతకుముందు బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలపై కౌంటర్‌గా ఆయన్ని ఉద్దేశించే మంత్రి మాట్లాడారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి వెన్నుముక లేని నలుగురు ఎంపీలు ఉన్నారనీ, రాష్ట్రానికి ఏం కావాలో అడిగే దమ్ము, ధైర్యం వారికి లేవన్నారు. ఎంపీగా గెలిపిస్తే ఐదు రోజుల్లో పసుపు బోర్డు తెస్తానని బీరాలు పలికిన ఎంపీ ఇప్పుడు ఎక్కడ ఉన్నారని ఎద్దేవా చేశారు. కేంద్ర మంత్రిగా ఉన్న మరో ఎంపీతో రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. ఒక్క కొత్త ప్రాజెక్ట్ తెచ్చే సత్తా వారికి లేదని చెప్పారు. 8 ఏండ్లలో 141 పురపాలికల్లో రాష్ట్ర ప్రభుత్వం రూ.15,090 కోట్లు ఖర్చు చేసి, అభివృద్ధి పనులు చేపట్టిందనీ, వీటికి కేంద్రం ఇచ్చిన నిధులు కేవలం రూ.1,690 కోట్లు (10శాతం) మాత్రమేనని అన్నారు.



ప్రజలు బాధ్యతగా ఉండాలి

పారిశుద్ధ్య నిర్వహణలో ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ చెప్పారు. ఆ శాఖ పద్దును అసెంబ్లీలో ప్రవేశపెట్టి, మాట్లాడారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో కోటి మంది జనాభా ఉంటే, పారిశుద్ధ్య కార్మికులు 20వేల మంది మాత్రమే ఉన్నారనీ, ప్రజలు తమ ఇంటితో పాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అనేక శాఖలకు అవార్డులు ఇస్తుందే తప్ప, నిధులు మాత్రం ఇవ్వట్లేదని విమర్శించారు. .

రూ. 77వేల కోట్ల పెట్టుబడులు

కేవలం ఐటీరంగంలో డేటా సెంటర్ల ఏర్పాటుకు ఇప్పటి వరకు రూ.77వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని మంత్రి కేటీఆర్ వివరించారు. టీఎస్ ఐపాస్ ద్వారా రూ.3.32 లక్షల కోట్లు పెట్టుబడులు రాగా, ప్రత్యక్షంగా, పరోక్షంగా 22 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభించాయని చెప్పారు.

బీబీసీ డాక్యుమెంటరీ నిషేధించాలా?

(మొదటిపేజీ తరువాయి)

అవగాహనతో పిటిషన్ వేశారని పేర్కొంది. డాక్యుమెంటరీని నిషేధించాలంటూ హిందు సేన చీఫ్ విష్ణు గుప్త సుప్రీంకోర్టును ఆశ్రయించారు. భారతదేశ వ్యతిరేక వైఖరిని డాక్యు మెంటరీలో చూపారంటూ ఆయన ఆరోపించారు. అంతర్జాతీ యంగా ఎదుగుతున్న భారతదేశానికి, మోడీకి వ్యతిరేకంగా జరుగుతున్న కుట్ర ఫలితమే ఈ డాక్యుమెంటరీ అని పేర్కొన్నారు. ప్రధాని మోడీ, భారత్ ఎదుగుదలను భారతదేశ వ్యతిరేక లాబీ, మీడియా, బీబీసీ జీర్ణించు కోలేకపోతున్నాయని అన్నారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ సంజీవ్ ఖన్నా జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్ ధర్మాసనం స్పందిస్తూ, ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించటం లేదని తెలిపింది. పూర్తిగా తప్పుడు అవగాహనతో కూడుకున్న పిటిషన్‌గా ధర్మాసనం అభిప్రాయ పడింది. "ఈ వాదన ఎలా సాధ్యమవుతుంది? మీరు పూర్తి సెన్సార్‌షిప్ విధించాలని కోరుతున్నారా? ఏమిటిది?" అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇదిలా ఉండగా, ప్రముఖ ఆంగ్ల దినపత్రిక పాత్రికేయుడు ఎన్.రామ్, సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ ఇదే అంశంపై దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు గత వారం విచారణ జరిపింది.డాక్యుమెంటరీకి సంబం ధించిన లింక్స్‌తో కూడిన ట్వీట్లను తొలగించాలని ఎందుకు నిర్ణయించారో చెప్పాలని కేంద్రాన్ని ఆదేశించింది. మూడు వారాల్లోగా వివరాల ను సమర్పించాలని ఆదేశిస్తూ, తదుపరి విచారణ ఏప్రిల్‌కు వాయిదా వేసింది.

అదానీకి మరో షాక్

- హైడ్రోజన్ వెంచర్‌కు బ్రేక్
- ఫ్రెంచ్ కంపెనీ టోటల్ ఎనర్జీస్ నిర్ణయం
- ఆడిట్‌పై స్పష్టత వచ్చే వరకూ కొనసాగనున్న నిలుపుదల

న్యూఢిల్లీ : హిండెన్‌బర్గ్ నివేదికతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న బడా పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీకి మరో షాక్ తగిలింది. అదానికి చెందిన 4.12 లక్షల కోట్లకు పైగా (50 బిలియన్ డాలర్లు) విలువైన హైడ్రోజన్ ఎనర్జీ ప్రాజెక్టులో పెట్టుబడి పెట్టే ప్రణాళికను నిలిపివేస్తున్నట్టు ఫ్రెంచ్ కంపెనీ టోటల్ ఎనర్జీస్ తెలిపింది. ప్రారంభించిన ఆడిట్ ఫలితాలు వచ్చే వరకూ ఈ ప్రాజెక్టు హోల్డ్‌లోనే ఉంటుందని తెలిపింది. ఫ్రెంచ్ కంపెనీ నిర్ణయంతో అదానీ కంపెనీకి పెద్ద ఎదురుదెబ్బ తగిలినట్టయిందని మార్కెట్ నిపుణులు తెలిపారు. అదానీ గ్రూపుతో భాగస్వామ్యం గురించి గతేదాది జూన్‌లో టోటల్‌ఎనర్జీస్ ప్రకటన చేసింది. అయితే, తమ సంస్థ ఇప్పటి వరకూ కాంట్రాక్టుపై సంతకం చేయలేదని ఫ్రెంచ్ గ్రూపు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ప్యాట్రిక్ పొయన్నే తెలిపారు. గతేదాది జూన్‌లో ఫ్రెంచ్ కంపెనీ చేసిన ప్రకటన ప్రకారం.. అదాని న్యూ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (అనిల్)లో 25 శాతం వాటాను టోటల్ ఎనర్జీస్ తీసుకుంటుంది. రాబోయే పదేండ్లలో గ్రీన్ హైడ్రోజన్ ఎకో సిస్టమ్‌లో 50 బిలియన్ డాలర్ల పెట్టుబడికి (రూ. 4.12 లక్షల కోట్లకు పైగా) అదానీ గ్రూపు యోచించింది. ఇంతలో హిండెన్‌బర్గ్ నివేదిక రావడం.. అదానీ గ్రూపునకు ఒకదాని తర్వాత మరొకటి ఎదురు దెబ్బలు తాకటం మొదలయ్యాయి. తాజాగా ఫ్రెంచ్ కంపెనీ రూపంలో మరోక దెబ్బ తాకింది.

బొగ్గు గనులు ప్రయివేటీకరిస్తే..బీజేపీలో ఉండను

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి కేటీఆర్ సమాధానమిస్తూ, గుజరాత్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు నామినేషన్ పద్ధతిలో బ్లాకులు కేటాయించిన కేంద్రం సింగరేణికి ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో సింగరేణిపై ప్రేమ కురిపిస్తే సరిపోదనీ, ఆ అంశంపై కేంద్రాన్ని నిలదీయాలని ఈటలకు సవాల్ విసిరారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ బ్లాకుల కేటాయింపునకు సంబంధించిన కోల్‌మైన్స్ కోసం రెండు రకాలుగా దరఖాస్తు చేసుకోవచ్చనీ, ఒక పద్ధతిలో 14 శాతం ఆదాయం వారికివ్వాల్సి ఉంటుందనీ, ఓపెన్ టెండర్‌లో అయితే 4 శాతం మాత్రమే ఇచ్చే వెసులుబాటు ఉండటంతో ఎక్కువ మంది ఆ పద్ధతినే ఎంచుకుంటున్నారని తెలిపారు. ఓపెన్ కాస్ట్‌కు వీలుపడని వాటికి అండర్‌గ్రౌండ్ మైనింగ్ దిశగా ఎందుకు అడుగులు వేయకూడదని ప్రశ్నించారు. సింగరేణికి ఉన్న రూ.25 వేల కోట్ల బకాయిలను చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సింగరేణిని ప్రయివేటీకరించే ఆలోచన కేంద్రానికి లేదన్నారు. ఈ సమయంలో కల్పించుకున్న మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ, విదేశాల నుంచే బొగ్గు దిగుమతి చేసుకోవాలనీ, దేశీయ బొగ్గు కొనొద్దంటూ రాష్ట్రాలకు కేంద్రం ఆదేశాలు జారీ చేసిందని గుర్తుచేశారు. బీజేపీ ప్రభుత్వం పారిశ్రామికవేత్తల కోసం మాత్రమే పని చేస్తున్నదనీ, బీఆర్‌ఎస్ ప్రభుత్వం పరిశ్రమల అభివృద్ధి కోసం కృషి చేస్తుందని కేటీఆర్ స్పష్టం చేశారు. కొంత మంది దోస్తుల కోసమే విదేశీ బొగ్గును అధిక ధరకు కొనాలని ప్రధాని మోడీ చెబుతున్నారని తెలిపారు. కోల్ ఇండియా కన్నా సింగరేణి మెరుగైన ఫలితాలను సాధించిందన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రయివేటుకు కట్టబెట్టేందుకు ఉద్దేశపూర్వకంగానే గనులు కేటాయించకుండా నష్టాల పాలు చేసిందనీ, సింగరేణిని కూడా అదే తరహాలో నష్టాల పాలు చేసి ప్రయివేటుకు అప్పగించేందుకు కేంద్రం కుట్రలు చేస్తుందని ఆరోపించారు. అంతకు ముందు ఈటల గెస్ట్ ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గెస్ట్ టీచర్లకు 12 నెలల జీతమిచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలనీ, ఉస్మానియా యూనివర్సిటీలో సంపూర్ణ భోజన సదుపాయం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పాకెట్ మనీ ఇవ్వాలనీ, నిరుద్యోగ భృతి హామీని అమలు చేయాలని కోరారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే బాల్కసుమన్ అడ్డుతగిలారు. యూపీఏ హయాంలో ఇచ్చిన రాజీవ్ గాంధీ ఫెల్లోషిప్‌ను బీజేపీ రద్దు చేసిందనీ, రాష్ట్ర విభజన హామీలైన గిరిజన యూనివర్సిటీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు కర్మాగారం ఇవ్వలేదని విమర్శించారు. రాష్ట్రానికి మంజూరైన ఐటీఐఆర్ రద్దు చేసిందనీ, నిటిఆయోగ్ సిఫారసు చేసిన వెనుకబడిన ప్రాంతాలు, జిల్లాలకు నిధులివ్వలేదని తెలిపారు. వాటిపై మాట్లాడాలని సుమన్ ఈటలకు సూచించారు. దీంతో ఈటల తాను బీజేపీలో ఉన్నప్పటికీ.... అన్యాయం జరిగితే తప్పకుండా అక్కడా అడుగుతానని తెలిపారు.

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలిస్తాం...

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలలిచ్చే విషయంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి కేటీఆర్ తెలిపారు. చాలా జిల్లాల్లో ఇప్పటికే ఇండ్ల స్థలాలిచ్చామనీ, మిగిలిన వారికి కూడా త్వరలోనే అందజేస్తామని చెప్పారు. ఐఅండ్ పీఆర్ పద్దుపై కాంగ్రెస్ సభ్యుడు శ్రీధర్ బాబు, బీజేపీ సభ్యుడు ఈటల రాజేందర్ జర్నలిస్టుల సంక్షేమంపై లేవనెత్తిన అంశాలకు కేటీఆర్ స్పందించారు. బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల కన్నా జర్నలిస్టుల సంక్షేమానికి తమ ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్య తనిచ్చిందని తెలిపారు. జర్నలిస్టుల కోసం దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రూ.100 కోట్ల సంక్షేమ నిధిని ఏర్పాటు చేశామనీ, 16 వేల అక్రిడియేషన్ కార్డులు జారీ చేశామని తెలిపారు. మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు ప్రతి నెల రూ.3 వేల పెన్షన్, ఇద్దరు పిల్లలకు చెరో రూ.1,000 చొప్పున, ఉన్నత విద్యకైతే రూ.ఒక లక్ష, విదేశాలకు వెళ్లే పిల్లలకు రూ.ఐదు లక్షలు ఇచ్చి ఆదుకుంటున్నామని చెప్పారు. కోవిడ్-19లో జర్నలిస్టులకు రూ.6.88 కోట్ల మేర ఆర్థిక సాయం అందించామని తెలిపారు. చాలా జిల్లాల్లో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలిచ్చామనీ, ఇంకా ఎక్కడైనా ఇవ్వకపోతే అక్కడ కూడా ఇస్తామని స్పష్టం చేశారు..

చేనేతకు పన్ను వేసిన తొలి పీఎం మోడీ

ప్రధాని మోడీ కంటే ముందు దేశాన్ని 14 మంది ప్రధానమంత్రులు పాలించారు. ఏ ఒక్కరు చేనేత కార్మికులపై పన్ను విధించలేదు. వారిపై ఐదు శాతం పన్ను విధించిన తొలి పీఎం మోడీయేనని' మంత్రి కేటీఆర్ విమర్శించారు. ఆ పన్నును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు ఈటల మాట్లాడుతూ చేనేత వస్త్రాలను ప్రభుత్వం కొనుగోలు చేసి సకాలంలో చెల్లింపులు చేసి ఆదుకోవాలని కోరారు. దీనిపై కేటీఆర్ మాట్లాడుతూ చేనేత సంక్షేమానికి సంబంధించిన అనేక బోర్డులను కేంద్రం రద్దు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

పచ్చని రాష్ట్రాన్ని పిచ్చోళ్ల చేతికి అప్పగించొద్దు

పచ్చని రాష్ట్రాన్ని పిచ్చోళ్ల చేతికి రాష్ట్రాన్ని అప్పగించొద్దని మంత్రి కేటీఆర్ ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలను కోరారు. . ప్రగతిభవన్‌ను పేల్చేస్తామని, సచివాల యాన్ని కూల్చేస్తామంటూ అరాచక శక్తులు మాట్లాడుతున్నాయనీ, అలాంటి వారి పట్ల అప్రమ త్తంగా ఉండాలని సూచించారు. అలాంటి వ్యాఖ్యలు చేస్తున్న పార్టీల కు నిర్మాణాత్మక వైఖరి లేదని విమ ర్శించారు. బీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి, ఉపాధి కోసం చేసిన చర్యలను ఛాయాచిత్రాలతో వివరించారు. చర్చలో ఎంఐఎం శాసనసభాపక్షనేత అక్బరుద్దీన్ ఓవైసీ, బీఆర్‌ఎస్ సభ్యులు నన్నపనేని నరేందర్, గణేష్ గుప్తా, సతీష్ పాల్గొన్నారు.

కోజికోడ్ మాజీ ఎమ్మెల్యే సిపి కుంజు కన్నుమూత



తిరువనంతపురం: సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, కోజికోడ్ మాజీ ఎమ్మెల్యే సిపి కుంజు (93) శుక్రవారం కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన కోజికోడ్ సహకార ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. 1987లో ముస్లిం లీగ్‌కు కంచు కోటగా ఉన్న కోజికోడ్‌లో భారీ మెజారిటీతో సిపి కుంజు తొలిసారిగా శాసనసభలో అడుగుపెట్టారు. ఎన్నికల వేదికపై ఉత్తమ వక్తగా నిలిచి సీపీఐ(ఎం) దీర్ఘకాల స్టార్ క్యాంపెయినర్‌గా సేవలందించారు. రాష్ట్ర, జాతీయ రాజకీయ పరిణామాలపై హాస్యభరితంగా ప్రసంగించగల చైతన్య వంతమైన వక్తగా ఆయన ప్రజాదరణ పొందారు. కోజికోడ్ కార్పొరేషన్ కౌన్సిలర్‌గా, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యునిగా, వక్ఫ్‌బోర్డు సభ్యునిగా, కేఎస్‌ఈబీ సంప్రదింపుల కమిటీ సభ్యునిగా కూడా కుంజు సేవలందించా రు. ఆయనకు నలుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు. కుంజు కుమా రుల్లో ఒకరైన సిపి ముసాఫిర్ అహ్మద్ ప్రస్తుతం కోజికోడ్ కార్పొరేషన్ డిప్యూ టీ మేయర్‌గా పనిచేస్తున్నారు. కోజికోడ్ టౌన్‌హాల్‌లో ప్రజల సందర్శనార్థం కుంజు భౌతికకాయాన్ని ఉంచి అనంతరం శుక్రవారం రాత్రి స్థానిక చర్చి శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. స్థానిక సీపీఐ(ఎం) నాయ కులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆయనకు నివాళులర్పించారు.

ఏప్రిల్ 12 నుంచి 'ఎస్ఏ-2' పరీక్షలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఒకటి నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులకు సమ్మేటివ్ అసెస్‌మెంట్ (ఎస్ఏ-2) పరీక్షలు ఏప్రిల్ 12వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు శ్రీదేవసేన శుక్రవారం షెడ్యూల్‌ను విడుదల చేశారు. అదేనెల 20వ తేదీ వరకు ఈ పరీక్షలను నిర్వహిస్తామని తెలిపారు. పదో తరగతి వార్షిక పరీక్షలు ఏప్రిల్ మూడు నుంచి 13వ తేదీ వరకు జరుగుతాయని వివరించారు. దీంతో ఒకటి నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులకు ఎస్ఏ-2 పరీక్షలను ఏప్రిల్ 12 నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఒకటి నుంచి ఐదో తరగతి విద్యార్థులకు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ పరీక్షలుంటాయని వివరించారు. ఆరు, ఏడో తరగతి విద్యార్థులకు ఉదయం 9.30 నుంచి మధ్యా హ్నం 12.15 గంటల వరకు నిర్వహిస్తామని తెలిపారు. ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఉదయం 9.30 నుంచి మధ్యా హ్నం 12.15 వరకు, తొమ్మిదో తరగతి విద్యార్థులకు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలుంటాయని వివరిం చారు. తొమ్మిదో తరగతి విద్యార్థులకు ఆరు పేపర్లతోనే పరీక్షలు నిర్వహిస్తుండడం గమ నార్హం. ఇందుకు సంబంధించి ప్రభుత్వం గతంలోనే ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 21న జవాబు పత్రాలను మూల్యాంకనం చేసి ఫలితాలు ప్రకటించి రికార్డుల్లో పొందు పరచాలని కోరారు. పాఠశాలల చివరి పనిదినం ఏప్రిల్ 24న తల్లిదండ్రులతో సమావేశాలను నిర్వహించాలనీ, ప్రొగ్రెస్ కార్డుల పై చర్చించి రికార్డుపై సంతకం చేసి తరగతి ఉపాధ్యాయులకు అందించాలని సూచించారు.

వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులు కట్టబెట్టేందుకు కేంద్రం కుట్ర

- బడ్జెట్ ప్రతుల దహనం కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు



నవతెలంగాణ-ముషీరాబాద్

వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ సాగర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు అన్నారు. తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద కేంద్ర బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం ఆచరణలో వ్యవసాయ రంగానికి బడ్జెట్‌లో కోతలు విధించడం దుర్మార్గం అన్నారు. 2023-24లో కేంద్ర ప్రభుత్వం రూ.1,15,531.79 కోట్లు కేటాయించిందని అందులో వ్యవసాయానికి రూ.71,378 కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. వ్యవసాయ రంగానికి మొత్తం బడ్జెట్‌లో 3.2 శాతం మాత్రమే కేటాయింపులు చేశారని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పెద్ద ఎత్తున నష్టం జరుగుతున్నప్పటికీ కేంద్రం బడ్జెట్‌లో ఎలాంటి కేటాయింపులు చేయలేదన్నారు. వరి, పత్తి, సోయా, పప్పులు, వేరుశనగ లాంటి పంటలు, దిగుబడులు తగ్గిపోతున్నాయని, బడ్జెట్ ప్రవేశ పెట్టే సందర్భంలో 2023-24 సంవత్సరానికి పంట రుణాల కింద రూ. 18 లక్షల కోట్లు రుణాలు ఇస్తామని ప్రకటించారని, గతంలో 16 లక్షలు ప్రకటించిన ఆర్థికమంత్రి ప్రకటన పత్రికలకే పరిమితం అయిందన్నారు. రుణమాఫీ పథకం అమలు కాకపోవడం వల్ల బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి ముందుకు రావడంలేదని చెప్పారు. మార్కెట్‌లలో కనీస మద్దతు ధరలు అమలు జరగడం లేదన్నారు. ప్రభుత్వ కొనుగోలు సంస్థలు ప్రయివేటు వ్యాపారులతో కుమ్మక్కై, రైతులను దివాళా తీయిస్తున్నాయని తెలిపారు. ఉపాధి హామీ పథకానికి రూ. 2.25 లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తుండగా క్రమంగా తగ్గిస్తూ పోతున్నారన్నారు. పరిస్థితులను గమనించి వ్యవసాయం, ఉపాధి హామీ పథకానికి బడ్జెట్‌ను పున:పరిశీలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బీ ప్రసాద్, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం ధర్మనాయక్, రజక వత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య, ఆంజనేయులు, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

- మంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

వాల్మీకి బోయలను ఎస్టీలుగా మార్చాలని ఉద్యమాలు జరిగాయని, కేంద్రం వారిని ఎస్టీ జాబితాలో చేర్చాలని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి, ఎక్సైజ్, క్రీడల శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. వాల్మీకి బోయల గురించి సమగ్రంగా ఆలోచించిన సీఎం కేసీఆర్ వారిని ఎస్టీలోకి చేర్చుతూ అసెంబ్లీలో శుక్రవారం ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మంత్రులు మాట్లాడారు. వాల్మీకి బోయలను కొన్ని రాష్ట్రాలు ఎస్సీ ఎస్టీలుగా చేర్చాయన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సైతం వారిని ఎస్టీ జాబితాలో చేర్చాలని ఉద్యమాలు జరిగాయని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక చెల్లప్ప కమిషన్‌ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. వాల్మీకి బోయలను ఎస్టీలో కలుపుతూ తీర్మానం చేస్తూ కేంద్రానికి పంపించామని తెలిపారు. వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని 1956 నుంచి పోరాటం చేస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్ మాత్రమే వారికి న్యాయం చేశారన్నారు. ఎంతో మేధస్సు ఉన్న ఈ జాతి ఎన్నో ఏండ్లుగా నష్టపోయిందని చెప్పారు. ఇప్పటికైనా కేంద్రం వారిని ఎస్టీ జాబితాలో చేర్చుతూ ఆమోదించాలని డిమాండ్ చేశారు.

హైదరాబాద్‌లో తనకు భూమి ఉన్నట్టు నిరూపిస్తే రాజకీయ సన్యాసం
ఎమ్మెల్యే రెడ్యానాయక్


హైదరాబాద్‌లో తనకు భూమి ఉన్నట్టు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని ఎమ్మెల్యే రెడ్యానాయక్ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, హరిప్రియ, శంకర్ నాయక్‌తో కలిసి రెడ్యానాయక్ మాట్లాడారు. రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. హైదరాబాద్‌లో భూముల కోసం పార్టీ మారారని రేవంత్ చేసిన వ్యాఖ్యలను రెడ్యానాయక్ తీవ్రంగా ఖండించారు. తనకుగాని, తన కూతురుకుగాని హైదరాబాద్‌లో సెంట్ భూమి కూడా లేదన్నారు. హైదరాబాద్‌లో సర్వే నెంబర్ 80లో ఉన్న 5 ఎకరాల భూమిని కాపాడుకోవడానికి తాను కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరానని రేవంత్‌రెడ్డి ఆరోపించారని, ఇది అబద్ధమన్నారు. గతంలో కొంత భూమి ఉండగా దానిని విక్రయించామని స్పష్టం చేశారు. గతంలోనూ ఇదే భూమిపై ఉత్తమ్ కుమార్‌రెడ్డి విమర్శించారన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్ లేదని, అందుకే మేము బీఆరెస్‌లో చేరామని చెప్పారు రేవంత్ రెడ్డి పచ్చి మోసగాడు, బ్లాక్ మెయిలర్, భూ కబ్జాదారుడని ఎమ్మెల్యేలు విమర్శించారు. రూ.50 కోట్లు ఇచ్చి పీసీసీ కొనుకున్నారని ఆ పార్టీ నాయకులే అంటున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి పీసీసీ అయ్యాక రెండు ఉప ఎన్నికల్లో డిపాజిట్ కూడా రాలేదని ఎద్దేవా చేశారు. ప్రగతి భవన్ పేల్చాలని రేవంత్ అంటే.. తాజాగా బండి సంజయ్ సెక్రటేరియట్‌ను కూల్చేస్తా అంటున్నారని.. ఈ రెండు జాతీయ పార్టీల నాయకులకు పిచ్చి పట్టిందని విమర్శించారు.

ఆ నాయకులకు మతిభ్రమించింది
ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

రాష్ట్రంలోని జాతీయ పార్టీల నాయకులకు మతిభ్రమించి మాట్లాడుతున్నారని, దేశంలో ఎక్కడా లేని అభివృద్ధి సీఎం కేసీఆర్ చేస్తుంటే వీళ్లు టెర్రరిస్టులాగా మాట్లాడుతున్నారని ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అద్భుతమైన భవనాలు, ప్రాజెక్టులు కడుతుంటే.. కాంగ్రెస్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఒకరు కూలుస్తా అని.. మరొకరు పేలుస్తా అంటున్నారని, కానీ, ప్రజలు ఇప్పటికే మిమ్మల్ని కూల్చివేశారని అన్నారు. టీపీసీసీ తెలంగాణ ప్రదేశ్ క్రిమినల్ సెంటర్ అయిందని, కాంగ్రెస్ పార్టీని అహింసావాదం నుంచి హింసా వాదానికి రేవంత్ రెడ్డి తీసుకొచ్చారని విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీలవి పాదయాత్రలు కావు.. అంతిమయాత్రలని చెప్పారు. ఎర్రగడ్డ ఆస్పత్రిలో ఉండాల్సిన వాళ్లు పార్టీల అధ్యక్షులు అయ్యారని విమర్శించారు.

అదాని కంపెనీలకు నెగిటివ్ రేటింగ్

- మూడీస్ వెల్లడి



న్యూఢిల్లీ : అదాని కంపెనీలకు అంతర్జాతీయ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ భారీ షాక్ ఇచ్చింది. అదానికి చెందిన నాలుగు కంపెనీలకు రేటింగ్‌ను స్టెబుల్ (స్థిరత్వం) నుంచి నెగిటివ్ (ప్రతికూల)కు మార్చినట్లు మూడీస్ ఇన్వెస్టర్స్ సర్వీస్ శుక్రవారం వెల్లడించింది. దీంతో అదాని డొల్ల వ్యవహారాలపై హిండెన్‌బర్గ్ ఇచ్చిన రిపోర్ట్‌కు మరింత బలం చేకూరినట్లయ్యింది. హిండెన్‌బర్గ్ ఆరోపణలతో అదాని గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్, అదానీ గ్రీన్ ఎనర్జీ రిస్ట్రిక్టెడ్ గ్రూపు, అదానీ ట్రాన్స్‌మిషన్ స్టెప్‌వన్ లిమిటెడ్, అదానీ ఎలక్ట్రిసిటీ ముంబయి లిమిటెడ్ సంస్థలకు ఇచ్చిన రేటింగ్ ఔట్‌లుక్‌ను స్టేబుల్ నుంచి నెగెటివ్‌కు మార్చింది. అదానీ గ్రూప్ సంస్థల్లో కార్పొరేట్ సుపరిపాలన లోపించిందని హిండెన్‌బర్గ్ ఆరోపించిన సంగతి తెలిసిందే. దీంతో అదానీ గ్రూప్ సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ గణనీయంగా పతనమవుతున్నది. ఇంతకుముందు క్రెడిట్ సూయిజ్, సిటీ బ్యాంక్ సంస్థలు కూడా అదాని గ్రూప్ సంస్థలు జారీ చేసిన బాండ్లకు విలువ లేదని.. వాటిని తనఖా పెట్టుకుని రుణాలు ఇవ్వకూడదని నిర్ణయించిన విషయం తెలిసిందే. మరోవైపు అదాని కంపెనీల షేర్లను మోర్గాన్ స్టాన్లీ క్యాపిటల్ ఇంటర్నేషనల్ (ఎంఎస్‌సిఐ) వెయిటేజీని పున:సమీక్షించింది. నాలుగు అదానీ కంపెనీల వెయిటేజీని తగ్గిస్తున్నట్లు పేర్కొంది. వెయిటేజీని తగ్గించడమంటే ఆయా కంపెనీల షేర్లకు పెద్ద ప్రాధాన్యం లేదని నిపుణులు పేర్కొంటున్నారు.

ఎఫ్‌పీఓపై సెబీ దర్యాప్తు..!

అదాని ఎంటర్‌ప్రైజెస్ ఫాలో ఆన్ పబ్లిక్ ఆఫర్ (ఎఫ్‌పీఓ) ఉపసంహరణపై మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెబీ నిఘా పెట్టిందని తెలుస్తోంది. ఈ పబ్లిక్ ఆఫర్‌లో పాల్గొన్న ఇన్వెస్టర్లపై సెబీ దర్యాప్తు చేస్తుందని సమాచారం. అదాని ఎంటర్‌ప్రైజెస్ భారీగా పడిపోయిన సమయంలోనూ యాంకర్ ఇన్వెస్టర్లు, విదేశీ ఇన్వెస్టర్లు పెట్టుబడులకు ముందుకు వచ్చారు. హిండెన్‌బర్గ్ రిపోర్ట్ దెబ్బకు అప్పటికే భారీగా పడిపోతున్న ఈ కంపెనీ షేర్లపై ఇన్వెస్టర్లు ఆసక్తి చూపడం.. ఎఫ్‌పీఓ పూర్తి సబ్‌స్క్రిప్షన్ కావడం అనుమానస్పదంగా ఉంది. క్లిష్ట సమయంలోనూ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి)తోనూ రూ.300 కోట్ల పెట్టుబడులు చేయించారు. రూ.20వేల కోట్ల ఎఫ్‌పిఒలో పాల్గొన్న యాంకర్ ఇన్వెస్టర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ కంపెనీ యాజమాన్యంతో ఎలాంటి సంబంధం ఉండొద్దనేది నిబంధన. ఈ అంశంలోనూ సూక్ష్మ స్థాయిలో పరిశీలన జరుగుతుందని సమాచారం. ఎఫ్‌పిఒలో పాల్గొన్న మరో రెండు ఇన్వెస్ట్‌మెంట్ సంస్థలతోనూ అదాని గ్రూపునకు ఉన్న సంబంధాలపై దర్యాప్తు జరుగుతుందని తెలుస్తోంది. దీనిపై సెబీ, అదానీ గ్రూపు ఎలాంటి ప్రకటన చేయలేదు.

నష్టాల్లోనే అదానీ షేర్లు..

ఎంఎస్‌సీఐ వెయిటేజీ తగ్గింపు, మూడీస్ పరపతి కోతతో అదానీ గ్రూపు కంపెనీల షేర్లపై మరింత అనిశ్చిత్తి చోటు చేసుకుంది. ఇప్పటికే ఈ సూచీలపై హిండెన్‌బర్గ్ ఒత్తిడి తీవ్రంగా ఉన్న విషయం తెలిసిందే. శుక్రవారం సెషన్‌లోనూ అదానీ ఎంటర్‌ప్రైజెస్ 3.78 శాతం పతనమై రూ.1,853 వద్ద ముగిసింది. అదాని పవర్ 4.97 శాతం, అదాని విల్మర్ 0.95 శాతం, ఎన్‌డిటివి 3.65 శాతం చొప్పున నష్టాలు చవి చూశాయి.

భారత్‌లో మొత్తం టిక్‌టాక్ ఉద్యోగుల తొలగింపు



న్యూఢిల్లీ : ప్రముఖ సోషల్ మీడియా యాప్ టిక్‌టాక్ భారత్‌లో పని చేస్తున్న తన ఉద్యోగులందరినీ తొలగిస్తున్నట్టు ప్రకటించింది. బైట్‌డ్యాన్స్‌కు చెందిన ఈ యాప్‌ను దేశ భద్రత కారణాలతో 2020లో కేంద్ర ప్రభుత్వం నిషేధించినప్పటికీ.. ఇక్కడ ఇప్పటికీ విదేశీ కార్యకలాపాల అవసరాల కోసం కొద్ది మంది ఉద్యోగులను కొనసాగిస్తుంది. భారత్ నుంచి బ్రెజిల్, దుబాయ్ మార్కెట్లకు పనిచేస్తున్న ఉద్యోగులందరినీ తాజాగా తొలగించింది.

యాహులో 20% ఉద్యోగులపై వేటు



న్యూఢిల్లీ : ఆర్థిక మాంద్యం భయాలతో ఖర్చులను తగ్గించుకునే ఉద్దేశంతో సర్చింజన్ యాహు తన ఉద్యోగుల్లోంచి 20 శాతం పైగా మందిని తొలగిస్తున్నట్టు ప్రకటించింది. ఈ తొలగింపుల్లో యాహూ యాడ్ టెక్ ఉద్యోగుల్లో 50 శాతం మంది ఉన్నారు. దాదాపుగా 1600 కంటే ఎక్కువ మందిపై వేటు వేసింది. గురువారం ఆఫీసు కార్యకలాపాలు ముగిసే సమయానికే కంపెనీలో 12 శాతం అంటే 1,000 మందిని తొలగిస్తున్నట్లు ఆ కంపెనీ స్పష్టం చేసింది. మరో 8 శాతం అంటే 600 మందికి వచ్చే ఆరు నెలల్లో ఉద్వాసన పలుకుతామని బాంబు పేల్చింది. లాభదాయకతలేని కంపెనీ ప్రకటన వ్యాపారాన్ని మరింత బలోపేతం చేయడం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నామని యాహు సిఇఒ జిమ్ లైన్‌జోన్ పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని కంపెనీలు కూడా ఉద్యోగులను తొలగిస్తాయనే వార్తలు టెక్ ఉద్యోగుల గుండెల్లో గుబులు పుట్టిస్తున్నాయి.

బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి..

- బోయినపల్లి వినోద్‌కుమార్ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సచివాలయ నూతన భవనంపై ఏర్పాటు చేసిన జాతీయ చిహ్నాల డోమ్‌లను కూల్చి వేస్తామంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ వ్యాఖ్యానించటం అత్యంత శోచనీయమని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ విమర్శించారు. ఆయన వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలనీ, ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బండి సంజయ్ భారత రాజ్యాంగం పట్ల కనీస అవగాహన లేకుండా మాట్లాడితే ఎలా అంటూ ప్రశ్నించారు. బీజేపీ నేర్పే నీతి, విధానం ఇదేనా..? అని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు, గుజరాత్ సచివాలయం సహా అనేక రాష్ట్రాల్లోని సెక్రటేరియట్ భవనాలపై ఇదే తరహా డోమ్‌లున్న వాస్తవం బండి సంజయ్‌కు తెలియకపోవటం విచారకరమని ఆయన ఎద్దేవా చేశారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



నవతెలంగాణ -సరూర్ నగర్

గుర్తు తెలియని వ్యక్తి మతదేహం లభమైన సంఘటన చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం చైతన్యపురి మెట్రో స్టేషన్ వద్ద ఓ మతదేహం పడి ఉన్నట్టు 108కు సమాచారం వచ్చింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. చనిపోయిన వ్యక్తికి దాదాపు 50 సంవత్సరాల వయసు ఉంటుందని టీ షర్టు ధరించి ఉన్నాడని పోలీసులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా పల్లపు రాము జన్మదిన వేడుకలు



నవతెలంగాణ -ఎల్బీనగర్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పల్లపు రాము జన్మదిన వేడుకలు ఎల్బీనగర్‌లో శుక్రవారం ఘనంగా జరిగాయి. పల్లపు రామును పలువురు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పల్లపు రాము మాట్లాడుతూ పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. అన్ని రంగాలలో పేద, మధ్యతరగతి కుటుంబాలు అభివృద్ధి చెందిన రోజు సమాజ అభివద్ధి జరిగినట్టుగా భావించాలని చెప్పారు. ఇంకా సమాజంలో పేదరికం ఉందని.. అందరం కలిసి పేదరిక నిర్మూలిద్దామని పిలుపునిచ్చారు.

నేడు మెగా జాబ్ మేళా

- ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం వేదికగా..
- 108 జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు రాక
- అటెండర్ నుంచి ఐటీ వరకు ఉద్యోగాలు..



నవతెలంగాణ -సరూర్ నగర్

నిరుద్యోగులకు శుభవార్త. ఉన్నత చదువులు చదువుకుని ఉపాధి లేక..ఉద్యోగం రాక ఇబ్బంది పడుతున్న నిరుద్యోగ అభ్యర్థులకు అండగా నిలబడాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీంరెడ్డి భావించారు. ఆ మేరకు ఈ నెల 11న సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం వేదికగా వందలాది కంపెనీలతో జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నారు. ఉదయం 10 గంటల నుంచి దరఖాస్తులు, అక్కడిక్కడే అపాయింట్‌మెంట్ ఆర్డర్లు జారీ చేయనున్నారు. నిరుద్యోగ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాల్సిందిగా నియోజకవర్గంలో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ వేదికగా విస్తత ప్రచారం చేస్తూ.. ఇతర ప్రజాప్రతినిధులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. అంతేకాదు ప్రభుత్వ విభాగాల్లో ఖాళీల భర్తీకి ప్రభుత్వం ఇప్పటికే నోటిఫికేషన్లు జారీ చేసింది. అందరికీ ప్రభుత్వ ఉ ద్యోగం లభించే పరిస్థితి లేదు. అయితే ప్రయివేటు సంస్థల్లో ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. వీటిపై అవగాహన లేకపోవడంతో చాలా మంది నిరుద్యోగులుగా ఉండిపోతున్నారు. ఇలాంటి వారికి ఈ జాబ్‌మేళా ఓ దిక్సూచిలా నిలుస్తుంది.

రూ.15 వేల నుంచి రూ.లక్ష వరకు వేతనం..

ఇప్పటి వరకు యూనివర్సిటీలు, కాలేజీల్లో మాత్రమే జాబ్ మేళాలు నిర్వహించేవి. జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అడపా దడపా మేళాలు నిర్వహించేవి. ఇందుకు భిన్నంగా ఎమ్మెల్యే సొంత ఖర్చులతో జాబ్‌మేళాను ఏర్పాటు చేశారు. దేశ, విదేశాలకు చెందిన 108 ప్రముఖ కంపెనీలతో చర్చించి, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టారు. ఏడో తరగతి నుంచి పీజీ, ఇంజనీరింగ్, ఇతర వత్తి విద్యా కోర్సులను పూర్తి చేసిన వారికి ఆయా విభాగాల్లో ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ముఖ్యంగా హెల్త్‌కేర్, బ్యాంకింగ్, రియల్ ఎస్టేట్, కోర్ సర్వీసులు, బీపీఓ, హెూటళ్లు, ఎలక్ట్రికల్, ఎంటర్‌టైన్‌మెంట్, ఐటీ, సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో సపోర్టింగ్ స్టాఫ్, అటెండర్, డాటా ఎంట్రి ఆపరేటర్లు, సిస్టం ఇంజనీర్లు, రిసెప్షనిస్టులు, హెచ్ఆర్ మేనేజర్లు, సేల్స్ ఎగ్జిక్యూటీవ్‌లు, ఫార్మాసిస్టులు, మార్కెటింగ్, శానిటేషన్ వర్కర్లు, సెక్యూరిటీ గార్డు వంటి ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయి. విద్యార్హత, అనుభవం ఆధారంగా ఎంపికైన వారికి నెలకు రూ.15 వేల నుంచి రూ.లక్ష వరకు వేతనం లభి ంచనుంది.

ఇప్పటి వరకు నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎక్కడెక్కడో ఉన్న కంపెనీలను ఆశ్రయించాల్సి వచ్చేది. ఆయా కంపెనీలు ప్రకటించే నోటిఫికేషన్ల కోసం ఎదురు చూడాల్సి వచ్చేది. ఒక వేళ జాబులు పడినా చాలా మందికి తెలిసేది కాదు. నిరుద్యోగుల ఇబ్బందులను దష్టిలో ఉంచుకుని వారికి అండగా నిలవాలని అవకాశాన్ని నిరుద్యోగులకు ఎమ్మెల్యే కల్పించారు. రాష్ట్రంలోనే తొలిసారిగా అతిపెద్ద జాబ్‌మేళాను ఏర్పాటు చేయాలని భావించి ఆ మేరకు 108 కంపెనీలను ఆహ్వానించారు. ఖాళీలు భర్తీ చేసుకునేందుకు యాజమాన్యాలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చాయి. స్టేడియంలో స్టాల్స్ సహా ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశారు. అభ్యర్థులు దరఖాస్తు చేసుకునేందుకు ఆన్‌లైన్ సౌకర్యం కల్పించారు. మరింత సమాచారం కోసం హెల్ప్‌లైన్లు కూడా ఏర్పాటు చేశారు. 7286008234, 9505437112, 8247768371 ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చు.

చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు అరెస్టు



నవతెలంగాణ-హయత్ నగర్

మైనర్లుగా ఉన్నప్పటి నుంచి దొంగతనాలు, జల్సాలు చేస్తూ వాటికి అలవాటు పడి మేజర్లుగా మారిన తర్వాత కూడా అలాగే చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు దొంగలను మీర్‌పేట్ పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం ఎల్‌బీనగర్ జోన్ డీసీపీ సాయి శ్రీ గౌడ్ వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు.

మీర్ పేటలోని ఆర్ఎన్ రెడ్డి నగర్ నివాసం ఉంటున్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి ఎర్రం సతీష్ తన ఇంటికి తాళం వేసి తన కుటుంబ సభ్యులతో కలిసి ఊరికి వెళ్లాడు. అయితే తాళాన్ని గమనించి రెక్కీ నిర్వహించిన నేరస్తులు ఇంట్లో ఉన్న విలువైన వస్తువులు, బంగారు ఆభరణాలు అపహరించారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు బాలాపూర్ చౌరస్తా వద్ద అత్తాపూర్‌కు చెందిన మునితన్ ఆకాష్ కుమార్ ఏమిట్టు, అదే ప్రాంతానికి చెందిన పోలోజు అభిలాష్, చిలుకూరు సందీప్ కుమార్‌లను అదుపులోకి తీసుకున్నారు. వారు పాత నేరస్తులు. చిన్నతనంలోనే ఆర్థిక నేరాలు చేయడం, పోక్సో కేసులో జువైనల్ హెూమ్‌కు వెళ్లి వచ్చారు. మద్యానికి,జూదానికి అలవాటు పడి ఎక్కువగా తాళం వేసి ఉన్న ఇండ్లను పగలు రెక్కీ నిర్వహించి రాత్రి పూట తాళాలు పగుల గొట్టి విలువైన వస్తువులు అపహరణ చేసి జల్సాలు చేసేవారు. నిందితుల నుంచి 87గ్రాముల బంగారం, 928గ్రాముల వెండి, రెండు వాహనాలు, ఒక ఇనుప రాడ్ స్వాధీనం చేసుకున్నారు. మొత్తం వాటి విలువ 8లక్షల రూపాయలు ఉంటుందని చెప్పారు. ఆమె వెంట వనస్థలిపురం ఏసీపీ పురోషోత్తం రెడ్డి, మీర్ పేట ఇన్‌స్పెక్టర్ మహేందర్ రెడ్డి, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ సైదులు ఉన్నారు.

చిలుకానగర్‌లో దశలవారీగా అభివృద్ధి పనులు



నవతెలంగాణ-ఉప్పల్

చిలుకానగర్ డివిజన్‌లోని పలు అభివృద్ధి పనులను దశలవారీగా అభివృద్ధి చేస్తామని కార్పొరేటర్ బనాల గీత అన్నారు. మల్లికార్జున్ నగర్, సీతారామ కాలనీలో జీహెచ్ఎంసీ అధికారులు, ఈఈ నాగేందర్, వాటర్ వర్క్స్ బోర్డ్ డీజీఎం రజనీకాంత్ తో కలిసి నూతనంగా నిర్మిస్తున్న స్ట్రామ్ వాటర్ డ్రెన్ పైప్ లైన్, సీసీ రోడ్డు పనులను శుక్రవారం కార్పొరేటర్ బన్నాల గీతా పర్యవేక్షించారు. నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులలో ఎక్కడ సీవరేజీ లైన్ డామేజ్ ఉన్నా వెంటనే మరమ్మతులు చేసి సీసీ రోడ్డు పనులను చేపట్టాలని కార్పొరేటర్ గీత అధికారులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అధికారులు జిహెచ్ఎంసీ ఏఈ రాజ్ కుమార్, వాటర్ వర్క్స్ ఏఈ సత్యనారాయణ, వర్క్ ఇన్‌స్పెక్టర్ కేదార్, స్వేవ్యారేజ్ సూపర్వైజర్ ఉపేందర్, బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్,మైనారిటీ అధ్యక్షులు అబ్బో బాయ్, రామానుజన్,సుందర్ ఉపేందర్,గూడూరు రమేష్, అశోక్ చారి, మల్లికార్జున్ నగర్, సీతారామ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మొదలగు వారు పాల్గొన్నారు.

క్రీడలతో మంచి ఆరోగ్యం, శరీర దృఢత్వం

- ఘట్కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్

నవతెలంగాణ-ఘట్కేసర్

క్రీడలతో మంచి ఆరోగ్యం, శరీర దృఢత్వం, మానసిక ఉల్లాసం పెంపొందుతాయని ఘట్కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అన్నారు. మున్సిపాల్టీ గురుకుల్ కళాశాల మైదానంలో శుక్రవారం నిర్వహించిన ఘట్కేసర్ మున్సిపాల్టీ ప్రీమియం లీగ్ (జి.ఎం.పి.ఎల్)



టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్, క్రీడా పోటీలను ముఖ్య అతిథిగా ఆయన హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువ క్రీడాకారుల్లో ఉన్న నైపుణ్యాలను బయటకు తీసేందుకు ఈ పోటీలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. ఘట్కేసర్ మున్సిపాల్టీలో పెద్ద సంఖ్యలో క్రీడా కారులు ఉన్నారని, వారిలోని నైపుణ్యాలను ప్రోత్సహించడం కోసం తమ సహకారం ఎల్లపుడు ఉంటుందని తెలిపారు. క్రీడాకారులు తమ నైపుణ్యాలను ప్రదర్శించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. యువత చదువుతో పాటు తాము ఎంచుకున్న ఆటలో నైపుణ్యం పెంచుకొని సత్తాచాటాలన్నారు. అనంతరం మైదానంలో టాస్ వేసి ప్లేయర్స్‌తో కలిసి క్రికెట్ ఆడారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బర్ల శశికళ దేవేందర్, 4వ వార్డు కౌన్సిలర్ బండారు ఆంజనేయులు గౌడ్, 17వ వార్డు కౌన్సిలర్ బేతల నర్సింగ్ రావు, బీఆర్ఎస్ నాయకులు బర్ల హరీశంఖర్, బండారు రాందాస్, పల్లె విజయ్ గౌడ్, వివిధ పార్టీ నాయకులు కొమ్మిడి విక్రమ్ రెడ్డి, ప్రకాష్, కిరణ్ , క్రీడాకారులు, శ్రీకాంత్, అనిల్, ప్రశాంత్, అనిల్, శ్రీనివాస్, ప్రవీణ్, వెంకట్, శివ తదితరులు పాల్గొన్నారు.

సొంత నిధులతో సమస్యను పరిష్కరించిన చైర్‌పర్సన్

సొంత నిధులతోనైనా సరే రోడ్డు సమస్యను లేకుండా పరిష్కరించినట్టు ఘట్కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అన్నారు. ఘట్కేసర్ మున్సిపాల్టీ 16వ వార్డు, 10వ వార్డులోని కరీంగూడ రోడ్డు గుంతలుగా ఉండగా మున్సిపల్ చైర్‌పర్సన్ సొంత నిధులతో రోడ్డు మరమ్మతు పనులను చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కరీంగూడ రోడ్డుపై ఏర్పడిన గుంతలల్లో సొంత నిధులతో మట్టి పోయించి చదును చేయించడం జరిగిందని, మున్సిపాల్టీ అభివృద్ధి కోసం నిత్యం తమ కృషి తప్పనిసరిగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బర్ల శశికళ దేవేందర్, బీఆర్ఎస్ నాయకులు బండారు రాందాస్, కాంట్రాక్టర్ సామల ముత్యాల్ పాల్గొన్నారు.





టీటీపీ డైరీని ఆవిష్కరించిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ-మీర్‌పేట్

ట్రైబల్ టీచర్స్ అసోసియేషన్ (టి.టి.ఏ) రాష్ట్ర డైరీ, క్యాలెండర్లను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ మేరకు టీటీఏ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ హరికిషన్, ప్రధాన కార్యదర్శి వి శ్రీను నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి లక్ష్మణ్ రాథోడ్, ఫౌండర్ ప్రెసిడెంట్ బీ వెంకటేశ్వర్లు, మహిళ కమిటీ అధ్యక్షురాలు జె సుజాత, అడ్వైజర్స్ లక్ష్మణ్ సింగ్, సుమన్ రాథోడ్, కె వీరలక్ష్మి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు జె శ్రీనివాస్ రాథోడ్, ప్రధాన కార్యదర్శి జి ప్రసాద్ బాబు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వి రాజేష్ ప్రధాన కార్యదర్శి ఎస్ రవీందర్, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

టాప్ మోడల్ ఇంటర్నేషనల్ విజేతను సత్కారించిన ముజీబ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

సిటీ హై లైఫ్ మ్యాగజైన్ నిర్వహించిన మోడలింగ్ పోటీలో టాప్ మోడల్ ఇంటర్నేషనల్-2023 విజేత అన్వా స్ అన్వార్ అహ్మద్ ఖాన్‌ను శుక్రవారం తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు సేవారత్న డాక్టర్ ఎస్.ఎం.హుస్సేనీ (ముజీబ్) ఆ సంఘం కార్యాలయంలో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ సంఘం నిరంతరంగా సేవా కార్యక్రమాలు చేస్తుందని, వృత్తిలో ఎదుగుతున్న వర్ధమాన మోడల్స్‌కు కావలసిన సహాయం చేస్తామని తెలిపారు. సన్మాన గ్రహీత అహ్మద్ ఖాన్ ఈ సందర్భంగా ముజీబ్ చేసిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కార్యదర్శి ఎస్. విక్రమ్ కుమార్, సభ్యులు హరిబాబు, ముజీబ్, ముఖీమ్, సుజాత, మాజీ కార్యదర్శి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



భాష్యంలో వెస్టర్న్ డ్యాన్స్ కాంపిటిషన్స్

నవతెలంగాణ- సరూర్ నగర్

సికింద్రాబాద్‌లోని హరిహర కళాభవన్ లో ఎల్బీనగర్ జోన్‌లో భాష్యం పాఠశాలల ఏడు బ్రాంచ్ ల "వెస్టర్న్ డ్యాన్స్ కాంపిటీషన్స్" అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ కొరియోగ్రాఫర్ కపిల్, భాష్యం పాఠశాల జేడీవో అంకమ్మరావు, ఏడు బ్రాంచ్‌ల ప్రిన్సిపాల్ లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కపిల్ మాట్లాడుతూ భాష్యం విద్యాసంస్థల యాజమాన్యం చదువుతోపాటు ఆటపాటలకు ఇంత ప్రాముఖ్యత ఇవ్వడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. జెడ్ఈఓ అంకమ్మరావు మాట్లాడుతూ మిగతా విద్యాసంస్థలకు భిన్నంగా విద్యార్థులను అన్ని రంగాలలో సమర్థులుగా తయారు చేస్తున్నామన్నారు. ప్రిన్సిపాల్ అప్పారావు మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడి లోను కాకుండా ఆటపాటలతో విద్యను బోధించడమే తమ ప్రత్యేకత అని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని బ్రాంచీల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సరూర్‌నగర్ చెరువులోని డ్రయినేజీ నీరు తొలగించట్లేదు



నవతెలంగాణ -ఎల్బీనగర్

సరూర్‌నగర్ చెరువులోని డ్రయినేజీ నీరును 8 సంవత్సరాల నుంచి తొలగిస్తామని చెబుతూ ఇంత వరకు తొలగించలేదని బీజేపీ రంగా రెడ్డి అర్బన్ అధ్యక్షులు సామ రంగారెడ్డి అన్నారు. ప్రజాగోస బీజేపీ భరోసా శక్తి కేంద్ర కార్నర్ మీటింగ్ ఎల్బీనగర్ నియోజకవర్గంలోని గడ్డిఅన్నారం డివిజన్‌లో ప్రగతి నగర్ శక్తి కేంద్రలో కార్పొరేటర్ ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు మోహన్ రెడ్డితో కలిసి సామ రంగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరూర్‌నగర్ చెరువును సుందరీకరిస్తామని తెలంగాణ ప్రభుత్వం చెప్పి 8 సంవత్సరాలు గడుస్తున్నా పనులు ఇంత వరకు ప్రారంభించకపోగా.. చెరువులోకి మురుగు నీరును నేరుగా పంపిస్తున్నారని తెలిపారు. దాంతో సాయంత్రం పూట చుట్టూ పక్కల కాలనీలలోకి దుర్గంధం వస్తున్నదన్నారు. అలాగే దోమలు వలన డెంగ్యూ, చికెన్ గునియా, మలేరియా లాంటి వైరల్ జ్వరాలతో కాలనీ వాసులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2006లో బీజేపీ మున్సిపల్ చైర్మెన్ బద్దం సుభాష్ రెడ్డి వేయించిన డ్రయినేజీ లైన్‌లే ఉన్నాయని.. ఇప్పటివరకు ఎటువంటి మార్పు లేదన్నారు. చిన్నపాటి వర్షం పడితే ఇండ్లలోకి నీరు వచ్చి చేరుతుందన్నారు. ఈ రోజు శక్తి కేంద్ర పరిధిలో పర్యటిస్తుంటే ఇలాంటి అనేక విషయాలు బయటపడ్డాయని అన్నారు. ఇలాంటి సమస్యలు తెలుసుకొని ప్రజలకు భరోసా ఇవ్వడం కోసమే ప్రతి శక్తి కేంద్రం ద్వారా ఈ సమస్యల మీద పోరాడి, ఉద్యమాలు చేపట్టి రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. రాబోయే రోజుల్లో శక్తి కేంద్రాల వారీగా మేనిఫెస్టో తయారు చేసి ప్రజా సమస్యలు పరిష్కరిచేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 11000 కేంద్రాల్లో ఈ కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ నెల 25 లోపు పూర్తి అవుతాయని అన్నారు. డివిజన్ అధ్యక్షులు దాసరి జయ ప్రకాష్, శక్తి కేంద్ర ఇంచార్జి రాంరెడ్డి , పోలింగ్ బూత్ అధ్యక్షులు,మధు, రవి, దినేష్ , ధన్ రాజ్ , నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

విదేశీ విద్యకు వెళ్లేవారిలో అమ్మాయిలే అధికం..!

- కుటుంబ బాధ్యతలను మోయడానికి సిద్ధమంటూ పయనం
- తల్లిదండ్రుల ఆలోచనల్లోనూ పెను మార్పులు
- 'గ్లోబల్ ఎడ్యుఫెస్ట్ 2023'లో వెల్లడించిన వక్తలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఉన్నతవిద్య కోసం విదేశాలకు వెళ్లడం విద్యార్థులందరికీ ఓ కల. ఈ కలను సాకారం చేసుకోవడంలో అబ్బాయిల కంటే అమ్మాయిలే ముందంజలో ఉంటున్నారు. గత సంవత్సరం భారతదేశం నుంచి అమెరికాకు రికార్డు స్థాయిలో 82,500 ఎఫ్1 (విద్యార్థి) వీసాలు వస్తే, అందులో అత్యధికులు అమ్మాయిలే కావడం విశేషం! టీ హబ్ సహకారంతో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ ఫారిన్ స్టడీస్ (ఐఎంఎఫ్ఎస్) నిర్వహించిన 'గ్లోబల్ ఎడ్యుఫెస్ట్ 2023' కార్యక్రమంలో పలువురు వక్తలు ఇదే విషయాన్ని నొక్కి చెప్పారు.

విదేశీ విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యకు వెళ్లాలనుకునే విద్యార్థులు.. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో ఉన్న అత్యుత్తమ విశ్వవిద్యాలయాల ప్రతినిధులతో నేరుగా సంప్రదింపులు జరిపేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అమెరికా, యూకే, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఐర్లాండ్ తదితర దేశాలకు చెందిన 100కి పైగా విదేశీ విశ్వవిద్యాలయాల ప్రతినిధులు ఇందులో పాల్గొన్నారు. టీఎస్‌సీహెచ్ఈ చైర్మెన్ ప్రొఫెసర్ లింబాద్రి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా టీ హబ్ సీఈవో మహంకాళి శ్రీనివాసరావు, టీపీఎస్సీ మాజీ చైర్మన్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి, ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, తెలంగాణ హైకోర్టు సీనియర్ న్యాయవాది వి.పట్టాభి హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో ఐఎంఎఫ్ఎస్ హైదరాబాద్ విభాగం భాగస్వామి అజయకుమార్ వేములపాటి మాట్లాడుతూ, "గత ఆరేడేళ్లుగా మన దేశం నుంచి విదేశీ విద్యకు వెళ్లే అమ్మాయిల సంఖ్య బాగా పెరుగుతోంది. తల్లిదండ్రులు, పిల్లలు.. ఇద్దరి ఆలోచనాతీరులో వస్తున్న మార్పే ఇందుకు ప్రధాన కారణం. 80లు, 90ల తర్వాత చాలావరకు ఒకరు లేదా ఇద్దరు పిల్లలతో సరిపెట్టేస్తున్నారు. ఆడపిల్లలైనా, మగపిల్లలైనా ఒకటేనని భావిస్తున్నారు. దాంతో పిల్లల పెంపకం తీరులో కూడా మార్పులు వస్తున్నాయి. ఇంతకుముందు ఆడపిల్లలను ఏదో ఒక డిగ్రీ చదివించి, పెండ్లి చేసి పంపేస్తే సరిపోతుందని అనుకునేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి అలాలేదు. అమ్మాయిలైనా బాగా చదువుకుని, కొన్నాళ్లు ఉద్యోగం చేసి, తమ కాళ్ల మీద నిలబడగలిగిన తర్వాతే పెండ్లి అంటున్నారు. ఈ ఆలోచన మరికొంత ముందుకు వెళ్లింది. విదేశాల్లో మంచి విశ్వవిద్యాలయాల్లో చదువుకుంటే తమ భవిష్యత్తు బాగుంటుందని, మంచి ఉద్యోగంలో స్థిరపడగలిగితే అమ్మానాన్నలను తాను బాగా చూసుకోగలనని అమ్మాయిలు చెబుతున్నారు. అందుకే గత కొన్నేండ్లుగా విదేశాలకు వెళ్లేవారిలో అమ్మాయిల సంఖ్య బాగా పెరుగుతోంది. బాగా చదువుకున్న తల్లిదండ్రులు ఉన్న కుటుంబాల నుంచి అమ్మాయిలను విదేశాలకు పంపడానికి ఏమాత్రం వెనుకాడటం లేదు. మధ్య, ఎగువ మధ్యతరగతి కుటుంబాలైనా సరే, బ్యాంకులు రుణాలు ఇస్తుండటంతో విదేశీవిద్యకు పంపుతున్నారు. సహజంగానే అమ్మాయిలు చదువు మీద కాస్త ఎక్కువ దృష్టి పెడుతుండటంతో వాళ్లకు ఇంజినీరింగ్ లాంటి గ్రాడ్యుయేషన్ స్థాయి విద్యలో 8-8.5 సీజీపీఏ వస్తోంది. దానికితోడు టోఫెల్, జీఆర్ఈ, ఐఈఎల్‌టీఎస్ లాంటి ప్రవేశ పరీక్షలలోనూ మంచి స్కోరు సాధిస్తున్నారు. దాంతో వాళ్లకు అగ్రశ్రేణి యూనివర్సిటీలలో ప్రవేశాలు సులభంగా దొరుకుతున్నాయి. యూనివర్సిటీ మంచిదైతే, 100-150 ర్యాంకులలోపు ఉంటే బ్యాంకుల నుంచి విద్యారుణాలు రావడం చాలా సులభం. మన సమాజంలో ఇప్పుడు సరిగ్గా ఇదే జరుగుతోంది. తెలుగు రాష్ట్రాల నుంచి కూడా అమ్మాయిలు పెద్ద సంఖ్యలో విదేశాల్లో చదువుకోవడానికి వెళ్తుండటం మంచి పరిణామం.

కొవిడ్ తర్వాత పెనుమార్పు

అమెరికాలో అధ్యక్షులు ఎవరున్నారు, వారి విధానాలేంటి అన్నదాన్ని బట్టి భారతీయులు అక్కడికి వెళ్లడం ఆధారపడుతుంది. డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు అమెరికా ఫస్ట్ అనే విధానం అవలంబించడంతో భారతీయులు అక్కడికి వెళ్లేందుకు వెనుకాడారు. ఆ తర్వాత కొన్నాళ్లు కొవిడ్ మహమ్మారి విజృంభించింది. దాంతో ఎక్కడివారు అక్కడే ఉండిపోయారు. 2021 ప్రారంభంలో జో బైడెన్ అధ్యక్షుడైన తర్వాత నుంచి మళ్లీ విదేశీ విద్యార్థుల చూపు అమెరికా మీద పడింది. 2022 సంవత్సరంలో ఇప్పటివరకు అత్యధికంగా భారతదేశం నుంచి 82,500 కుపైగా విద్యార్థి వీసాలను అమెరికన్ రాయబార కార్యాలయాలు జారీచేశాయి. వీటిలో సింహభాగం అమ్మాయిలేనని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు" అని ఆయన వివరించారు.

దేశానికి రాష్ట్ర బడ్జెట్ ఆదర్శంగా నిలుస్తోంది



నవతెలంగాణ -సరూర్‌నగర్

తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని మాదిగ యూత్ జేఏసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నక్క శరత్ కుమార్ అన్నారు. ఆర్కే పురంలో ఆయన మాట్లాడుతూ పేదలకు ప్రభుత్వ ఫలాలు అందే విధంగా రాష్ట్ర బడ్జెట్ రూపుదిద్దుకుందన్నారు. షెడ్యూల్ కులాల కోసం ప్రత్యేక అభివృద్ధి నిధిగా రూ.36,750 కోట్లు కేటాయించడం ఆహ్వానించదగ్గ విషయం అన్నారు. వెనకబడిన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్‌లో పెద్దపీట వేసిందని, దళిత బంధు పథకానికి రూ. 17700 కోట్లు ప్రభుత్వం కేటాయించింది అని తెలిపారు. ప్రభుత్వం దళితుల అభ్యున్నతిని వారి జీవన వైవిధ్యాన్ని మార్చడానికి తోడ్పడుతుందని రాష్ట్ర బడ్జెట్ చెపుతుందని అన్నారు. బీజేపీ నాయకులు ఏదో ప్రభుత్వం మీద బురద చల్లాలిగా అన్న ఉద్దేశంతోనే పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడుతున్నారు అని మండిపడ్డారు. మీరు ఎన్ని అబద్ధపు మాటలు మాట్లాడిన మిమ్మల్ని ప్రజలు నమ్మే స్థితిలో లేరు అని అన్నారు.

అసెంబ్లీ వద్దకు తరలివచ్చిన పలువురు వాల్మీకి బోయలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

వాల్మీకి బోయలను ఎస్టీలోకి చేర్చుతూ అసెంబ్లీలో శుక్రవారం ఏకగ్రీవ తీర్మానం చేశారు. వాల్మీకి బోయాల గురించి సమగ్రంగా ఆలోచించిన సీఎం కేసీఆర్‌తోపాటు మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపేందుకు కామారెడ్డి, నిజామాబాద్ తదితర ప్రాంతాల నుంచి పలువురు వాల్మీకి బోయలు అసెంబ్లీ వద్దకు వచ్చారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో వారిని అసెంబ్లీ ప్రాంగణం వరకు అనుమతించారు. వారు సంప్రదాయక దుస్తు లల్లో రావడంతో అక్కడున్న వారిని విశేషంగా ఆకట్టుకున్నాయి.

జీహెచ్ఎంసీకి నిధులు కేటాయించాలని అసెంబ్లీ ముట్టడి



నవతెలంగాణ-హయత్ నగర్

రాష్ట్ర ప్రభుత్వం జీహెచ్ఎంసీకి ప్రత్యేక నిధులు కేటాయించి నగర శివార్ల అభివృధికి సహకరించాలని డిమాండ్ చేస్తూ మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి, పలువురు బీజేపీ కార్పొరేటర్లు అసెంబ్లీని ముట్టడిం చేందుకు యత్నించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి మాట్లాడుతూజీహెచ్ఎంసీ మిగులు బడ్జెట్ ఉన్న దానిని రూ. 6 వేల కోట్లకు పైగా అప్పులకుప్పగా చేసి రోజుకు కోటి ముప్పై లక్షలు మిత్తి కడుతున్నారని తెలిపారు. విశ్వనగరమని గొప్పగా చెప్పుకునే ప్రభుత్వం రూ. 31కోట్ల బడ్జెట్ ను గ్రేటర్ కు కేటాయించడమేంటని ప్రశ్నించారు. కేవలం అధికారుల వేతనాలకే సరిపోతుం దన్నారు. గత రాత్రి నుంచే పోలీసులు ముందస్తు అరెస్టులకు సిద్ధమయ్యారని, వాటన్నింటినీ తప్పించుకొని ఎన్ని ఆంక్షలు విధించిన తెలంగాణ అసెంబ్లీ గేటును తాకి ముట్టడించడం జరిగిందని, ప్రజల సంక్షేమ కోసం ఎంతటి పోరాటానికైన వెనుకాడబోమని, ప్రజల తమపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా భాద్యతగా అభివృద్ధి కోసం నిరంతరం ప్రభుత్వంపై పోరాటం చేస్తామని అన్నారు. తదనంతరం ముషీరాబాద్ స్టేషన్‌కు తరలించినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో మెగా జాబ్ మేళాకు సర్వం సిద్ధం

- బీఆర్ఎస్ హస్తినాపురం డివిజన్ అధ్యక్షులు ఆందోజ్ సత్యం చారి



నవతెలంగాణ-హస్తినాపురం

ఎల్బీనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి నేతత్వంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాకు ఏర్పాట్లు పూర్తయ్యాయని బీఆర్ఎస్ పార్టీ హస్తినాపురం డివిజన్ అధ్యక్షులు ఆందోజ్ సత్యం చారి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ సర్కార్ సహకారంతో సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో 120 పైచిలుకు బహుళ జాతి కంపెనీల్లో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చే విధంగా ఎమ్మెల్యే ప్రణాళిక రూపొందించారని అన్నారు. నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే తీసుకున్న మెగా జాబ్ మేళా నిర్ణయం సాహసోపేతమైనదని వారు తెలిపారు. ఎమ్మెల్యేకు నిరుద్యోగ యువత తరపున ప్రత్యేక కృతజ్ఞ తలు తెలియజేస్తున్నామని అన్నారు. జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకొని అవకాశాలను అందిపుచ్చు కోవాలని, బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో దశల వారీగా మరిన్ని జాబ్ మేళాలను నిర్వహిస్తూ నిరు ద్యోగ యువతకు ఉపాధి కల్పించే విధంగా కృషి చేస్తామని ఎమ్మెల్యే అనడం ఎంతో హర్షణీయమన్నారు. అహర్నిశలు నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డికి బి.ఆర్.ఎస్ హస్తినాపురం డివిజన్ కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నమని సత్యం చారి అన్నారు.

మానవసేవే మాధవసేవ గ్రూప్ అడ్మిన్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-మల్కాజిగిరి

మానవసేవే మాధవసేవ వాట్సప్ గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు జన్మదిన వేడుకలను, గ్రూపు సభ్యులు గౌతమ్‌నగర్ కూడలిలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుమ్మరి రాజు కేక్ చేయగా ఆయనను గ్రూప్ సభ్యులు శాలువాలతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రూప్ సభ్యులు మొహమ్మద్ రషీద్, డాక్టర్ సుధాకర్, భిక్షపతి, మల్లేష్ యాదవ్, మహమ్మద్ సమీ, సత్యనారాయణ, అమర్‌నాథ్‌తో పాటు స్థానికులు, మిత్ర బృందం బైరు అనిల్, వెంకట్, రమణ, భాను, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాల ఆవిష్కరణకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్. బి కాలనీ డివిజన్ వార్డు కార్యాలయం సమీపంలో సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఉప్పల్ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డికు ఆహ్వాన పత్రికను సంఘం కార్య నిర్వాహక కమిటీ సభ్యులు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గరిక సుధాకర్, కార్యనిర్వాహక కమిటీ కైలా సగిరి కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు జంగ బాలరాజు, బాల నరసింహా, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సూర్యనగర్‌లో కార్పొరేటర్ పర్యటన



నవతెలంగాణ-నేరేడ్ మెట్

మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని సూర్యనగర్ కుటియా దేవాలయం వద్ద శుక్రవారం స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన నాలా అప్‌గ్రేడేషన్ పనులను పరిశీలించారు. కుటియా దేవాల యం వద్ద కొనసాగుతున్న స్టార్మ్ వాటర్ పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... స్థానికంగా నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరించడానికి తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే హన్మంతరావు సహకారంతో మచ్చ బొల్లారం డివిజన్‌ను అభివద్ధి చేస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఈ మహేష్, మేనేజర్ సజయ్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు శ్రీశైలం, వెంకటేష్ గౌడ్, కిరణ్, ఖాద్రీ, సలీం తదితరులు పాల్గొన్నారు.

రేసింగ్ ట్రాక్‌పైకి దూసుకొచ్చిన వాహనాలు

- నిర్వాహకులకు షాక్..!
- ఆలస్యంగా ప్రారంభమైన ప్రాక్టిస్ రేస్
- రేసులో ప్రమాదం.. గోడను ఢీకొట్టిన కారు



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ నగర నడిబొడ్డున నిర్వహిస్తున్న తొలి అంతర్జాతీయ ఈ-రేస్ విమర్శలకు తావిస్తోంది. అంతర్జాతీయ స్థాయిలో ఈవెంట్ కావడంతో ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా పోలీస్ అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నా ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదు. ఓ వైపు అసెంబ్లీ నిర్వహణ.. మరోవైపు ఈ-రేస్ వల్ల రెండ్రోజులుగా నెక్లెస్ రోడ్డు, ఎన్టీఆర్ మార్గ్ వైపు వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురైన విషయం తెలిసిందే. వాహనదారులకు ట్రాఫిక్ ఇక్కట్లు అధికమయ్యాయి. రేస్ కారణంగా తెలుగుతల్లి ఫ్లైఓవర్, లక్డీకాపూల్, అసెంబ్లీ, ఖైరతాబాద్‌లో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. గంటల తరబడి వాహనాలు నిల్చిపోవడంతో పోలీస్ సిబ్బందితో కొందరు వాహనదారులు వాగ్వాదానికి దిగుతున్నారు. శుక్రవారం ఫార్ములా ఈ-రేసింగ్ వద్ద గందరగోళం నెలకొంది. ట్రాఫిక్‌లో గంటల తరబడి ఇబ్బంది పడటం వల్ల వాహనదారులు ఒక్కసారిగా రేసింగ్ ట్రాక్‌పైకి దూసుకురావడంతో ప్రాక్టీస్ రేస్ అరగంట ఆలస్యంగా ప్రారంభమైంది. ఫార్ములా-ఈ రేస్ కారణంగా తెలుగుతల్లి ఫ్లైఓవర్ చుట్టుపక్కల భారీగా ట్రాఫిక్ స్తంభించింది. ఒక్కసారిగా ట్రాక్ మీదకు సాధారణ వాహనాలు రావడంతో నిర్వాహకులు కంగుతిన్నారు. ట్రాక్‌పైకి వాహనాలు ఎలా వచ్చాయన్న విషయంపై పోలీస్ అధికారులు దృష్టి సారించారు. అక్కడ పనిచేస్తున్న సిబ్బందితోపాటు క్షేత్రస్థాయిలో ఆరా తీశారు. ట్రాఫిక్‌ను నియంత్రించని కారణంగా ఓ కానిస్టేబుల్‌పై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలిసింది.

మలుపు వద్ద ప్రమాదం

ఫార్ములా ఈ రేసింగ్ ప్రాక్టీస్‌లో ప్రమాదం జరిగింది. మూల మలుపు వద్ద కారు గోడను ఢీకొట్టింది. దాంతో కారు ధ్వంసం కావడంతో క్రేన్ సాయంతో ట్రాక్‌పై నుంచి తొలగించారు. ఈ సంఘటనతో ప్రాక్టీస్ రేసుకు నిర్వాహకులు బ్రేక్ చేశారు. ఇదిలా ఉండగా.. శని, ఆదివారం ఫార్ములా రేసింగ్ జరగనుండటంతో ట్యాంక్‌బండ్ మినహా నెక్లెస్ రోడ్, ఎన్టీఆర్ మార్గ్ తదితర ప్రాంతాల్లో అధికారులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.



అంధత్వ రహిత రాష్ట్ర సాధనకు ప్రభుత్వం కృషి

- జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్
- కలెక్టరేట్‌కు చేరుకున్న పొన్నాల గౌరీ శంకర్ కంటి వెలుగు సైకిల్ యాత్ర



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

అంధత్వ రహిత తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సీఎం కేసీఆర్ నాయకత్వంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు అహర్నిశలు కృషి చేస్తున్నారని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్ అన్నారు. సీఎం కేసీఆర్ ప్రారంభించిన కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా సీనియర్ జర్నలిస్టు పొన్నాల గౌరీశంకర్ సైకిల్ యాత్ర మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లోని ఆరోగ్య శాఖ కార్యాల యానికి శుక్రవారం చేరుకుంది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారితో పాటు జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సైకిల్ యాత్ర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ సేవా దృక్పథంతో సీనియర్ జర్నలిస్టు స్వామి పొన్నాల గౌరీశంకర్ సైకిల్ యాత్ర చేయడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై, సీఎం కేసీఆర్ కంటి వెలుగు పథకంపై, సీఎం కేసీఆర్ కలలు కన్న ఆకుపచ్చ తెలంగాణ సాధన, అంధత్వ రహిత తెలంగాణ సాధన కోసం గౌరీశంకర్ రాష్ట్రంలోని 33 జిల్లాలో సైకిల్ యాత్ర శ్రీకారం చుట్టి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు చేరుకోవడం వల్ల చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లా మాస్ మీడియా అధికారి వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

హమారా ప్రసాద్ పై కఠిన చర్యలు తీసుకోవాలి

- కీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు మొరుగు రవీందర్



నవతెలంగాణ -మేడ్చల్ కలెక్టరేట్

అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు మొరుగు రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కీసర మండలం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కీసర కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ధర్నా నిర్వహించారు. ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌పై హమారా ప్రసాద్ అనే వ్యక్తి సోషల్ మీడియా ద్వారా హింసత్మకమైన వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదన్నారు. అనంతరం కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో అతనిపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామరం సుజాత, కర్రె గణేష్, దాయర శ్రీనివాస్, బొడజంగయ్య, గరుగుల మల్లేష్, శీలం శ్రీనివాస్, బొల్లి వీరేష్, శీలం మల్లేష్, గోక బాలస్వామి, తుడుం శ్రీనివాస్, చినంగిని బాలరాజ్, పుంద్రు మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు .

పూర్తి కావస్తున్న ఎస్‌టీపీ ప్లాంట్ నిర్మాణ పనులు

- కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్



నవతెలంగాణ-నాచారం

నాచారం డివిజన్ పరిధిలోని హెచ్ఎంటీ నగర్ పెద్ద చెరువు వద్ద రూ. 30 కోట్ల వ్యయంతో చేపడుతున్న 17.5 ఎంఎల్‌డీ సామర్థ్యం కలిగిన ఎస్‌టీపి ప్లాంట్ నిర్మాణ పనులను జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ అధికారులతో కలిసి పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీహెచ్ఎంసీ ఎన్నికల కంటే ముందు మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ప్రారంభించిన ఎస్‌టీపీ ప్లాంట్ నిర్మాణ పనులు పూర్తి కావస్తుందని తెలిపారు. డివిజన్‌లో ప్రధానంగా రెండు చెరువులతో దుర్వాసన, దోమలు సమస్య అధికంగా ఉందని మంత్రి దష్టికి తీసుకువెళ్లగా మంత్రి ఎస్‌టీపీ ప్లాంట్ మంజూరు చేశారన్నారు. పనులు పూర్తయితే నాచారం ప్రజల మురుగునీటి కష్టాలతో పాటు దోమల సమస్యను శాశ్వతంగా తీర్చగలమని పేర్కొన్నారు. పనులు పూర్తయిన వెంటనే మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ఎస్‌టీపీ ప్లాంటును ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి ఎస్‌టీపీ డిపార్ట్మెంట్ డీజీఎం నాగేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, కట్ట బుచ్చి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మానేపల్లి జ్యువెలర్స్ షో రూమ్‌ను ప్రారంభించిన నేహా శెట్టి



నవతెలంగాణ-బేగంపేట్



మానేపల్లి జ్యువెలర్స్ 6వ ప్రత్యేక ఆభరణాల షోరూ మ్‌ను సినీ నటి నేహా శెట్టి, మానేపల్లి జ్యువెలర్స్ సీఎండీ మానేపల్లి రామారావు శుక్రవారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో భాగంగా తమ ప్రత్యేక వివాహ, వధు వుల ఆభరణాలను సైతం మానేపల్లి జ్యువెలర్స్ విడుదల చేసింది. ఈ ఆభరణాలను నటి నేహాశెట్టి ప్రత్యేకంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా మానేపల్లి జ్యువెలర్స్ డైరెక్టర్లు మానేపల్లి మురళీకష్ణ, మానేపల్లి గోపికష్ణలు మాట్లాడుతూ సుచిత్ర సర్కిల్ వద్ద తమ ప్రత్యేకమైన ఆభరణాల షోరూం ప్రారంభించడం పట్ల సంతోషంగా ఉన్నామని తెలిపారు. వివాహ ఆభరణాలతో పాటుగా ఈ షోరూంలో ప్రత్యేకంగా వజ్రాభరణాలు, లైట్ వెయిట్ గోల్డ్ జ్యువెలరీ, సంప్రదాయ ఆభరణాలు కూడా ప్రదర్శిస్తామ న్నారు. సుచిత్ర సర్కిల్ వద్ద ఈ షోరూం తెరువడం కోసం నటి నేహా శెట్టి ప్రత్యేకంగా రావడం పట్ల సంతోషిస్తున్నామని చెప్పారు. వినియోగదా రులు తమ పట్ల చూపుతున్న అభిమానం కారణంగానే తెలంగాణలో అత్యంత నమ్మకమైన ఎక్కువమంది అభిమానించే జ్యువెలరీ బ్రాండ్‌గా మానేపల్లి జ్యువెలర్స్ నిలిచిందన్నారు.

వినాయక్‌నగర్‌లో అధికారులు, నాయకులు పర్యటన



నవతెలంగాణ- నేరేడ్ మెట్

ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు ఆదేశాల మేరకు శుక్రవారం ఆయన పీఏ స్వామి అధికారులు, వినాయ క్‌నగర్ డివిజన్ నాయకులతో కలిసి పలు ప్రాంతాల్లో పర్యటించారు. వినాయక్ నగర్ రోడ్డు నెంబర్ 5,7,10,11,19 లలో పర్యటించి అదే విధంగా శివ నగర్ లో నూతన బాక్స్ డ్రైనేజ్ నిర్మాణ పనులను పరిశీలిం చారు. ఈ సందర్భంగా నూతన యుజీడీ, సీసీ రోడ్డుల అవసరాలను గుర్తించి, అంచనాల రూపకల్పన చేయడా నికి సంబంధిత అధికారులతో కలిసి ఆయన పర్యటిం చారు. ఈ కార్యక్రమంలో డీజీఎం భాస్కర్, డీఈ లౌఖ్య , బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు తులసి సురేష్, నాయ కులు కృష్ణమూర్తి గౌడ్, చంద్ర కాంత్, కరీం భాయ్, ఫరీద్ భాయ్,శేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బాలకష్ణ గుప్త, బాల్ రాజ్ యాదవ్, పేపర్ శ్రీనివాస్, బాపు లతో పాటు శివ నగర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు అంజయ్య పరమేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సౌకర్యార్థం పరిశ్రమలో కంటి వెలుగు క్యాంప్

- కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్

నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ పరిధిలో ఐఏఎల్ఏ కార్యాలయ భవనంలో కంటి వెలుగు క్యాంప్‌ను కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంధత్వ రహిత తెలంగాణే లక్ష్యంగా సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని చర్లపల్లి డివిజన్ ఐఏఎల్ఏ కార్యాలయ భవనంలో పరిశ్రమలో పని చేసే కార్మికుల సౌకర్యార్థం కంటి వెలుగు క్యాంప్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ నయనానందకరంగా ఉండాలన్నది రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ ధ్యేయమని, ప్రతీ ఒక్కరికి కంటి చూపు సమస్యలు లేకుండా చేయాలన్నదే లక్ష్యమన్నారు. ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితులు, మనం తినే రసాయన ఎరువులతో కూడుకున్న ఆహార పదార్థాల వల్ల కంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు పరీక్షలు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు శిరిష, వైద్య సిబ్బంది, జీహెచ్ఎంసీ సిబ్బంది,నాయకులు రాజేశ్వర్ రెడ్డి, శ్రీకాం త్ యాదవ్, ప్రభు గౌడ్, ధనుంజయ్ గౌడ్, లక్ష్మ రెడ్డి, భాను చందర్, పాండు, మురళి, రాజు, గోపి పాల్గొన్నారు.



కొమ్ము గ్రేవ్ యార్డ్‌లో రోడ్డు మరమ్మతు పనుల పరిశీలన



చర్లపల్లి డివిజన్‌లోని కొమ్ము గ్రేవ్ యార్డ్‌లో రోడ్డు మరమ్మతు పనులను కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ శుక్రవారం పరిశీలించారు. గతంలో కొమ్ము గ్రేవ్ యార్డ్‌కు వెళ్లే 130 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 8 లక్షల నిధులు విడుదల కాగా పనులు ప్రారంభించడం జరిగింది. 100 ట్రిప్పులు మోరంతో రోడ్డుకు జరిగే లెవెలింగ్ పనులను కార్పొరేటర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు రాజేశ్వర్ రెడ్డి, బత్తుల శ్రీకాంత్ యాదవ్,ప్రభు గౌడ్,ధనుంజయ్ గౌడ్,లక్ష్మ రెడ్డి,భాను చందర్,పాండు, మురళి,రాజు, గోపి తదితరులు పాల్గొన్నారు..

ఘనంగా మాజీ ఎమ్మెల్యే చింతల కనకారెడ్డి జయంతి



నవతెలంగాణ-నేరేడ్ మెట్

మాజీ ఎమ్మెల్యే చింతల కనకా రెడ్డి జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి హాజరై కనకారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అల్వాల్ హరిజన బస్తి పోచమ్మ గుడి దగ్గర ఆర్‌వీఎం హాస్పిటల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఆర్వీఎం ఆస్పత్రి లక్ష్మక్కపల్లి ఒంటి మామిడి దగ్గరలో 1250 పడకల హాస్పిటల్ ద్వారా పేద ప్రజలకు లాభాపేక్ష లేకుండా 135 రకముల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారని, ఆరోగ్యశ్రీ వర్తిస్తుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరంలో ఉచితంగా కంటి పరీక్షలు, బీపీ, జనరల్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మణ్, డాక్టర్ రవళి, డాక్టర్ నాగ శివ, డాక్టర్ అభినయ, బీఆర్ ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఉదయ్, మహిళా నాయకురాలు కవిత, బబిత, సూర్య కిరణ్, ప్రవీణ్, మధు,దేవేందర్, నాగేశ్వరరావు, వెంకటేష్ గౌడ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



టాయిలెట్లు ప్రారంభించిన శ్రీ గణేష్ ఫౌండేషన్ చైర్మెన్

నవ తెలంగాణ కంటోన్మెంట్

మద్దర్ పోర్టు గుడిసె వాసుల సౌకర్యార్థం శ్రీ గణేష్ ఫౌండేషన్ చైర్మెన్ ఎన్ శ్రీ గణేష్ తన సొంత నిధులతో నిర్మించిన టాయిలెట్లు, మరుగుదొడ్లను శుక్రవారం వారు ప్రారంభించారు. ఇబ్బందులను శ్రీ గణేష్‌కు చెప్పడంతో ఆయన వెంటనే స్పందించి మహిళల కోసం ప్రత్యేకంగా తన సొంత నిధులతో టాయిలెట్లు నిర్మాణం చేసి ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక గుడిసె వాసులు శ్రీ గణేష్ కు బ్రహ్మరథం పట్టారు. అనంతరం శ్రీ గణేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సాయన్న అసెంబ్లీలో చర్చించి ఈ గుడిసె వాసులకు పట్టాలు ఇప్పించాలని కోరారు.

రాగిడి లక్ష్మారెడ్డి పుట్టినరోజు వేడుకలు



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి పుట్టినరోజు వేడుకల్లో పార్టీ మేడ్చల్ జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు పత్తి కుమార్ పాల్గొని మాట్లాడారు. లక్ష్మారెడ్డి ఇంకా ఎన్నో పుట్టిన రోజులు చేసుకోవాలని, రాజకీయంగా మునుముందు ఎన్నో పదవులు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సందీప్ గౌడ్, సింగం కిరణ్, శ్రీనివాస్ గౌడ్, రాజు, వెంకటేష్, కృష్ణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్ బోర్డ్ బడ్జెట్‌పై సుదీర్ఘ చర్చలు



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ బోర్డ్ బడ్జెట్‌పై స్థానిక సమస్యల పరిష్కారంపై సుదీర్ఘ చర్చలు జరిగాయి. శుక్రవారం కంటోన్మెంట్ బోర్డు అధ్య క్షుడు, బ్రిగేడియర్ సోమశేఖర్ అధ్యక్షతన బోర్డు పాలక మండలి సమావేశం జరిగింది. సమావేశంలో సీఈఓ మధుకర్ నాయక్, డిప్యూటీ సీఈఓ విజయ కుమార్ బాలన్ నాయర్, నామినేటెడ్ సభ్యుడు జె.రామక్రిష్ణ పాల్గొన్నారు. 2022-23 సంవత్సర వార్షిక బడ్జెట్ రూ.34 కోట్లు మంజూరుకాగా ఇప్పటి వరకు రూ.19.5 కోట్లు ఖర్చు చేసినట్టు సీఈఓ మధుకర్ నాయక్ వెల్లడించారు. మరో రూ.14.5 కోట్లు బ్యాలెన్స్ ఉన్నాయని తెలిపారు. కాగా 6.89 కోట్లు రోడ్ల మరమ్మత్తులు, నిర్మాణాల కోసం వెచ్చించనున్నట్టు పేర్కొన్నారు. అదేవిధంగా డ్రయినేజీ పనుల కోసం రూ. 4 కోట్లు, మరో కోటి రూపాయాలను భవనాల మరమ్మత్తుల కోసం ఖర్చు చేయనున్నట్టు సీఈఓ ప్రతిపాదించగా బోర్డు అమోదం తెలిపింది.

రోడ్ల మూసివేతపై..

కంటోన్మెంట్‌లోని అంతర్గత రోడ్లను మూసివేయొద్దని లోకల్ మిలటరీ అధికారులకు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినా.. ఎందుకు అమలు చేయడంలేదని నామినేటెడ్ సభ్యుడు జె.రామక్రిష్ణ ప్రశ్నించారు. భద్రత కారణాల దృష్ట్యా కంటోన్మెంట్‌లోని ఆరు అంతర్గత (అమ్ముగూడ రోడ్డు, బ్యామ్ రోడ్డు, అల్ బేయిన్ రోడ్డు, ఎంప్రెస్ రోడ్డు, ప్రోట్నీ రోడ్డు, రిచర్డ్ సన్ రోడ్డు) రోడ్లను మూసివేతకు సీఈఓ ప్రతిపాదించారు. అయితే ప్రజల నుంచి పెద్ద ఎత్తున అభ్యంతరాలు వచ్చాయని, మంత్రి మల్లారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే సాయన్న, ట్రాఫిక్ జాయింట్ కమిషనర్‌లతో సహా రోడ్ల మూసివేతను వ్యతిరేకిస్తున్నారని సీఈఓ వివరణ ఇస్తుండగా, లోకల్ మిలటరీ నిర్ణయాన్ని రామక్రిష్ణ తప్పు బట్టారు. 2018లో కేంద్ర ప్రభుత్వం కంటోన్మెంట్‌లోని అన్నీ రోడ్లను తెరుస్తున్నటు ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. కేంద్రం రోడ్లను మూసి వేయద్దంటే.. లోకల్ మిలటరీ అధికారులు మూసి వేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని, వద్దని వారించారు. తాజాగా కేంద్రం నియమించిన కమిటీ నివేదికను పరిగణనలోకి తీసుకోని నిర్ణయం తీసుకోవాలని , అప్పటి వరకు రోడ్లను మూసి వేయద్దని వాదించారు.

వేసవి సమ్మర్ క్యాంపులు..

జీహెచ్ఎంసీ తరహాలోనే కంటోన్మెంట్‌లో యువత, చిన్న పిల్లలకు ఈ సంవత్సరం నుంచి సమ్మర్ క్యాంపులు నిర్వహిం చేందకు బోర్డు అమోదం తెలిపింది.కంటోన్మెంట్ లోని సీ ల్యాండ్స్ లో క్రికెట్, ఫుట్ బాల్, వాలీ బాల్, హాకీ తదితర క్రీడలను నిర్వహిం చాలని నిర్ణయం తీసుకుంది. ఖేలో ఇండియాలో భాగంగా పిల్లలు, యువతను క్రీడలలో ప్రోత్సహించేందుకు సమ్మర్ క్యాంపులు దోహదపడుతాయని రామక్రిష్ణ వెల్లడించారు. అదేవిధంగా బస్తీలు, రోడ్ల వెంబడి ఉన్న టాయిలెట్లకు నీటి సరాఫరా చేయాలని నిర్ణయం తీసుకున్నారు.

రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ-కాప్రా

చిన్న చర్లపల్లి నుంచి పెద్ద చర్లపల్లి బస్ స్టాప్ వరకు సీఆర్ఎంపీ నిధులతో జరిగే రోడ్డు పనులను కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ శుక్రవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు రాజేశ్వర్ రెడ్డి, బత్తుల శ్రీకాంత్ యాదవ్, ప్రభు గౌడ్, ధనుంజయ్ గౌడ్ ,లక్షారెడ్డి, భాను చందర్, పాండు, మురళి, రాజు, గోపి, జీహెచ్ఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చేయి.. చేయి కలపని 'ఉప్పల్' హస్తం నేతలు

- జోడోయాత్ర జోష్ లేదు.
- నాయకుల మధ్య వర్గ పోరు
- అయోమయంలో నాయకులు, కార్యకర్తలు
- హాథ్ సే హాథ్ కలిపి ప్రజల సమస్యలపై పోరాడండంటున్న ప్రజలు



నవతెలంగాణ-నాచారం

అధికార పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రథసారథి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఉప్పల్ నియోజకవర్గంలోని ఏ బ్లాక్, బి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా మందముల పరమేశ్వర్ రెడ్డి, సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డిల ఆధ్వర్యంలో హాథ్ సే హాథ్ జోడోయాత్ర ఈ నెల 6వ తేదీ నుంచి ప్రారంభించారు. అయితే హాథ్ సే హాథ్ జోడోయాత్రలో కాంగ్రెస్ పార్టీ నాయకుల వర్గ విభేదాలతో ఎవరికి వారే ఉన్నట్టు తెలుస్తోంది. నాచారం డివిజన్ పరిధిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి హాథ్ సే హాథ్ యాత్రను కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు మందముల పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. నాచారం వీరారెడ్డి నగర్, అంబేద్కర్ నగర్, ఎరకల బస్తీలో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ గతం నుంచి ఆర్ ఎల్ ఆర్, మందముల పరమేశ్వర్ రెడ్డి వర్గాలుగా పనిచేస్తున్నారు. అధిష్టానం నిర్ణయించిన హాథ్ సే హాథ్ జోడోయాత్ర ఏ బ్లాక్ అధ్యక్షులు మందముల పరమేశ్వర్ రెడ్డి నియమించిన కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు వివిఎస్ ప్రకాష్ రెడ్డి వర్గం పార్టీ నాయకులు మాత్రమే పాల్గొన్నారు. ఆర్ ఎల్ ఆర్ వర్గానికి చెందిన డివిజన్ ఇంచార్జ్ మేడల మల్లికార్జున్ గౌడ్ వర్గం హాథ్ సే హాథ్ జోడోయాత్రకు ముఖం చాటేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల వర్గ విభేదాలతో పార్టీ సీనియర్ నాయకులు ఎటు తేల్చుకోలే పార్టీ చేపట్టే కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. మరికొందరు నాయకులు ఒక వర్గానికి సపోర్ట్ చేస్తూ ఇంకొక వర్గం వారిని దూరం పెట్టి పార్టీకి మరింత దూరం చేస్తున్నారని బహాటం గానే చర్చించుకుంటున్నారు. వర్గ విభేదాలను వీడి కాంగ్రెస్ పార్టీ నాయకులు హాథ్ సే హాథ్ జోడో యాత్ర ద్వారానైనా చేయి... చేయి కలిపి ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఏకం కావాలని ప్రజలు, పార్టీ సీనియర్ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

-చేయి... చేయి కలపని హస్తం నేతలు

రాష్ట్రంలో గామస్థాయి నుంచి మండల స్థాయి, జిల్లా స్థాయి కార్పొరేషన్ స్థాయిల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి వర్గ పోరు కొరకరాని కొయ్యగా మారింది. పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సారథ్యంలో పార్టీని గాడిన పెట్టే ప్రయత్నం చేస్తున్న ప్రతిసారి కింది స్థాయిలో వర్గ విభేదాలు మరింత పెరుగుతున్నాయని ఇందుకు నిదర్శనం. నేడు ఉప్పల్ నియోజకవర్గంలో హాథ్ సే హాథ్ జోడోయాత్ర కొనసాగుతున్న తీరు ప్రత్యక్ష సాక్ష్యంగా నిలుస్తుంది. వర్గపోరుతో పార్టీ నాయకులకు ప్రజలకు నమ్మకం సన్నగిల్లుతుంది. వీరి పోరు తోనే అధికార పార్టీ నాయకులకు వరంగా మారుతుందని ప్రజలు పెదవి విరుస్తున్నారు.కాంగ్రెస్ పార్టీలో ఉన్న పదిమంది ఐక్యత లోపించి వర్గాలుగా విడిపోవడంతో కార్పొరేటర్లకు వరంగా మారిందని ప్రజలు వాపోతున్నారు. ప్రజల సమస్యలను చెప్పుకునేందుకు ప్రభుత్వ అధికారులు, అధికార పార్టీ నాయకులు పట్టించుకోరు. ప్రజల పక్షాన పని చేసే ప్రతిపక్ష పార్టీల నాయకులు లేకపోవడంతో పేద, మధ్యతరగతి ప్రజలు సమస్యల వలయంలో సతమతమవుతున్నారు.

జోష్ లేని జోడో యాత్ర

ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి రాజకీయంగా లబ్ది పొందేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన హాథ్ సే హాథ్ జోడోయాత్ర నాయకుల్లో ప్రజల్లో నిరుత్సాహాన్ని నింపే పరిస్థితిగా కొనసాగుతుంది. అధిష్టానం మెప్పు పొందేందుకు బ్లాక్ అధ్యక్షులు పదిమంది కార్యకర్తలతో రోజుకు ఒకటి రెండు బస్తీలు పర్యటించి అధినాయకత్వం దృష్టిలో జోడోయాత్ర చేసినట్టు ఫోటోలు, ప్రకటనలకే పరిమితం అవుతున్నారు తప్ప ప్రజలకు ఒరిగేది ఏమీ లేదు. వర్గ విభేదాలను మరింత ప్రోత్సహించే విధంగా హాథ్ సే హాథ్ జోడోయాత్ర ఉప్పల్ నియోజకవర్గంలో కొనసాగుతుందని వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు నాయకులు స్థానిక ప్రజలు వాపోతున్నారు. పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ప్రాతినిథ్యం వహిస్తున్న మల్కాజిగిరి పార్లమెంటు పరిధిలోని ఉప్పల్ నియోజకవర్గ కావడంతో పాటు కాప్రా సర్కిల్ ఏఎస్ రావు నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ గా గెలుపొందిన సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి బి బ్లాక్ అధ్యక్షుడుగా నాయకత్వం వహిస్తున్నారు. ఉప్పల్ సర్కిల్ ఉప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ గా మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి ఏ బ్లాక్ అధ్యక్షులు కొనసాగుతున్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డి మధ్య వర్గ పోరు కొనసాగుతుంది. వీరి మధ్య కొనసాగుతున్న వర్గ విభేదాలతో ప్రజల్లో, కాంగ్రెస్ పార్టీ నాయకులపై విశ్వాసం సన్నగిల్లుతుంది.

కల్లు గీత సొసైటీలకే వైన్స్‌ల హామీ హర్షనీయం

నవతెలంగాణ-ముషీరాబాద్



కల్లు గీత సొసైటీలకే వైన్సుల కేటాయింపు చేస్తామని అసెంబ్లీలో ప్రకటన చేయడం పట్ల గౌడ కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్, కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్, వర్కింగ్ చైర్మన్ ఎలికట్టే విజయ్ కుమార్ గౌడ్ అబ్కారీశాఖ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత శాసనసభ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీతో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న కల్లుగీత సొసైటీలకు అవకాశం వస్తుందన్నారు. గౌడ సామాజిక వర్గం ప్రభుత్వానికి అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ వైస్ చైర్మన్ గడ్డమీది విజయ్ కుమార్ గౌడ్, బి.వెంకటేష్ గౌడ్, పోతగాని ఐలయ్య, గౌడ్ సింగం సత్తయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

26న ఇంటర్ కాలేజెస్ లిటరరీ ఫెస్టివల్

నవతెలంగాణ-ఓయూ




ఈ నెల 26వ తేదీన ఆర్ట్స్ కాలేజీలో ఇంటర్ కాలేజస్ లిటరరీ ఫెస్టివల్ నిర్వహించనున్నారు. ఫెస్టివల్ పోస్టర్‌ను శుక్రవారం ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొ.గణేష్ ఆవిష్కరించి మాట్లాడారు. సాంస్కృతికపరమైన పోటీల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, నైపుణ్యాన్ని, భాషా సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు అవకాశం ఉందని పేర్కొన్నారు. సిటీ పరిధిలోని, క్యాంపస్ కళాశాలలో ఉన్న విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనటం ద్వారా తమ సృజనాత్మకతను ప్రదర్శించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనుపమ, ఆర్ట్స్ కాలేజ్ స్టూడెంట్ అడ్వైజర్ డాక్టర్ కొండా నాగేశ్వం ముదసిర్, ఆనం పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే పోరుబాటే

- తెలంగాణ రాష్ట్ర ఆటో డ్రైవర్స్ సంఘాల జేఏసీ
- 'చలో అసెంబ్లీ' ఉద్రిక్తం, నాయకుల అరెస్టు

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆటో డ్రైవర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించకుంటే ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని తెలంగాణ రాష్ట్ర ఆటో డ్రైవర్స్ జేఏసీ హెచ్చరించింది. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని ఏఐటీయూసీ ఆఫీస్ సత్యనారాయణ రెడ్డి భవన్ నుంచి ఆటో డ్రైవర్స్ సంఘాల జేఏసీ వందలాది మందితో 'చలో అసెంబ్లీ' చేపట్టింది. వ్యూహాత్మకంగా పోలీసుల నిర్బంధాన్ని అధిగమించి సత్యనారాయణ రెడ్డి భవన్ నుంచి ఒక్కసారిగా ఆటో డ్రైవర్లు హిమాయత్‌నగర్ ప్రధాన రహదారిపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రదర్శనగా దూసుకొచ్చారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు అప్రమత్తమైయ్యే లోపు పోలీసుల బారికేడ్ల తోసుకుంటూ అసెంబ్లీ వైపు పరుగులు తీశారు. కొద్దిదూరంలో పోలీసులు వారిని అరెస్టు చేసి చిక్కడపల్లి స్టేషన్‌కు తరలించారు. 'చలో అసెంబ్లీ' కార్యక్రమాన్ని నిరోధించేందుకు పోలీసు బలగాలు శుక్రవారం తెల్లవారుజామున తెలంగాణ రాష్ట్ర ఆటో డ్రైవర్స్ సంఘాల జేఏసీ నేతలు ఎండీ. అమానుల్లా ఖాన్ (తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్), కె.అజయ్



బాబు (ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్-సీఐటీయూ) ఒమర్ ఖాన్, సీహెచ్. జంగయ్య (ఏఐటీయూసీ) జి.మల్లేష్ గౌడ్ (ఐఎన్‌టీయూసీ), వి.కిరణ్(ఐఎఫ్‌టీయూ) నాయకుల ఇండ్లపై దాడిచేసి బలవంతంగా అరెస్ట్ చేశారు. 'చలో అసెంబ్లీ' ప్రదర్శనను ఉద్దేశించి రాష్ట్ర ఆటో డ్రైవర్స్ సంఘాల జేఏసీ కన్వీనర్, ఏఐటీయూసీ ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశం మాట్లాడుతూ 2014 నుంచి నేటివరకు ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందన్నారు. ధర్నాలు, పోరాటాలు చేసిన చీమకుట్టినట్టు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు అడ్డుఅదుపు లేకుండా పెరగడం వల్ల రవాణా రంగా కార్మికుల జీవనం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో పడిందన్నారు. పెరిగిన ఇంధన, నిత్యావసర ధరలకు అనుగుణంగా ఆటో మీటర్ చార్జీలను మినిమం చార్జి రు.45, కిలోమీటర్‌కు రు.20కు వెంటనే పెంచాలన్నారు. సామాజిక భద్రత కోసం ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కొత్త ఆటో పర్మిట్లను జారీచేయాలనీ, పెరిగిన ఆటో ఇన్సూరెన్సు ధరలను తగ్గించాలన్నారు. ఏపీలో మాదిరిగా రాష్ట్రంలోనూ లైసెన్స్ కలిగిన ప్రతీ ఆటో కార్మికునికీ 'వాహన మిత్ర' ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం దిగివచ్చి వెంటనే ఆటో రిక్షా కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే నిరవధిక ఆందోళనలు చేస్తామని బి.వెంకటేశం హెచ్చరించారు. ఏఐటీయూసీ సీనియర్ నాయకులు వి.ఎస్. బోస్ మాట్లాడుతూ ఆటో రిక్షా కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం తాత్సారం చేయడం సిగ్గుచేటన్నారు. ఆటో డ్రైవర్ల బతుకులు దినదిన గండంగా మారాయనీ, వారి జీవితాలు ప్రశ్నార్థకంగా మారాయన్నారు. త్వరగా సమస్యలు పరిష్కరించి ఆటో డ్రైవర్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.సత్తి రెడ్డి (ఆటో యూనియన్స్), ఎంఏ.సలీం, నజీర్ (తాడ్వా), ఆర్.మల్లేష్, కొమురవెల్లి బాబు, ఎస్కె లతీఫ్, ఏం. శ్రీనివాస్, యాదగిరి, ఫరూక్, అబ్బాస్, శ్యామ్ (ఏఐటీయూసీ), ఏం.అంబదాస్ (ఐఎన్‌టీయూసీ), ఎండీ.హబీబ్ (జీహెచ్‌ఏడీయూ) పాల్గొన్నారు.

ఓయూ న్యాయ కళాశాలలో డుసిమస్ -2023



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం న్యాయ కళశాల ఆవరణలో శుక్రవారం డుసిమస్-2023 ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ ప్రొ.డి.రాధిక యాదవ్ మాట్లాడుతూ న్యాయ విద్యార్థులు తమలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇది ఒక గొప్ప వేదిక అన్నారు. విద్యార్థులు ఈ వేదిక ద్వారా వివిధ అంశాలపై సత్తాచాటుకోవాలని విద్యార్థులకు సూచించారు. లీగల్ సెల్ సెల్ డైరెక్టర్, లా సెట్ కన్వీనర్ ప్రొ.బి. విజయ లక్ష్మీ, బషీర్ బాగ్ లా కళాశాలా ప్రిన్సిపాల్, లా విభాగం హెడ్ ప్రొ.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ న్యాయ విద్యార్థులకు డూసిమాస్ ద్వారా వివిధ న్యాయ కళాశాలాల విద్యార్థులు ఒక వేదిక ద్వారా సత్తా చాటుకుంటున్న దేశ, రాష్ట్ర సాంస్కృతి, సంప్రదాయలను పెంపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్లాష్ మబ్, లిట్రరి ఈవెంట్స్, వ్యాసరచన, రాంగోళి, డ్రాయింగ్, సుడుకు, ట్రెజర్ హంట్, ఫొటో గ్రాఫి, సాహిత్య పోటీలు, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. నగరంలో 18 న్యాయ కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. నేడు సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, డ్యాన్స్, మిమిక్రి, స్కిట్స్, ర్యాంప్ వాక్ పోటీలు నిర్వహించనున్నట్టు విద్యార్థులు చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డా.రాం ప్రసాద్, డా.రత్నాకర్ రావు, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

బాలికల గురుకుల పాఠశాలలో 'శాస్త్రీయ దృక్పథం'పై సభ



నవతెలంగాణ-జూబ్లిహిల్స్

బోరబండ బాలికల గురుకుల పాఠశాలలో జనవిజ్ఞానవేదిక, జూబ్లీహిల్స్ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థినులతో "శాస్త్రీయ దృక్పథం" అనే అంశంపై సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జేవీవీ హైదరాబాద్ జిల్లా గౌరవ అధ్యక్షులు సీహెచ్ చంద్రశేఖర రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ సుజాత మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక జూబ్లీ హిల్స్ కమిటీ విద్యార్థుల కోసం నిరంతరం మంచి కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. ముఖ్య ఉపన్యాసకులు శ్రీ కాంతారావు శాస్త్రం, శాస్త్రీయ దక్పథం ఒకటి కాదనీ, శాస్త్రీయ దృక్పథానికి ఆధారం మాత్రం శాస్త్రమే అనీ, శాస్త్రీయ దృక్పథం ఉన్న వారందరూ ప్రకృతి గురించిన, సమాజాన్ని గురించిన నియమాలను అవగాహన చేసుకోవడం, వాటికి సంబంధించిన వాస్తవాలను అనుభవాల ద్వారాను తెలుసుకోవడం అన్నారు. శాస్త్రీయ దృక్పథం ఉన్న వారెపుడూ తమను, తమ భావాల్ని నిరంతరం మార్చుకోవడానికి ఇష్టపడతారని చెప్పారు. వాస్తవం అంటే నిజం కాబట్టి, సమాధానం కాబట్టి ప్రశ్నే సమాధానాన్ని రాబడుతుంనీ, అర్థం బోధపడని ప్రతిఘటనకు కారణం ఏమిటి అని ప్రశ్నిస్తుంటారని తెలిపారు. ఎందుకిలా, ఎప్పుడిలా, ఎవరలా, ఎక్కడిలా, ఏ విధంగా అలా, ఏమిటిలా అంటూ ప్రశ్నల్ని అనునిత్యం ప్రశ్నించుకుంటూ శాస్త్రీయ దృక్పదనే కొలమానంగా తీసుకుంటారని తెలిపారు. అనంతరం చెకుముకి టాలెంట్ టెస్ట్ 22-23లో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు.

రూ.2 లక్షల ఎక్స్ గ్రేషియా అందజేత

నవతెలంగాణ-సిటీబ్యూరో

జీహెచ్ఎంసీలో 12 ఏండ్ల నుంచి ఔట్ సోర్సింగ్ పారిశుధ్య కార్మికురాలిగా పని చేస్తున్న ముల్కంపల్లి ఉమా (41) 2021 అక్టోబర్ 16వ తేదీన ప్రమాదవశాత్తు ట్రాక్టర్ ఢీకొట్టడంతో చనిపోయింది. శుక్రవారం ఉమా కుటుంబ సభ్యులు శ్రీశాంత్‌కు నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి రూ.2 లక్షల ఎక్స్ గ్రేషియాను అందజేశారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ డిప్యూటీ కమిషనర్ రజినీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

నిరుపేద యువతులకు అండగా కల్యాణలక్ష్మి

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్రంలోని యువతుల వివాహాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల ద్వారా నిరుపేదలకు ఆర్థికంగా అండగా నిలుస్తుందని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. శుక్రవారం బంజారాహిల్స్ డివిజన్ మేయర్ క్యాంపు కార్యాలయంలో 27 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్‌తో కలిసి అందజేశారు.

'కంటి వెలుగు'లో 3,71,458 మంది ఐ స్క్రీనింగ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

కంటి వెలుగు కార్యక్రమంలో శుక్రవారం వరకు 3,71,458 మంది ఐ స్క్రీనింగ్ చేయించుకున్నారు. ఇందులో పురుషులు 1,66,274 మంది, స్త్రీలు 2,03,140 మంది ఉన్నారు. కంటి వెలుగులో ఇప్పటి వరకు 1,28,995 మందికి రీడింగ్ అద్దాలను ఉచితంగా పంపిణీ చేశారు. 61,930 మందికి ప్రిస్క్రిప్షన్ అద్దాలను పంపిణీ చేశారు. 1,80,431 మందికి ఎలాంటి కంటి జబ్బులు లేవని గుర్తించారు. శుక్రవారం 19,701 మందికి ఐ స్క్రీనింగ్ చేయగా 5,153 మందికి రీడింగ్ అద్దాలను పంపిణీ చేశారు. 2,516 మందికి ప్రిస్క్రిప్షన్ అద్దాలను త్వరలో అందజేయనున్నారు. 12,031 మందికి ఎలాంటి కంటి జబ్బులు లేవని గుర్తించారు.

హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీ మీటింగ్

నవతెలంగాణ-ఓయూ



తుకారం గేట్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్, లాలాపేట ప్రభుత్వ హాస్పిటల్‌లో శుక్రవారం హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో వైద్య సిబ్బంది కి కనీస మౌలిక సదుపాయాలు లేవనీ, డ్రెస్సింగ్ రూమ్, బాత్ రూమ్, మంచినీరు, బోర్ వాటర్, వివిధ రోగాల బారిన పడిన రోగులకు కూడా బాత్రూం లేవని డిప్యూటీ మేయర్‌కు సమస్యలను విన్నవించుకున్నారు. సంబంధిత అధికారుల తో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని డిప్యూటీ మేయర్ ఆదేశించారు. అందరూ కలిసి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రాజశ్రీ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయి శంకర్, తహసీల్దార్ మాధవి, ఎంహెచ్‌ఓ డాక్టర్ రవీందర్ గౌడ్, ఐసీడీఎస్ సునంద, వైద్య అధికారులు పాల్గొన్నారు.

ఉస్మానియా యూనివర్సిటీ ఎస్ఐటీ మధ్య ఒప్పందం

నవతెలంగాణ-ఓయూ

విద్య, పరిశోధన, శాస్త్ర సాంకేతిక రంగాల్లో అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలను పరస్పరం మెరుగు పరుచుకునే దిశగా ఓయూ ముందడుగు వేసింది. జపాన్‌కు చెందిన షిబౌరా ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీతో పరస్పర అవగాహనా కుదుర్చుకుంది. ఈ మేరకు టోక్యోలోని షిబౌరా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సకురా సైన్స్ ప్రోగ్రామ్‌లో పాల్గొన్న ఓయూ వీసీ ప్రొ.రవిందర్ ఒప్పందంపై సంతకం చేశారు. సంస్థ అధ్యక్షులు జన్ యమద, అంతర్జాతీయ వ్యవహారాల డైరెక్టర్ తకుమి మియోషీ ఒప్పందం పై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ద్వారా రెండు విద్యాసంస్థల మధ్య అత్యాధునికి సంకేతిక సౌకర్యాలు పంచుకునేందుకు అవకాశం ఏర్పడుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థులు, అధ్యాపకులు వారి విజ్ఞానం, వనరులు, అవకాశాలను పరస్పరం ఇచ్చి పుచ్చుకునే వెసులుబాటు లభిస్తుందని చెప్పారు. సకురా సైన్స్ ప్రణాళికలో భాగంగా పది మంది ఓయూ విద్యార్థులతో పాటు వీసీ ప్రొ.రవీందర్ విద్యార్థి సంక్షేమ



వ్యవహారాల డీన్ ప్రొ.రాజేంద్ర నాయక్ జపాన్‌లో పర్యటిస్తున్నారు. ఏడు రోజుల పర్యటనలో భాగంగా విద్యార్థులు, అధ్యాపకులు పరస్పర చర్చా కార్యక్రమాలతో పాటు, శాస్త్ర సాంకేతిక లాబోరేటరీలు, మ్యూజియం సందర్శన, సంస్కృతి సంప్రదాయాలపై మాటా మంతి తదితర కార్యక్రమాల్లో పాల్గొంటారు.

మంచినీటి సరఫరా, లోప్రెషర్ సమస్యకు పరిష్కారం



నవతెలంగాణ-అడిక్‌మెట్

గాంధీనగర్ డివిజన్‌లోని ఉల్లిగడ్డ బస్తీ పరిసర ప్రాంతాల్లో మంచినీటి సరఫరా, లోప్రెషర్ సమస్యను పరిష్కరించామని గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక బస్తీ ప్రజల ఫిర్యాదు మేరకు జలమండలి అధికారులకు సమస్యను వివరించి 6" ఇంచ్ మంచినీటి పైప్ లైన్ సప్లయ్ సమయంలో స్వల్ప మార్పులు చేసి, లోప్రెజర్ సమస్య నివారణకు పలు క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టినట్టు వాటర్ వర్క్స్ మేనేజర్ కృష్ణ మోహన్ కార్పొరేటర్ పావని పర్యవేక్షించి సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నగర యువ నాయకులు ఎ.వినయ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు రత్న సాయి చంద్, సత్తిరెడ్డి, నర్సింహ, శ్రీనివాస్, అరుణ్ కుమార్, అధికారులు ఇర్క్ ఇన్‌స్పెక్టర్ శంకర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

15 నుంచి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ప్రాక్టికల్ పరీక్షలు ఈనెల 15వ తేదీ నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు అన్ని ప్రభుత్వ, ప్రయివేటు జూనియర్ కళాశాలలో నిర్వహించనున్నారు. విద్యార్థులు ప్రాక్టికల్ పరీక్షల హాల్ టికెట్లు సంబంధిత కాలేజీ లాగిన్ నుంచి పొందగలరని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డి.ఒడ్డెన్న శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు ఆయన తెలిపారు. ఈ ప్రాక్టికల్ పరీక్షలు ఉదయం 9.00 నుంచి 12.00 వరకు, మధ్యాహ్నం 2.00 నుంచి 5.00 వరకు జరుగనున్నాయి. విద్యార్థులు హాల్ టికెట్స్‌లో తమ పరీక్షా తేదీ, సమయం, కేంద్రాన్ని జాగ్రత్తగా చూసుకుని సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. అన్ని కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు ఎలాంటి ఒత్తిడి లేకుండా హాల్ టికెట్స్ జారీ చేయాలనీ, పరీక్ష సజావుగా జరిగేందుకు తగిన జాగ్రత్తలు చేపట్టాలని డీఐఈవో ఆదేశించారు.

'అజా' డిజైనరీ స్టోర్ అందరి అడ్డా : మిల్కీ బ్యూటీ తమన్నా

నవతెలంగాణ-బంజారాహిల్స్



అజా' డిజైనరీ స్టోర్ అందరి అడ్డా అని మిల్కీ బ్యూటీ తమన్నా అన్నారు. శుక్రవారం బంజారాహిల్స్ రోడ్డు నెం.11లో నూతనంగా ఏర్పాటు చేసిన 'అజా' డిజైనర్ స్టోర్‌ను మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా ప్రారంభించారు. ప్రముఖ డిజైనర్ దేవాంగి ఫరేఖ్ ఏర్పాటు చేసిన ఈ డిజైనరీ బొటిక్‌లో డిజైనరీ వస్త్రాలు,ఆభరణాలు, హస్తకళల ఉత్పత్తులు అన్నీ ఒకే వేదికపై లభ్యమవుతాయని తెలిపారు. దేశంలోని ఢిల్లీ, ముంబై నగరాల్లో ఇప్పటికే తమ స్టోర్లు ఉన్నాయనీ, నగరంలో తొలిసారిగా ఇక్కడ ప్రారంభించినట్టు నిర్వాహకులు చైర్‌పర్సన్ అల్కా నిషార్ తెలిపారు. నగర వాసులకు సరికొత్త షాపింగ్ ఎక్స్‌పీరియన్స్ అందించేందుకు అజా కృషి చేస్తుందని తెలిపారు. ఆన్‌లైన్ మార్కెట్స్‌లో కూడా తాము అత్యున్నత స్థానంలో ఉన్నామనీ, అందుకే ఇక్కడ ఆఫ్‌లైన్ స్టోర్‌ను కూడా ప్రారంభించామని తెలిపారు.

18న శిల్పకళా వేదికలో మెలోడీ ఆఫ్ రిథమ్



నవతెలంగాణ-అంబర్‌పేట

హైదరాబాదీలు భారతీయ సంగీత ద్వయం జీవితకాలం గుర్తుండిపోయే సంగీత కచేరీకి ఆస్వాదించబోతున్నారు. ఇందులో ఒకరు ప్రసిద్ధ భారతీయ తబలా ప్లేయర్, కంపోజర్, పెర్కషన్ వాద్యకారుడు, సంగీత నిర్మాత పద్మ విభూషణ్ ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ కాగా, మరొకరు ప్రసిద్ధి భారతీయ వెదురు వేణువు బాన్సురిని వాయించే భారతీయ ఫ్లూటిస్ట్ పండిట్ రాకేష్ చౌరాసియా. వీరి కార్యక్రమం ఈ నెల 18వ తేదీన శిల్పకళా వేదికలో జరగనుంది. ఈ కార్యక్రమానికి సంబంధించి హైటెక్ సిటీలోని ఐ స్ప్రూట్ బిజినెస్ సెంటర్, పూర్వ సమ్మిట్‌లో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో మెలోడీ ఆఫ్ రిథమ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాకేష్ చౌరాసియా మాట్లాడుతూ ఉస్తాద్ జాకీర్ హుస్సేన్‌తో వేదికను పంచుకోవడం ఏ కళాకారుడికైనా భిన్నమైన అనుభూతి అన్నారు. ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ పొమ్డా పద్మ విభూషణ్ పొందిన తర్వాత పూణే కచేరీ తర్వాత రెండోసారి ప్రదర్శిస్తున్నందున, వీరిద్దరూ హైదరాబాద్‌లో మొదటిసారి ప్రదర్శన ఇస్తున్నందున సంగీత ప్రియుల నరాలలో ఉత్సుకత చెలరేగుతోంది. ఈ కచేరీని పూణేకు చెందిన సవానీ ఈవెంట్స్, హైదరాబాద్‌కు చెందిన ఆర్ట్‌హబ్ ఫౌండేషన్ రూపొందించాయి. సవాని అనేది పూణేలోని ఒక ప్రముఖ ఈవెంట్ ఆర్గనైజేషన్. ఇది భారతీయ శాస్త్రీయ సంగీతంలోని అనేక మంది ప్రముఖుల కచేరీలను నిర్వహించింది. కచేరీకి టైటిల్ స్పాన్సర్‌గా వాగ్స్, సహ-స్పాన్సర్‌లుగా జాగ్లే, టెక్‌వేవ్, ఎల్ఐసీ స్పాన్సర్ చేస్తున్నారు. ఐస్ప్రూట్, కచేరీ పూర్తి నిర్వహణకు మద్దతునిస్తున్నాయి. ఆర్ట్ హబ్ ఫౌండేషన్‌కు స్పాన్సర్‌లు, మద్దతుదారులుగా నిలుస్తున్నారు. డిజిటల్, ప్రెస్ మార్కెటింగ్ ప్రారంభించకముందే 70శాతం ఆడిటోరియం సీట్లు సంగీత ప్రియులచే బుక్ చేయబడ్డాయి. ఇది ఐదేండ్ల విరామం తర్వాత, రాజధానిలో మొదటిసారిగా కచేరీలో ప్రదర్శించిన మాస్టర్ ప్రజాదరణను ప్రతిబింబిస్తుంది. ఈ కచేరీ రాబోయే నెలలు, సంవత్సరాల్లో హైదరాబాద్‌లో హిందుస్థానీ, కర్ణాటక సంగీతం రెండింటికి చెందిన అనేక మంది కళాకారులను ప్రదర్శించే భవిష్యత్ కచేరీలకు గుర్తుగా ఉంటుందని ఆర్ట్ హబ్ ప్రతినిధులు తెలిపారు. ఆర్ట్‌హబ్ అనేది నెట్‌వర్క్-బిల్డింగ్ అవకాశాల ద్వారా మీ ప్రతిభను ప్రోత్సహించడానికి, హైదరాబాద్‌ను భారతీయ సంగీతానికి రాజధానిగా మార్చడం, మ్యూజికల్ హబ్‌గా దాని వైభవాన్ని తిరిగి పొందడం లక్ష్యంగా ఇతర కళా నిపుణులతో మీ ఈవెంట్‌లను పంచుకునే ప్రత్యేక వేదిక. టిక్కెట్ల కోసం 9100771818కి కాల్ చేయొచ్చు. లేదా బుక్ మై షోలో అందుబాటులో ఉంటాయి. కార్యక్రమంలో రాకేష్ చౌరాసియా, డాక్టర్ శ్రీనివాస్, ఆర్ట్ హబ్ వ్యవస్థాపకుడు వాగ్స్ ప్రతినిధుల ద్వయం శివ తేజ, పునీత్ గోయెల్, ఐ స్ప్రూట్ వ్యవస్థాపకురాలు సుందరి పాటిబన్లా, సవానీ ఈవెంట్స్ అధినేత సురేంద్ర మోహితే అర్చన, పురోహిత్ ఇతర స్పాన్సర్‌లు పాల్గొన్నారు.

ఉమర్ ఖాన్‌ను వెంటనే విడుదల చేయాలి

నవతెలంగాణ-ఓయూ



రాష్ట్రంలో నెలకొన్న ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆటో డ్రైవర్ యూనియన్ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ పిలుపు ఇవ్వడంతో తెల్లవారుజామున పోలీసులు అరెస్టు చేసి ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌కు ఉమర్‌ఖాన్‌ను తరలించారనీ, ఈ అరెస్టును ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని దశలవారీగా అనేక పోరాటాలు నిర్వహించినప్పటికీ ప్రభుత్వం ఏమాత్రం స్పందించకుండా హక్కుల కోసం ఉద్యమిస్తే అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమనీ, ఎన్ని నిర్బంధాలు విధించినా అక్రమ కేసులు పెట్టినా తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం కోసం పోరాటాలు కొనసాగిస్తామని తెలియజేశారు.

ఘనంగా మురళీకృష్ణ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-అంబర్‌పేట

తెలంగాణ బీసీ జాగృతి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కె.మురళీ కృష్ణ జన్మదిన వేడుకలు కార్యకర్తలు, అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పులి జగన్, సీనియర్ నాయకులు బి.లింగం గౌడ్, కత్తుల సుదర్శన్, జోర్రిగల శ్రీధర్, పాతకోటి మహేష్, పుట్ట లక్ష్మణ్, పుట్ట యాదగిరి, టి.సత్తయ్య, శ్రీశైలం రజనీకాంత్, భార్గవ్, దుర్గాప్రసాద్, వేణు పాల్గొన్నారు.



ఓయూ పీహెచ్డీ ప్రవేశ పరీక్షలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకుండా అడ్మిషన్ల ప్రక్రియ చెపాటొద్దని ఓయూలో అన్ని డిపార్ట్మెంట్ డీన్‌లను శుక్రవారం పీహెచ్డీ ఆశావహులు కలిసి విన్నవించుకున్నారు.
నవతెలంగాణ-ఓయూ

డుసిమస్-2023కు హాజరు కాలేను

నవతెలంగాణ-ఓయూ



ప్రధాన న్యాయమూర్తి తెలంగాణ ఉన్నత న్యాయస్థానం జస్టిస్ ఉజ్జల్ బుయాన్‌కి ఓయూ న్యాయ కళాశాలా డీన్ లెటర్ రాశారు. ఓయూ న్యాయ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ఠాగూర్ ఆడిటోరియంలో జరగనున్న డుసీమస్ 2023 న్యాయ విద్యార్థుల కల్చరల్ ఫెస్ట్ ముఖ్యఅతిథిగా మీరు రావడం మా న్యాయ కళాశాల ప్రతిష్టను మరింత పెంచుతుందనీ, మొదటిసారిగా మీరు ఓయూకు వస్తున్న ఈ కార్యక్రమానికి నేను హాజరు కాకపోవడానికి ప్రధాన కారణం మాయా కళాశాల సీనియర్ ప్రొ.జీబి రెడ్డి స్వార్థ కులాధిపత్య రాజకీయాల కారణంగా రాలేకపోతున్నట్టు తెలిపారు.



40 ఏండ్ల వితంతు మహిళలకు వికలాంగులకు శుక్రవారం వెంకటేశ్వర కాలనీ డివిజన్ పరిధిలోని నంది నగర్ కమ్యూనిటీ హాల్ లో కార్పొరేటర్ మన్నె కవిత రెడ్డి, మాజీ కార్పొరేటర్ భారతి నాయక్, డివిజన్ అధ్యక్షుడు రాముల చౌహన్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు కార్డులు పంపిణీ చేశారు.
నవతెలంగాణ-బంజారాహిల్స్

సివరేజీ లైన్, వాటర్ లైన్స్ అంచనాలు తీసుకురావాలని కార్పొరేటర్ ఆదేశం

నవతెలంగాణ-ఓయూ

సీతాఫల్‌మండి కార్పొరేటర్ సామల హేమ డివిజన్‌లోని సివరేజీ లైన్, వాటర్ లైన్స్ మంజూరు కావడానికి కావాల్సిన అంచనాలు వేసి తీసుకురావాలని కార్పొరేటర్ సామల హేమ అధికారులను ఆదేశించారు సుమారు ఒక్కో డివిజన్‌కి రూ.10 కోట్ల పనులను మంజూరు అయ్యేలా చూస్తామని డిప్యూటీ స్పీకర్ హామీనిచ్చారని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డీజీఎం కృష్ణ, మేనేజర్ నవ్య, అన్విత్, జీహెచ్ఎంసీ ఏఈ కౌశిక్, బీఆర్ఎస్ నాయకులు జాకీర్, తదితరులు పాల్గొన్నారు.

నూతన రోడ్డు నిర్మాణం మంజూరుకు చర్యలు తీసుకుంటాం

నవతెలంగాణ-అడిక్‌మెట్

ముషీరాబాద్ నియోజకవర్గం, గాంధీనగర్ డివిజన్‌లోని శ్రీ వారాల పోచమ్మ ఆలయం నుంచి జవహర్ స్కూల్ మెయిన్ రోడ్డు వరకు నూతన వీడీసీసీ రోడ్డు నిర్మాణం మంజూరుకు చర్యలు తీసుకుంటాం అని కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ అన్నారు. శుక్రవారం టీఆర్టీ బస్తీ వాసులు కార్పొరేటర్‌ను కలిసి నూతన వీడీసీసీ రోడ్డు కోసం వినతిపత్రం అందజేశారు. ఇటీవల ఉల్లిగడ్డ బస్తీ నుంచి శ్రీ వారాల పోచమ్మ గుడి వరకు కార్పొరేటర్ ప్రారంభించిన నూతన రోడ్డు నిర్మాణం పనులు కొనసాగుతుండటంతో స్థానికులు తదుపరి రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న నిర్మాణ పనులను త్వరలో మంజూరు చేయించి



పనులు మొదలు పెడతామని బస్తీవాసులకు కార్పొరేటర్ హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నగర యువ నాయకులు వినయ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు రత్న సాయి చంద్, సత్తి రెడ్డి, శ్రీనివాస్, నర్సింహ, అరుణ్ కుమార్, శివ కుమార్, స్థానిక బస్తీవాసులు దశరథ్, రవి, శివ కుమార్, కుసుమ, పాపమ్మ, తదితరుల పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ అండ



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధిలో శుక్రవారం ధనుంజయ దాస్ శరీర భాగానికి శస్త్ర చికిత్స నిమిత్తం డివిజన్ అధ్యక్షులు పోలె శ్రీకాంత్ దృష్టికి రావడంతో వెనువెంటనే చికిత్స నిమిత్తం సీఎంఆర్ఎఫ్ కింద రూ.1 ఎల్ఓసీ, రెండో విడతగా రూ.60వేలను మంజూరు చేయించారు. ఈ కార్యక్రమంలో సుభాష్ నగర్ నాయకులు కడప శేషు, కటింగ్ శ్రీను, పద్మజా రెడ్డి, వెంకట్, దశరథ్, అప్పలనాయుడు సీఎం రిలీఫ్ ఫండ్‌ను ఇంటికి వెళ్లి అందజేశారు.

పార్కులను అహ్లాదకరంగా తీర్చిదిద్దాలి : జోనల్ కమిషనర్ వి.మమత



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

పార్కులను అహ్లాదకరంగా తీర్చిదిద్దాలని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ వి.మమత అన్నారు. శుక్రవారం మూసాపేట, బాలాజీనగర్ డివిజన్‌లో అభివృద్ధి చేస్తున్న సీతాకోక చిలుక పార్కును, జీమ్ పార్కును ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా పార్కును సందర్శించి తగిన సూచనలను కింది స్థాయి అధికారులకు సూచించారు. జీమ్ థీమ్ పార్కులో వాకింగ్ ట్రాక్, కూర్చోవడానికి బెంచెస్, వివిధ రకాలైన పూల మొక్కలు, సుగంధ భరిత మొక్కలు, క్రోటాన్ మొక్కలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

సర్జరీ లేకుండా స్టంట్ వేసి ప్రాణాలు కాపాడిన వైద్యులు



నవతెలంగాణ-అంబర్‌పేట

బ్రెయిన్ స్ట్రోక్ బారిన పడిన 32 ఏండ్ల అజయ్‌కుమార్ ప్రాణాపాయస్థితికి జారుకున్నాడు. పని నిమిత్తం వేరే ఆఫీస్ కి వెళ్లగా అకస్మాత్తుగా అపస్మారకస్థితిలోకి వెళ్లడమే కాకుండా మూర్ఛ కూడా వచ్చింది. ఎడమ పక్క పరలైసిస్ అయ్యింది. వెంటనే తన సహెూద్యోగులు హుటాహుటిన బేగంపేట్‌లోని మెడికవర్ హాస్పిటల్స్‌కి తీసుకెళ్లారు. ఎంఆర్ఐ స్కాన్‌లో మెదడులో చిన్న రక్తపు గడ్డ ఉన్నట్టు గుర్తించారు. అది మిడిల్ సెరెబ్రల్ ఆర్టరీ పూర్తి అడ్డంకిని వెల్లడిస్తుంది. వెంటనే చీఫ్ న్యూరో సర్జన్ డాక్టర్ రణధీర్ కుమార్ సర్జరీ అవసరంలేకుండానే మినిమల్లీ ఇన్వేసివ్ పద్ధతిలో స్టెంట్ (కాథెటర్ సక్షన్, స్టెంట్ రిట్రీవర్‌లను ఉపయోగించి మెకానికల్ థ్రోంబెక్టమీ) చేసి రోగిని కాపాడారు. ఈ సందర్భంగా డాక్టర్ రణధీర్ కుమార్ మాట్లాడుతూ ". తీవ్రమైన స్ట్రోక్ అనేది సెరెబ్రోవాస్కులర్ ఎమర్జెన్సీ. దీని కారణంగా మెదడుకు రక్త సరఫరాలో ఆకస్మిక అంతరాయం కలుగుతుంది. స్ట్రోక్ లక్షణాలు ముఖం, చేయి, కాలు, మాట్లాడటంలో అకస్మాత్తుగా బలహీనత కలిగి ఉంటాయి. స్ట్రోక్‌కు ప్రమాద కారకాలు మధుమేహం, అధిక కొలెస్ట్రాల్, ఊబకాయం, ధూమపానం, తగినంత శారీరక శ్రమ లేకపోవడం. దేశంలో ప్రతి ఏడాదీ 1 మిలియన్ కంటే ఎక్కువ తీవ్రమైన స్ట్రోక్ కేసులు ఉన్నాయి. తీవ్రమైన స్ట్రోక్ చికిత్సలో సమయం అనేది మెదడు కీలకమైన అంశం. తీవ్రమైన స్ట్రోక్ చికిత్స సమయంపై ఆధారపడి ఉంటుంది. 1 గంట నుంచి 3 గంటల విండో పీరియడ్ ఇంట్రావీనస్ (టిష్యూ ప్లాస్మినోజెన్ యాక్టివేటర్ లేదా సింపుల్ క్లాట్ బస్టర్ మెడిసిన్)తో థ్రాంబోసిస్‌కు అనుకూలంగా ఉంటుంది. 3 గంటలకు మించి క్లాట్ బస్టర్ ఔషధం పరిమిత పాత్ర ఉంది. మెకానికల్ థ్రోంబెక్టమీ యాంటీరియర్ సర్క్యులేషన్ స్ట్రోక్‌లో 6 గంటల వరకు, పష్ట ప్రసరణలో మంచి ఫలితాలతో 12 గంటల వరకు తీవ్రమైన స్ట్రోక్‌కు సరైన సమయం. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు పేషెంట్ ని గంట నుంచి మూడుగంటల లోపు వ్యవధిలో హాస్పిటల్‌కి తీసుకోని రాగలిగితే పేషెంట్‌కి సర్జరీ అవసరం లేకుండా స్టంట్ వేసి కాపాడవచ్చు" అని తెలిపారు. మెడికవర్ హాస్పిటల్స్ గ్రూప్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సతీష్ కుమార్, బేగంపేట్ మెడికవర్ హాస్పిటల్స్ సెంటర్ హెడ్ డాక్టర్ హృషీకేశ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రణధీర్ కుమార్, చీఫ్ న్యూరోసర్జన్, మెడికల్ డైరెక్టర్ సతీష్ కైలాసం, డాక్టర్ గౌసుద్దీన్ న్యూరోఫిజిషియన్, సెంటర్ హెడ్ హృషీకేశ్, డాక్టర్ భార్గవ్ డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ పాల్గొన్నారు.

తెలంగాణను నెంబర్ 1 స్థానంలో నిలిపిన కేసీఆర్

- కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ/కూకట్‌పల్లి

ఎనిమిదిన్నరేండ్లలో సీఎం కేసీఆర్ తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధిలో దేశంలోనే నెంబర్ 1 స్థానంలో నిలిపారని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్లు, బీఆర్ఎస్ కో-ఆర్డినేటర్ సతీష్ అరోరా, డివిజన్ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 17న నూతనంగా ప్రారంభం కానున్న సచివాలయంకు కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి కార్యకర్తలు ఎలా సన్నద్ధం కావాలీ, దీనికి సంబంధించి సన్నాహకంగా 13వ తేదీన కూకట్‌పల్లిలో జరగబోయే కార్యకర్తల బహిరంగ సమావేశంపై చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 16న అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేయాలని నిర్ణయించారు. నియోజకవర్గంలో అన్ని అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసుకున్నామన్నారు. ఎక్కడైనా పెండింగ్ పనులు ఉంటే చెప్పాలన్నారు.

డబిల్‌పూర్‌లో ఈ ల్యాబ్ టూ స్కూల్ కార్యక్రమం



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని డబిల్‌పూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయోలా అకాడమీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్.జోజిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఈ ల్యాబ్ టూ స్కూల్ కార్యక్రమం నిర్వహించారు. స్కూల్‌లో విద్యార్థులు తమ అత్యంత ప్రాథమిక ఆలోచనలు, అనుభవాలను వినియోగించి సృష్టించిన కొత్తరకపు సాంకేతికను లయోలా అకాడమీ ప్రొఫేసర్లకు చూపించారు. పిల్లలకు బయట ప్రపంచాన్ని చూపించాలని లయోలా అకాడమి ప్రొఫేసర్లు తెలిపారు. ప్రతి ఒక్క ఆలోచననీ, భౌతిక రూపంలో సమాజానికి పరిచయం చేయాలని పేర్కొన్నారు. ఈ ల్యాబ్ టూ స్కూల్ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని అభివృద్ధి చెందారనీ, అక్కడి విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రజిత రాజమల్లారెడ్డి, డబిల్‌పూర్ సర్పంచ్ గీత భాగ్యరెడ్డి, ఎస్ఎంసీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలేష్, బీఆర్ఎస్ నాయకులు భాగ్యరెడ్డి, లయోలా అకాడమీ బీఎస్సీ ఎలక్ట్రానిక్స్ విభాగం అధిపతి అసిస్టెంట్ ప్రొఫేసర్ డాక్టర్ షాకిరా సుల్తానా, అసిస్టెంట్ ప్రొఫేసర్ ఎం.సాయిచిత్ర, ఎక్స్టెన్షన్ ఆఫీసర్ స్టీఫన్, బీఎస్సీఎలక్ట్రానిక్స్ రంగానికి చెందిన ఫైనల్ ఇయర్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ చెరువులో దోమల నివారణ మందు పిచికారీ



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ చెరువు పరిసర ప్రాంతాల ప్రజలు దోమల బెడద ఎక్కువగా ఉందని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ జీహెచ్ఎంసీ ఎంటమాలజ సిబ్బందితో కలిసి ఎల్లమ్మచెరువులో డ్రోన్ యంత్రం సాయంతో దోమల నివారణ మందులను పిచికారీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే దోమల వ్యాప్తి తగ్గుతుందన్నారు. ప్రజలందరూ తమ ఇండ్లతోపాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కాలనీ పరిసరాల్లో నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలని సూచించారు. చెత్తను నాలాలు, చెరువుల్లో వేయకుండా తడి, పొడి చెత్తను వేరువేరుగా చేసి బస్తీకి వచ్చే చెత్త సేకరణ ఆటోలలో మాత్రమే వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షులు రాజేష్ చంద్ర, ప్రధాన కార్యదర్శి గుడ్ల శ్రీనివాస్, ఎస్టీ సెల్ అధ్యక్షులు వెంకట్ నాయక్, శివరాజ్ గౌడ్, షౌకత్ అలీ మున్నా, మహిళా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, సుబ్బారావు, ఎంటమాలజీ ఏఈ ఉషారాణి, సూపర్వైజర్ డి.నరసింహులు, ఎంటమాలజీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



అనుచిత వ్యాఖ్యలు చేసిన హమార ప్రసాద్‌పై పీడీ యాక్ట్ నమోదు చేయాలి

నవతెలంగాణ-మేడ్చల్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమార ప్రసాద్ అనే వ్యక్తిపై పీడియాక్ట్ నమోదు చేయాలని కోరుతూ శుక్రవారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పరుశురాం మాదిగ ఆధ్వర్యంలో మేడ్చల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అనంతరం పట్టణంలోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్నికి క్షీరాభిషేకం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంకెప్పుడైనా ఎక్కడైనా అంబేద్కర్ పై ఎవరైనా ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. అంబేద్కర్ జీవితం ప్రజలందరికీ స్ఫూర్తిదాయకమనీ, అలాంటి మహనీయుడిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో నల్ల బాలకృష్ణ, ఎర్రన్న నర్సింగ్ రావు, భానుచందర్, రమేష్, బాబు, స్వామి, నవీన్, మహేష్, నాగరాజు, లక్ష్మణ్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

ద్వారకానగర్‌లో స్ట్రీట్ కార్నర్ సమావేశం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ప్రజా గోస-బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా గాజులరామారం డివిజన్‌లోని సుభాష్ చంద్రబోస్ నగర్, కుత్బుల్లాపూర్ డివిజన్‌లోని ద్వారకా నగర్‌లలో శక్తి కేంద్రాల వారీగా నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ సమావేశాల్లో మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలంగౌడ్ పాల్గొని మాట్లాడారు. మహిళలను వడ్డీ లేని రుణాల పేరిట, యువతను నిరుద్యోగ భృతి పేరిట మోసం చేసిందన్నారు. అధిక కరెంట్ ఛార్జీలు వసూలు చేస్తూ ప్రజలను బీఆర్ఎస్ ప్రభుత్వం దోచుకుంటుందన్నారు. కుత్బుల్లాపూర్‌లో బీఆర్ఎస్‌కు బీజేపీయే ప్రత్యామ్నాయం అన్నారు. శక్తి కేంద్రాలు, బూత్‌ల వారీగా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని బీజేపీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ బుచ్చిరెడ్డి, బీజేపీ డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత, రాజేశ్వరరావు, నాయకులు వెంకట రాజ్ గౌడ్, గడ్డం రాజేందర్‌రెడ్డి, రాజేష్, మిశ్రా, కృష్ణ యాదవ్, దయాకర్, అలివేలు, శక్తి కేంద్ర ఇన్‌చార్జిలు బలరాం, బూత్ అధ్యక్షులు, బూత్ నాయకులు, పన్నా ప్రముఖులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దిల్‌కుష్‌నగర్‌లో హాథ్ సే హాథ్ జోడో యాత్ర



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్ డివిజన్‌లో దిల్ కుష్ నగర్ లో పీసీసీ సభ్యులు సత్యం శ్రీరంగం ఆధ్వర్యంలో శుక్రవారం హాథ్ సే హాథ్ జోడో యాత్ర జరిగింది. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ తిరుగుతూ రాహుల్ గాంధీ సందేశాన్ని కర పత్రాల ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ గడప గడపకీ వెళ్లి కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ అక్రమాలను, ఇచ్చిన హామీలను అన్ని వర్గాల ప్రజలకు చేసిన మోసాలను వివరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తాము చేపట్టే పనుల గూర్చి వివరించారు. కాంగ్రెస్ ప్రజల గుండెల్లో ఉందనీ, వచ్చే ఎన్నికల్లో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేసారు. దిల్ కుష్ నగర్ లో జరిగిన ప్రతి అభివృద్ధి పనిలో కాంగ్రెస్ భాగస్వామ్యం ఉందన్నారు. ఇంటింటి పాదయాత్రలో ప్రజలు పింఛన్లు, నిరుద్యోగ భృతి గురించి అడుగుతున్నారనీ, వీటన్నింటికి ఒకటే పరిష్కారం కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు గూడ ఐలయ్య, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్పారెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు పి.నాగి రెడ్డి, సీనియర్ నాయకులు కొన్నింటి శామ్యూల్, నల్లోల రాజేందర్, క్రిష్టా రాజ్ పుత్, మట్టే ప్రసన్న కుమార్, బాలాపీర్, నవాబ్, షాజీదా బేగం, రియాజ్, మజీద్, హేమంత్, ముఖేందర్, మహేందర్, శేఖర్ గజానంద్, జల్ల శివ, భరత్, క్రిష్ణ చైతన్య, తదితరులు పాల్గొన్నారు.



ఐదో రోజుకు హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర

కుత్బుల్లాపూర్ : మాజీ ఎంపీపీ, టీపీసీసీ ప్రతినిధి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో హాత్ సే హాత్ ఐదో రోజు కార్యక్రమంలో భాగంగా సుభాష్ నగర్ 130 డివిజన్, గంపల బస్తీ, రాంరెడ్డి నగర్‌లలో కాంగ్రెస్ జెండా ఎగురవేసిన నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, టీపీసీసీ ప్రతినిధి కోలన్ హన్మంత్ రెడ్డి. గడప గడపకు హాత్ సే హాత్ జోడో అభియాన్ స్టికర్ వేసి, కరపత్రాలను పంచుతూ బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాల ద్వంద్వ నీతిని, అధికారం కోసం మోసపూరిత హామీలతో ప్రజలకు జరిగిన అన్యాయం గురించి వివరించి, కాంగ్రెస్ ప్రజలకు కోసం చేపట్టిన సంక్షేమ పథకాలను, కాంగ్రెస్ హయంలో జరిగిన అభివృద్ధిని తెలియజేశారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు శ్రావణ్ కుమార్, ఆలిండియా దళిత సేన అధ్యక్షులు ఆవిజే జేమ్స్, సోమ్మన గారి శ్రీధర్ రెడ్డి, సంఘం వీరేష్ గుప్తా, గురువారెడ్డి, రామ్ చందర్, హేమ రాణి, సుల్తానా బేగం, పండరి రావు పాల్గొన్నారు.

స్పీకర్ పోచారంకు జన్మదిన శుభాకాంక్షలు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం మినిస్టర్ క్వార్టర్స్‌లో గల ఆయన నివాసంలో నిర్వహించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి గాజులరామారం డివిజన్ బీఆర్ఎస్ కార్యదర్శి నవాబు, ఉపాధ్యక్షులు సింగారం మల్లేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు దాసరం లక్ష్మణ్, బీసీ ఉపాధ్యక్షులు మురళి, డివిజన్ బీఆర్ఎస్ నాయకులు స్పీకర్ నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



జాతరకు రావాలని కార్పొరేటర్‌కు ఆహ్వానం

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సూరారం కట్టమైసమ్మ ఆలయ కమిటీ సభ్యులు సుభాష్ నగర్ 130 డివిజన్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డిని తన నివాసం వద్ద కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఈనెల 12వ తేదీన జరగనున్న శ్రీ శ్రీ శ్రీ సూరారం కట్టమైసమ్మ జాతరకు రావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శ్యామల వెంకటేష్, సురేష్, బీఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, ప్రభాకర్, నారాయణ, రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రోహిత్ శతక గర్జన

- జడేజా, అక్షర్ అజేయ అర్థ సెంచరీలు
- 144 పరుగుల ముందంజలో భారత్
- ఆసీస్‌తో తొలి టెస్టు రెండో రోజు

జామ్తా టెస్టుపై టీమ్ ఇండియా పట్టు

ఆధునిక క్రికెట్ తరహా ఎదురుదాడి లేదు. పరుగుల ప్రవాహం కోసం అనవసర దండయాత్ర అసలే లేదు. సంప్రదాయ టెస్టు క్రికెట్‌ను సంప్రదాయ పద్ధతుల్లోనే ఆడుతూ ఆస్ట్రేలియాతో తొలి టెస్టులో టీమ్ ఇండియా తిరుగులేని స్థితిలో నిలిచింది. క్రీజులో ఓపిగ్గా నిలబడి, చెత్త బంతి కోసం ఎదురుచూసి, ఒక్కో పరుగే జోడిస్తూ సాగిన భారత ఇన్నింగ్స్ ఆద్యంతం ఆకట్టుకుంది. నాయకుడు రోహిత్ శర్మ (120) శతక గర్జనకు రవీంద్ర జడేజా (66 నాటౌట్), అక్షర్ పటేల్ (52 నాటౌట్) అజేయ అర్థ సెంచరీ మెరుపులు తోడవటంతో నాగ్‌పూర్ టెస్టు భారత్ గుప్పిట్లోకి వచ్చింది. తొలి ఇన్నింగ్స్‌లో 144 పరుగుల భారీ ముందంజలో కొనసాగుతున్న భారత్.. తొలి ఇన్నింగ్స్‌లో 321/7తో నిలిచింది.



అక్షర్ అదిరింది : అక్షర్ పటేల్ (52 బ్యాటింగ్)

నవతెలంగాణ-నాగ్‌పూర్

జామ్తా పిచ్‌పై తొలి రోజు బౌలర్లు వికెట్ల జాతర చేయగా.. రెండో రోజు భారత బ్యాటర్లు పరుగుల వరద పారించారు. రోహిత్ శర్మ (120, 212 బంతుల్లో 15 ఫోర్లు, 2 సిక్స్‌లు) కెప్టెన్సీ శతకంతో కదం తొక్కాడు. రవీంద్ర జడేజా (66 బ్యాటింగ్, 170 బంతుల్లో 9 ఫోర్లు), అక్షర్ పటేల్ (52 బ్యాటింగ్, 102 బంతుల్లో 8 ఫోర్లు) అజేయ అర్థ సెంచరీలతో భారత్‌ను తిరుగులేని ఆధిక్యం దిశగా నడిపిస్తున్నారు. 81 పరుగుల అజేయ భాగస్వామ్యంతో జడేజా, అక్షర్‌లు భారత్‌ను తిరుగులేని స్థితిలో నిలబెట్టారు!. ఆసీస్ అరంగేట్ర స్పిన్నర్ టాడ్ మర్ఫీ (5/82) ఐదు వికెట్లతో ఆకట్టుకున్నాడు. రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 321/7తో కొనసాగుతోంది. జడేజా, అక్షర్ పటేల్ అజేయంగా నిలిచారు. రెండో రోజు ఆటలో ఆరు వికెట్లు కోల్పోయిన భారత్ 244 పరుగులు సాధించింది.



నాయకుడి స్పెషల్ : రోహిత్ శర్మ (120)

సెషన్ 1 : నిలకడగా రోహిత్ జోరు

రెండో రోజు ఆట ఉదయం సెషన్‌లో ఆస్ట్రేలియా రెండు వికెట్లు పడగొట్టింది. అయినా, తొలి సెషన్‌లో భారత్‌దే పైచేయి. నైట్‌వాచ్‌మన్ అశ్విన్ (23, 71 బంతుల్లో 1 ఫోర్) చక్కటి సహకారం అందించాడు. రోహిత్‌తో కలిసి విలువైన భాగస్వామ్యం నిర్మించాడు. అరంగేట్ర మాయ చేసిన మర్ఫీ.. స్వల్ప విరామంలో అశ్విన్, చతేశ్వర్ పుజార (7)లను అవుట్ చేశాడు. ఓ ఎండ్‌లో వికెట్లు పడినా కెప్టెన్ రోహిత్ శర్మ ఏకాగ్రత చెదరలేదు. సహనంతో ఆడిన రోహిత్ శర్మ మంచి ఇన్నింగ్స్ నమోదు చేశాడు. తొలి సెషన్‌లో భారత్ 74 పరుగులు పిండుకుంది. విరాట్ కోహ్లి తోడుగా రోహిత్ శర్మ లంచ్ విరామ సమయానికి అజేయంగా నిలిచాడు. భారత్ 151/3 వద్ద నిలిచింది.

సెషన్ 2 : రోహిత్ శతక నాదం

లంచ్ అనంతరం రోహిత్ శర్మ కెప్టెన్సీ శతకం నమోదు చేశాడు. రెండేండ్ల విరామం అనంతరం టెస్టుల్లో సెంచరీ సాధించిన రోహిత్ శర్మ.. నాయకుడిగా ఈ ఫార్మాట్‌లో తొలి వంద పరుగులు బాదాడు. 14 ఫోర్లు, రెండు సిక్సర్లతో 171 బంతుల్లో రోహిత్ శర్మ మూడంకెల స్కోరు అందుకున్నాడు. జామ్తాలో స్పెషల్ శతకం సాధించినా రోహిత్ శర్మ పెద్దగా సంబురం చేసుకోలేదు. ఇక లంచ్ అనంతరం సెషన్‌లోనూ ఆస్ట్రేలియా రెండు వికెట్లు పడగొట్టింది. స్పిన్ ఎదుర్కొవటంలో ఇబ్బంది పడుతున్న విరాట్ కోహ్లి (12) మర్ఫీ మాయలో చిక్కుకున్నాడు. అరంగేట్ర ఆటగాడు సూర్యకుమార్ యాదవ్ (8) ఎంతోసేపు క్రీజులో నిలువలేదు. నాథన్ లయాన్ వలలో చిక్కి నిష్క్రమించాడు. రోహిత్ శర్మ శతక విన్యాసంతో రెండో సెషన్‌లో భారత్ పైచేయి సాధించింది. ఈ సెషన్‌లో టీమ్ ఇండియా 75 పరుగులు నమోదు చేసింది.

సెషన్ 3 : ఆల్‌రౌండర్ల అద్భుతం

టీ విరామం తర్వాత ఆల్‌రౌండర్లు అదరగొట్టారు. రవీంద్ర జడేజా (66 నాటౌట్), అక్షర్ పటేల్ (52) ధనాధన్ షో చూపించారు. కొత్త బంతితో పాట్ కమిన్స్ నిప్పులు చెరుగగా.. రోహిత్ శర్మ (120) అమోఘ ఇన్నింగ్స్‌కు తెరపడింది. తెలుగు తేజం కె.ఎస్ భరత్ (8) నిరాశపరిచాడు. సెషన్ ఆరంభంలోనే రెండు వికెట్లు చేజార్చుకున్న భారత్.. ఆలౌట్ ప్రమాదంలో పడింది. కానీ జడేజా, అక్షర్ ప్రణాళికలు మరోలా ఉన్నాయి. 30.5 ఓవర్లలో 2.62 రన్‌రేట్‌తో 8వ వికెట్‌కు అజేయంగా 81 పరుగులు జోడించారు. ఏడు ఫోర్లతో 114 బంతుల్లో జడేజా అర్థ సెంచరీ బాదగా.. అక్షర్ పటేల్ కాస్త దూకుడు చూపించాడు. ఎనిమిది ఫోర్లతో 94 బంతుల్లోనే అర్థ సెంచరీ నమోదు చేశాడు. ఆల్‌రౌండర్లు ఇద్దరూ అద్వితీయ ఆటతో అదరగొట్టారు. ఈ సెషన్‌లో భారత్ ఏకంగా 95 పరుగులు పిండుకుంది. రెండో రోజు చివరి ఓవర్లో జడేజా క్యాచ్‌ను స్మిత్ వదిలేయటంతో ఆస్ట్రేలియా శిబిరం మరింత నైరాశ్యంలో పడింది. రెండో రోజు ఆట ముగిసేసరికి భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 144 పరుగుల విలువైన ఆధిక్యంలో నిలిచింది.

స్కోరు వివరాలు :

ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ : 177/10

భారత్ తొలి ఇన్నింగ్స్ : రోహిత్ శర్మ (బి) కమిన్స్ 120, రాహుల్ (సి,బి) మర్ఫీ 20, అశ్విన్ (ఎల్బీ) మర్ఫీ 23, పుజార (సి) బొలాండ్ (బి) మర్ఫీ 7, కోహ్లి (సి) అలెక్స్ (బి) మర్ఫీ 12, సూర్య కుమార్ (బి) లయాన్ 8, రవీంద్ర జడేజా బ్యాటింగ్ 66, శ్రీకర్ భరత్ (ఎల్బీ) మర్ఫీ 8, అక్షర్ పటేల్ బ్యాటింగ్ 52, ఎక్స్‌ట్రాలు : 05, **మొత్తం :** (114 ఓవర్లలో 7 వికెట్లకు) 321.

వికెట్ల పతనం : 1-76, 2-118, 3-135, 4-151, 5-168, 6-229, 7-240.

బౌలింగ్ : పాట్ కమిన్స్ 18-2-74-1, స్కాట్ బొలాండ్ 17-4-34-0, నాథన్ లయాన్ 37-10-98-1, టాడ్ మర్ఫీ 36-9-82-5, మార్నస్ లబుషేన్ 5-0-24-0, మాట్ రెన్షా 1-0-7-0.



ప్రాక్టీస్ సెషన్లో దూసుకెళ్తున్న జెన్3 రేసింగ్ కార్లు ఫోటో : కెఎన్. హరి

ఫార్ములా-ఈ కిక్

ప్రాక్టీస్‌లో దూసుకెళ్లిన డ్రైవర్లు నేడు హైదరాబాద్ గ్రాండ్ ప్రీ

నవతెలంగాణ-హైదరాబాద్

సరికొత్త చరిత్ర లిఖించబడింది. ప్రపంచ రేసింగ్ చిత్రపటంలో హైదరాబాద్ నిలిచింది. ఏబీబీ ఎఫ్ఐఏ ఫార్ములా-ఈ హుస్సేన్‌సాగర్ తీరంలో సందడిగా మొదలైంది. ఎఫ్ఐఏ ఫార్ములా-ఈ 9వ సీజన్ నాల్గో రేసుకు 22 మంది డ్రైవర్లు శుక్రవారం ప్రాక్టీస్‌లో దూసుకుపోయారు. గంటకు 322 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లే రేసింగ్ కార్లు స్ట్రీట్‌సర్క్యూట్‌లో మోత మోగించాయి. ఆలస్యం, అనుకోని ప్రమాదం ఎదురైనా.. షెడ్యూల్ ప్రకారం ప్రాక్టీస్ రేసు జరిగింది. నేడు హైదరాబాద్ గ్రాండ్ ప్రీ ప్రధాన రేసు జరుగనుంది.

బుయేమీ జోరు

తొలి ప్రాక్టీస్ సెషన్లో ఎన్విషన్ రేసింగ్ డ్రైవర్ సెబాస్టియన్ బుయేమి దుమ్మురేపాడు. 1.15.088 సెకండ్లలోనే సెబాస్టియన్ రేసు పూర్తి చేశాడు. ప్రాక్టీస్ రేసును నం.1గా ముగించాడు. ఇక సీజన్ టాప్ డ్రైవర్ పాస్కల్ వారెలిన్ (పోర్స్చే) ప్రమాదానికి గురయ్యాడు. మలుపు నం.18 వద్ద అదుపు తప్పిన కారు రెయిలింగ్‌కు ఫుల్ స్పీడ్‌తో ఢీకొట్టింది. పాస్కల్ కాలు గాయానికి గురైనట్లు జట్టు వైద్యులు తెలిపారు. ఇక ఆతిథ్య మహీంద్రా రేసింగ్ డ్రైవర్ లుకాస్ డిగ్రాసీ ప్రాక్టీస్ సెషన్లో ఐదో స్థానంలో నిలిచాడు.

రేసు జరుగుతుందిలా..

హైదరాబాద్ గ్రాండ్ ప్రీలో 11 జట్ల నుంచి 22 మంది డ్రైవర్లు బరిలో నిలిచారు. 22 మంది డ్రైవర్లను రెండు గ్రూపులు విభజించారు. గ్రూప్-1, గ్రూప్-2 డ్రైవర్లు అర్హత రేసులో పోటీపడతారు. ప్రతి గ్రూపు నుంచి నలుగురు డ్రైవర్లు క్వార్టర్‌ఫైనల్స్‌కు అర్హత సాధించారు. రెండో దశలో డ్యూయెల్స్ రేసు ఉంటుంది. ఇక్కడ ప్రతి గ్రూప్‌లో నలుగురు డ్రైవర్లు పోటీ పడతారు. ఈ రేసు నుంచి ఇద్దరు చొప్పున డ్రైవర్లు సెమీఫైనల్స్‌కు అర్హత సాధిస్తారు. సెమీఫైనల్స్ నుంచి మరో ఇద్దరు డ్రైవర్లు ఫైనల్స్‌కు చేరుకుంటారు. గ్రూప్-1, గ్రూప్-2 డ్రైవర్లు ఫైనల్లోనే ముఖాముఖి పోటీపడతారు. ఫైనల్స్‌కు అర్హత సాధించని డ్రైవర్లు రేసులో జట్టు ర్యాంకింగ్ ప్రకారం లైన్‌లో ఉంటారు.

పోల్ పొజిషన్ కోసం

రేసులో పోల్ పొజిషన్ సాధించేందుకు 22 మంది డ్రైవర్లు టాప్ స్పీడ్‌లో దూసుకెళ్తారు. 22 మంది డ్రైవర్లు ట్రాక్‌పై దూసుకెళ్లినా, అంతిమంగా పది మంది డ్రైవర్లు మాత్రమే పాయింట్లు అందుకోగలరు. రేసులో అగ్రస్థానం సాధించిన డ్రైవర్‌కు పోల్ పొజిషన్ లభిస్తుంది. పోల్ పొజిషన్ సాధించిన డ్రైవర్‌కు 25 పాయింట్లు దక్కుతాయి. రన్నరప్‌కు 18, మూడో స్థానంలో నిలిచిన డ్రైవర్‌కు 15 పాయింట్లు అందిస్తారు. ఇక ఆతర్వాత టాప్-10లో నిలిచిన డ్రైవర్లకు వరుసగా 12, 10, 8, 6, 4, 2, 1 పాయింట్లు దక్కుతాయి. టాప్-10లో నిలిచిన డ్రైవర్లలో అత్యంత వేగంగా ల్యాప్‌ను (ఓ రౌండ్) పూర్తి చేసిన డ్రైవర్‌కు అదనంగా ఓ పాయింట్ లభించనుండగా, పోల్ పొజిషన్ సాధించిన డ్రైవర్‌కు అదనంగా మూడు పాయింట్లు కేటాయిస్తారు.

ఇక దీనితో పాటు రేసులో పాల్గొనే డ్రైవర్లు వినియోగించే టైర్లకు సైతం పరిమితి ఉంటుంది. హైదరాబాద్ గ్రాండ్ ప్రీ రేసులో పోటీపడే ప్రతి ఒక్క డ్రైవర్‌కు నాలుగు టైర్ల చొప్పున కేటాయిస్తారు. ప్రాక్టీస్, ప్రధాన రేసులో ఇవే టైర్లను వినియోగించాల్సి ఉంటుంది. అంతకుమించి టైర్లను వాడుకునే వెసులుబాటు ఉండదు.

మల్లయుద్ధ పోటీలు అభినందనీయం

కేంద్ర క్రీడాశాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్



హైదరాబాద్: మల్లయుద్ధ రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ చాంపియన్‌షిప్స్ నిర్వాహకులను కేంద్ర క్రీడాశాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ అభినందించారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించి, జాతీయ అంతర్జాతీయ పోటీలకు సన్నద్ధమయ్యేలా ఆర్థిక సహకారం అందించటం గొప్ప విషయమని నిర్వాహకులకు పంపిన వీడియో సందేశంలో అనురాగ్ ఠాకూర్ అన్నారు. ' ముఖేష్ గౌడ్ మంత్రిగా, నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ప్రజలకు సుపరిచితుడు. ఆయన మంచి రెజ్లర్. ముఖేష్ స్మారకార్థం భారీ స్థాయిలో రెజ్లింగ్ పోటీలను నిర్వహించటం అభినందనీయం. 17 కేటగిరీలు, రూ.30 లక్షల నగదు బహుమతి, రూ.5 లక్షల ఉపకార వేతనాలతో కూడిన టోర్నమెంట్ నిర్వహిస్తున్న శ్రేష్ఠ ఫౌండేషన్ వ్యవస్థాపకులు విక్రమ్ గౌడ్‌కు ప్రత్యేక అభినందనలు. మల్లయుద్ధలో అమ్మాయిలకు ప్రత్యేకంగా చాంపియన్‌షిప్ నిర్వహించటం ఆహ్వానించదగిన పరిణామం. ఈ స్థాయి టోర్నమెంట్ నిర్వహిస్తున్న విక్రమ్‌గౌడ్‌ను త్వరలోనే స్వయంగా కలిసి అభినందిస్తాను' అని అనురాగ్ ఠాకూర్ తెలిపారు. ఇదిలా ఉండగా, నాలుగు రోజుల మల్లయుద్ధ రెజ్లింగ్ చాంపియన్‌షిప్ పోటీలు రెండో రోజు ఉత్కంఠగా సాగాయి. తొలి రోజు పురుషుల అండర్-15, అండర్-17 విభాగాల్లో పోటీలు నిర్వహించగా.. రెండో రోజు పురుషుల సీనియర్ విభాగంలో 55 కేజీలు, 60 కేజీలు, 66 కేజీల కేటగిరిల్లో పోటీలు కొనసాగాయి. రాష్ట్ర వ్యాప్తంగా 700 మంది రెజ్లర్లు ఈ టోర్నీలో పోటీపడుతున్నారు.

ప్రేక్షకుల చప్పట్ల కోసం ఎదురు చూస్తున్నాం



అచ్చిరెడ్డి, మలినేని గోపీచంద్, ఎస్.వి.కృష్ణారెడ్డి, సి.కళ్యాణ్, కోనేరు కల్పన

డైరెక్టర్ ఎస్వీ కృష్ణారెడ్డి తాజాగా తెరకెక్కిస్తున్న చిత్రం 'ఆర్గానిక్ మామ-హైబ్రిడ్ అల్లుడు'. డా. రాజేంద్రప్రసాద్, మీనా ప్రధాన పాత్రల్లో కె. అచ్చిరెడ్డి సమర్పణలో అమ్ము క్రియేషన్స్, కల్పన చిత్ర పతాకంపై కోనేరు కల్పన నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో బిగ్‌బాస్ ఫేం సోహెల్, మృణాళిని హీరో, హీరోయిన్‌లుగా నటిస్తున్నారు. కథ, స్క్రీన్‌ప్లే, సంగీతం, దర్శకత్వం వహించే కృష్ణారెడ్డి ఈ చిత్రానికి మాటలు కూడా రాయడం విశేషం. తుది దశ పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్న ఈ చిత్రానికి సంబంధించి సెకండ్ లిరికల్ సాంగ్ 'నమ్మకోరా.. నమ్మకోరా..' విడుదల కార్యక్రమం ప్రసాద్‌ల్యాబ్‌లో ఘనంగా జరిగింది. రామజోగయ్యశాస్త్రి రచించగా, రేవంత్ ఆలపించిన ఈ సెకండ్ లిరికల్ సాంగ్‌ను ముఖ్య అతిథిగా విచ్చేసిన దర్శకుడు గోపీచంద్ మలినేని లాంచ్ చేశారు. ఈ సాంగ్ 'సరిగమలు' ద్వారా అందుబాటులో ఉంది.

ఈ సందర్భంగా నిర్మాత సి.కళ్యాణ్ మాట్లాడుతూ, 'కృష్ణారెడ్డి ఈ సినిమాతో మళ్లీ సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసినట్టే. సినిమా చూశాం. చాలా బాగా వచ్చింది. అచ్చిరెడ్డి ప్రతిక్షణం ఈ ప్రాజెక్ట్‌ను నడిపిస్తూ వచ్చారు. మా కల్పనకు సూపర్‌హిట్ ఇవ్వటానికి ఆర్టిస్టులు, టెక్నీషియన్స్ అందరూ అహర్నిశలూ శ్రమించారు. ఈ సినిమా ఖచ్చితంగా సూపర్‌హిట్ అవుతుందని ఆశిస్తున్నా' అని అన్నారు. చిత్ర సమర్పకుడు, నిర్మాత కె.అచ్చిరెడ్డి మాట్లాడుతూ, 'కృష్ణారెడ్డి రెగ్యులర్ స్టైల్లో ఉంటూనే నేటి యంగర్ జనరేషన్‌ను ఆకర్షించే అన్ని కమర్షియల్ అంశాలతో తెరకెక్కింది. సి. కళ్యాణ్ ఆశీస్సులు, నిర్మాణంలో కోనేరు కల్పన తీసుకున్న శ్రద్ధ ఈ సినిమాను పెద్ద హిట్ చేస్తాయి. కృష్ణారెడ్డి సినిమాల్లో ఫ్యామిలీ డ్రామాతో పాటు ఒక మెసేజ్ కూడా ఉంటుంది. ఈ సినిమాలో కూడా ప్రస్తుత యంగర్ జనరేషన్ యూత్‌కు మంచి మెసేజ్ ఉంది. ఈ సినిమా చూసే యువతకు ఒక గోల్ ఏర్పడాలనే ఉద్దేశంతో ఈ పాటను ప్రత్యేకంగా రాయించారు. మార్చిలో థియేటర్స్‌లోకి రానున్న ఈ సినిమా కచ్చితంగా హిట్ అవుతుంది' అని చెప్పారు.

'ఈ సినిమాకు పనిచేసిన అందరూ మహానుభావులుగానే చెప్పుకోవాలి. ఇటీవలే ఈ సినిమాను చూసిన కళ్యాణ్ గారు ఎంత ముచ్చటపడ్డారో.. అది చూసి నేను ఇంత మంచి సినిమా చేశానా అన్న భావన నాకు కలిగింది. ఇంతకు మించి నాకు ఏం కావాలి. ఈ సినిమా పంచవర్ణాల్లో వెండితెరపై వెలిగిపోవటానికి కెమెరామెన్ సి. రాంప్రసాద్ పెట్టిన ఎఫర్ట్స్ ఎప్పటికీ మరువలేను. రాజేంద్రప్రసాద్ గురించి కోటి మాటలు చెప్పినా తక్కువే. మీనా నటన అద్భుతం. మిగిలిన నటీనటులు పోటీ పడి మరీ చేశారు. ఇది హిలేరియస్ కామెడీ, ఫ్యామిలీ, యూత్ ఎంటర్‌టైనర్. ఈ సినిమా చూసి ప్రేక్షకులు కొట్టే చప్పట్ల కోసమే నేను ఎదురు చూస్తున్నాను. ఈ సినిమాకు తొలిసారి డైలాగ్స్ కూడా రాశాను. నా నుంచి ప్రేక్షకులు ఎక్స్‌పెక్ట్ చేసే వల్గారిటీ లేని సినిమా ఇది' అని దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి తెలిపారు.

కృష్ణగాడు అంటే.. ఒక రేంజ్



విస్మయశ్రీ, రిష్వి తిమ్మరాజు

ఫీల్ గుడ్ లవ్ స్టోరీతో నూతన హీరోహీరోయిన్లను పరిచయం చేస్తూ శ్రీ తేజస్ ప్రొడక్షన్ ప్రై.లి బ్యానర్ పై పెట్లా కృష్ణమూర్తి, పెట్లా వెంకట సుబ్బమ్మ, పిఎన్‌కే శ్రీలత సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'కృష్ణగాడు అంటే ఒక రేంజ్'. రాజేష్ దొండపాటి ఈ సినిమాతో డైరెక్టర్‌గా పరిచయం కాబోతున్నారు. రిష్వి తిమ్మరాజు, విస్మయ శ్రీ హీరో, హీరోయిన్‌గా నటిస్తున్న ఈచిత్ర ఫస్ట్‌లుక్ మోషన్ పోస్టర్‌ను డైరెక్టర్ వి.వి.వినాయక్ రిలీజ్ చేసి, మోషన్ పోస్టర్ ఇంట్రెస్టింగ్‌గా ఉందని చిత్ర బృందాన్ని ప్రశంసించారు.

ఫీల్ గుడ్ లవ్ స్టోరీకి కావాల్సిన సంగీతాన్ని సాబు వర్గీస్ అందించారు. పాటలు, ఆర్ఆర్ కూడా ఎంతో ఆహ్లాదకరంగా ఉండేట్టు కనిపిస్తున్నాయి. ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్‌లోని బీజీఎం కూడా అందరినీ కట్టిపడేసేలా ఉంది. ఎస్ కే రఫి కెమెరాపనితనం ఈ సినిమాకు ప్లస్ అవుతుందని చిత్రయూనిట్ తెలిపింది.

రఘు, స్వాతి పొలిచర్ల, సుజాత, వినయ్ మహదేవ్ నటిస్తున్న ఈ సినిమాకు డిఓపి : ఎస్ కే రఫి, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: చుంచు భాను ప్రకాష్, హరి హర ప్రసాద్ పెట్లా, ఎడిటర్ : సాయి బాబు తలారి, లిరిక్స్ : వరికుప్పల యాదగిరి.

నవచిత్రం

అత్యంత సహజంగా..



మాళవిక నాయర్, నాగశౌర్య

పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, దాసరి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఫీల్ గుడ్ రొమాంటిక్ ఫిల్మ్ 'ఫలానా అబ్బాయి ఫలానా అమ్మాయి'. టీజీ విశ్వ ప్రసాద్, పద్మజ దాసరి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సహ నిర్మాతగా వివేక్ కూచిభొట్ల వ్యవహరిస్తున్నారు. శ్రీనివాస్ అవసరాల దర్శకుడు. నాగశౌర్య, మాళవిక నాయర్ హీరో, హీరోయిన్లుగా నటించిన ఈ చిత్ర టీజర్ గురువారం విడుదలైంది.ఈ చిత్రాన్ని మార్చి 17న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు.

ఈ సందర్భంగా సందర్భంగా హీరో నాగశౌర్య మాట్లాడుతూ, 'అవసరాలకి ఇది మూడో సినిమా. ఆయనతో నాకిది మూడో సినిమా. కానీ నాకు మాత్రం ఇది 23వ సినిమా. నాకు చాలా సంతోషంగా ఉంది. ఆయన ద్వారానే నేను ప్రేక్షకులకు ఇంత దగ్గరయ్యాను. 'ఊహలు గుసగుసలాడే', 'జ్యో అచ్యుతానంద' సినిమాలు ఎలాగైతే గుర్తుండిపోతాయో.. ఈ సినిమా కూడా అలాగే గుర్తుండిపోతుంది. ఇలాంటి సినిమా మళ్ళీ నా జీవితంలో చేయలేను' అని చెప్పారు. 'టైటిల్‌ని బట్టే మీరు ఈ సినిమా ఎలా ఉండబోతుందో ఊహించవచ్చు. ఇది మీ ప్రేమ కథ అయ్యుండొచ్చు. మీ స్నేహితుల ప్రేమ కథ అయ్యుండొచ్చు. కానీ ఈ సంజయ్, అనుపమల ప్రేమకథ చూడటం ఇంకా ఎక్కువ మజా వస్తుంది. ఎందుకంటే ఇది శ్రీనివాస్ గారి మ్యాజిక్. ఈ సినిమా చేయడం చాలా సంతోషంగా ఉంది. నాకు ఈ అవకాశమిచ్చిన దర్శక నిర్మాతలకు ధన్యవాదాలు' అని నాయిక మాళవిక నాయర్ అన్నారు.

దర్శకుడు శ్రీనివాస్ అవసరాల మాట్లాడుతూ, "ఇది టీమ్ అంతా కలిసి చర్చించుకుని తీసిన సినిమా. సహజత్వానికి దగ్గరగా ఉండేలా తీశాం. సినిమాటిక్ డైలాగ్స్‌తో స్క్రిప్ట్‌ని రాయకుండా.. నిజ జీవితంలో వ్యక్తులు మాట్లాడుకుంటే ఎలా ఉంటుందో, అలా సహజ సంభాషణలతో తీసిన సినిమా ఇది. మన చుట్టూ ఉండే మనుషుల మధ్య జరిగే కథ లాంటిది. నటీనటులు, టెక్నీషియన్స్ అందరం కలిసి ఒక టీమ్‌లా పనిచేశాం' అని చెప్పారు.

ఒక ప్రాణానికి ఇంకో ప్రాణం..



ఆది సాయికుమార్

హీరో ఆది సాయికుమార్ తాజాగా నటించిన క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ 'సీఎస్ఐ సనాతన్'. ఇందులో మిషా నారంగ్ హీరోయిన్‌గా నటించింది. చాగంటి ప్రొడక్షన్ బ్యానర్‌పై శివశంకర్ దేవ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని మార్చి 10న విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

విక్రమ్ చక్రవర్తి అనే కార్పొరేట్ లీడర్ ప్రసంగిస్తూ భారత ఆర్థిక వ్యవస్థని ఎత్తున నిలబెట్టడమే తన లక్ష్యం అని చెబుతుంటాడు. ఆ వెంటనే అతను చనిపోయి కనిపిస్తాడు. సనాతన్ ఈ మిస్టరీ మర్డర్‌ని ఇన్వెస్టిగేట్ చేస్తూ 5గురు నిందితులను అరెస్ట్ చేసి తన శైలిలో విచారిస్తాడు. ఒక మహిళ అతను చాలా మంచివాడని చెప్పడం, ఇంకొకరు అతను ఆడవాళ్లతో అసభ్యంగా ప్రవర్తిస్తాడని చెప్పడం ఇలా చిత్ర విచిత్రమైన సన్నివేశాల మధ్య ఇన్వెస్టిగేషన్ జరుగుతుంది. నిజాన్ని అస్సలు ఊహించలేమని హీరో అంటుండగా 'ఒక ప్రాణానికి ఇంకో ప్రాణం' లాంటి పదాలతో ఉత్కంఠ భరితంగా సాగిన ట్రైలర్ అందర్నీ అలరిస్తోంది. మార్చి 10న విడుదలవుతున్న ఈ చిత్రంపై నిర్మాతలు ఎంతో నమ్మకంగా ఉన్నారు' అని చిత్ర బృందం తెలిపింది.

నో డౌట్.. సినిమా హిట్



కార్తికేయ, నేహాశెట్టి

కార్తికేయ, 'డీజే టిల్లు' ఫేమ్ నేహా శెట్టి జంటగా నటించిన సినిమా 'బెదురులంక 2012'. లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ప్రొడక్షన్ నెంబర్ 3గా రవీంద్ర బెనర్జీ (బెన్నీ) ముప్పానేని నిర్మిస్తున్నారు. సి.యువరాజ్ చిత్ర సమర్పకులు. క్లాక్స్ దర్శకత్వం వహిస్తున్నారు.

ఈ చిత్ర టీజర్‌ను విజయ్ దేవరకొండ సోషల్ మీడియాలో విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్ర బృందం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హీరో కార్తికేయ మాట్లాడుతూ, 'ష్యూర్ షాట్ హిట్ అయ్యే స్క్రిప్ట్ ఇది. ఎటువంటి లెక్కలు వేసుకోకుండా ఈ కథ చెప్పాలని, ఈ కథలో నేనూ పార్ట్ అవ్వాలని అనిపించింది. ప్రేక్షకులు అందరినీ థియేటర్లకు రప్పించే సినిమా. ఇది బ్లాక్ బస్టర్ అవుతుంది. ఈ కథలో నేను చేయగలనని నమ్మి, సినిమాకు కావలసినట్టు చేసిన మా నిర్మాత బెన్నీకి థ్యాంక్స్' అని తెలిపారు. 'సినిమా బాగా వచ్చింది. పోస్ట్ ప్రొడక్షన్ సహా అన్ని కార్యక్రమాలు తుది దశకు చేరుకున్నాయి. త్వరలో విడుదల తేదీ ప్రకటిస్తాం. టీజర్‌కు మంచి స్పందన లభిస్తుండటం చాలా సంతోషంగా ఉంది' అని నిర్మాత బెన్నీ ముప్పానేని చెప్పారు. దర్శకుడు క్లాక్స్ మాట్లాడుతూ, 'నిజాయితీగా చేసిన ప్రయత్నం ఇది. ఈ సినిమా ప్రేక్షకులకు నచ్చుతుందని నమ్ముతున్నాను. అకిరా కురుసోవా 'సెవెన్ సమురాయ్'లోని ఓ డైలాగ్ స్ఫూర్తితో ఈ కథ రాశా' అని అన్నారు.

ఆద్యంతం వినోదభరితం



జయశంకర్, పోలిశెట్టి రవి, సన్నీ, సంజయ్

ఫుల్ మూన్ మీడియా ప్రొడక్షన్స్ పతాకంపై తమ తొలి ప్రయత్నంగా బిగ్ బాస్ ఫేమ్ వి.జె.సన్నీ హీరోగా ఓ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

ఈ సినిమా షూటింగ్ గురువారం ప్రారంభమైంది. శివన్నారాయణ, శైలజ ప్రియ, సప్తగిరి, రేఖ ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు.

రైటర్ సంజయ్ ఈ చిత్రం ద్వారా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. వి. జయశంకర్ దర్శకత్వ పర్యవేక్షణలో ఒక అద్భుతమైన వినోదాత్మక చిత్రంగా రూపొందనుంది. ఈ సందర్భంగా ఫుల్ మూన్ మీడియా ప్రొడక్షన్స్ సంస్థ అధినేతలు మాట్లాడుతూ,'గురువారం నుంచి కంటిన్యూ షెడ్యూల్ ఉంటుంది. సింగిల్ షెడ్యూల్‌లో సినిమాను కంప్లీట్ చేయడానికి ప్లాన్ చేశాం. ఎంతో ప్రతిభావంతులైన నటీనటులు, సాంకేతిక నిపుణులు మా చిత్రానికి పని చేస్తున్నారు. అలాగే ప్రపంచవ్యాప్తంగా ఉన్న కళాకారులు, దర్శకులు, నిర్మాతలను కనెక్ట్ చేసే టాలెంట్-స్కౌటింగ్ ప్లాట్‌ఫామ్ 'హంట్4మింట్'తో చేతులు కలపడం మాకు ఎంతో ఆనందంగా ఉంది' అని తెలిపారు.ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ : శ్రీనివాస్ రెడ్డి, ఎడిటర్: కార్తీక్ శ్రీనివాస్, సంగీతం: మదీన్, ఆర్ట్ డైరెక్టర్: రాజీవ్ నాయర్.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

హైదరాబాద్-శ్రీశైలం రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

- కారును ఢీ కొట్టిన డీసీఎం
- నలుగురు మృతి



నవతెలంగాణ-మహేశ్వరం

హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారి తుమ్మలూరు గేట్ సమీపంలో (మ్యాక్) శుక్రవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. స్విఫ్ట్ కారును డీసీఎం ఢీకొట్ట డంతో నలుగురు మృతి చెందారు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారిపై జరిగింది. సీఐ మధుసూదన్ తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలం పోతేపల్లి గ్రామానికి చెందిన రామస్వామి(36), యాదయ్య(35), శ్రీనివాసులు(35), కేశవులు(33) మరికొందరితో కలిసి వివిధ బృందాలుగా ఏర్పడి శుభకార్యాల్లో వంటలు చేస్తూ ఉపాధి పొందుతున్నారు. ఈ క్రమంలో వీరు ఓ శుభకార్యంలో వంట చేసేందుకు గురువారం హైదరాబాద్‌కు వచ్చారు. తిరిగి కారులో స్వగ్రామానికి వెళ్తుండగా శుక్రవారం తెల్లవారు జామున వీరి కారును తుమ్మ లూరు గేట్ వద్ద డీసీఎం ఢీకొట్టింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న నలుగురూ అక్కడికక్కడే మృతి చెందారు. డీసీఎం డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన డీసీఎం డ్రైవర్‌ను ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఘటన నేపథ్యంలో తుక్కుగూడ నుంచి మహేశ్వరం గేటు వరకు భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మెన్‌పై..

అవిశ్వాస తీర్మానం వెనుక బాద్‌షా ఎవరు?

నిఘావర్గాలను రంగంలోకి దించిన బీఆర్‌ఎస్ అధిష్టానం



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళిపై అవిశ్వాస తీర్మానం పెట్టడానికి వెనకనుంచి కథ నడిపిస్తున్న బాద్‌షా ఎవరని బీఆర్‌ఎస్ పార్టీ అధిష్టానం గురువారం రాత్రి నుంచి నిఘా వర్గాలను రంగంలోకి దించి ఆరా తీస్తోంది. బీఆర్‌ఎస్, కాంగ్రెస్, బీజేపీ ముఖ్య నాయకులపై నిఘా పెట్టారు. సీఎం కేసీఆర్, మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ఈ విషయంపై సీరియస్‌గా ఉన్నట్టు నిఘా వర్గాల ద్వారా స్పష్టమవుతోంది. అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో గజ్వేల్ మున్సిపల్ చైర్మెన్‌పై అవిశ్వాస తీర్మాన పత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు అందజేయడం చర్చనీయాంశంగా మారింది. ఈ అంశం రాబోయే ఎన్నికలపై ఎంతో కొంత ప్రభావం చూపుతుందని స్థానికులు భావిస్తున్నారు. మున్సిపల్ చైర్మెన్‌పై అవినీతి ఆరోపణలు చేయడం.. బీఆర్‌ఎస్ పార్టీ ఆదేశాలను గత కో ఆప్షన్ ఎన్నికల నుంచి కౌన్సిలర్లు పట్టించుకోకపోవడం తదితర అంశాలపై పార్టీ అధిష్టానం సీరియస్‌గా ఉన్నట్టు సమాచారం. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, కేటీఆర్‌కు తాము వ్యతిరేకం కాదని, కేవలం మున్సిపల్ చైర్మెన్‌ను మార్చాలనే డిమాండ్ తోనే అవిశ్వాస తీర్మాన పత్రాన్ని కలెక్టర్‌కు అందిం చినట్టు 14 మంది సభ్యులు పేర్కొంటున్నారు.

కాగా, గజ్వేల్ మున్సిపల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, ఇది సీఎం కేసీఆర్ కృషితోనే సాధ్యమయిందని, అందరూ బాధ్యతతో పని చేయాల్సిన అవసరం ఉందని మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి అంటున్నారు. కౌన్సిలర్లకు, చైర్మెన్‌కు మధ్య ఐక్యత లేకపోవడంతో అవిశ్వాసం వరకు వెళ్లినట్టు సమాచారం. ఈ సమయంలో అవిశ్వాస తీర్మానం అవసరమా అని బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. అవిశ్వాసాలపై కోర్టు స్టే ఉన్నప్పటికీ గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు తీసుకున్న నిర్ణయం మంచిది కాదని పార్టీ సీనియర్లు అంటున్నారు. మంత్రులకు నిఘావర్గాలు నివేదిక అందిస్తున్నట్టు తెలిసింది. గురువారం సాయంత్రం సిద్దిపేట జిల్లా కలెక్టర్‌కు అవిశ్వాస పత్రాన్ని అందించి 14 మంది కౌన్సిల్ సభ్యులు టూర్‌కు వెళ్లారు. కౌన్సిల్ సభ్యుల సెల్‌ఫోన్లు స్విచ్‌ఆఫ్‌లో ఉండటంతో పార్టీ అధిష్టానానికి ఏం చేయాలో తోచని పరిస్థితి నెలకొన్నది. ఈ మొత్తం వ్యవహారం వెనుక ఉన్న బాద్‌షా ఎవరో తెలుసుకుని... అతనితో చర్చించి కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానాన్ని విరమించుకునే విధంగా చేయాలని బీఆర్‌ఎస్ ముఖ్య నాయకులను పార్టీ అధిష్టానం ఆదేశించినట్టు తెలిసింది.

ప్రతిపక్షాలపై 'నిర్మల' ఎదురుదాడి

- దేశ ఆర్థిక అవసరాలను సమతుల్యం చేసే బడ్జెట్
- కొత్త పన్ను విధానంతో ప్రజల చేతుల్లో అధిక ఆదాయం
- బడ్జెట్‌పై చర్చకు ఆర్థిక మంత్రి సమాధానం

న్యూఢిల్లీ : ప్రతిపక్షాలపై కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఎదురుదాడికి దిగారు. లోక్‌సభలో బడ్జెట్‌పై జరిగిన సాధారణ చర్చ ముగిసిన తరువాత శుక్రవారం నిర్మలా సీతారామన్ సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాలు లేవనెత్తిన అంశాలకు సమాధానం చెప్పకుండా, ఎదురుదాడికి దిగారు. ఆహార సబ్సిడీల్లో కోత విధించారన్న ప్రతిపక్షాల ఆరోపణల పట్ల కూడా ఆమె స్పందించారు. ప్రతిపక్షాల వాదనల్లో పస లేదని, తాము ఆహార సబ్సిడీలను రూ.1.97 లక్షల కోట్లతో రెట్టింపు చేశామని స్పష్టం చేశారు. 2023-24లోనూ ఇదే ఒరవడి కొనసాగుతుందని అన్నారు.

కాంగ్రెస్ చేస్తున్న అవినీతి ఆరోపణలకు ఘాటుగా స్పందించారు. 'అవినీతి గురించి కాంగ్రెస్ మాట్లాడుతుండటం ఆశ్చర్యంగా ఉంది. మీరు మీ నోళ్లను డెటాల్తో శుభ్రం చేసుకోండి భయ్యా. ఒకవేళ అలా చేసుకున్నా మీ నోళ్లు శుభ్రం కావు' అంటూ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. కొన్ని నెలల కిందట హిమాచల్‌ప్రదేశ్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంగ్రెస్.. అధికారంలోకి రాగానే పెట్రోల్ ధరలపై వ్యాట్ పెంచేసిందని నిర్మలా సీతారామన్ దుయ్యబట్టారు. దీంతో అక్కడ ఇంధన ధరలు పెరిగాయన్నారు. 'కాంగ్రెస్ సంప్రదాయం ఇదే. ఆరోపణలు చేస్తారు. సభ నుంచి వాకౌట్ చేస్తారు. అంతేగానీ ఎవరి మాటా వినరు' అంటూ ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గహ్లోత్ బడ్జెట్ ప్రసంగంలో తప్పుల గురించి కూడా నిర్మలమ్మ ప్రస్తావించారు.'రాజస్థాన్ కష్టాల్లో ఉంది. తప్పులు ఎవరైనా చేస్తారు. కానీ గతేడాది బడ్జెట్ చదవాల్సిన పరిస్థితి ఎవరికీ రాకుండా ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నా' అంటూ వ్యంగ్యంగా అన్నారు.

దేశ ఆర్థిక అవసరాలను సమతుల్యం చేసే బడ్జెట్ అని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. కొత్త పన్ను విధానం ప్రజల చేతుల్లో అధిక ఆదాయాన్ని ఉంచుతుందని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడుతోందని అన్నారు. ఆర్థిక వ్యవస్థకు కొత్త రెక్కలు తొడిగేందుకు మూలధన వ్యయం పెంపు మార్గాన్ని ఎంచుకున్నామని వివరించారు. చైనాలో కరోనా సంక్షోభం వల్ల అంతర్జాతీయంగా వస్తు ధరలు పెరిగాయని, ఓవైపు రష్యా-ఉక్రెయిన్ యుద్ధం జరుగుతోందని, ఇలాంటి పరిస్థితులు, అంతర్జాతీయ ద్రవ్యోల్బణ ఒత్తిళ్ల నడుమ సంక్షోభం నుంచి కోలుకుంటూ బడ్జెట్‌ను ప్రవేశపెట్టామని వివరించారు. నూతన ఆదాయ పన్ను వ్యవస్థలో ఎలాంటి షరతులూ లేని రిబేట్ పెంపుదల నిర్ణయం తీసుకున్నామని సభకు వివరించారు.

ఉభయ సభల్లో ప్రతిపక్షాలు వాకౌట్

పార్లమెంటు ఉభయ సభల్లో శుక్రవారం ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే గురువారం చేసిన కొన్ని వ్యాఖ్యలపై ఛైర్మన్ జగదీప్ సింగ్ ధన్‌ఖర్ అభ్యంతరం వ్యక్తం చేయడంతో ప్రతిపక్ష ఎంపిలు రాజ్యసభ నుంచి వాకౌట్ చేశారు. శుక్రవారం ఉదయం రాజ్యసభలో గందరగోళం మధ్య, కార్యక్రమాల సమయంలో జరిగిన ప్రతి ఉల్లంఘననూ లోతుగా పరిశీలిస్తానని ధన్‌ఖర్ అన్నారు. 'రెండు వైపుల నుంచి జరిగే ప్రతి ఉల్లంఘనలపై నా లోతైన పరిశీలన ఉంటుంది' అని ఆయన అన్నారు. మదురైలోని ఎయిమ్స్ ఏర్పాటుపై వాదనకు దిగడంతో లోక్‌సభలో కాంగ్రెస్, డిఎంకె, సిపిఎం, సిపిఐ ఎంపిలు కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్సుఖ్ మాండవియాకు వ్యతిరేకంగా వాకౌట్ చేశారు.

కాంగ్రెస్ ఎంపి రజనీ పాటిల్ సస్పెండ్

సభలో వీడియో రికార్డు చేసిన ఆరోపణలపై కాంగ్రెస్ ఎంపి రజనీ పాటిల్‌ను సస్పెండ్ చేశారు. బడ్జెట్ సెషన్ నుంచి కమిటీ నివేదికకు లోబడి కాంగ్రెస్‌కు చెందిన రజనీ పాటిల్ రాజ్యసభ నుంచి సస్పెండ్ అయ్యారు. అవమానకర రీతిలో సస్పెన్షన్ జరిగిందని, ఎంపికి స్పష్టత ఇచ్చే అవకాశం లేదని ఎస్‌పి ఎంపి జయా బచ్చన్ అన్నారు.



సిరియాలోని జిండిరెస్ ప్రాంతంలో శిథిలాల మధ్యలో జన్మించిందో శిశువు. భూకంపంతో భవనం కూలిపోగా.. బండరాళ్ల మధ్య చిక్కుకున్న ఓ నిండు గర్భిణి మరణం అంచుల్లోనూ ప్రసవ వేదన భరిస్తూ బిడ్డకు జన్మనిచ్చింది. తర్వాత ఆ తల్లి కన్నుమూయగా.. బిడ్డ ఏడుపు విన్న సహాయక సిబ్బంది పాపను కాపాడారు.

అపర మృత్యుంజయులు !

101 గంటల తర్వాత బయటకు

అంకారా : టర్కీ, సిరియాల్లో భీకరమైన భూకంపం సంభవించిన నాలుగు రోజులు గడిచింది. అప్పటి నుండి శిథిలాల కింద చిక్కుకుపోయిన వారిని కాపాడేందుకు సహాయక సిబ్బంది అహర్నిశలు శ్రమిస్తూనే వున్నారు. తాజాగా 101 గంటల పాటు శిథిలాల్లో చిక్కుకుపోయిన ఆరుగురు సభ్యులున్న కుటుంబం మృత్యువును ఎదిరించి మరీ సజీవంగా బయటపడ్డారు. కుప్పకూలిన భవన శిథిలాల్లోనే ఒక చిన్న ప్రాంతంలో కలిసికట్టుగా వుండి ప్రాణాలు నిలుపుకున్న ఆరుగురు వ్యక్తులను విజయవంతంగా వెలికితీసినట్లు సహాయక కార్యకర్త మురత్ బైగల్ మీడియాకు తెలిపారు. అయితే, దిగజారుతున్న ఉష్ణోగ్రతల కారణంగా శిథిలాల్లో చిక్కుకుపోయినవారు జీవించే అవకాశాలు తగ్గుతాయని సహాయక సిబ్బంది పేర్కొంటున్నారు.

22 వేలు దాటిన మృతులు

టర్కీ, సిరియాల్లో భూకంప మృతుల సంఖ్య 22 వేలు దాటింది. టర్కీలో మృతుల సంఖ్య 18,991కి పెరిగిందని టర్కీ అధ్యక్షుడు ఎర్డోగన్ ప్రకటించారు. సిరియాలో ప్రతిపక్షాల అదుపులో వున్న ప్రాంతాల్లో మృతుల సంఖ్య 2,037కి చేరగా, ప్రభుత్వ నియంత్రణలోని ప్రాంతాల్లో మరణించిన వారి సంఖ్య 1340గా వుందని ఆ దేశ రక్షణ వర్గాలు తెలిపాయి.

ఆపరేషన్ దోస్త్..

టర్కీ, సిరియాలకు ప్రపంచ దేశాలతో పాటు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ) ఆర్థిక సాయం ప్రకటించాయి. భారత్ 'ఆపరేషన్ దోస్త్' ను ప్రారంభించింది. ఈ ఆపరేషన్ కింద భారీగా రెస్క్యూ, వైద్య బృందాలతో పాటు ఇతర సామగ్రిని పంపింది. భారత సైన్యం హతేయిలో అత్యవసర వార్డుని ఏర్పాటు చేసింది. అమెరికా 85 మిలియన్ డాలర్ల ప్యాకేజీని ప్రకటించింది. టర్కీ, సిరియాలకు సిరియాకు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ) అండగా నిలిచింది. డబ్ల్యుహెచ్ఓ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అథనామ్ సిరియాలో పర్యటించనున్నారు.

విద్యుత్ కోతలపై అన్నదాతల ఆగ్రహం

- పైర్లు ఎండిపోతున్నాయని ఆవేదన
- సబ్‌స్టేషన్ల వద్ద ధర్నా
- గతంలో మాదిరిగానే సరఫరా చేయాలని డిమాండ్







నవతెలంగాణ-పెద్దవూర/ నారాయణపేట టౌన్/ నంగునూరు

వ్యవసాయానికి వచ్చే త్రీఫేజ్ విద్యుత్ సరఫరాలో కోతలపై అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వరుసగా ఆందోళన చేస్తున్నా ప్రభు త్వం నుంచి స్పందన లేకపోవడంతో శుక్రవారం కూడా పలు జిల్లాల్లో సబ్‌స్టేషన్ల ఎదుట ధర్నా చేశారు. కొద్ది రోజుల్లో చేతికం దాల్సిన పంట పొలాలు కరెంట్ కోతల వల్ల నీరందక ఎండిపోతు న్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం పులిచర్ల గ్రామం లోని సబ్ స్టేషన్ ఎదుట రైతులు ధర్నా చేశారు. పులిచర్ల, ఉట్లపల్లి, కోమటి కుంట తండా, బాసోని బావి తండా రైతులు ధర్నాలో పాల్గొ న్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. వ్యవసా యానికి 24 గంటలపాటు నిరంత రాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తు న్నామని ప్రభుత్వం చెబుతున్న ప్పటికీ ఐదు గంటలు కూడా రావడం లేదని తెలిపారు. కొన్ని రోజులుగా సమయ పాలన లేని విద్యుత్ కోతల వల్ల పైర్లకు నీరందక ఎండి పోతున్నా యని ఆందోళన వ్యక్తం చేశారు.

అధికారులకు పలు మార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదని, ఇలాగే కొనసాగితే వరి పొలాలు ఎండిపోతాయని తెలిపారు. జలవనరుల నిండా నీరు, కోతలు లేని కరెంట్ ఉందన్న ధీమాతో పెద్దఎత్తున వరి సాగు చేశారని, వరి పొలాలకు ప్రస్తుతం నీటి అవసరం ఎంతో ఉండగా కరెంట్ కోతలు రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని తెలిపారు. గతంలో మాదిరిగానే నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసి రైతులను ఆదుకోవాలన్నారు.

నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఉడుమలగిద్ద గోపాల్ మాట్లాడుతూ.. రైతులకు నిరంతరం 24 గంటల కరెంటు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం మాటలు నమ్మి బోరుబావుల కింద వరి, వేరుశనగ పంటలు సాగు చేసుకుంటున్నారని గుర్తుచేశారు. ఇప్పుడు సరిపడా విద్యుత్తు లేక నీరందక పంటలు ఎండిపోతున్నాయన్నారు.

విద్యుత్ శాఖ అధికారులను అడిగినా సరైన సమాధానం ఇవ్వడం లేదన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి విద్యుత్ కోతలను ఎత్తివేయాలని కోరారు. విద్యుత్ శాఖ ఏఈ అనిల్ కుమార్ రైతుల దగ్గరకు వచ్చి వారం రోజుల్లో 24 కరెంటు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు. అనంతరం ఆయనకు రైతులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, నాయకులు జోషి, శివకుమార్, బాలరాజు, మహేష్, సాయిలు, భాస్కర్ రెడ్డి, పెంటప్ప, వివిధ గ్రామ రైతులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతుల ధర్నా

సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని సబ్ స్టేషన్‌ను రైతులు ముట్టడించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. వ్యవసాయానికి విద్యుత్ సరఫరా సరిపడా రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ రైతులు బైక్‌లను రోడ్డుపై అడ్డుగా పెట్టి నిరసన తెలిపారు నంగునూరు గ్రామంలో మూడ్రోజుల నుంచి విద్యుత్ కోతలు ఉన్నాయన్నారు. పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు ఫోన్ చేసినా స్పందించడం లేదని ఆరోపించారు. ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ 24 గంటల కరెంటు ఇస్తున్నామని అసెంబ్లీలో చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. రాజగోపాల్‌పేట పోలీసులు రైతులకు నచ్చజెప్పి ఆందోళన విరమింపజేశారు. టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి రైతులకు సంఘీభావం తెలిపారు.

9 నెలల్లో మేం అధికారంలోకి : భట్టి

నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్

రాబోయే 9 నెలల్లో కేంద్రం, రాష్ట్రంలో తాము అధికారంలోకి వస్తామని కాంగ్రెస్ శాసనసభాపక్షనేత మల్లు భట్టివిక్రమార్క అన్నారు. మంత్రి కేటీఆర్ పారిశ్రామిక పద్దును ప్రవేశపెట్టాక, భట్టి మాట్లాడారు. 'మీరు అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ ప్రభుత్వం క్షేత్రస్థాయిలో అన్ని సౌకర్యాలు సమకూర్చి, ఆటోమోడ్‌లో పెట్టిందనీ, బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇప్పుడు వాటినే అమలు చేస్తున్నదని అన్నారు. తన నియోజకవర్గంలో పెండింగ్ పనులు చేపట్టాలని కోరారు. మరో కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కూడా తన నియోజకవర్గంలోని పెండింగ్ పనులతోపాటు మెట్రోరైల్ కావాలని అడిగారు. దీనిపై మంత్రి కేటీఆర్ స్పందిస్తూ, 9నెలల్లో అధికారంలోకి వస్తే, మీరు మమ్మల్ని అడగడం ఎందుకు? మీరే పనులు చేసుకోవచ్చుగా...అని ఛలోక్తి విసిరారు.

మల్లారెడ్డి నవ్వులు

కార్మిక శాఖ పద్దును అసెంబ్లీలో ప్రవేశపెడుతూ ఆ శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి మాట్లాడారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ను సూర్యచంద్రులు అంటూ కీర్తించారు. కేటీఆర్ ముఖ్యమంత్రి, కేసీఆర్ ప్రధాని అవుతారంటూ రాసుకొచ్చిన ప్రసంగాన్ని గంభీరంగా చదివారు. దీనితో సభలోని సహచర ఎమ్మెల్యేలు మల్లారెడ్డి ప్రసంగించినంతసేపూ...వహ్వా..వహ్వా అంటూ వంతపాడుతూ బిగ్గరగా నవ్వేశారు. అంతకుముందు దాదాపు 1గంట 40 నిముషాలు మంత్రి కేటీఆర్ గంభీరంగా మాట్లాడారు. మల్లారెడ్డి వ్యాఖ్యలతో సభలో ఒక్కసారిగా నవ్వుల వాతావరణం ఏర్పడింది. స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డికి అమితాబ్‌బచ్చన్ నటించిన 'ముఖద్దర్ కా సికిందర్' సినిమా కథ వినమని చెప్పడం హాస్యాన్ని పండించింది.

గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని కేంద్ర మంత్రులకు ఆహ్వానం

న్యూఢిల్లీ : విశాఖపట్నంలో మార్చి 3, 4న జరిగే ఏపి గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌కు రావాలని కేంద్ర మంత్రులను రాష్ట్ర మంత్రులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, గుడివాడ అమర్‌నాథ్ ఆహ్వానించారు. శుక్రవారం కేంద్ర మంత్రులు జ్యోతి రాధిత్య సింధియా, ప్రహ్లాద్ జోషి, వికె సింగ్, ఆర్‌కె సింగ్‌ను కలిసి సమ్మిట్‌కు ఆహ్వానించారు.

21వేలు దాటిన మరణాలు



అంకారా : వరుస భూకంపంతో అతలాకుతలమైన టర్కీ, సిరియాల్లో మృతుల సంఖ్య భారీగా పెరుగుతోంది. ఇప్పటివరకు 21 వేల మంది మరణించగా, వేలాది మంది గాయాలపాలైనట్లు స్థానిక అధికారులు తెలిపారు. టర్కీలో 17,674 మంది మరణించగా, సిరియాలో 3,377 మంది మరణించారని అన్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. అయితే దట్టంగా కురుస్తున్న మంచు, తరుచూ వస్తున్న ప్రకంపనలు సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలిగిస్తున్నాయి.

గాజియాంటెప్‌లోని భూకంప కేంద్రం సమీపంలో భారీ విధ్వంసం నెలకొంది. పలు నగరాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. రెండు సెకన్లలోనే బహుళ అంతస్తుల భవనాలు శిథిలాలుగా మారాయని ప్రత్యక్ష సాక్షి పేర్కొన్నారు. మూడు వేలకు పైగా భవనాలు కూలిపోయినట్లు ప్రభుత్వం తెలిపింది. శిథిలాలను తొలగిస్తున్న కొద్దీ పెద్ద సంఖ్యలో మృతదేహాలు బయటపడుతున్నాయి. శిథిలాల కింద ఎంతమంది ఉన్నారన్న దానిపై ఇంకా స్పష్టమైన సమాచారం లేదు. అయితే, సమయం గడుస్తున్న కొద్దీ వారు సజీవంగా ఉండే అవకాశాలు తగ్గుతున్నాయి. దీంతో మృతుల సంఖ్య మరింత పెరగొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. సహాయక సిబ్బంది విస్తృతంగా గాలింపు చర్యలు చేపడుతున్నాయి.

టర్కీ, సిరియాలకు ప్రపంచ దేశాలతో పాటు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ) ఆర్థిక సాయం ప్రకటించాయి. భారత్ 'ఆపరేషన్ దోస్త్' ను ప్రారంభించింది. ఈ ఆపరేషన్ కింద భారీగా రెస్క్యూ, వైద్య బృందాలతో పాటు ఇతర సామగ్రిని పంపింది. భారత సైన్యం హతేయిలో అత్యవసర చికిత్స వార్డుని ఏర్పాటు చేసింది. అమెరికా 85 మిలియన్ డాలర్ల ప్యాకేజీని ప్రకటించింది. టర్కీ, సిరియాలకు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ) కూడా అండగా నిలిచింది. డబ్ల్యుహెచ్ఓ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అథనామ్ సిరియాలో పర్యటించనున్నారు.

భూకంప ధాటికి ఆరు మీటర్లు జరిగిన టర్కీ :

టర్కీ భౌగోళికంగా భూకంప ప్రభావిత ప్రాంతాల కూడలిలో ఉంటుంది. గత సోమవారం సంభవించిన అత్యంత శక్తిమంతమైన భూకంపం ధాటికి ఆ దేశం ఐదు నుంచి ఆరు మీటర్ల మేర పక్కకు కదిలినట్లు ఇటలీకి చెందిన సీస్మాలజిస్ట్ ప్రొఫెసర్ కార్లో డగ్లియాని వెల్లడించారు. టర్కీ ఉన్న టెక్టానిక్ ప్లేట్స్ (భూమి పైపొరలోని ఫలకాలు) మధ్య రాపిడి కారణంగా ఈ కదలిక జరిగినట్లు తెలిపారు. తమ అంచనా ప్రకారం.. ఈ భూకంప తీవ్రతతో సిరియాతో పోలిస్తే టర్కీ 5-6 మీటర్ల పక్కకు జరిగినట్లు వెల్లడించారు. టర్కీ భూభాగం కింద ఉన్న అనతోలియా, అరేబియా, యూరోషియా, ఆఫ్రికా భూఫలకాలు నిరంతరం ఒకదానితో ఒకటి ఢీకొనడంతో 7.8, 7.2 తీవ్రతతో వరుసగా రెండు సార్లు శక్తిమంతమైన భూకంపాలు సంభవించినట్లు ఆయన తెలిపారు.

కాగా టర్కీ, సిరియాలో భూకంప శిథిలాల కింద చిక్కుకున్నవారిని రక్షించేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. హృదయవిదారక దృశ్యాలతో సహాయక సిబ్బంది కన్నీటి పర్యంతం అవుతూనే బాధితులకు రక్షణగా నిలుస్తున్నారు. శిథిలాల కిందే ప్రసవించిన ఒక చిన్నారిని బొడ్డు కోసి వేరు చేసి రక్షించారు.

అంటార్కిటికాలో తగ్గిపోతున్న మంచు



మాడ్రిడ్ : అంటార్కిటికాలో మంచు తగ్గిపోతోంది. జనవరి నెలలో మంచుతో కప్పివున్న ప్రాంతం అంటార్కిటికాలో గతంలో కంటే అత్యంత తక్కువగా ఉన్నట్లు శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భూతాపమే దీనికి ప్రధానకారణమని పునరుద్ఘాటించారు. ఐరోపాలో ఈ ఏడాది జనవరి నెలలో నమోదైన ఉష్ణోగ్రతలు అత్యంత ఎక్కువని, మూడో గరిష్ట ఉష్ణతాప జనవరిగా రికార్డుకెక్కిందని శాస్త్రవేత్తలు విశ్లేషించారు. ప్రత్యేకించిన నూతన సంవత్సరం తొలి రోజైన జనవరి 1న ఐరోపా ఖండంలోని అనేక ప్రాంతాల్లో రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదైనట్లు యూరోపియన్ యూనియన్ కోపర్నికస్ వాతావరణ విశ్లేషణా సంస్థ (సి3ఎస్) పేర్కొంది. అయితే అంటార్కిటికాలో మంచు కరిగిపోవడం కారణంగా సముద్ర జలాల మట్టాల్లో ప్రభావం చూపదని, ఎందుకంటే అప్పటికే మంచు రూపంలో సముద్ర జలాల్లో భాగంగానే ఉన్నందున పరిమాణంలో తేడా వుండదని తెలిపింది. కానీ మంచు కరిగిపోవడం వల్ల దాని ప్రభావం కారణంగా ప్రపంచ ఉష్ణోగ్రతలు అమాంతం పెరిగిపోవచ్చునని ఆందోళన వ్యక్తం చేసింది. మంచు కరగకుండా ఉంటే శ్వేత వర్ణ సముద్ర ఉపరితలం 90 శాతం సౌరశక్తిని అంతరిక్షంలోకి తిరిగి పంపేస్తుందని, అయితే మంచు కరిగిపోతే జలాలు సౌరశక్తిని స్వీకరించడం వల్ల ప్రపంచ ఉష్ణోగ్రతలు పెరిగిపోతాయని సి3ఎస్ తెలిపింది.